



# తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం 2024








తెలంగాణ ప్రభుత్వము

# తెలంగాణ
# సామాజిక ఆర్థిక
# ముఖ చిత్రం 2024

ప్రణాళికా శాఖ

# ముందుమాట

తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం  సామాజిక ఆర్థిక ముఖచిత్రం (SEO) ప్రచురణను బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర శాసనసభలో ప్రవేశ పెడుతుంది. ఆర్థిక -సామాజిక అభివృద్ధి, అత్యవసర సేవలు మరియు కీలక ఆర్థిక సూచికలు మొదలగు ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల్లో మన రాష్ట్రం ఎలా పురోగమిస్తుందో తెలియజేస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థతో పోల్చినపుడు తెలంగాణ రాష్ట్రం ఏ స్థానంలో ఉన్నది అనే సమగ్ర గణాంక వీక్షణను అందిస్తుంది. అభివృద్ధి మరియు సంక్షేమానికి సంబంధించి రాష్ట్రము యొక్క ప్రగతి ప్రస్థానాన్ని తెలియజేస్తుంది.

వ్యవసాయం, తయారీ, సమాచార మరియు సాంకేతిక రంగాలతో పాటు ఔషధ పరిశ్రమద్వారా తెలంగాణ ఆర్థిక స్థితి పురోగమిస్తుంది. ఇక్కడ నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి మరియు సహాయక విధానాలవలన గణనీయమైన పెట్టుబడులు ఆహ్వానించబడుతున్నాయి. అంతేకాక, ఆర్థిక వృద్ధి మరియు ఉపాధి అవకాశాలను ప్రోత్సహించటం వలన, తెలంగాణ దేశీయోత్పత్తి వృద్ధిరేటు, జాతీయ సగటు వృద్ధి రేటును మించిపోయింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఒక బలమైన ఆర్థిక సహకారాన్ని అందిస్తూ రాష్ట్రం యొక్క సామర్థ్యాన్ని తెలియజేసింది. మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు పారిశ్రామిక విస్తరణను కొనసాగిస్తూనే రాష్ట్ర ఆర్థిక శ్రేయస్సు మరియు ప్రాంతీయ నాయకత్వం యొక్క మార్గాన్ని సుగమం చేస్తూ ముందుకు సాగుతుంది.

నేటి ప్రపంచంలో, సమాచారం ఎంతో విలువైనది. ఎందుకంటే, ప్రజల అవసరాలను తెలుసుకోవడానికి మరియు వారి కొరకు ప్రణాళికలు తయారు చేయడానికి ప్రభుత్వానికి సహాయపడుతుంది. సమాచారములో నిక్షిప్తమైనవి కేవలం సంఖ్యలే కాదు,  తెలంగాణ సమాజం కోసం ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో తెలిపే విజ్ఞానపు సమాహారం. రాష్ట్రం యొక్క తాజా మరియు పూర్తి ముఖ చిత్రాన్ని అందించే ప్రయత్నంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం, భారత ప్రభుత్వం యొక్క వివిధ శాఖలు, అధికారిక ప్రచురణలు మరియు ప్రభుత్వ వెబ్‌సైట్‌లు అందించిన సమాచారం ఆధారంగా సామాజిక ఆర్థిక ముఖచిత్రం-2024 తయారు చేయబడింది, ఈ ప్రచురణలో చేర్చబడిన కొన్ని సమాచార అంచనాలు తాత్కాలికమైనవి  మాత్రమే. సామాజిక-ఆర్థిక ముఖచిత్రం-2024 ద్వారా, రాష్ట్రంలోని సమగ్ర సమాచారాన్ని పాఠకులు సులభంగా అవగాహన చేసుకునేలా విశదీకరించడం జరిగింది.

ఈ పుస్తక ప్రతిని రూపొందించడంలో అవసరమైన సమాచారాన్ని సమకూర్చడానికి సహకరించిన అన్ని విభాగాల అధిపతులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అందులో, ముఖ్యంగా ప్రణాళికా శాఖ, డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ (DES), తెలంగాణ అభివృద్ధి మరియు ప్రణాళికా సంస్థ (TGDPS) మరియు ముద్రణా విభాగంలో పాలు పంచుకున్న అధికారులకు  మరియు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి యొక్క కృషి, పట్టుదల  మరియు అంకితభావం వలన నే ఈ ప్రచురణ సకాలంలో విడుదల అయింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

ప్రణాళికా శాఖ

తెలంగాణ ప్రభుత్వం

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| | పర్యావలోకనం | 1 |
| I | **విభాగం 1: ఆర్థిక వ్యవస్థ విభాగం** | 13 |
| | 1.1 స్థూల ఆర్థిక ధోరణులు | 15 |
| | 1.2 ప్రభుత్వ విత్తం (పబ్లిక్ ఫైనాన్స్) | 31 |
| II | **విభాగం 2: వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు** | 57 |
| | 2.1 వ్యవసాయం | 60 |
| | 2.2 ఉద్యానవనం | 76 |
| | 2.3 పశుసంవర్ధక మరియు మత్స్య సంపద | 78 |
| | 2.4 అడవులు మరియు పర్యావరణం | 82 |
| III | **విభాగం 3: సామాజిక మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి** | 89 |
| | 3.1 సంక్షేమం | 91 |
| | 3.2 విద్య మరియు నైపుణ్యాభివృద్ధి | 107 |
| | 3.3 ఆరోగ్యం మరియు శ్రేయస్సు | 119 |
| | 3.4 మాతా శిశు సంక్షేమం | 141 |
| | 3.5 పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి | 149 |
| | 3.6 పట్టణాభివృద్ధి | 163 |
| IV | **విభాగం 4: ఆర్థిక మౌలిక సదుపాయాలు** | 171 |
| | 4.1 విద్యుత్ శక్తి | 174 |
| | 4.2 నీటిపారుదల | 180 |
| | 4.3 రవాణా | 184 |
| | 4.4 సాంకేతిక మౌలిక సదుపాయాలు | 189 |
| V | **విభాగం 5: పరిశ్రమలు మరియు సేవలు** | 191 |
| | 5.1 పరిశ్రమలు | 194 |
| | 5.2 సేవలు | 207 |
| VI | **విభాగం 6: పరిపాలన** | 225 |
| | అనుబంధాలు (Annexures) | 251 |

# పర్యావలోకనం


Adilabad
Kumuram Bheem
Nirmal
Mancherial
Jagtial
Nizamabad
Peddapalli
Jayashankar
Rajanna Sircilla
Karimnagar
Kamareddy
Mulugu
Hanumakonda
Siddipet
Medak
Warangal
Bhadradri Kothagudem
Sangareddy
Jangaon
Mahabubabad
Medchal-Malkajigiri
Yadadri Bhuvanagiri
Hyderabad
Vikarabad
Khammam
Rangareddy
Suryapet
Nalgonda
Mahabubnagar
Narayanpet
Wanaparthy
Nagarkurnool
Jogulamba Gadwal

## పరిచయం

దేశంలో 29వ రాష్ట్రంగా, జూన్ 2, 2014న హైదరాబాద్ రాజధానిగా దక్షిణ భారతదేశంలో శక్తివంతమైన భూ పరివేష్టిత రాష్ట్రముగా తెలంగాణ అవతరించింది. తెలంగాణ రాష్ట్రానికి ఉత్తరము మరియు పశ్చిమాన మహారాష్ట్ర, ఈశాన్యంలో ఛత్తీస్‌గఢ్, పశ్చిమాన కర్ణాటక, దక్షిణ మరియు తూర్పున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సరిహద్దులుగా కలవు. అలాగే, తూర్పు దక్కన్ పీఠభూమిలోని సారవంతమైన మైదానాల నుండి ఉత్తరాన ఉన్న పశ్చిమ కనుమలు వరకు ప్రకృతి ప్రసాదించిన సుందరమైన అడవులతో వైవిధ్యమానంగా వెలుగొందుతుంది. ఈ ప్రాంతం 15°50'10'' - 19°55'4'' ఉత్తర అక్షాంశాలు మరియు 77°14'8'' - 81°19'16'' తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది.

జనాభా పరంగా తెలంగాణ రాష్ట్రం దేశంలో 12వ స్థానంలో ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 350.04 లక్షల మంది నివాసితులున్నారు. వైశాల్య పరంగా (1,12,077 చ. కి.మీ) తెలంగాణ 11వ స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన సామాజిక-ఆర్థిక లక్షణాలతో ఏర్పడిన 33 జిల్లాలలో జనాభా పంపిణీ చేయడము జరిగింది. గోదావరి మరియు కృష్ణా నదులు వరుసగా 79% మరియు 69% పరివాహక ప్రాంతాలను కలిగి ఉన్నాయి. రాష్ట్ర అధికార భాషలు తెలుగు మరియు ఉర్దూ. రాష్ట్రంలో 620 మండలాలు మరియు 12,769 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

## ఆర్థిక వ్యవస్థ

తెలంగాణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి మరియు పునరుద్ధరణను తెలియజేస్తుంది. అభివృద్ధి వైపు ముందుకు సాగుతున్నప్పుడు ఎదురయ్యే ఆర్థిక అవరోధాలను పరిష్కరించుకుంటూ, రాష్ట్ర వ్యూహాత్మక రంగాలయొక్క ఆర్థిక చైతన్యానికి బాసటగా నిలుస్తున్నాయి. పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధిని మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం వంటి చురుకైన ప్రభుత్వ విధానాల ద్వారా ఈ స్థితిస్థాపకత కొనసాగిస్తూనే, ఆర్థిక స్వావలంభనను వైవిధ్య పరుచుకోవడం మరియు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం లాంటి ధృడమైన ఆర్థిక విధానాలను కొనసాగిస్తుంది. అందుకే, ఆర్థిక వృద్ధిని కొనసాగించడంలో మరియు ప్రపంచ స్థాయిలో జరిగే ఆర్థిక ఒడిదుడుకులను తట్టుకొని శాశ్వత ఆర్థిక అసాధారణ సామర్థ్యానికి మరియు భవిష్యత్తు సామర్థ్యానికి నిదర్శనంగా మిగిలిపోయింది.

## స్థూల ఆర్థిక ధోరణులు

సేవా రంగం యొక్క సహకారంతో తెలంగాణ రాష్ట్ర స్థూల అదనపు విలువ (GSVA) పురోగమిస్తుంది. దాని తర్వాత పారిశ్రామిక, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు ఉన్నాయి. 2023-24 ముందస్తు అంచనాల ప్రకారం, ప్రస్తుత ధరల వద్ద తెలంగాణ రాష్ట్ర స్థూల అదనపు విలువ (GSVA) లో సేవా రంగం వాటా 65.7% ఉండగా, గనులు మరియు త్రవ్వకాలతో పారిశ్రామిక రంగం 18.5% సహకారం అందించింది. ఇక వ్యవసాయం

మరియు అనుబంధ రంగాల సహకారం 15.8%గా నిలిచింది. తెలంగాణ తలసరి ఆదాయం 2014-15లో రూ.1,24,104 నుంచి 2023-24 నాటికి రూ.3,47,299కి పెరిగింది. అయితే, ఇదే కాలంలో తెలంగాణ మొత్తం అప్పు రూ.72,658 కోట్ల నుంచి రూ.6,71,757 కోట్లకు పెరిగి 824.5%గరిష్టానికి చేరుకుంది. ఫలితంగా, తలసరి రుణం కూడా గణనీయంగా పెరిగి రూ.20,251 నుంచి రూ.1,76,360కి చేరింది. ఆదాయ వృద్ధితో పోల్చితే అప్పులో తీవ్ర పెరుగుదల అనేది ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీసి, ఖర్చులకు కూడా రుణాలు మీద ఆధారపడటాన్ని సూచిస్తుంది. ఆదాయ లాభాలను అధిగమించే రుణంలో నిరంతర పెరుగుదల ఆదాయ ఉత్పత్తితో వ్యయాన్ని సమతుల్యం చేయడానికి మరియు దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి రుణాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కఠినమైన ఆర్థిక సంస్కరణల యొక్క అవసరాన్ని మరియు ఆవశ్యకతను నొక్కి చెబుతుంది.

## ప్రభుత్వ విత్తం (పబ్లిక్ ఫైనాన్స్)

రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం వివిధ రంగాలలో గణనీయమైన నిధులను కేటాయించింది: రైతులకు మద్దతుగా వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పాదకతను పెంపొందించడానికి వ్యవసాయానికి రూ.19,746 కోట్లు, విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి మరియు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉంచడానికి రూ.21,389 కోట్లు, ఆరోగ్య సంరక్షణ సేవలు మరియు సౌకర్యాలను విస్తరించేందుకు వైద్య రంగానికి రూ.11,500 కోట్లు, నీటి పారుదల మరియు స్థిరమైన వ్యవసాయానికి మద్దతు ఇవ్వడానికి నీటిపారుదల రంగం కోసం రూ.28,024 కోట్లు, ఇంధన మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు విద్యుత్ ఉత్పత్తి సంస్థలు మరియు డిస్కమ్‌లకు రూ.16,825 కోట్లు, గ్రామీణ మౌలిక సదుపాయాలు మరియు జీవనోపాధిని మెరుగుపరచడానికి పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధికి రూ.40,080 కోట్లు, పట్టణ పాలన మరియు వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు పురపాలికల అభివృద్ధి కోసం రూ.11,692 కోట్లు, సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించేందుకు షెడ్యూల్ కులాల సంక్షేమానికి రూ.21,874 కోట్లు, షెడ్యూల్డ్ తెగల సాధికారత కోసం వారి సంక్షేమానికి రూ.13,313 కోట్లు, వెనుకబడిన తరగతులను ఆదుకునేందుకు వారి సంక్షేమానికి రూ.8,000 కోట్లు, అల్ప సాంఖ్యక వర్గాల సమగ్రతను పెంపొందించడానికి మరియు వారి సంక్షేమానికి రూ.2,262 కోట్లు కేటాయించారు.

## వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు

వేగవంతమైన పారిశ్రామికీకరణ మరియు పట్టణీకరణ ఉన్నప్పటికీ, తెలంగాణలో వ్యవసాయ రంగమే ఎక్కువ మందికి కీలకమైన ప్రధాన ఆదాయ వనరుగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం,స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం మరియు వివిధ పథకాలు మరియు కార్యక్రమాల ద్వారా రైతులకు మద్దతు ఇవ్వడానికి నిత్యం ప్రయత్నిస్తుంది. సమతుల్య ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి మరియు పర్యావరణ స్థిరత్వాన్ని పెంపొందించడంలో వ్యవసాయ రంగం శాశ్వత ప్రాముఖ్యతను సంతరించుకుంది.

ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA)లో వ్యవసాయ రంగం వాటా 4%కి పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో (మొదటి సవరించిన అంచనాలు) ఈ రంగం సహకారం రూ.2,03,247 కోట్లు మాత్రమే ఉండగా, అది 2023-24 ఆర్థిక సంవత్సరంలో (ముందస్తు అంచనాలు) రూ.2,11,422 కోట్లకు పెరిగింది.

## వ్యవసాయం

తెలంగాణలో సగటు కమతం పరిమాణం 2015-16 వ్యవసాయ గణన ప్రకారం 1.00 హెక్టార్లు ఉండగా, అది 2021-22 వ్యవసాయ గణన ప్రకారం 0.89 హెక్టార్లకు తగ్గింది. వ్యవసాయ ఉత్పాదకత మరియు భూ నిర్వహణ పద్ధతులలో ఏర్పడే సవాళ్లను నొక్కి చెబుతూనే, వ్యవసాయ కమతాల్లో ఏర్పడే విచిన్నతను తెలియజేస్తుంది. ప్రభుత్వం రైతు భరోసా వంటి పెట్టుబడి కార్యక్రమాల ద్వారా వ్యవసాయ రంగానికి సంపూర్ణ మద్దతును ఇస్తుంది, అంటేనే ఇది నిజమైన రైతులకు ప్రాధాన్యతనివ్వడం మరియు వారి అవసరాలను మెరుగు పరచడానికి ఇప్పటికే ఉన్న పథకాలను మార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది.

వ్యవసాయ రుణాల మాఫీ కార్యక్రమం అనేది, రైతులకు రుణ బాధల నుండి ఉపశమనం కలిగించడానికి, వ్యవసాయ కార్యకలాపాలలో మరింత నమ్మకంతో పెట్టుబడిని పెంపొందించడానికి ఏర్పాటు చేయబడింది. అలాగే, ప్రతికూల వాతావరణం, పంట తెగుళ్లవంటి ఊహించని ప్రకృతి వైపరిత్యాల నుండి ఆర్థిక భద్రతను అందించి, పంటల ఉత్పత్తికి సంబంధించిన నష్టాలను తగ్గించడానికి అవసరమైన సమగ్ర పంటల బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయుటకు ప్రణాళికలు సిద్ధమౌతున్నాయి.

## ఉద్యానవన శాఖ

పంటల ఉత్పత్తిని వైవిధ్యపరచడానికి మరియు రైతుల ఆదాయాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును తీవ్రంగా ప్రోత్సహిస్తుంది. 2024-25లో రూ.348.81 కోట్ల బడ్జెట్‌తో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ - ఆయిల్ పామ్ (NMEO-OP)పథకం క్రింద లక్ష ఎకరాల వరకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. తోటల సంరక్షణ, అంతర్ పంటల నిర్వహణ, దిగుబడి మరియు ఆదాయ మార్గాలను మెరుగుపరచడమే లక్ష్యంగా వ్యవసాయ శాఖ రైతులకు పూర్తి సహాయ సహకారాలను అందిస్తుంది. 2024-25 నుండి 2028-29 వరకు రూ.1279.53 కోట్ల వ్యయంతో ఆయిల్ ఫామ్ సాగును 3.50 లక్షల ఎకరాలకు విస్తరించాలనే లక్ష్యంగా పెట్టుకుంది.

## పశు సంవర్ధక మరియు మత్స్య రంగం

సమృద్ధిగా ఉన్న పశు సంపదలో తెలంగాణ అగ్రగామిగా ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో గొర్రెలు 190.63 లక్షలు, కోళ్లు 799.99 లక్షలు, గేదెలు 42.26 లక్షలు, మేకలు 49.35 లక్షలు, ఇతర పశువులు 42.31 లక్షలు మరియు పందులు 1.78 లక్షల జనాబా కల్గి ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరములో తలసరి గుడ్ల లభ్యత 392 కాగా, మాంసం తలసరి లభ్యత 23.97 కిలోగ్రాములు.

## అటవీ మరియు పర్యావరణం

మొత్తం భౌగోళిక అటవీ విస్తీర్ణంలో ప్రస్తుతం నమోదవుతున్న 24% విస్తీర్ణాన్ని 33%కి పెంచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కార్యక్రమమే వనమహోత్సవం. ఈ కార్యక్రమం రెండు ప్రధాన రంగాలపై దృష్టి సారించింది, అందులో ఒకటి నిషేదిత అటవీ ప్రాంతాలలో చేపట్టాల్సిన కార్యక్రమాలు మరియు నిషేదిత అటవీ ప్రాంతాల వెలుపల చేపట్టాల్సిన కార్యక్రమాలు. 2024-25 సంవత్సరానికి పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 1,009 లక్షల మొక్కలు, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 637 లక్షల మొక్కలు, అటవీశాఖ ఆధ్వర్యంలో 134 లక్షల మొక్కలు నాటి మొత్తంగా 2,002 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## సామాజిక మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి

ప్రగతిశీల సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణ తన పౌరులందరికీ స్థిరమైన జీవన ప్రమాణాలను నిర్ధారించడమే లక్ష్యంగా సామాజిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి దృష్టి సారించింది. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు), వెనుకబడిన తరగతులు (బీసీలు) మరియు అల్ప సాంఖ్యక వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది. ఆరోగ్యం మరియు విద్య సేవలను మెరుగుపరచడం మరియు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య అభివృద్ధిని సాధించడంపై అమిత ప్రాధాన్యతనిస్తుంది.

## సంక్షేమం

షెడ్యూల్డ్ కులాలు మరియు తెగలకు సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ''షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం, 2017 (ప్రణాళిక, కేటాయింపు మరియు ఆర్థిక వనరుల వినియోగం)'' ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం, సామాజిక భద్రత, గౌరవం మరియు సమానత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో పాటు ఆర్థిక, విద్యా మరియు మానవాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక అభివృద్ధి నిధికి (SCSDF)రూ.36,750.48 కోట్లు కేటాయించారు. ఇది మొత్తం రాష్ట్ర ప్రగతి పద్దులో 23.03% కాగా, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యక్రమాలకు రూ.14,648.94 కోట్లు ఖర్చు చేశారు. అదేవిధంగా, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధికి (STSDF) రూ.15,232.62 కోట్లు కేటాయించబడింది. ఇది మొత్తం రాష్ట్ర ప్రగతి పద్దులో9.45 శాతంకాగా, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి రూ.10,398.96 కోట్లు ఖర్చు చేయబడింది .

కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ పథకం కింద 18 ఏళ్లు నిండిన అవివాహిత అమ్మాయిలకు వివాహ సమయంలో ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతుల వారు మరియు అల్ప సంఖ్యాకులకు చెందిన కుటుంబాలలో ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ప్రేమ వివాహాలతో పాటు అన్ని కులాంతర వివాహాలకు

కూడా ఈ పథకం విస్తరించబడింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 23,636 మంది షెడ్యూల్డ్ కులాల పెళ్లి కుమార్తెలకు రూ.236.67 కోట్లు, 17,715 షెడ్యూల్డ్ తెగల పెళ్లి కుమార్తెలకు రూ.177.38 కోట్లు, 83,067 వెనుకబడిన తరగతుల వారికి రూ.831.64 కోట్లు మరియు 41,858 అల్ప సంఖ్యాకులకు రూ.438.1.8 కోట్లు పంపిణీ చేయడం జరిగింది.

## విద్య మరియు నైపుణ్యాభివృద్ధి

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలో ఒక అంతర్జాతీయ పాఠశాలను నెలకొల్పేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ చొరవ ద్వారా విద్య నాణ్యతను మెరుగుపరచడం, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు విద్యను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ అంతర్జాతీయ పాఠశాలలు విద్యార్థులు ఉన్నత-స్థాయి విద్యను పొందేలా అధునాతన విద్యా సౌకర్యాలు మరియు పాఠ్యాంశాలను రూపొందిస్తాయి. ఈ ప్రాజెక్ట్ అనేది ప్రభుత్వ విస్తృత విద్యా సంస్కరణల అమలులో భాగం. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా విద్యాపరమైన మౌలిక సదుపాయాలు మరియు అవకాశాలను మెరుగుపరచడానికి అనేక ఇతర కార్యక్రమాలు చేపట్టింది. యువతకు అధునాతన విజ్ఞానాన్ని అందించడానికి మరియు వారిలోని నైపుణ్యాలను మెరుగు పరుచుటకు గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో మొదటి నైపుణ్యాభివృద్ధి యూనివర్సిటీని నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## ఆరోగ్యం మరియు శ్రేయస్సు

రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉచిత వైద్యసేవ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచారు. ఇందులో 1,672 వైద్య విధానాలు మరియు 32 ప్రత్యేక సేవలు ఉన్నాయి. ప్రస్తుతం364 ప్రైవేట్ ఆసుపత్రులతో సహా 1406 ఆరోగ్య సౌకర్యాలు ఈ పథకం కింద నమోదు చేయబడ్డాయి.

## స్త్రీలు మరియు పిల్లల సంక్షేమం

సమగ్రశిశు అభివృద్ధి పథకం (ICDS) అంగన్‌వాడీ కేంద్రాల సేవల ప్రాజెక్ట్ గా పిలవబడుతుంది. రాష్ట్రంలోని 33 జిల్లాలలో మొత్తం 149 సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ICDS) ప్రాజెక్ట్ లు ఉన్నాయి. వీటిలో 99 ప్రాజెక్ట్ లు గ్రామీణ ప్రాంతాల్లో, 25 పట్టణ ప్రాంతాల్లో, 25 గిరిజన ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ 149 ప్రాజెక్ట్ ల క్రింద 35,700 అంగన్‌వాడీ కేంద్రాలు (AWC లు) ఉన్నాయి. ప్రతి కేంద్రం పిల్లలు ప్రాథమిక విద్యకు వెళ్లే ముందు నేర్పే బాల్య విద్యతో పాటు సూక్ష్మ పోషకాలు మరియు అనుబంధ పోషణ, ఆరోగ్య సంరక్షణకు అవసరమైన సేవలను అందించడానికి ఈ కేంద్రాలు తోడ్పడుతున్నాయి, ఇవి రాష్ట్రంలోని మహిళలు మరియు పిల్లల సమగ్ర అభివృద్ధికి మరియు సాధికారతకు దోహదం చేస్తున్నాయి.

## పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి

సమాజంలోని వివిధ బలహీన వర్గాలను రక్షించేందుకు రూపొందించిన సమగ్ర భద్రతా వలయంగా 'చేయూత' పెన్షన్ పథకం ప్రారంభించబడింది. ఈ పథకం వృద్ధులు మరియు వికలాంగులు, వితంతువులు, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, ఫైలేరియాతో బాధపడుతున్న

బోదకాల బాధితులు, నేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, పేద బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు మరియు డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు మద్దతునిస్తుంది. డిసెంబర్ 2023 నుండి మే 2024 వరకు, అన్ని వర్గాలలో 43 లక్షల మంది లబ్ధిదారులకు రూ.5774.15 కోట్లు పంపిణీ చేయబడింది.

## పురపాలక మరియు పట్టణాభివృద్ధి

మూసీ నది ఒడ్డున చారిత్రకమైన హైదరాబాద్ నగరం వెలసి ఉంది. ఈ మూసీ నది, సహజ సరస్సులైన ఉస్మాన్ సాగర్ మరియు హిమాయత్ సాగర్‌లోకి ప్రవహిస్తుంది. హైదరాబాద్‌లో 55 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న మూసీ నది వెంబడి వివిధ వినోద ఉద్యానవనాలు, పిల్లల కొరకు జల క్రీడలు, జలపాతాలు, వీధి వ్యాపారాలు, మరియు షాపింగ్ మాల్స్ తో కూడిన సుందరమైన ప్రాంతంగా మార్చడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. చార్మినార్ మరియు కుతుబ్ షాహీ సమాధుల వంటి వారసత్వ ప్రదేశాలను కూడా ఈ ప్రాజెక్టు కు అనుసంధానించడం ద్వారా తెలంగాణలో పర్యాటక వ్యవస్థ బాగా అభివృద్ధి చెందుతుంది. అంతేకాకుండా, కలుషితమైన మూసీ నదిని పునరుజ్జీవింపజేయడం మరియు దాని ఆర్థిక మరియు సాంస్కృతిక సామర్థ్యాన్ని వెలికితీసేందుకు ప్రభుత్వం మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయత్నాలకు మద్దతుగా ప్రభుత్వం 2024-25 ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించింది.

## ఆర్థిక మౌలిక సదుపాయాలు

పారిశ్రామిక మరియు సేవా రంగాలు ఉపాధి కల్పన, ఆదాయ వృద్ధి మరియు మొత్తం ఆర్థికాభివృద్ధికి గణనీయంగా దోహదం చేస్తున్నాయి. సమాచార సాంకేతికత మొదలు వస్త్ర మరియు తయారీ రంగాలలో ఉన్న పరిశ్రమలు విభిన్న ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయి, ఇవి స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (GSDP)కి గణనీయంగా ఉపయోగపడుతున్నాయి. ఇంకా, ఐటీ సేవలు, ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు ఆతిథ్యంతో సహా సేవా రంగం జీవన నాణ్యతను పెంచుతుంది. పెట్టుబడులను ఆకర్షిస్తూ బలమైన ఆర్థిక వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. తెలంగాణ పారిశ్రామిక మరియు సేవా రంగాలు ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని పెంపొందిస్తున్నాయి. తద్వారా దాని ఆర్థిక శ్రేయస్సు మరియు వృద్ధి పథానికి వెన్నెముకగా ఉన్నాయి.

2023-24 ఆర్థిక సంవత్సరంలో, సేవా రంగం ప్రస్తుత ధరల ప్రకారం స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP)కి 65.7%వాటాను అందించి తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది. ఇది తెలంగాణ ఆర్థిక వృద్ధి మరియు చైతన్యాన్ని నడిపించడంలో ఈ రంగం యొక్క పాత్ర కీలకమని నొక్కి చెబుతుంది. దీనికి విరుద్ధంగా, భారతదేశ మొత్తం GDPకి సేవా రంగ సహకారం ప్రస్తుత ధరల ప్రకారం 54.9%గా ఉంది. జాతీయ సగటుతో పోల్చినపుడు తెలంగాణ గణనీయమైన ప్రగతి

సాధించింది అని చెప్పవచ్చు. సాంకేతికత మరియు సమాచార, ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు ఆర్థిక సేవలలో పటిష్టతను ఈ విజయం నొక్కి చెబుతుంది. అంతేకాక దేశంలోనే ప్రధాన ఆర్థిక శక్తి కేంద్రంగా తన స్థానాన్ని సుస్థిర పరచుకుంటుంది.

## ఇంధన రంగం

ఇంధన రంగ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP) ప్రస్తుత ధరల ప్రకారం రూ.2,291 కోట్లకు పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో, మొదటి సవరించిన అంచనాల ప్రకారం ఈ రంగ GSDP రూ.22,229 కోట్లుకాగా, ఈ సంఖ్య ఇప్పుడు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.24,520 కోట్లకు పెరిగిందని ముందస్తు అంచనాలు తెలియజేస్తున్నాయి. ఇది నిర్దిష్ట వ్యవధిలో ఇంధన రంగంలో ఆర్థిక కార్యకలాపాలను గణనీయంగా పెంచింది.

## రవాణా

హరిత విప్లవ ఆవశ్యకతను ప్రోత్సహించడానికి మరియు వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి, హైదరాబాద్ నగరం మరియు ఇతర ప్రాంతాలలోని పశ్చిమ కారిడార్‌లో సుదూర ప్రయాణీకులకు సేవలను అందించడానికి 25 ఇ-మెట్రో ఏసీ బస్సులు ప్రవేశ పెట్టడం జరిగింది, అవి సెప్టెంబర్ 2023నుండి ప్రజలకు రవాణా సౌకర్యాన్ని అందించడం ప్రారంభించాయి. మార్చి 12, 2024న, గౌరవనీయులైన ముఖ్యమంత్రి హైదరాబాద్ జంట నగరాల్లో 25 ఇ-మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల నిర్వహణను ప్రారంభించారు. వీటికి అదనంగా, తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ స్థూల కాస్ట్ కాంట్రాక్ట్ (GCC) పద్ధతిలో 500 సిటీ ఇ-బస్సులు మరియు 550 ఇంటర్ సిటీ ఇ-బస్సులను తిప్పుటకు ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ 500 ఇంటర్ సిటీ ఇ-బస్సుల రవాణా అక్టోబర్ 2024 నాటికి పూర్తవుతుంది.

## పరిశ్రమలు మరియు సేవలు

ఒక ప్రాంత ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడంలో పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి ఉద్యోగాలను సృష్టిస్తాయి, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయి, ఉత్పాదకత మరియు పోటీతత్వాన్ని పెంచే సాంకేతిక పురోగతిని ప్రోత్సహిస్తాయి. భారతదేశంలోని ఇతర ప్రముఖ పారిశ్రామిక రాష్ట్రాలతో పోల్చదగిన పారిశ్రామిక హబ్‌గా రాష్ట్రాన్ని మార్చడంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు (MSMEలు), వ్యవస్థాపకత, తయారీ, ఆహార శుద్ధి, ఔషధ, గనులు మరియు ద్రవ్యకాలు మొదలైన కీలక రంగాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎగుమతుల కోసం రాష్ట్ర ఉత్పత్తుల సామర్థ్యాన్ని పెంచడంపై కూడా తీవ్రంగా దృష్టి సారించింది.

## పరిశ్రమలు

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పారిశ్రామిక రంగ సహకారం, స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA)లో దాదాపు 18% స్థిరంగా ఉంది మరియు 2023-24 (ముందస్తు అంచనాలు) నాటికి ఇది 18.5%కి చేరుకుంది. ప్రస్తుత ధరలలో స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA)కి ఈ రంగం నుండి 10.1%వృద్ధి చేకూరింది. 2022-23 (మొదటి సవరించిన

అంచనాలు)లో వృద్ధిరేటు రూ.2,25,663 కోట్లు ఉండగా, 2023-24నాటికి (ముందస్తు అంచనాలు) రూ.2,48,505 కోట్లకు పెరిగింది.

2023-24 ఆర్థిక సంవత్సరంలో, పారిశ్రామిక రంగం దాని యొక్క ఉప రంగాలలో వైవిధ్యమైన వృద్ధిని కనబరిచింది. గనులు మరియు త్రవ్వకాల రంగాల్లో వృద్ధిరేటు 10.5% పెరిగింది. అయితే తయారీ రంగం 9.6% తక్కువ వృద్ధి రేటును నమోదు చేసింది. ఇది ఉత్పత్తి సామర్థ్యం లేదా మార్కెట్ డిమాండ్‌లో ప్రతి కూల సవాళ్లను సూచిస్తుంది. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా మరియు ఇతర ప్రయోజనపు సేవల యొక్క ఉప రంగాల వృద్ధి 10.3%కి పెరిగింది. నిర్మాణ రంగం 10.9% వృద్ధిని నమోదు చేసి బలమైన వ్యవస్థగా నిలిచింది.

## సేవలు

వాణిజ్యం(Trade), మరమ్మత్తులు (Repairs) మరియు అతిధ్యం (Hospitality)లాంటి రంగాల స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA)ప్రస్తుత ధరలలో 20.81%గా నమోదైంది. 2022-23లో (మొదటి సవరించిన అంచనాలు) ఈ రంగం యొక్క వాటా రూ.2,11,711 కోట్లు ఉండగా, అది 2023-24నాటికి రూ.2,55,771 కోట్లుకు (ముందస్తు అంచనాలు) చేరింది. వాణిజ్యం(Trade), మరమ్మత్తులు (Repairs) సేవలు 21.2% వృద్ధిని సాధించాయి. 2022-23లో (మొదటి సవరించిన అంచనాలు) వాణిజ్యం మరియు మరమ్మత్తుల వాటా రూ.2,00,171 కోట్లు నుండి 2023-24లో (ముందస్తు అంచనాలు) రూ.2,42,526 కోట్లకు పెరిగింది. అతిధ్యం (Hospitality) రంగం వాటా (హోటల్‌లు మరియు రెస్టారెంట్లు) 2022-23లో (మొదటి సవరించిన అంచనాలు) రూ.11,540 కోట్ల నుండి 2023-24 (ముందస్తు అంచనాలు)నాటికి రూ.13,246 కోట్లకు చేరుకొని 14.8% వృద్ధిరేటును నమోదు చేసింది.

రవాణా, నిల్వ, ప్రసార మరియు కమ్యూనికేషన్ రంగం యొక్క స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA) 15% పెరిగింది, 2022-23 (మొదటి సవరించిన అంచనాలు)లో రూ.89,081 కోట్లుగా ఉన్న ఈ రంగం వాటా, 2023-24 (ముందస్తు అంచనాలు) నాటికి రూ.1,02,453 కోట్లకు పెరిగింది. ఇందులో రైల్వేలు, రోడ్డు రవాణా, జల రవాణా, వాయు రవాణాకు సంబంధించిన సేవలు, నిల్వ, ప్రసారం మరియు కమ్యూనికేషన్ వంటి ఏడు ఉపవిభాగాలు ఉన్నాయి. రవాణా మరియు సేవలకు సంబంధించిన ఉప రంగంలో స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి 16.80% పెరిగింది. 2022-23లో రూ.73,651 కోట్ల (మొదటి సవరించిన అంచనాలు) నుండి 2023-24లో రూ.86,031 కోట్లకు (ముందస్తు అంచనాలు) కు పెరిగింది. ఇందులో రైల్వేలు, రోడ్డు రవాణా, మరియు వాయు రవాణా అధిక వాటాను కలిగి ఉన్నాయి.

## పాలన

సుపరిపాలన అనేది న్యాయమైన నిర్ణయాధికారంతో కూడిన ప్రజాస్వామ్య వ్యవస్థను కలిగి ఉంటుంది. ఇది చట్టం లోని నియమాలకు కట్టుబడి ఉండటం, పారదర్శకత, జవాబుదారీతనం, ప్రతిస్పందన, సమానత్వం మరియు సమర్థత మొదలగు సూత్రాలపై ఆధారపడి వృద్ధి చెందుతుంది. ప్రజలు ప్రభుత్వ

కార్యకలాపాల్లో పాల్గొనడాన్ని పెంపొందించడం మరియు పటిష్టమైన న్యాయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చి వారికి భరోసా ఇవ్వడం వలన సుపరిపాలన నిర్ణయాలను ప్రభావితం చేయడానికి మరియు సామాజిక సమగ్రతను నిలబెట్టడానికి వ్యక్తులకు అవకాశం వస్తుంది. దీని వలన ప్రజలకు సమాన అవకాశాలు కల్పించబడి, వివక్ష లేకుండా అట్టడుగు వర్గాలకు విస్తరించడం వలన సమాజ సామూహిక శ్రేయస్సు కోసం స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధిని వేగంగా కొనసాగించవచ్చు.

ప్రజాపాలన అనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్పందన మరియు పారదర్శకతను పెంపొందించడంపై దృష్టి సారించిన సమగ్ర పాలనా కార్యక్రమం. ఇందులో వృద్ధులకు పెన్షన్లు, మహిళలకు ఆర్థిక సహాయం, స్కాలర్‌షిప్‌లు మరియు రైతులకు రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు మరియు చేయూత పెన్షన్‌ల వంటి సామాజిక భద్రతా కార్యక్రమాలు ఉన్నాయి. ఇది, ముఖ్యంగా ధరఖాస్తుల ప్రక్రియను సరళీకృతం చేసి నిజమైన లబ్ధిదారులకు ప్రత్యక్ష ప్రయోజనాలను పారదర్శకతతో అందేలా జవాబుదారీతనాన్ని ప్రోత్సహిస్తుంది. అంతే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల జనాభా అవసరాలను సమర్థవంతంగా పరిష్కరించి, అసమానతలు లేని అభివృద్ధిని ప్రోత్సహించే పాలనా వ్యవస్థను ప్రోత్సహించే లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రజాపాలన కింద అందించే ఆరు ప్రధాన హామీ పథకాలను అందుకోవడానికి ప్రభుత్వం వినియోగదారులకు, స్నేహపూర్వక మొబైల్ యాప్‌ను రూపొందించింది. ఈ పథకాలు విస్తృతమైన పౌర అవసరాలను కలిగి ఉంటాయి. ప్రజాపాలన దరఖాస్తుదారులు తమ సమాచారమును సరిదిద్దడానికి/నవీకరించడానికి మరియు గృహ జ్యోతి మరియు మహాలక్ష్మి పథకాల కింద ప్రయోజనాలను పొందేందుకు రాష్ట్రంలోని అన్నిమండల పరిషత్ మరియు అభివృద్ధి(MPDO) కార్యాలయాలు, పురపాలక కార్యాలయాలు మరియు హైదరాబాద్ మహానగర పాలక సంస్థ లోని సర్కిల్ ఆఫీసులలో 'ప్రజాపాలన సేవా కేంద్రాలు' (PPSKలు) ఏర్పాటు చేయబడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా 956 PPSK కేంద్రాలు ఉన్నాయి, ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 556 PPSK లు మరియు పట్టణ ప్రాంతాల్లో 400 PPSK లు ఉన్నాయి.

తెలంగాణలో ప్రజా వాణి అనేది సాధికారత మరియు ప్రభుత్వ జవాబుదారీతనం కోసం ఏర్పాటు చేసిన ఒక కీలక సాధనం. ఇది నమ్మకమైన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, పౌరులు తమ సమస్యలు వినిపించడానికి మరియు వాటి పరిష్కారానికి ఉపయోగ పడుతుంది. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలలో జాప్యం, సంతృప్తికరంగా లేని సేవలు మరియు అవినీతి లేదా నిర్లక్ష్యానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించబడ్డాయి. పౌరులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఫిర్యాదులను నమోదు చేయవచ్చు మరియు వాటిని నిర్దేశించిన కౌంటర్లలో భౌతికంగా సమర్పించవచ్చు లేదా, కొన్ని జిల్లాలలో, ఫోన్ కాల్‌లు లేదా వాట్స్ యాప్ ద్వారా నిర్దిష్ట సమయంలో సమర్పించవచ్చు. ఈ బహుళ-ఛానల్ విధానం పాలనలో ప్రజలకు పారదర్శకతను అందుబాటులో ఉంచుతుంది, పౌరులు కార్యకలాపాల్లో పాల్గొనడాన్ని ప్రోత్సహిస్తుంది

మరియు ఫిర్యాదుల పరిష్కారానికి సమర్థవంతమైన వొడంబడికను అందిస్తుంది.

ఇ-గవర్నెన్స్ కోసం డిజిటల్ టెక్నాలజీలను అవలంబించడంలో భారతదేశంలోని అగ్రగామి రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా వేగంగా అవతరిస్తోంది. ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖకు (MeitY) చెందిన eTaal నుండి వచ్చిన నివేదికల ప్రకారం, ప్రతి 1,000 మందికి అత్యధిక ఇ-లావాదేవీలను చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది.

రియల్ టైమ్ డిజిటల్ అథెంటికేషన్ ఆఫ్ ఐడెంటిటీ (RTDAI) అనేది ముఖ గుర్తింపు ద్వారా పెన్షన్ లబ్ధిదారులను ఎంపిక చేయడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సాంకేతిక ఆధారిత వ్యవస్థ. ఇది పెన్షన్ దారులను వ్యక్తిగతంగా సంప్రదించకుండానే వారి గుర్తింపును సాంకేతికంగా ధృవీకరించడానికి ఉపయోగపడుతుంది. ఈ బహుళ స్థాయి ధృవీకరణతో వ్యవస్థలోని మోసాన్ని తగ్గించి పెన్షన్ ఎంపిక ప్రక్రియను వేగవంతం చేస్తుంది. తెలంగాణ డైరెక్టరేట్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ (DTA)యొక్క పెన్షనర్ డేటాబేస్‌లో సుమారు 2.65 లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. వీటి యొక్క ప్రామాణీకరణ సంవత్సరానికి ఒకసారి జరుగుతుంది.

ప్రస్తుతం కొనసాగుతున్న కార్యక్రమాలు మరియు పథకాల శ్రేణి బలమైన ఆర్థిక పనితీరును ప్రతిబింబిస్తుంది. అన్ని రంగాల అభివృద్ధి కొలమానంలో గణనీయమైన మెరుగుదలకు సూచికలు. ఈ సమిష్టి ప్రయత్నాలవలన పౌరుల ఆకాంక్షలు నెరవేరడంతో పాటు రాష్ట్ర భవిష్యత్తు సానుకూల దృక్పథముతో ముందుకు సాగుతుంది.

Section

# 1

# ఆర్థిక వ్యవస్థ

1.1 స్థూల ఆర్థిక ధోరణులు

1.2 ప్రభుత్వ విత్తం (పబ్లిక్ ఫైనాన్స్)

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సంక్షిప్త సారాంశం

## 1.ఎ ఆర్థిక వ్యవస్థకు (రంగాల వారి వాటా) వివిధ రంగాల సహకారం

ఆర్థిక వ్యవస్థ స్థూలంగా మూడు కీలక రంగాలుగా వర్గీకరించబడింది - వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగం, పరిశ్రమలు (గనులు మరియు త్రవ్వకాలతో సహా) మరియు సేవలరంగం. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, సేవా రంగం తెలంగాణ స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA)కి అత్యధిక సహకారం అందించింది. దాని తర్వాత పరిశ్రమలు మరియు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు ఉన్నాయి.తెలంగాణ యొక్క GSVA ముందస్తు అంచనాల ప్రకారం, 2023-24లో ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ GSVA[1]లో సేవా రంగం 65.7% వాటాను కలిగి ఉంది. పారిశ్రామిక రంగంలో మైనింగ్ మరియు క్వారీయింగ్ (18.5%)వాటాను, వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగం (15.8%) తో తర్వాత స్థానాలలో నిలిచాయి. పటం 1.1 ప్రస్తుత ధరల ప్రకారం 2023-24లో (ముందస్తు అంచనాల ప్రకారం) తెలంగాణ GSVAలో రంగాల వారి సహకారం గురించి సమాచారాన్ని అందిస్తుంది.

**పటం 1.1. 2023-24 (AE) కోసం తెలంగాణ ప్రస్తుత ధరల ప్రకారం GSVA యొక్క రంగాల కూర్పు(%లో)**




Note: RE - Revised Estimates; AE - Advanced Estimates

## 1.బి తలసరి ఆదాయం మరియు అప్పు

తెలంగాణ తలసరి ఆదాయం 2014-15లో రూ.1,24,104 నుంచి 2023-24 నాటికి రూ.3,47,299కి పెరిగింది. అయితే, ఇదే కాలంలో తెలంగాణ మొత్తం అప్పు రూ.72,658 కోట్ల నుండి రూ.6,71,757 కోట్లకు పెరిగి 824.5% పెరుగుదలను నమోదు చేసింది. పర్యవసానంగా, తలసరి అప్పు, రూ.20,251 నుండి8.7రెట్లు పెరిగి రూ.1,76,360కుచేరుకుంది. ఆదాయ వృద్ధికి సంబంధించి రుణంలో గణనీయమైన పెరుగుదల, ఖర్చుల కోసం రుణాలు తీసుకోవడంపై అధికంగా ఆధారపడటాన్ని సూచిస్తుంది, ఇది ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరం. ఆదాయ లాభాలను కంటే నిరంతరం అప్పులు పెరగడం, కఠినమైన ఆర్థిక సంస్కరణలు లేనియెడల, తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ప్రమాదకరంగా ఉంటుందని, ఆదాయ ఉత్పత్తితో వ్యయాన్ని సమతుల్యం చేయడానికి మరియు రుణాలపై ఆధారపడటాన్ని తగ్గించే చర్యలు అవసరమని సూచిస్తున్నాయి.

---

1. ఏదైనా యూనిట్ యొక్క (రంగం, ఉప-రంగం, సంస్థ మొదలైనవి) స్థూల అదనపు విలువ (GVA)దేశం లేదా రాష్ట్ర మొత్తం ఉత్పత్తికి ఆ యూనిట్ సహకారాన్ని తెలియజేస్తుంది. యూనిట్ల అవుట్‌పుట్ మొత్తం విలువ నుండి అన్ని మధ్యంతరవస్తువులు మరియు సేవల విలువను తీసివేయడం ద్వారా ఇది లెక్కించబడుతుంది. 'రెండవసారి లెక్కింపుని' తొలగించడానికి ఈ విధంగా లెక్కిస్తారు. ఉదాహరణకు, ఒక సంస్థ నారింజను కొనుగోలు చేసి, నారింజ రసాన్ని విక్రయిస్తుందని భావించండి. నారింజ రసం తుది విలువలో ఇది ఇప్పటికే చేర్చబడినందున, సంస్థ స్థూల విలువను లెక్కించేటప్పుడు నారింజ విలువను తీసివేయాలి..

# 1.1 స్థూల ఆర్థిక ధోరణులు

## ముఖ్యాంశాలు

- తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఏటా అభివృద్ధి చెందుతోంది, వృద్ధిని మరియు స్థిరత్వం ను ప్రదర్శిస్తోంది. తెలంగాణ సానుకూల ధోరణిని కొనసాగిస్తూ ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూనే ఉంది.
- 2023-24లో తెలంగాణ రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (GSDP) ప్రస్తుత ధరల ప్రకారం 11.9% వృద్ధితో 14.64 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది.
- 2023-24లో, తెలంగాణలో ప్రస్తుత ధరల ప్రకారం తలసరి ఆదాయం (PCI) 3.47 లక్షల రూపాయలు, ఇది జాతీయ తలసరి ఆదాయం (రూ.1.83 లక్షలు) కంటే 1.64 లక్షల రూపాయలు ఎక్కువ.
- తెలంగాణ వ్యవసాయం మరియు అనుబంధ రంగాల యొక్క విలువ 2022-23 మరియు 2023-24 మధ్య స్థూలరాష్ట్ర అదనపు విలువ (GVA) (ప్రస్తుత ధరల)లో 4.0% వార్షిక వృద్ధిని నమోదు చేసింది. ఈ రంగం రాష్ట్ర జనాభాలో 47.3% మందికి ఉపాధిని కల్పిస్తూ, ప్రజల ఆర్థిక, జీవన ప్రమాణాలను మెరుగు పరచడంలో తోడ్పాటును అందిస్తుంది.
- తెలంగాణలో పారిశ్రామిక రంగం 2023-24 లో 10.1% వృద్ధిని సాధించింది.
- రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధానముగా దోహదపడే సేవల రంగం, 2023-24లో ప్రస్తుత ధరల ప్రకారం GVAలో గణనీయంగా 14.6% పెరుగుదలను సాధించింది.

### 1.1.1 పరిచయం

COVID-19 మహమ్మారి సమయంలో ప్రతికూల, అనిశ్చిత వాతావరణం ఉన్నప్పటికీ భౌగోళిక రాజకీయ పరిణామాలు మరియు ఆర్థిక విస్తరణ చర్యలు చేపట్టడం వలన భారత ఆర్థిక వ్యవస్థలో స్థూల ఆర్థిక అంశాలు స్థిరంగాను మరియు ఆరోగ్యంగా నిర్వహించబడ్డాయి. 2023-24 లో జాతీయ మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, భారతదేశ వాస్తవ స్థూల దేశీయ ఉత్పత్తి 7.3 శాతం వృద్ధిని నమోదు చేస్తుందని అంచనా వేసింది.

ఏప్రిల్ 2024 లో ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (IMF) ప్రచురించిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్, 2023లో అంచనా వేసిన వృద్ధి రేటుతో సరిపోలుతూ 2024లో వృద్ధిరేటు 3.2 శాతం వద్ద స్థిరంగా ఉంటుందని అంచనా వేసింది. వరల్డ్ ఎకనామిక్ ఔట్ లుక్ (WEO) ప్రొజెక్షన్ ప్రకారం జనవరి 2024 నాటికి 0.1 పాయింట్ల పెరుగుదలను సూచిస్తుంది. ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర బ్యాంకు పాలసీ రేట్లను పెంచడం అధిక రుణ భారం మధ్య ఆర్థిక మద్దతు ఉపసంహరణ, మరియు తక్కువ అంతర్లీన ఉత్పాదకత పెరుగుదల వృద్ధిని ప్రభావితం చేసే అంశాలు. గ్లోబల్ హెడ్‌లైన్ ద్రవ్యోల్బణం 2023లో వార్షిక సగటు 6.8 శాతం నుంచి 2024లో 5.9 శాతానికి తగ్గుతుందని అంచనావేసింది.

### 1.1.2 స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి[2]

స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (GSDP) ఏ సంవత్సరంలోనైనా ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి చేయబడిన అన్ని అంతిమ వస్తువుల మరియు సేవల ద్రవ్య విలువను కొలుస్తుంది. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (GSDP) అత్యంత ముఖ్యమైన ఆర్థిక సూచికలలో ఒకటి. ఎందుకంటే ఇది ఆర్థిక వ్యవస్థ సాధారణ ఆర్థిక పరిస్థితి గురించి దాని పరిమాణం మరియు వృద్ధి పరంగా సమాచారాన్ని అందిస్తుంది.

తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఎన్నోసవాళ్లను ఎదుర్కొని, నేడు దేశంలోనే అద్భుతమైన భవిష్యత్ కల్గిన రాష్ట్రముగా తనని తాను తీర్చిదిద్దుకుంది. కోవిడ్ మహమ్మారి తర్వాత 2022-23 లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చాలా రాష్ట్రాల కంటే ముందే ప్రగతిలో పునరుద్ధరణను సాధించి, 2023-24లో వృద్ధి పథంలోకి వెళ్లి గతంలోని తన స్థానాన్ని పదిలం చేసుకుంది.

ప్రపంచ మరియు జాతీయ ఆర్థిక మందగమనం మధ్య తెలంగాణ వేగవంతమైన మరియు బలమైన ఆర్థిక వృద్ధిని కనబరిచింది. 2024 లో, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 3.2% వాస్తవ వృద్ధిని నమోదు చేస్తుందని అంచనా వేయడం జరిగింది. స్టాటిస్టిక్స్ మరియు ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖ (MoSPI) విడుదల చేసిన రెండవ ముందస్తు అంచనాల ప్రకారం 2023-24లో భారత ఆర్థిక వ్యవస్థ 7.6%

2 స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని కొలుస్తుంది. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పనితీరుకు సాధారణంగా ఉపయోగించే సూచిక. సాధారణంగా వేగంగా పెరుగుతున్న GSDP ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థకు సంకేతం. GSDP అనేది అన్ని తుది వస్తువుల విలువ (e.g. కార్లు, ఆహారం, ఫర్నిచర్) మరియు సేవలు (e.g. క్షౌరికులు, టాక్సీ డ్రైవర్లు, వెయిటర్లు అందించే సేవలు) సంవత్సరంలో రాష్ట్రంలో ఉత్పత్తి చేయబడతాయి. ముఖ్యంగా, GSDP యొక్క రెండు కొలతలు ఉన్నాయిః నామమాత్ర GSDP (ప్రస్తుత ధరల వద్ద GSDP) మరియు నిజమైన GSDP. (GSDP at constant prices). నామమాత్రపు GSDP ని ప్రస్తుత సంవత్సరం ధరలను ఉపయోగించి లెక్కించగా, నిజమైన GSDP ని 'బేస్ ఇయర్' గా పేర్కొన్న ఇతర సంవత్సరాల ధరలను ఉపయోగించి లెక్కిస్తారు. (ఈ అధ్యాయం నేపథ్యంలో, బేస్ ఇయర్ 2011-12). అందువల్ల, సంవత్సరాల మధ్య నామమాత్రపు GSDPలో మార్పులు ధరలు మరియు తుది వస్తువుల పరిమాణం రెండింటిలోనూ మార్పును ప్రతిబింబిస్తాయి (e.g. కార్ల సంఖ్య) మరియు సేవలు (e.g. ఉత్పత్తి చేసిన జుట్టు కత్తిరింపుల సంఖ్య). దీనికి విరుద్ధంగా, నిజమైన GSDP లో మార్పులు ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవల పరిమాణంలో మార్పులను మాత్రమే ప్రతిబింబిస్తాయి, ఎందుకంటే అన్ని సంవత్సరాలకు ఒకే ధరలను ఉపయోగిస్తారు.

వృద్ధి నమోదు చేస్తుందని అంచనా వేసింది. అయితే 2023-24లో తెలంగాణ కూడా 7.4% వాస్తవ వృద్ధి రేటును నమోదు చేస్తుందని అంచనా వేయబడింది, ఇది దాదాపు జాతీయ సగటుకు దగ్గరగా ఉంది.

### 1.1.2.1 ప్రస్తుత ధరల వద్ద రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (GSDP)

2023-24లో, తెలంగాణ నామమాత్రపు రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (GSDP) విలువ 14.64 లక్షల కోట్లరూపాయలు కాగా, ఇది గత సంవత్సరం కంటే 11.9% వృద్ధి రేటును నమోదు చేసింది. అదే కాలంలో నామమాత్రపు GDPలో 9.1% వృద్ధిని సాధించి, జాతీయ ఆర్థిక వ్యవస్థను అధిగమించింది. ఇది తెలంగాణ, జాతీయ ఆర్థిక వ్యవస్థల మధ్య వృద్ధి రేటులో 2.8శాతం పాయింట్ల వ్యత్యాసాన్ని సూచిస్తుంది.

పటం 1.2 ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ మరియు భారతదేశ స్థూల దేశీయ ఉత్పత్తుల మధ్య మార్పులను చూపిస్తుంది. మొదటి సవరించిన అంచనాల ప్రకారం, 2022-23లో, తెలంగాణ 16.4% నామమాత్రపు GSDP వృద్ధి రేటును సాధించింది. ఇది జాతీయ నామమాత్రపు GSDP వృద్ధిరేటు14.2%తో పోలిస్తే 2.2 శాతం పాయింట్ల వ్యత్యాసాన్ని కలిగి ఉంది.

**పటం 1.2. స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ మరియు ఆల్-ఇండియా (2022-23 నుండి 2023-24 వరకు)**




Source: Ministry of Statistics and Programme Implementation (MoSPI), Government of India

పటం 1.3, 2023-24 (ముందస్తు అంచనాలు) ప్రకారం సాధారణ కేటగిరీ రాష్ట్రాల లో ప్రస్తుత ధరల వద్ద GSDP వృద్ధి రేటును వివరిస్తుంది. తమిళనాడు రాష్ట్రం 14.2% వృద్ధి రేటుతో ముందంజలో ఉండగా, తరువాతి స్థానంలో 12.8 శాతం వృద్ధి రేటుతో ఉత్తరప్రదేశ్ నిలిసింది. 11.9% వృద్ధి రేటుతో తెలంగాణ రాష్ట్రం 3వ స్థానంలో నిలిచింది.

**పటం 1.3. సాధారణ కేటగిరీ రాష్ట్రాలలో ప్రస్తుత ధరల ప్రకారం GSDP వృద్ధి రేటు (%)- 2023-24 (AE)**




Source: Ministry of Statistics and Programme Implementation (MoSPI), Government of India

కొన్నేళ్లుగా పరిశీలిస్తే, భారతదేశ స్థూల దేశీయోత్పత్తిలో తెలంగాణ సహకారం స్థిరమైన పెరుగుదలను చూపుతోంది. 2021-22లో జాతీయ GDPలో తెలంగాణ వాటా 4.80% ఉండగా ఈ వాటా 2022-23లో 4.90 శాతానికి మరియు 2023-24లో 5 శాతానికి పెరిగింది. ఈ పెరుగుదల ధోరణి తెలంగాణ యొక్క పెరుగుతున్న ఆర్థిక ప్రాముఖ్యతను మరియు జాతీయ ఆర్థిక వ్యవస్థలో రాష్ట్రం యొక్క మెరుగైన పాత్రను తెలియజేస్తుంది.

**పటం 1.4. ప్రస్తుత ధరల ప్రకారం (2021-22 నుండి 2023-24 వరకు) భారతదేశ GDPకి తెలంగాణ GSDP సహకారం**

Contribution of Telangana's GSDP to India's GDP (%)




Source: Ministry of Statistics and Programme Implementation (MoSPI), Government of India

### 1.1.2.2 స్థిర ధరల (2011-12) వద్ద రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (GSDP)

ముందస్తు అంచనాల ఆధారంగా, 2023-24 లో స్థిర ధరల (2011-12) వద్ద తెలంగాణ రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి(GSDP) మునుపటి సంవత్సరం కంటే7.4% పెరుగుదలను నమోదు చేయగా, అదే కాలంలో, జాతీయ వాస్తవ రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి(GDP) 7.6%కి పెరిగింది.

పటం 1.5, 2022-23 మరియు 2023-24లో తెలంగాణ మరియు జాతీయ ఖచ్చితమైన వృద్ధి రేటును తెలియజేస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో, తెలంగాణ వాస్తవ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి 6.9% పెరిగింది, ఇది జాతీయ జిడిపి వృద్ధి రేటు 7.0% కన్నా కొంచెం తక్కువగా ఉంది. అయితే, 2023-24లో, తెలంగాణ వాస్తవ జిడిపి వృద్ధి రేటు 7.4%కి పెరగగా మరియు జాతీయ వాస్తవ జిడిపి 7.6% పెరిగింది. భారత మరియు తెలంగాణ వాస్తవ GDP వృద్ధిరేట్ల వ్యత్యాసం 2022-23లో 0.1శాతం పాయింట్లు మరియు 2023-24లో 0.2శాతం పాయింట్ల వ్యత్యాసం మాత్రమే ఉంది, ఇది జాతీయ వృద్ధిరేటుతో, తెలంగాణ వృద్ధి రేటు కొనసాగిస్తున్న దగ్గరి అమరికను తెలియజేస్తుంది.

**పటం 1.5. స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు స్థిరమైన (2011-12) ధరలలో తెలంగాణ మరియు ఆల్-ఇండియా (2022-23 నుండి 2023-24 వరకు)**




Source: Ministry of Statistics and Programme Implementation (MoSPI), Government of India

**పటం 1.6. సాధారణ కేటగిరీ రాష్ట్రాలలో స్థిరమైన (2011-12) ధరల ప్రకారం GSDP వృద్ధి రేటు (%)-2023-24 (AE)**




Source: Ministry of Statistics and Programme Implementation (MoSPI), Government of India

### 1.1.3 తలసరి ఆదాయం[3]

తలసరి ఆదాయం అనేది ఆర్థిక శాస్త్రంలో ప్రాథమిక కొలమానం. ఇది జనాభాలో జీవన ప్రమాణాలు, ఆర్థికాభివృద్ధి మరియు సంపద పంపిణీని అంచనా వేయడానికి ఉపయోగపడుతుంది. 2023-24 సంవత్సరంలో తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,47,299గా అంచనా వేయబడింది.

2021-22, 2022-23, మరియు 2023-24 ఆర్థిక సంవత్సరాలలో జాతీయ సగటుతో పోలిస్తే తలసరి ఆదాయంలో తెలంగాణ వృద్ధిని సాధించింది. 2021-22లో తెలంగాణ తలసరి ఆదాయం 2,69,161 రూపాయలతో, జాతీయ సగటు అయిన 1,50,906 రూపాయలను అధిగమించింది. ఈ ధోరణి తరువాతి సంవత్సరాలలో కూడా కొనసాగింది. తెలంగాణ తలసరి ఆదాయం 2022-23లో 3,11,649 రూపాయలు మరియు 2023-24లో 3,47,299 రూపాయలకి పెరిగింది. సంబంధిత జాతీయ తలసరి ఆదాయంతో పోల్చినపుడు వరుసగా 1,69,496 రూపాయలు మరియు 1,83,236 రూపాయలు (పటం 1.7 చూడండి) పెరుగుదల నమోదైంది. జాతీయ సగటుతో పోల్చినపుడు తెలంగాణ తలసరి ఆదాయ వృద్ధిని సూచించే గుణకం (Multiplier effect), 2021-22లో ఉన్న 1.78, 2023-24 నాటికి 1.90 కి పెరిగింది.

3 తలసరి ఆదాయం (PCI) అనేది ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి చేయబడిన అన్ని వస్తువులు మరియు సేవల మొత్తం విలువను పౌరులందరిలో సమానంగా విభజించినట్లయితే ప్రతి వ్యక్తికి అందుబాటులో ఉండే డబ్బును కొలుస్తుంది. గమనించ దగ్గ ముఖ్యమైన విషయం ఏమిటంటే మూలధన వస్తువులు (e.g. యంత్రాలు) కాలక్రమేణా విలువలో తగ్గుతాయి. దీని కోసం సర్దుబాటు చేయడానికి, తలసరి ఆదాయాన్ని లెక్కించే ముందు తరుగుదల మొదట GSDP నుండి తీసివేయబడుతుంది.

పటం 1.7. తలసరి ఆదాయం (రూపాయలలో) ప్రస్తుత ధరలలో తెలంగాణ మరియు ఆల్-ఇండియా (2021-22 నుండి 2023-24 వరకు)




Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

### 1.1.4 రంగాల వారి విశ్లేషణ (Sectoral Analysis)

#### 1.1.4.1రంగాల వారి సహకారం[4] (Sectoral Contribution)

ఆర్థిక వ్యవస్థ స్థూలంగా మూడు కీలక రంగాలుగా వర్గీకరించబడింది - వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగం, పరిశ్రమలు (గనులు మరియు త్రవ్వకాలు కలుపుకొని) మరియు సేవలరంగం.

రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, సేవల రంగం యొక్క రాష్ట్ర స్థూల అదనపు విలువ (GSVA)కి అత్యధిక వాటాను అందించింది, తర్వాతి వరుసలో పరిశ్రమలు మరియు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు ఉన్నాయి. ముందస్తు అంచనాల ప్రకారం, 2023-24లో, ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ GSVA[5]లో సేవల రంగం 65.7%

[4] సాంప్రదాయకంగా, చర్చించిన మూడు రంగాలు ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ రంగాలు, ఇక్కడ ప్రాథమిక రంగం 'వ్యవసాయం మరియు అనుబంధ రంగం' మరియు 'మైనింగ్ & క్వారీ', ద్వితీయ రంగం 'నిర్మాణం', 'తయారీ' మరియు 'విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా మరియు ఇతర వినియోగ సేవలు', మరియు సేవా రంగం 'వాణిజ్యం, మరమ్మత్తు, హోటళ్ళు మరియు రెస్టారెంట్లు', 'రవాణా, నిల్వ, కమ్యూనికేషన్ & బ్రాడ్కాస్టింగ్కు సంబంధించిన సేవలు', 'ఆర్థిక సేవలు', 'రియల్ ఎస్టేట్, నివాస యాజమాన్యం, & వృత్తి పరమైన సేవలు', 'ప్రజా పరిపాలన' మరియు 'ఇతర సేవలు'.

వాటాను కలిగి ఉంది. తర్వాత పారిశ్రామిక రంగం గనులు మరియు త్రవ్వకాలు కలుపుకొని (18.5%) మరియు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలతో వ్యవసాయ రంగం (15.8%) వాటాను కలిగి ఉంది.

**పటం 1.8. తెలంగాణ ప్రస్తుత ధరల ప్రకారం GSVA యొక్క రంగాల కూర్పు(%లో) (2021-22 నుండి 2023-24 వరకు)**




Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

రాష్ట్ర GSVA లో ప్రతీ రంగం యొక్క వాటాల ధోరణి పటం 1.8లో చూపబడింది. 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి 2023-24 వరకు, తెలంగాణ రాష్ట్ర స్థూల అదనపు విలువ (GSVA) రంగాల వారిగా మారుతున్న ఆర్థిక ముందు చూపును ప్రతిబింబిస్తుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో, వ్యవసాయం మరియు అనుబంధ రంగం GSVAలో 18.0% గా ఉండేది. ఇది 2022-23లో స్వల్పంగా తగ్గి 17.0%కి మరియు 2023-24లో 15.8%కి తగ్గింది. 2021-22లో, పరిశ్రమల రంగం 19.8% సహకారం అందించి ముఖ్యమైన పాత్రను పోషించింది. ఇది 2022-23 లో 18.8% కి మరియు 2023-24లో 18.5%కి తగ్గింది. వాణిజ్యం, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, బీమా, రియల్ ఎస్టేట్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మరియు ఇతర సేవల వంటి సేవల రంగంలో స్థిరమైన వృద్ధిని సాధించడమే కాకుండా, 2021-22లో 62.2% కి, 2022-23లో 64.2%కి పెరిగి, 2023-24 నాటికి 65.7%కి పెరిగింది. ఈ ధోరణి అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గూర్చి నొక్కి చెబుతుంది. సేవల రంగం ఆధిపత్యం కొనసాగిస్తున్న చోట, వ్యవసాయ మరియు పరిశ్రమలలో గణనీయమైన ఉనికిని కొనసాగిస్తూ సేవా ఆధారిత ఆర్థిక వ్యవస్థ వైపు మళ్లడాన్ని సూచిస్తుంది. పటం 1.9 లో మూడు రంగాల నుండి వచ్చే GVAలో భారతదేశ వాటాను సూచిస్తుంది. రాష్ట్ర GSVA లో వ్యవసాయం మరియు అనుబంధ రంగం వాటా 2014-15లో 16.3%ఉండగా, అది 2023-24 నాటికి 15.8%కి తగ్గింది, అదే సమయంలో జాతీయ GVAలో దాని వాటా 18.2% నుండి 17.6%కి తగ్గింది.

**పటం 1.9. ఆల్-ఇండియా ప్రస్తుత ధరల ప్రకారం GVA యొక్క రంగాల కూర్పు(%లో) (2021-22 నుండి 2023-24 వరకు)**




Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

[5] ఏదైనా యూనిట్ (రంగం, ఉప రంగం, సంస్థ మొదలైనవి) యొక్క స్థూల విలువ జోడింపు (GVA) ఒక దేశం లేదా రాష్ట్రం యొక్క మొత్తం ఉత్పత్తికి ఆ యూనిట్ యొక్క సహకారాన్ని కొలుస్తుంది. అన్ని మధ్యంతర వస్తువులు మరియు సేవల విలువను యూనిట్ల అవుట్పుట్ మొత్తం విలువ నుండి తీసివేయడం ద్వారా ఇది లెక్కించబడుతుంది. ఏదైనా 'డబుల్ కౌంటింగ్' ను తొలగించడానికి ఇది జరుగుతుంది. ఉదాహరణకు, ఒక సంస్థ నారింజలను కొనుగోలు చేసి నారింజల రసాన్ని విక్రయిస్తుందని అనుకుందాం. సంస్థ యొక్క స్థూల విలువను లెక్కించేటప్పుడు నారింజల విలువను తీసివేయాలి, ఎందుకంటే ఇది ఇప్పటికే నారింజ రసం యొక్క తుది విలువలో చేర్చబడింది.

పటం 1.8 మరియు 1.9లో పారిశ్రామిక రంగం వాటా భారతదేశ ఆర్థిక వ్యవస్థకు అందిస్తున్న దానికంటే తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు తక్కువ తోడ్పడుతుందని తెలియజేస్తుంది. ఈ రంగం ఉపాధి కల్పనకు ప్రధాన వనరుగా ఉన్నందున ఈ రంగాన్ని మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. 2023-24లో స్థూల రాష్ట్ర అదనపు విలువలో సేవా రంగం 65.7% వాటాను కలిగి ఉంది. ఇది తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన రంగాలలో ఒకటి, ఈ రంగం యొక్క రాష్ట్ర నామమాత్రపు GSVA (65.7%)లో దీని వాటా భారతదేశ నామమాత్రపు GVA (54.9%)లో వాటా కంటేఎక్కువ.

### 1.1.4.2 రంగాలవారి వృద్ధి రేట్లు (సెక్టోరల్ గ్రోత్ రేట్లు)

పటం1.10 తెలంగాణ మరియు భారత దేశం లో వరుసగా 2021-22 నుండి 2023-24 వరకు ప్రస్తుత ధరల ప్రకారం రంగాలవారి వృద్ధి రేట్లను తెలియజేస్తుంది. అయితే పటం 1.11 ప్రకారం తెలంగాణ మరియు భారత దేశం లో ప్రస్తుత ధరల ప్రకారం GSVA వృద్ధి రేటుకు రంగాలవారి సహకారాన్ని తెలియజేస్తుంది.

**పటం 1.10. GSVA/GVA రంగాల వారీగా ప్రస్తుత ధరల ప్రకారం వృద్ధి రేటు తెలంగాణ మరియు ఆల్-ఇండియా (2021-22 నుండి 2023-24)**




Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

2020-21 లో కోవిడ్ మహమ్మారి వల్ల తీవ్రంగా దెబ్బతిన్న తర్వాత 2021-22లో భారతదేశంలో పరిశ్రమల మరియు సేవల రంగాలు సాధించిన మెరుగైన పునరుద్ధరణ 2023-24 సంవత్సరంలో కూడా కొనసాగింది. మునుపటి సంవత్సరంతో పోలిస్తే సేవల రంగంలో వృద్ధి రేటు 2023-24లో తగ్గింది (2022-23లో 18.3% ఉండగా 2023-24లో 9.5%). 2023-24లో పరిశ్రమల రంగం 7.9% వృద్ధి రేటును నమోదు చేసింది. అయితే, ఈ వృద్ధి అంతకు ముందు సంవత్సరం వృద్ధి కంటే 1.2 శాతం పాయింట్లు తక్కువగా ఉండడానికి కారణం, పాక్షికంగా ప్రపంచ వ్యాప్తంగా పంపిణీ లోని అవాంతరాలుగా చెప్పవచ్చు. 2023-24లో భారతదేశంలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు 4.6% వృద్ధిని సాధించాయి, ఇది 2022-23లో వృద్ధి రేటు (9.4%) కంటే 4.8 శాతం తక్కువ (పటం 1.10 చూడండి).

తెలంగాణలో, కోవిడ్ మహమ్మారి సమయంలో వ్యవసాయం మరియు అనుబంధ రంగంలో సాధించిన బలమైన వృద్ధి 2022-23లో కూడా కొనసాగింది, కానీ 2023-24లో మాత్రం పూర్తిగా క్షీణించింది. 2022-23లో, ఈ రంగం యొక్క వృద్ధి 9.7%తో పోలిస్తే, 2023-24లో 4.0% మాత్రమే వృద్ధిని సాధించింది, రెండు సంవత్సరాల మధ్య 5.7 శాతం పాయింట్ల తగ్గుదల (పటం 1.10 చూడండి) నమోదైంది. 2020-21లో మహమ్మారి నుండి కోలుకున్న తెలంగాణలో పారిశ్రామిక రంగం వాటా 2023-24లో 10.1% వృద్ధి చెందింది (పటం1.10 చూడండి). 2022-23తో పోలిస్తే 2023-24లో కూడా పారిశ్రామిక రంగం వృద్ధి రేటు భారత జాతీయ ధోరణి మాదిరిగానే తెలంగాణలో కూడా తక్కువగా నమోదైంది. ఈ క్షీణతకు ప్రధాన కారణం ప్రపంచ ఆర్థిక అస్థిర స్థితిగతులు మరియు ప్రపంచవ్యాప్తంగా పంపిణీ లో ఏర్పడ్డ అంతరాయాలతో పాటు వివిధ ఇతర కారకాలు కూడా కారణమని చెప్పవచ్చు. తెలంగాణలోని సేవల రంగం 2023-24లో ప్రస్తుత ధరల ప్రకారం GSVAలో 14.6% వృద్ధిని సాధించింది (పటం 1.10 చూడండి), ఇది జాతీయ వృద్ధి రేటు కంటే 9.5% ఎక్కువ.

**పటం 1.11. GSVA/GVA వృద్ధికి ప్రస్తుత ధరల ప్రకారం రంగాల వాటా తెలంగాణ & ఆల్-ఇండియా (2021-22 నుండి 2023-24 వరకు)**




Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

### 1.1.4.3 అదనపు స్థూల విలువ వృద్ధి రేటుకు రంగాలవారి వాటా

పటం 1.11, 2021-22 మరియు 2023-24 మధ్య తెలంగాణ మరియు భారతదేశంలో ప్రస్తుత ధరల వద్ద GVA వృద్ధి రేటులో మూడు రంగాల సహకారాన్ని ప్రతిబింబిస్తుంది. తెలంగాణలో, GSVA వృద్ధి ప్రధానంగా సేవా రంగ వృద్ధి ద్వారా వస్తుంది, జాతీయ స్థాయిలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుంది.

2021-22 నుండి 2023-24 వరకు తెలంగాణలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాల వృద్ధి రేటు 1.2% నుండి 0.7%కి పడిపోయి క్షీణతను చవిచూసింది. ఇది రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి యొక్క మందగమనాన్ని సూచిస్తుంది. అదేవిధంగా, పారిశ్రామిక రంగం కూడా 3.0% నుండి 1.9%కి తగ్గి అసాధారణ క్షీణతను చవిచూసింది. ఈ సంవత్సరాల్లో పారిశ్రామిక కార్యకలాపాలలో సవాళ్లనుండి నెమ్మదిగా అదిగమించే వృద్ధిని ఇది సూచిస్తుంది. అత్యంత ముఖ్యమైన వాటాను అందించే సేవా రంగం కూడా 14.4% నుండి 9.4%కి తగ్గి, సేవా ఆధారిత ఐటీ, ఆరోగ్య సంరక్షణ మరియు ఆర్థిక సేవల పరిశ్రమలలో మితమైన వృద్ధిని ప్రతిబింబిస్తుంది. 2021-22 నుండి 2023-24 వరకు జాతీయ స్థాయిలో, వ్యవసాయం మరియు అనుబంధ రంగం క్షీణత ధోరణిని కనబరిచింది, ఇది 2.2% నుండి 0.8%కి తగ్గింది, ఇది వ్యవసాయ ఉత్పత్తిలో తక్కువ వృద్ధిని సూచిస్తుంది. అదేకాలంలో, పరిశ్రమల రంగం వాటా కూడా 6.9% నుండి 2.2%కి తగ్గింది, తయారీ మరియు పారిశ్రామిక కార్యకలాపాలలో సవాళ్లను మరియు అతి తక్కువ విస్తరణను సూచిస్తున్నాయి. ఒక ముఖ్యమైన పాత్రను కొనసాగిస్తున్న, సేవల రంగం కూడా 9.6% నుండి 5.2%కి క్షీణతను చవిచూసింది. ఇది ఐటీ, ఆర్థిక మరియు ఆతిథ్యం వంటి సేవా-ఆధారిత పరిశ్రమలలో కూడా సహేతుకమైన వృద్ధిని ప్రతిబింబిస్తుంది. 2021-22 నుండి 2023-24 మధ్య ధోరణులను పటం1.11 చూపుతుంది.

## 1.1.5 జిల్లా స్థాయి సూచికలు

### 1.1.5.1 స్థూల జిల్లా స్థాయి ఉత్పత్తి (GDDP)

రాష్ట్ర GSDPకి జిల్లా స్థాయి సహకారం అనేది రాష్ట్రంలోని వివిధ జిల్లాల సాపేక్ష ఆర్థిక పరిమాణాలను అర్థం చేసుకోవడానికి ఉపయోగించే ముఖ్యమైన కొలమానం. పటం 1.12లో చూపినట్లుగా, తెలంగాణ GSDPకి అన్ని జిల్లాల వాటా అనేది సమానంగా ఉండదు. అయితే, 2022-23లో 33 జిల్లాల్లో 16 జిల్లాలు జాతీయ నామమాత్రపు GDP వృద్ధి రేటు (14.2%) కంటే ఎక్కువ వృద్ధి రేటును నమోదు చేశాయి.

### 1.1.5.2 తలసరి ఆదాయం

2022-23 సంవత్సరంలో తెలంగాణలోని మొత్తం 33 జిల్లాల తలసరి ఆదాయాన్ని పటం 1.13 ప్రతిబింబిస్తుంది. 33 జిల్లాల తలసరి ఆదాయం (PCI)లో వ్యత్యాసం ఉన్నప్పటికీ, 2022-23లో దేశ తలసరిఆదాయం (రూ. 1,69,496) కంటే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు ఎక్కువ తలసరి ఆదాయాన్ని కలిగి ఉన్నాయి. 2022-23లో రాష్ట్రంలో అత్యధిక తలసరి ఆదాయం కలిగిన జిల్లా రంగారెడ్డి (రూ.9,46,862). రంగారెడ్డి జిల్లా యొక్క తలసరి ఆదాయం ఆ సంవత్సరపు జాతీయ తలసరి ఆదాయం కంటే 5 రెట్లు ఎక్కువ.

ఈ సమాచారం వివిధ ప్రాంతాల మధ్య వ్యత్యాసాలను వెల్లడిస్తుంది. హైదరాబాద్ మరియు చుట్టు పక్కల ఉన్న జిల్లాలు అత్యధిక తలసరి ఆదాయం ఉన్న జిల్లాలుగా, ప్రధాన ఆర్థిక

## పటం 1.12. తెలంగాణ జిల్లాలలో ప్రస్తుత ధరల వద్ద స్థూల జిల్లా స్థాయి ఉత్పత్తి (GDDP) (2022-23 FRE)

**GDDP (Rs. Crore)**

- 6,914 to 20,000
- 20,001 to 40,000
- 40,001 to 80,000
- 80,001 to 2,83,419




| District | GDDP (Rs. Crore) | District | GDDP (Rs. Crore) |
|---|---|---|---|
| Rangareddy | 2,83,419 | Mancherial | 21,395 |
| Hyderabad | 2,28,623 | Nagarkurnool | 21,277 |
| Medchal-Malkajgiri | 88,867 | Jagtial | 21,217 |
| Sangareddy | 60,401 | Vikarabad | 19,840 |
| Nalgonda | 50,616 | Warangal | 18,887 |
| Khammam | 40,803 | Mahabubabad | 18,172 |
| Nizamabad | 36,536 | Adilabad | 17,190 |
| Bhadradri | 34,215 | Nirmal | 16,956 |
| Suryapet | 30,003 | Jogulamba Gadwal | 14,219 |
| Mahabubnagar | 28,960 | Wanaparthy | 14,151 |
| Siddipet | 28,030 | Jayashankar | 13,809 |
| Karimnagar | 26,603 | Jangaon | 13,593 |
| Yadadri | 24,611 | Narayanpet | 12,980 |
| Hanumakonda | 23,869 | Rajanna Sircilla | 12,778 |
| Medak | 23,558 | Kumuram Bheem | 11,136 |
| Peddapalli | 22,353 | Mulugu | 6,914 |
| Kamareddy | 22,053 | | |

Source: Directorate of Economics and Statistics, Government of Telangana

## పటం 1.13. తెలంగాణ జిల్లాలలో ప్రస్తుత ధరల ప్రకారం తలసరి ఆదాయం (PCI) (2022-23 FRE)

**Per-Capita Income (Rs.)**

- 1,80,241 to 2,00,000
- 2,00,001 to 3,00,000
- 3,00,001 to 4,00,000
- 4,00,001 to 9,46,862




| District | PCI (Rs.) | District | PCI (Rs.) |
|---|---|---|---|
| Rangareddy | 9,46,862 | Jangaon | 2,17,277 |
| Hyderabad | 4,94,033 | Nagarkurnool | 2,10,915 |
| Sangareddy | 3,22,394 | Wanaparthy | 2,09,390 |
| Medchal-Malkajgiri | 2,95,514 | Nirmal | 2,03,326 |
| Jayashankar | 2,71,555 | Adilabad | 2,03,283 |
| Yadadri | 2,67,605 | Mahabubabad | 1,99,588 |
| Bhadradri | 2,64,408 | Jogulamba Gadwal | 1,98,553 |
| Nalgonda | 2,62,330 | Mulugu | 1,97,539 |
| Mahabubnagar | 2,61,346 | Narayanpet | 1,97,020 |
| Medak | 2,55,263 | Nizamabad | 1,96,898 |
| Khammam | 2,44,647 | Rajanna Sircilla | 1,95,479 |
| Siddipet | 2,35,218 | Kamareddy | 1,92,329 |
| Peddapalli | 2,31,766 | Hanumakonda | 1,86,784 |
| Suryapet | 2,31,041 | Jagtial | 1,83,094 |
| Warangal | 2,22,640 | Kumuram Bheem | 1,81,825 |
| Karimnagar | 2,22,628 | Vikarabad | 1,80,241 |
| Mancherial | 2,19,601 | | |

Source: Directorate of Economics and Statistics, Government of Telangana

కేంద్రాలుగా ప్రత్యేకంగా ప్రతిబింబిస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, వికారాబాద్, కుమురం భీమ్ మరియు జగిత్యాల వంటి జిల్లాలు తక్కువ తలసరి ఆదాయాన్ని చూపుతున్నాయి. ఇది తులనాత్మకంగా తక్కువ ఆర్థిక అభివృద్ధి లేదా తక్కువ స్థాయి పారిశ్రామికీకరణ మరియు పట్టణీకరణను సూచిస్తుంది. జిల్లాల తలసరి ఆదాయాలలో అసమానతలకు పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, వ్యవసాయ ఉత్పాదకత మరియు మౌళిక వసతుల అభివృద్ధి ప్రభావితం చేసే అంశాలు కాగా, ఈ వ్యత్యాసాలు తెలంగాణ విభిన్న ఆర్థిక దుస్థితిని సూచిస్తుంది.

### 1.1.6 ఉపాధి

నిరంతరం పెరుగుతున్న ఉపాధి అవకాశాలు పౌరుల జీవితాల లో ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన అంశం గా చెప్పవచ్చు. ఇది పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ కి తన అవసరాన్ని తెలియజేస్తుంది. ఇది మూడు కీలక సూచికలను ఉపయోగించి కొలుస్తారు: లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ (LFPR), వర్కర్ పాపులేషన్ రేషియో (WPR) మరియు నిరుద్యోగిత రేటు (UR). ఈ సూచికలన్నింటిలో తెలంగాణ పనితీరు బాగానే ఉంది.

#### 1.1.6.1 శ్రామిక శక్తి పాల్గొనే రేటు (లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్) (LFPR))

శ్రామిక శక్తి పాల్గొనే రేటు 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు గల వారు ఉపాధిలో పాల్గొన్నారా లేదా ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారా అనే వారి శాతాన్ని కొలుస్తుంది. అధిక లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ అనేది ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి పట్ల విశ్వాసానికి సూచిక. తెలంగాణ కార్మిక శక్తి భాగస్వామ్య రేటు చురుకైన శ్రామిక శక్తి భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తూ, ఆర్థిక చైతన్యానికి దోహదం చేస్తుంది. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (PLFS) ప్రకారం 2022-23లో మొత్తంగా కార్మిక శక్తి భాగస్వామ్య రేటు తెలంగాణలో 66.5% ఉండగా, జాతీయ స్థాయిలో 61.6% ఉంది (పటం 1.14 చూడండి). తెలంగాణ గ్రామీణ మరియు పట్టణ శ్రామిక శక్తి భాగస్వామ్యం రేట్లు రెండూ జాతీయ శ్రామిక శక్తి రేటు కంటే వరుసగా 8.9 మరియు 0.5 శాతం పాయింట్లు ఎక్కువగా ఉన్నాయి. పురుషుల శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు, తెలంగాణ లో 81.8% (పటం 1.15 చూడండి) ఉండి, జాతీయ స్థాయి పురుషుల శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు 83.2% కంటే కొంచెం తక్కువగా ఉంది. జాతీయ స్థాయి ధోరణులతో పోలిస్తే తెలంగాణలోని శ్రామికశక్తిలో ముఖ్యంగా మహిళలు మరియు గ్రామీణ వర్గాలలో మరింత చురుకైన భాగస్వామ్యం లభిస్తుంది. మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు జాతీయ స్థాయి (39.8%) కంటే తెలంగాణలో (50.4%) గణనీయంగా ఎక్కువగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో తెలంగాణ మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు (62.4%) కాగా, అది, జాతీయ సగటు (44.3%) కన్నా 18.1 శాతం అధికం. ఇది తెలంగాణ పట్టణ ప్రాంతాల్లో 30.8% కలిగి ఉండి, జాతీయ స్థాయితో పోల్చినపుడు 28.3% గా నమోదై 2.5 శాతం పాయింట్లతో అధికంగా ఉంది (పటం 1.16 చూడండి).

**పటం 1.14. గ్రామీణ-పట్టణాల వారీగా తెలంగాణ మరియు అఖిల భారత కార్మిక శక్తి భాగస్వామ్య రేటు (2022-23)**




Source: Periodic Labour Force Survey, 2022-23

**పటం 1.15. లింగ ప్రాతిపదికన తెలంగాణ మరియు అఖిల భారత కార్మిక శక్తి భాగస్వామ్య రేటు (2022-23)**




Source: Periodic Labour Force Survey, 2022-23

**పటం 1.16. తెలంగాణ మరియు అఖిల భారత గ్రామీణ-పట్టణాలలో లింగ వారీగా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు (2022-23)**




Source: Periodic Labour Force Survey, 2022-23

### 1.1.6.2 కార్మికుల (శ్రామిక) జనాభా నిష్పత్తి (WPR)[6]

కార్మికుల జనాభా నిష్పత్తి జనాభాలో ఉపాధి పొందుతున్న వ్యక్తుల శాతాన్ని తెలుపుతుంది. జనాభా నైపుణ్యాలు మరియు అవసరాలకు సరిపోయే ఉద్యోగాలను, ఆర్థిక వ్యవస్థ ఉత్పత్తి చేస్తుందని, అధికంగా పెరుగుతున్న కార్మికుల జనాభా నిష్పత్తిని ఇది సూచిస్తుంది. గ్రామీణ, పట్టణ మరియు లింగ-నిర్దిష్ట విభాగాలలో సానుకూల ధోరణులతో తెలంగాణ శ్రామిక శక్తి భాగస్వామ్యం బలంగా ఉంది.

2022-23లో 15-59 ఏళ్ల కేటగిరీకి సంబంధించి తెలంగాణ శ్రామిక జనాభా నిష్పత్తి (WPR) 63.4%గా ఉంది. శ్రామిక శక్తి పాల్గొనే రేటు విషయంలో మాదిరిగానే, తెలంగాణ శ్రామిక జనాభా నిష్పత్తి కూడా 2022-23 లో జాతీయ శ్రామిక జనాభా నిష్పత్తి (59.5%) కంటే ఎక్కువగా ఉంది. తెలంగాణ గ్రామీణ కార్మికుల జనాభా నిష్పత్తి (పటం 1.17), జాతీయ గ్రామీణ శ్రామిక జనాభా నిష్పత్తి కంటే 8.5 శాతం అధికం. అలాగే, తెలంగాణ పట్టణ కార్మికుల జనాభా నిష్పత్తి జాతీయ స్థాయిలో కంటే 0.9 శాతం పాయింట్లు తక్కువగా ఉంది. ఇది జాతీయ సగటుతో పోలిస్తే పట్టణ ఉపాధి పరిస్థితి కొంచెం బలహీనంగా ఉందని సూచిస్తుంది. తెలంగాణలో పురుషుల శ్రామిక జనాభా నిష్పత్తి, జాతీయ సగటు కంటే కొంచెం తక్కువగా ఉంది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలు గణనీయమైన విచలనాన్ని చూపుతున్నాయి. పటం 1.18 లో చూపిన విధంగా తెలంగాణలో పురుషుల శ్రామిక జనాభా రేట్ (MWPR) 77.7 శాతంగా నమోదైంది, ఇది జాతీయ సగటు 80.2%తో పోలిస్తే 2.5 శాతం పాయింట్లు తక్కువ. తెలంగాణ కార్మిక జనాభా నిష్పత్తి (WPR) పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో, జాతీయ స్థాయిలో కంటే వరుసగా 3.4 మరియు 1.2 శాతం పాయింట్లు తక్కువ విలువలను నమోదు చేశాయి.

**పటం 1.17. గ్రామీణ-పట్టణాల వారీగా తెలంగాణ మరియు అఖిల భారత కార్మిక జనాభా నిష్పత్తి (WPR) (2022-23)**




Source: Periodic Labour Force Survey, 2022-23

[6] ఇక్కడ నివేదించబడిన గణాంకాలు 15 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల పని చేసే వయస్సు గల జనాభాకు సాధారణ స్థితి ప్రకారం LFPR ప్రతిబింబిస్తాయి. WPR మరియు UR లకు అదే లక్షణాలు వర్తిస్తాయి.

మరోవైపు, తెలంగాణ రాష్ట్రంలో మహిళా శ్రామిక జనాభా నిష్పత్తి (FWPR) 48.4% గా ఉండి, దేశవ్యాప్తంగా ఉన్న మహిళల శ్రామిక జనాభా నిష్పత్తి 38.5%తో పోలిస్తే 9.9 శాతం ఎక్కువ మహిళల శ్రామిక జనాభా నిష్పత్తి తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో 61.0% ఉండగా, భారతదేశంలో మాత్రం 43.4% గా ఉండి 17.6 శాతం పాయింట్లు అధికంగా ఉంది (పటం 1.19 చూడండి). జాతీయ సగటు కంటే తెలంగాణలో ఎక్కువ మంది మహిళలు చురుగ్గా పనిచేస్తున్నారని లేదా ఉపాధిని వెతుక్కుంటున్నారని ఇది సూచిస్తుంది.

**పటం 1.18. లింగ ప్రాతిపదికన తెలంగాణ మరియు అఖిల భారత కార్మిక జనాభా నిష్పత్తి (2022-23)**




Source: Periodic Labour Force Survey, 2022-23

**పటం 1.19. లింగ ప్రాతిపదికన గ్రామీణ-పట్టణాల వారీగా తెలంగాణ మరియు అఖిల భారత కార్మిక జనాభా నిష్పత్తి (WPR) (2022-23)**




Source: Periodic Labour Force Survey, 2022-23

### 1.1.6.3 నిరుద్యోగిత రేటు (UR)

నిరుద్యోగ రేటు (UR) అనేది కార్మిక శక్తిలో నిరుద్యోగుల శాతం. ఇది పని చేయని శ్రామిక శక్తి నిష్పత్తిని ప్రతిబింబిస్తుంది కానీ చురుకుగా పని కోరుతుంది. జాతీయ సగటుతో పోల్చితే తెలంగాణలో అధిక శ్రామిక శక్తి భాగస్వామ్య రేట్లు (LFPR) ఉన్నప్పటికీ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో మరియు రెండు లింగ స్వభావాల మధ్య కూడా నిరుద్యోగిత రేటు ఎక్కువగా ఉంది. శ్రామిక శక్తిలో నిర్ణయాత్మక భాగస్వామ్యం ఉన్నప్పటికీ, అందుబాటులో ఉన్న శ్రామిక శక్తిని తగిన ఉద్యోగ అవకాశాలతో సరిపోల్చడంలో సవాళ్లు ఉండవచ్చని, ఇది జాతీయ సగటు కంటే రాష్ట్రంలో నిరుద్యోగిత రేటుకు దారితీస్తుందని ఇది సూచిస్తుంది. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే డేటా ప్రకారం 2022-23 నాటికి, తెలంగాణలో పని చేసే వయస్సు గల జనాభాలో (15-59 ఏళ్లు) నిరుద్యోగిత రేటు భారతదేశంలో కంటే ఎక్కువగా ఉంది. తెలంగాణలో గ్రామీణ మరియు పట్టణ నిరుద్యోగిత రేటు రెండూ జాతీయ స్థాయిల కంటే ఎక్కువగా ఉన్నాయి (పటం 1.20 చూడండి). తెలంగాణలో పురుషుల నిరుద్యోగిత రేటు భారతదేశం కంటే 1.3 శాతం పాయింట్ల పెరుగుదలను తెలియజేస్తుంది (పటం 1.21 చూడండి). పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో, తెలంగాణ నిరుద్యోగిత రేటు జాతీయ సగటు కంటే వరుసగా 2.4 మరియు 0.5 శాతం పాయింట్లు ఎక్కువగా ఉంది. మహిళా నిరుద్యోగ రేటుకు సంబంధించి, తెలంగాణ 0.8 శాతం పాయింట్లతో జాతీయ స్థాయినే మించిపోయింది. ఈ సందర్భంలో, తెలంగాణలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో స్త్రీల నిరుద్యోగిత రేటు భారతదేశం కంటే వరుసగా 1.9 మరియు 0.2 శాతం పాయింట్లు ఎక్కువగా నిలిచింది (పటం 1.22 చూడండి).

పటం 1.20. గ్రామీణ-పట్టణాల వారీగా తెలంగాణ మరియు అఖిల భారత నిరుద్యోగ రేటు




Source: Periodic Labour Force Survey, 2022-23

పటం 1.21. తెలంగాణ మరియు అఖిల భారతంలో లింగ ప్రాతిపదికన నిరుద్యోగ రేటు (2022-23)




Source: Periodic Labour Force Survey, 2022-23

పటం 1.22. లింగ ప్రాతిపదికన గ్రామీణ-పట్టణాల వారీగా తెలంగాణ మరియు అఖిల భారతంలో నిరుద్యోగ రేటు (2022-23)




Source: Periodic Labour Force Survey, 2022-23

పటం 1.23. గ్రామీణ-పట్టణాల వారీగా తెలంగాణలో నిరుద్యోగ రేటు (2021-22 and 2022-23)




Source: Periodic Labour Force Surveys, 2021-22 and 2022-23

పటం 1.24. లింగ ప్రాతిపదికన తెలంగాణలో నిరుద్యోగ రేటు (2021-22 and 2022-23)




Source: Periodic Labour Force Surveys, 2021-22 and 2022-23

పటం 1.25. తెలంగాణలో ప్రస్తుత వారపు స్థితి ప్రకారం పట్టణ నిరుద్యోగ రేటు




Source: Quarterly Periodic Labour Force Survey

2021-22తో పోలిస్తే, 2022-23లో తెలంగాణ నిరుద్యోగిత రేటు 0.1% పెరిగింది. ( పటం 1.23 చూడండి). పురుషులకు నిరుద్యోగం రేటు 0.8 శాతం పాయింట్లు పెరిగింది. అయితే స్త్రీల విషయంలో,

1.0% శాతం పాయింట్ల క్షీణత కనబర్చింది (పటం 1.24 చూడండి). జనవరి-మార్చి, 2023 మరియు జనవరి-మార్చి, 2024 త్రైమాసికాల మధ్య ప్రస్తుత వారాంతపు పట్టణ నిరుద్యోగిత రేటులో 0.4 శాతం పెరుగుదలను ప్రతిబింబిస్తుంది (పటం 1.25 చూడండి).

### 1.1.6.4 ఆర్థిక వ్యవస్థలోని ప్రధాన రంగాలలో ఉపాధి

మొత్తం పని చేసే వయోజనుల లో వ్యవసాయరంగం 47.3% మందికి ఉపాధి కల్పిస్తూ, అన్ని రంగాలలో అతిపెద్ద జీవనోపాధిని కల్పించే రంగం గా నిలుస్తున్నది. ఆ తరువాత, సేవల రంగం మరియు పరిశ్రమల రంగం వరుసగా 33% మరియు 19.7% మందికి ఉపాధిని కలిపిస్తుంది.

**పటం 1.26. తెలంగాణ మరియు అఖిల భారతంలో రంగాల వారీగా ఉపాధి (2022-23)**




Source: Periodic Labour Force Survey, 2022-23

### 1.1.6.5 ఉపాధి నిబంధనలు

రాష్ట్రంలోని కార్మికులకు అందుబాటులో ఉన్న ఉపాధి నిబంధనలు కాలక్రమేణా మెరుగుపడ్డాయి (పటం 1.27 చూడండి). 2021-22 మరియు 2022-23 మధ్య వ్రాతపూర్వక ఒప్పందాలతో రెగ్యులర్ వేతనం/వేతనాలు పొందే ఉద్యోగులు 45.1% నుండి 59.2%కి పెరుగుదల. 2022-23లో, 67.6% మంది, 2021-22లో 59.7% మంది. కార్మికులు వేతనంతో కూడిన సెలవులకు అర్హులు. 2021-22లో 53.3% మంది నుండి 2022-23లో 61.1% మంది కార్మికులు పెన్షన్‌లు మరియు ఆరోగ్య సంరక్షణ పొందే సామాజిక భద్రతా ప్రయోజనాలను పొందారు. సాధారణ వేతనం/జీతం పొందే ఉద్యోగులలో చెల్లింపు సెలవులు పొందే వారి సంఖ్య 7.9 శాతం పెరుగుదల మరియు సామాజిక భద్రతా ప్రయోజనాలను పొందుతున్న వ్యక్తులలో 7.8 శాతం పాయింట్ల పెరుగుదల ఉంది.

**పటం 1.27. తెలంగాణలో వ్యవసాయేతర రంగంలో శాశ్వత మరియు జీతంతో కూడిన ఉద్యోగాల ఉపాధి నిబంధనలు (2021-22 నుండి 2022-23)**




Source: Periodic Labour Force Surveys, 2021-22 and 2022-23

### 1.1.7 ప్రగతి వైపు

ఆర్థిక సూచీల పరంగా తెలంగాణ అనేక భారతీయ రాష్ట్రాలను అధిగమించింది. ప్రత్యేకించి, తలసరి ఆదాయం మరియు స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి వృద్ధిలో రాష్ట్రం చాలా పురోగమిస్తుంది. రాష్ట్రం (వ్యాపార)లో పెట్టుబడుల వాతావరణాన్ని మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక రంగాలలో - నిర్దిష్ట కార్యక్రమాలను చేపట్టాలని యోచిస్తోంది.

# 1.2 ప్రభుత్వ విత్తం (పబ్లిక్ ఫైనాన్స్)

## ముఖ్యాంశాలు

ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ అంచనాలు 2024-25

- 2023-24లో సవరించిన అంచనాల ప్రకారం ఖర్చు చేసిన వ్యయం 2,24,625 కోట్ల రూపాయలు కాగా, 2024-25 బడ్జెట్ అంచనాల ప్రకారం మొత్తం వ్యయం 22.8% పెరిగి 2,75,891 కోట్ల రూపాయలకు పెరిగింది.
- బడ్జెట్‌లో మూలధన వ్యయం కోసం రూ.29,669 కోట్లు కేటాయించారు. ఇది 2023-24 (సవరించిన అంచనాల) లో అయిన మూలధన వ్యయం రూ.24,178 కోట్ల కంటే 22.7% పెరుగుదలను సూచిస్తుంది.
- 2023-24 (సవరించిన అంచనాలు) లో 17,81,73 కోట్ల రూపాయలు రెవెన్యూ రాబడులు రాగా, 2024-25 (బడ్జెట్ అంచనాలు) నకు అంచనా వేసిన రెవెన్యూ రాబడులు 2,05,602 కోట్ల రూపాయలకు పెరిగి, రెవెన్యూ రాబడుల్లో 15.4% గణనీయమైన పెరుగుదల నమోదుచేసింది.
- 2023-24 (సవరించిన అంచనాలు) లో రాష్ట్రానికి పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం 1,18,195 కోట్ల రూపాయలు కాగా, 2024-25 (బడ్జెట్ అంచనాల) లో 16.9% పెరిగి 1,38,228 కోట్ల రూపాయలకు పెరుగుతుందని అంచనా వేయబడింది.
- అభయ హస్తం (ఆరు హామీలు) కార్యక్రమం కింద, రాష్ట్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గాను 53,196 కోట్ల రూపాయలను కేటాయించింది.
- 2024-25 బడ్జెట్ కేటాయింపుల్లో అధికంగా, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖకు 40,080 కోట్ల రూపాయలను కేటాయించగా, వ్యవసాయానికి 19,746 కోట్ల రూపాయలు, నీటి పారుదల రంగానికి 28,024 కోట్ల రూపాయలు కేటాయించారు.
- 2024-25 బడ్జెట్‌లో 21,389 కోట్ల రూపాయలను విద్యకు కేటాయించగా, ఆరోగ్య రంగానికి 11,500 కోట్ల రూపాయలు కేటాయించారు.
- 2024-25 బడ్జెట్‌లో 21,874 కోట్ల రూపాయలు షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి, షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి 13,313 కోట్ల రూపాయలు, వెనకబడిన తరగతుల సంక్షేమానికి 8,000 కోట్ల రూపాయలు మరియు అల్ప సంఖ్యాక వర్గాలకు 2,262 కోట్లరూపాయలు కేటాయించారు.

### 1.2.1 పరిచయం

తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు మరియు కార్యక్రమాలను నిర్వహించుట గురించి వనరులను సమీకరించే వ్యూహాత్మక దృష్టితో ఉంది. ఈ దార్శనికత లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధుల యొక్క ఆవశ్యకతను మరియు నిధుల పెంపుదల అవసరాన్ని గుర్తించింది. అయితే, కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1, 2024 న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే సమగ్ర బడ్జెట్‌లో రాష్ట్రం తనకు రావలసిన నిధులను ఖచ్చితంగా అంచనా వేయగలగినప్పటికినీ, తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాతే పూర్తి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 10, 2024 న ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌ను విడుదల చేసింది.

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు రక్షణ సంస్థలకు భూమి మరియు ఇతర ప్రోత్సాహకాలను అందించడం ద్వారా ఫార్మాస్యూటికల్స్, రక్షణ మరియు ఐటి వంటి కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా నెలకొల్పడానికి రాష్ట్రం సకల సౌకర్యాలను కల్పిస్తుంది. అయితే, రాష్ట్రం ఏర్పడిన దశాబ్దకాలం తర్వాత, స్పెషల్ పర్పస్ వెహికల్స్ తో సహా మొత్తం అప్పు 2014-15 నాటికి 72,658 కోట్ల రూపాయలు ఉండగా, అది డిసెంబర్ 1, 2023 నాటికి 6,71,757 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇది దాదాపు పదిరెట్లు పెరగడంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై అపారమైన ఆర్థిక ఒత్తిడి పడింది. అంతేకాక, రుణ సేవల సామర్థ్యాలను గణనీయంగా ప్రభావితం చేసింది. అదనంగా, గత దశాబ్దంలో ఖర్చు చేసిన డబ్బుకు అనుగుణంగా స్పష్టమైన ఆస్తులను కూడబెట్టలేదు.

బడ్జెట్ మరియు బడ్జెటేతర రుణాల సేవల భారం విపరీతంగా పెరిగి, ఇప్పుడు 2023-24 లో రాష్ట్ర రెవెన్యూ రాబడిలో 34% రుణాలకే వినియోగిస్తున్నారు. 2023-24లో ఉద్యోగులకు జీతాలు మరియు పెన్షన్లు మరో 35% వినియోగించడం వలన, పేద వర్గాలకు ఉద్దేశించిన సంక్షేమ కార్యక్రమాలకు మరియు ఆర్థిక అభివృద్ధికి, అభివృద్ధి కార్యక్రమాలకు తక్కువ కేటాయింపులు చేయవలసి వస్తుంది.

దీనికి ప్రదాన కారణం బడ్జెటేతర రుణాల వేగంగా పెరగడం వలన ఈ పరిస్థితి ఉత్పన్నమైంది. రాష్ట్ర వనరులను పెంచడానికి, పేదరికాన్ని నిర్మూలించడానికి మరియు అనవసరమైన ఖర్చులను తగ్గించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా, ఆరు హామీలను బాధ్యతాయుతంగా, వివేకంతో మరియు పారదర్శకంగా అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

### 1.2.2 తెలంగాణ ఓట్-ఆన్-అకౌంట్ (2024-25బడ్జెట్అంచనా) సారాంశం

2024-25 లో ప్రవేశపెట్టిన ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్, తెలంగాణ ఆర్థిక వృద్ధికి మరియు ఆర్థిక వివేకానికి బలమైన నిబద్ధతను తెలియజేస్తుంది. బడ్జెట్ కేటాయింపులు మరియు ఆదాయ అంచనాలు, పెరిగిన మూలధనం మరియు పెట్టుబడులు ద్వారా రాష్ట్ర ఆర్థిక పునాది కి భరోసానిస్తూనే, స్థిరమైన అభివృద్ధి విస్తరణపై దృష్టి పెట్టింది.

దీని ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 10, 2024న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ ద్వారా తెలంగాణను సమగ్ర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దాలని దృష్టిసారించింది. ఇది ద్విముఖ విధానాన్ని ప్రతిపాదిస్తుంది.

**బలహీన వర్గాల అభివృద్ధి :** దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఏ కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఆరు హామీలకు వనరులను కేటాయించడం ద్వారా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఈ బడ్జెట్ ప్రాధాన్యతనిస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి, ఈ హామీల ద్వారా మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం మరియు చేయూత మొదలైన పథకాలను, అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం, వ్యవసాయానికి భరోసా మరియు విభిన్న అభివృద్ధి అవకాశాలను అందించడానికి కృషి చేయడం జరుగుతుంది.

**వ్యవసాయం మరియు పట్టణాభివృద్ధి:** ప్రణాళికాబద్ధమైన పారిశ్రామికీకరణ మరియు ఉత్పత్తి కార్యక్రమాల ద్వారా పట్టణాభివృద్ధిపై దృష్టి సారిస్తూనే, ఉత్పత్తిని పెంచడానికి మరియు వ్యవసాయ రంగాన్ని ప్రోత్సయించడానికి ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగపడుతుంది. ఈ సమతుల్య విధానం ద్వారా తెలంగాణలో సమగ్ర అభివృద్ధిని మరియు శ్రేయస్సును నడపడమే లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వం సాధారణ కార్యకలాపాలలో అనవసర వ్యయాలను తగ్గించాలని మరియు అనవసరమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో పెట్టుబడులను పరిమితం చేయాలని భావిస్తోంది. బడ్జెట్ వ్యూహాత్మక మరియు ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి లక్ష్యాలకు ప్రాధాన్యతనిస్తూనే, స్థిరమైన వృద్ధి మరియు దీర్ఘకాలిక ప్రయోజనాలను సాధించడానికి వనరులను సమర్థవంతంగా కేటాయించేలా నిర్ధారిస్తుంది.

**రెవెన్యూ రాబడులు :** 2023-24లో రాష్ట్ర రెవెన్యూ రాబడులు 1,78,173 కోట్ల రూపాయలు కాగా, 2024-25 లో అంచనా వేయబడిన రెవెన్యూ రాబడులు 2,05,602 కోట్ల రూపాయలకు పెరిగి, 15.4% పెరుగుదల నమోదు అవుతుందని అంచనా వేయబడింది. ఈ పెరుగుదల సమర్థవంతమైన పన్ను నిర్వహణ మరియు మెరుగైన పన్నేతర ఆదాయ మార్గాల ద్వారా ఆదాయ సేకరణను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను గూర్చి తెలియజేస్తుంది.

**మూలధన రాబడులు:** 2023-24 లో 47,176 కోట్ల రూపాయలుగా ఉన్న మూలధన రాబడులు, 2024-25 సంవత్సరానికి 68,585 కోట్ల రూపాయలకు పెరగడం ద్వారా 45.4% పెరుగుదల నమోదవుతుందని అంచనా వేయబడింది.

**మొత్తం రాబడులు:** మొత్తం రాబడుల క్రింద 2023-24 లో 2,25,349 కోట్ల రూపాయల ఆదాయం రాగా, అది 2024-25లో 2,74,187 కోట్ల రూపాయలకు పెరుగుతుందని అంచనా, దీని ద్వారా మొత్తం రాబడులు 21.7% పెరుగుతాయని అంచనా వేయబడింది.

**రెవెన్యూ వ్యయం:** 2023-24 లో రెవెన్యూ వ్యయం క్రింద 1,69,141 కోట్ల రూపాయలు ఖర్చవగా, 2024-25 లో 2,01,178 కోట్ల రూపాయలకు అంచనా వేయబడి 18.9% పెరుగుతుందని అంచనా, ఈ పెరుగుదల ప్రజా సంక్షేమాన్ని పెంపొందించడానికి మరియు వివిధ రంగాలలో సేవలను సమర్థవంతంగా అందజేయడానికి ప్రభుత్వ ప్రాధాన్యతను తెలియజేస్తుంది.

**మూలధన వ్యయం:** బడ్జెట్‌లో మూలధన వ్యయం కోసం 2023-24 లో 24,178 కోట్ల రూపాయలను కేటాయించగా, అది 2024-25లో 29,669 కోట్ల రూపాయలకు పెరగడం వలన 22.7% పెరుగుదలను ప్రతిబింబిస్తుందని అంచనా, ఈ కేటాయింపు దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధిని కొనసాగించడానికి, మౌలిక సదుపాయాలు మరియు మూలధన ఆస్తులను పెంపొందించడానికి ప్రభుత్వ నిబద్ధతను నొక్కి చెబుతుంది.

**ఋణాలు మరియు అడ్వాన్సులు:** 2023-24లో ఋణాలు మరియు అడ్వాన్సుల కేటాయింపు క్రింద 18,699 కోట్ల రూపాయలు కేటాయించగా, 2024-25 లో 28,043 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది, ఇవి గత సంవత్సరం కంటే దాదాపు 50% ఎక్కువ. ఈ పెరుగుదల ఆర్థిక సహాయం ద్వారా వివిధ రంగాలకు మద్దతు ఇవ్వడం మరియు అభివృద్ధి కార్యకలాపాలకు ఆర్థిక లభ్యతను నిర్ధారించడంపై రాష్ట్ర ప్రాధాన్యతను తెలియజేస్తుంది.

**మూలధన వితరణలు:** మూలధన వితరణలు2023-24 లో ఉన్న 12,606 కోట్ల రూపాయల నుండి 34.9% పెరుగుదలతో, 2024-25 లో 17,001 కోట్ల రూపాయలకు చేరుతాయని అంచనా వేయబడింది.

**మొత్తం వ్యయం:** మొత్తం వ్యయం 2023-24 సవరించిన అంచనాలో 2,24,625 కోట్ల రూపాయల నుండి, 2024-25 లో 22.8% పెరుగుదలతో 2,75,891 కోట్ల రూపాయలుగా చేరుతుందని అంచనా వేయబడింది. ఇది, సమగ్ర వ్యయ వృద్ధి, ఆర్థిక క్రమశిక్షణను కొనసాగిస్తూనే దాని అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో ప్రభుత్వ సమతుల్య విధానాన్ని ప్రతిబింబిస్తుంది.

**రెవెన్యూ మిగులు:** రెవెన్యూ మిగులు 2023-24తో పోలిస్తే గతంలోని 9,031 కోట్ల రూపాయల నుండి 51.0% తగ్గుదలతో, 2024-25 లో 4,424 కోట్లకు తగ్గుతుందని అంచనా వేయబడింది. రెవెన్యూ మిగులు తగ్గినప్పటికినీ, మిగులును కొనసాగించడం అనేది పెరుగుతున్న వ్యయ డిమాండ్ల మధ్య ప్రభుత్వం జాగ్రత్తగా ఆర్థిక నిర్వహణను చేపడుతున్నదని వెల్లడిస్తోంది.

**ఆర్థిక లోటు:** ఆర్థిక లోటు 2023-24లో గల 33,786 కోట్ల రూపాయల నుంచి 2024-25లో 57.5% వృద్ధితో 53,228 కోట్ల రూపాయలకు పెరుగుతుందని అంచనా వేయబడింది. పెరిగిన అభివృద్ధి వ్యయాల నుండి ఉత్పన్నమయ్యే ఆర్థిక ఒత్తిళ్లను అధిగమించడానికి మూలధన పెట్టుబడులను పెంచే ప్రభుత్వ వ్యూహంతో ఈ లోటు పెరుగుదల ఏర్పడింది.

**పట్టిక 1.1. తెలంగాణ బడ్జెట్ 2024-25 (రూ. కోట్లలో)**

| Sl. No | Items | Accounts 2022-23 | Revised Estimates 2023-24 | Budget Estimates 2024-25 | % change from 2023-24 to 2024-25 |
|---|---|---|---|---|---|
| 1 | Revenue Receipts | 1,59,350 | 1,78,173 | 2,05,602 | 15.40% |
| 2 | Capital Receipts | 45,143 | 47,176 | 68,585 | 45.40% |
| 3 | Total Receipts | 2,04,494 | 2,25,349 | 2,74,187 | 21.70% |
| 4 | Revenue Expenditure | 1,53,407 | 1,69,141 | 2,01,178 | 18.90% |
| 5 | Capital Expenditure | 17,881 | 24,178 | 29,669 | 22.70% |
| 6 | Loans and Advances | 21,248 | 18,699 | 28,043 | 50.00% |
| 7 | Capital Disbursements | 11,987 | 12,606 | 17,001 | 34.90% |
| 8 | Total Expenditure | 2,04,523 | 2,24,625 | 2,75,891 | 22.80% |
| 9 | Revenue Surplus | 5,944 | 9,031 | 4,424 | -51.00% |
| 10 | Fiscal Deficit | 32,557 | 33,786 | 53,228 | 57.50% |

Source: Telangana Budget at a Glance 2024-25

### 1.2.2.1 రెవెన్యూ కూర్పు

తెలంగాణ రెవెన్యూ రాబడులు 2023-24 (సవరించిన అంచనా) తో పోల్చినప్పుడు, 2024-25 ఆర్థిక సంవత్సరానికి (బడ్జెట్ అంచనా) 15.4% పెంపుతో 2,05,602 కోట్ల రూపాయలకు పెరుగుతుందని అంచనా వేయబడింది. పన్ను రాబడిలో ఆశించిన పెరుగుదల 1,38,228 కోట్ల రూపాయలు రావడం అనేది వృద్ధికి ప్రాథమిక సహకారంగా చెప్పవచ్చు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర పన్నేతర ఆదాయం రూ.20,658 కోట్లుగా అంచనా వేయబడింది. కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా రూ.25,640 కోట్లకు పెరుగుతుందని అంచనా వేసి, 2024-25లో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్-ఇన్-ఎయిడ్ రూ.21,075 కోట్లకు పెరుగుతుందని బడ్జెట్ అంచనా.

**పట్టిక 1.2. తెలంగాణ రెవెన్యూ కూర్పు (రూ. కోట్లలో)**

| Sl. No. | Items | Accounts 2022-23 | Revised Estimates 2023-24 | Budget Estimates 2024-25 |
|---|---|---|---|---|
| 1 | Tax Revenue | 1,06,949 | 1,18,195 | 1,38,228 |
| 2 | Non-Tax Revenue | 19,554 | 22,808 | 20,658 |
| 3 | Share of Central Taxes | 19,668 | 23,217 | 25,640 |
| 4 | Grants-in-aid | 13,179 | 13,953 | 21,075 |
| | **Revenue Receipts** | **1,59,350** | **1,78,173** | **2,05,602** |

Source: Telangana Budget at a Glance 2024-25

### 1.2.2.2 ప్రధాన రంగాల పై వ్యయం

2024-25 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ (బడ్జెట్ అంచనా) కీలక రంగాలలో ప్రభుత్వం యొక్క సంపూర్ణ మరియు సమగ్ర అభివృద్ధిపై అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. రాష్ట్రంలోని విభిన్న ప్రజల అవసరాలను తీర్చడానికి మరియు స్థిరమైన వృద్ధిని పెంపొందించడానికి నిధుల వ్యూహాత్మక కేటాయింపు ఒక సమగ్ర విధానాన్ని తెలియజేస్తుంది.

### ప్రధాన రంగాల యొక్క 2024-25 బడ్జెట్ అంచనాల సారాంశం :

1. **వ్యవసాయం:** రూ.19,746 కోట్ల కేటాయింపుతో, ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిస్తూ, రైతులను ఆదుకోవడం మరియు వివిధ కార్యక్రమాలు మరియు పథకాల ద్వారా ఉత్పాదకతను పెంపొందించడంపై దృష్టి సారిస్తోంది.

2. **విద్య:** గణనీయంగా విద్యకు రూ.21,389 కోట్ల బడ్జెట్ కేటాయించబడింది. అందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి, విద్యా మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో ప్రభుత్వ తన యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది.

3. **వైద్యం మరియు ఆరోగ్యం:** ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడం, వైద్య సదుపాయాలను విస్తరించడం మరియు ప్రజలకు మెరుగైన ఆరోగ్య ఫలితాలను అందించే లక్ష్యంతో ఆరోగ్య రంగానికి 11,500 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

4. **నీటిపారుదల:** నీటి వనరుల నిర్వహణను మెరుగుపరచడం మరియు సమర్థవంతమైన వనరుల కేటాయింపు ద్వారా వ్యవసాయ స్థిరత్వానికి మద్దతు ఇవ్వడంపై రాష్ట్రం దృష్టి నిలిపింది. అంతే కాకుండా నీటిపారుదల ప్రాజెక్టులకు 28,024 కోట్లరూపాయలు కేటాయింపులు చేయబడ్డాయి.

5. **ట్రాన్స్‌కో మరియు డిస్కమ్‌లు:** ఇంధన రంగానికి 16,825 కోట్ల రూపాయలను కేటాయించడం ద్వారా ట్రాన్స్‌కో మరియు డిస్కమ్‌ల అభివృద్ధి కోసం, విద్యుత్ రంగంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరచడానికి మరియు స్వచ్ఛమైన విద్యుత్ సరఫరా చేసే ప్రయత్నాలను నొక్కి చెబుతుంది.

6. **పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి:** పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు 40,080 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది, ఇవి గ్రామీణ మౌలిక సదుపాయాలను, జీవనోపాధిని మరియు అభివృద్ధిని మెరుగుపరచడంలో ఉపయోగపడతాయి.

7. **పురాపాలక శాఖ:** ప్రభుత్వం పట్టణ పాలన మరియు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంతో పాటు పట్టణ ప్రాంతాల్లోని ప్రజల జీవన ప్రమాణాల నాణ్యతను పెంపొందించడంపై దృష్టి సారించి 11,692 కోట్లరూపాయలను కేటాయించడం జరిగింది.

8. **షెడ్యూల్డ్ కులాల సంక్షేమం:** షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కార్యక్రమాల కోసం 21,874 కోట్ల రూపాయల కేటాయింపు చేయడం ద్వారా సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించడానికి మరియు షెడ్యూల్డ్ కులాలకు మద్దతు ఇవ్వడానికి రాష్ట్రము తన యొక్క అంకితభావాన్ని తెలియజేస్తుంది.

9. **షెడ్యూల్డ్ తెగల సంక్షేమం:** షెడ్యూల్డ్ తెగల సంక్షేమం కోసం 13,313 కోట్ల రూపాయలు కేటాయించి, రక్షిత కార్యక్రమాల ద్వారా షెడ్యూల్డ్ తెగల అభ్యున్నతి మరియు సాధికారత కోసం చేయు ప్రయత్నాలను నొక్కి చెబుతుంది.

10. **వెనుకబడిన తరగతుల సంక్షేమం:** వెనుకబడిన తరగతుల సంక్షేమానికి 8,000 కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ నిధులు వెనుకబడిన తరగతుల సంక్షేమానికి, వారి సామాజిక-ఆర్థిక అభివృద్ధికి తోడ్పడతాయి.

11. **అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం:** అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కోసం 2,262 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇది సమ్మిళిత సమాజాన్ని రూపొందించడానికి మరియు అల్ప సంఖ్యాక వర్గాల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వ నిబద్ధతను సూచిస్తుంది.

పటం 1.28, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొత్తం బడ్జెట్‌లో కీలక రంగాల యొక్క వ్యయ బడ్జెట్‌ని తెలియజేస్తుంది.

**పటం 1.28. కీలక రంగాలలో 2024-25 బడ్జెట్ వ్యయం (మొత్తం వ్యయంలో శాతంగా)**




Source: Telangana Budget Speech 2024-25

### 1.2.2.3 ప్రధాన పథకాలపై ఖర్చు (Flagship Programmes)

తెలంగాణ ప్రభుత్వం 2024-25 (బడ్జెట్ అంచనా) ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో, ప్రధాన పథకాలు అనగా, అభయ హస్తం (ఆరు హామీలు) అమలుకు నిబద్ధతను కలిగి ఉంది. రాష్ట్ర సాంఘిక సంక్షేమం మరియు ఆర్థికాభివృద్ధిని మెరుగుపరచడానికి ఆరు గ్యారంటీలను అమలు చేయడంపై దృష్టి సారించింది. ఈ ప్రయత్నం కోసం 53,196 కోట్ల రూపాయలు కేటాయించబడింది. రాష్ట్ర బడ్జెట్ దృష్టిలో ఈ ప్రధాన పథకాల అమలు అనేది కీలకమైన అంశం, అలాగే ఇవి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి దోహదం చేస్తాయి. సంక్షేమం మరియు సామాజిక అభివృద్ధి విభాగంలో అభయ హస్తం వివరాలు అందించబడ్డాయి.

### 1.2.2.4 ఆర్థిక లోటు మరియు రుణం

2024-25 ఆర్థిక సంవత్సరానికి (బడ్జెట్ అంచనా) తెలంగాణ మొత్తం వ్యయ అంచనాలు, గత సంవత్సరంతో పోలిస్తే 22.8 శాతం పెరిగాయి. ఈ పెంపు అనేది, ప్రజల కొరకు ప్రభుత్వం కల్పించే మౌలిక సదుపాయాలను మరియు సాంఘిక సంక్షేమ కార్యక్రమాల యొక్క ప్రతిష్ఠాత్మకతను నొక్కి చెబుతుంది. 2023-24 (సవరించిన అంచనా) నుండి 15.4% పెరుగుతుందని అంచనా వేసిన రెవెన్యూ రాబడులలో ప్రశంసనీయమైన వృద్ధి ఉన్నప్పటికీ, 2023-24 (సవరించిన అంచనా) లో 33,786 కోట్ల రూపాయలుగా ఉన్న ద్రవ్య లోటు 57.5% పెరుగుదలతో గణనీయంగా 53,228 కోట్ల రూపాయలకు పెరుగడం జరిగింది.

ఈ గణనీయమైన వ్యత్యాసం గ్రామీణాభివృద్ధి, నీటిపారుదల మరియు విద్య వంటి కీలక రంగాలలో అధిక పెట్టుబడి స్థాయిలను ప్రోత్సహించడానికి ప్రభుత్వము యొక్క నిబద్ధతను చాటి చెబుతుంది.

### పట్టిక 1.3. ద్రవ్య లోటు కూర్పు (రూ. కోట్లలో)

| Sl. No. | Items | Accounts 2022-23 | Revised Estimates 2023-24 | Budgeted Estimates 2024-25 |
|---|---|---|---|---|
| 1 | Total Expenditure | 2,04,523 | 2,24,625 | 2,75,891 |
| 2 | Revenue Receipts | 1,59,350 | 1,78,173 | 2,05,602 |
| 3 | Capital Receipts (excluding loans) | 629 | 60 | 60 |
| 4 | Capital Disbursements | 11,987 | 12,606 | 17,001 |
| | **Fiscal Deficit (1 - (2+3+4))** | **32,557** | **33,786** | **53,228** |

Source: Telangana Budget Speech 2024-25

### 1.2.2.5 2024-25 ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ ప్రకారం 2024-25 రుణాలు మరియు అప్పులు (బడ్జెట్ అంచనా)

బహిరంగ మార్కెట్ ఋణాలు 2023-24 (సవరించిన అంచనా) లో 40,616 కోట్ల రూపాయల నుండి 2024-25 (బడ్జెట్ అంచనా) ప్రకారం 59,625 కోట్ల రూపాయలకు పెరుగుతుందని అంచనా వేయగా, 46.8% పెరుగుదల నమోదైంది. కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకునే రుణాలు 160% పెరిగి, 2024-25లో 3,900 కోట్ల రూపాయలకు చేరుకుంటుందని అంచనా వేయబడింది.

దీనికి విరుద్ధంగా, ఇతర రుణాలు మరియు నికర డిపాజిట్ లావాదేవీలు 2024-25 (బడ్జెట్ అంచనా) లో వరుసగా రూ.1,000 కోట్లు మరియు రూ.4,000 కోట్లతో స్థిరంగా ఉంటుందని అంచనా వేయబడింది. మొత్తం మీద, 2023-24 (సవరించిన అంచనాలు) నుండి 2024-25 (బడ్జెట్ అంచనా) వరకు మొత్తం రుణాలలో ప్రణాళికాబద్ధమైన పెరుగుదల, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక అవసరాలు మరియు అవకాశాల మధ్య తెలంగాణ యొక్క వ్యూహాత్మక ఆర్థిక నిర్వహణను నొక్కి చెబుతుంది.

### పట్టిక 1.4. రుణాలు మరియు అప్పులు కూర్పు (రూ. కోట్లలో)

| Sl. No | Loans and Borrowings | Accounts 2022-23 | Revised Estimates 2023-24 | Budgeted Estimates 2024-25 |
|---|---|---|---|---|
| 1 | Open Market Loans | 40,150 | 40,616 | 59,625 |
| 2 | Loans from the GOI | 2,501 | 1,500 | 3,900 |
| 3 | Other Loans | 1,410 | 1,000 | 1,000 |
| 4 | Deposits Transactions (Net) | 454 | 4,000 | 4,000 |
| | **Total** | **44,515** | **47,116** | **68,525** |

Source: Telangana Budget Speech 2024-25

## 1.2.3 తెలంగాణ ద్రవ్య ముఖ చిత్రం

### 1.2.3.1 రెవెన్యూ (ఆదాయం)

రెవెన్యూ రాబడులు అంటే ప్రభుత్వ ఆస్తులలో రుణాన్ని సృష్టించనివి లేదా తగ్గింపుకు కారణం కానివిగా నిర్వచించవచ్చు. ప్రభుత్వం సాధారణ మరియు పునరావృతమయ్యే ఆర్థిక వనరులు మరియు సాధారణ కార్యకలాపాలలో వాటిని స్వీకరిస్తుంది.

రాష్ట్ర ఆదాయ రాబడులు నాలుగు భాగాలుగా ఉంటాయి, అవి:

ఎ. రాష్ట్ర స్వంత పన్ను రాబడి (పన్ను రాబడి)

బి. కేంద్ర పన్నులలో వాటా

సి. పన్నేతర రాబడి, మరియు

డి. కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంట్లు

రెవెన్యూ రాబడులు ఎక్కువగా ప్రభుత్వ ఆదాయాన్ని కలిగి ఉండి ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించడానికి ఉద్దేశించినవి.

2020-21 మరియు 2021-22 సంవత్సరాల మధ్య ఆదాయాల పోలిక:

2020-21 మరియు 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ రాబడుల యొక్క కూర్పు అనేది, మొత్తం రాబాడుల శాతంతో పోల్చినపుడు ఆదాయ వనరులలో ఏర్పడిన గుర్తించదగిన మార్పులను చూపుతుంది.

- రాష్ట్ర స్వంత పన్ను రాబడి రెవెన్యూ రాబడిలో అత్యధిక వాటాను కలిగి ఉంది. ఇది 2020-21లో 66.0% (రూ.66,650 కోట్లు) నుండి 2021-22లో కొద్దిగా పెరిగి 71.6%కి (రూ. 91,271 కోట్లు) చేరుకుంది.
- రాబడిలో పన్నేతర ఆదాయం స్వల్పంగా పెరిగింది. ఇది 2020-21లో ఉన్న 6.0% (రూ. 6,101 కోట్లు) నుండి 2021-22లో 6.9%కి (రూ. 8,857 కోట్లు) పెరిగింది.
- మరోవైపు, కేంద్ర పన్నుల నుండి వచ్చే ఆదాయం మరియు గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ నుండి వచ్చే ఆదాయం మొత్తం కలిపి రెవిన్యూ రాబడులలో శాతం పరంగా 2020-21లో ఉన్న 27.9% (రూ. 28,163 కోట్లు)స్వల్పంగా తగ్గి 2021-22లో 21.4%గా (రూ. 27,340 కోట్లు) నమోదు అయింది. మొత్తం ఆదాయ వసూళ్లు 2020-21 లో 1,00,914 కోట్ల రూపాయలు ఉండగా 2021-22 నాటికి 1,27,469 కోట్ల రూపాయలకు పెరిగింది.

**పటం 1.29. రెవెన్యూ వసూళ్ల కూర్పు (రూ. కోట్లలో) 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు**




Source: Telangana Budget at a Glance

## సాధారణ కేటగిరీ రాష్ట్రాలతో పోల్చినపుడు 2021-22 సంవత్సరంలో GSDP కి వచ్చిన రెవెన్యూ రాబడులు

పటం 1.30, 2021-22 సంవత్సరానికి వివిధ రాష్ట్రాల నుండి రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తికి వచ్చిన రెవెన్యూ రాబడుల నిష్పత్తిని తెలియజేస్తుంది. తెలంగాణ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (GSDP) 11,28,907 కోట్ల రూపాయలు కాగా, ఇందులో రెవెన్యూ వసూళ్లు 1,27,469 కోట్ల రూపాయలు అనగా స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP) లో రెవెన్యూ వసూళ్లు 11.3 శాతం.

2021-22 ఆర్థిక సంవత్సరంలో, తెలంగాణ రాబడులు, రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి నిష్పత్తి

11.3% కలిగి భారతదేశంలోని సాధారణ కేటగిరీ రాష్ట్రాల సగటు (14.6%) కంటే తక్కువగా ఉంది. ఈ నిష్పత్తి వరుసగా 24.4% మరియు 22.8% అధిక నిష్పత్తులను కలిగి ఉన్న బీహార్ మరియు ఒడిశా వంటి రాష్ట్రాల కంటే కూడా తక్కువగా ఉంది. మహారాష్ట్ర (10.7%), కర్ణాటక (10.0%), మరియు తమిళనాడు (10.0%) కంటే ఎక్కువగా ఉంది. అయితే ఆంధ్రప్రదేశ్ (13.3%) మరియు పశ్చిమ బెంగాల్ (13.1%) లతో పోలిస్తే ఇప్పటికీ తక్కువగానే ఉంది. తెలంగాణలో ఆదాయ ఉత్పత్తిని పెంచడానికి మరియు ఆర్థిక క్రమశిక్షణను బలోపేతం చేయడానికి సమర్థవంతమైన వ్యూహాల అవసరాన్ని మరియు ప్రాముఖ్యతని తెలియజేస్తుంది.

**పటం 1.30. సాధారణ రాష్ట్రాలు - రెవెన్యూ వసూళ్లు-GSDP నిష్పత్తి (2021-22)**




Source: RBI State Finances - A Study of Budgets for 2023-24

## రాష్ట్ర స్వంత పన్ను రాబడి కూర్పు (2020-21 మరియు 2021-22)

### 1. రాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను (SGST):

- 2020-21లో, రాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్నుద్వారా వచ్చిన ఆదాయం రూ.22,190 కోట్లకు చేరి, రాష్ట్ర స్వంత పన్ను రాబడి (SOTR) లో 33% మరియు మొత్తం రాబడి వసూళ్లలో 22% గా నమోదైంది.
- 2021-22 నాటికి, రాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను ద్వారా వచ్చే ఆదాయం రూ. 28,917 కోట్లకు పెరిగి, రాష్ట్ర స్వంత పన్ను రాబడిలో 32% శాతం గా మరియు మొత్తం రాబడి వసూళ్లలో 23% శాతం నమోదైంది.

### 2. అమ్మకపు పన్ను:

- 2020-21 లో అమ్మకపు పన్ను ద్వారా సమకూరిన ఆదాయం రూ. 20,904 కోట్లు కాగా, సొంత పన్ను రాబడిలో 31 శాతం మరియు మొత్తం రెవెన్యూ రాబడిలో 21శాతం నమోదైంది.
- 2021-22 నాటికి, అమ్మకపు పన్ను ఆదాయం రూ. 26,974 కోట్లకు పెరిగి, రాష్ట్ర స్వంత పన్ను రాబడిలో 30% మరియు మొత్తం రాబడి వసూళ్లలో 21%శాతం సాధించింది.

### 3. రాష్ట్ర ఎక్సైజ్:

- ఎక్సైజ్ సుంకం ద్వారా 2020-21 లో రూ.14,370 కోట్ల ఆదాయం రాగా, సొంత పన్ను రాబడిలో 22% గా మరియు మొత్తం రెవెన్యూ రాబడిలో 14% గా నమోదైంది.
- 2021 22 లో రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయం కొద్దిగా పెరిగి రూ.17,482 కోట్లకి చేరి, సొంత పన్ను రాబడిలో 19%గా మరియు మొత్తం రెవెన్యూ రాబడిలో 14% శాతంగా నిలిసింది.

### 4. స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ రుసుములు:

- స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ రుసుముల ద్వారా 2020-21లో వచ్చిన ఆదాయం రూ.5,243 కోట్లు కాగా, సొంత పన్ను రాబడిలో 8%, మొత్తం రెవెన్యూ రాబడిలో 5 శాతం గా నమోదైంది.
- 2021-22 నాటికి స్టాంపు మరియు రిజిస్ట్రేషన్ ల రుసుముల ద్వారా వచ్చే ఆదాయం రూ.12,373 కోట్లకు పెరిగి సొంత పన్నుల రాబడిలో 14% గా మరియు మొత్తం రెవెన్యూ రాబడిలో 10% గా నమోదైంది.

### 5. మోటారు వాహన పన్ను:

- మోటారు వాహనాలపై విధించే పన్నుల ద్వారా 2020-21లో వచ్చిన ఆదాయం రూ.3,338 కోట్లు కాగా, ఇది రాష్ట్ర స్వంత పన్ను ఆదాయంలో 5% మరియు మొత్తం రెవెన్యూ రాబడిలో 3% గా నమోదైంది.
- 2022-23 లో, మోటారు వాహనాల పన్నుపై వచ్చిన ఆదాయం రూ.4,381 కోట్లకు పెరిగి, రాష్ట్ర స్వంత పన్ను ఆదాయంలో 5% మరియు మొత్తం రెవెన్యూ వసూళ్లలో 3% గా నమోదైంది.

### పట్టిక 1.5. 2020-21 మరియు 2021-22 ఆర్థిక సంవత్సరాలకు రాష్ట్ర స్వంత పన్ను రాబడి కూర్పు

| Sl. No | Items | Accounts 2020-21 ( in Rs crore) | as a % of SOTR | as a % of Revenue Receipts | Accounts 2021-22 ( in Rs crore) | as a % of SOTR | as a % of Revenue Receipts |
|---|---|---|---|---|---|---|---|
| 1 | SGST | 22,190 | 33% | 22% | 28,917 | 32% | 23% |
| 2 | Sales Tax | 20,904 | 31% | 21% | 26,974 | 30% | 21% |
| 3 | State Excise | 14,370 | 22% | 14% | 17,482 | 19% | 14% |
| 4 | Stamps and Registration Fees | 5,243 | 8% | 5% | 12,373 | 14% | 10% |
| 5 | Motor vehicles tax | 3,338 | 5% | 3% | 4,381 | 5% | 3% |
| | **State Own Tax Revenue (SOTR)** | **66,650** | | | **91,271** | | |
| | **Revenue Receipts** | **1,00,914** | | | **1,27,469** | | |

Source: Telangana Budget Documents and Budget at a Glance - 2022-23 and 2023-24.

### 1.2.3.2 ఖర్చు (వ్యయం)

#### ఆదాయ వ్యయం మరియు మూలధన వ్యయం

పట్టిక 1.6, ప్రస్తుత తెలంగాణ ఆర్థిక సూచికలను, 2020-21 మరియు 2021-22 గణాంకాలతో పోల్చి చూపుతుంది. 2020-221 లో ఉన్న రెవెన్యూ వ్యయం 1,23,212 కోట్ల రూపాయల నుండి 11 శాతం పెరిగి, 2021-22 నాటికి రూ. 1,36,800 కోట్ల రూపాయలకు చేరుకుంది. 2020-21లో రూ.15,922 కోట్లు గా ఉన్న మూలధన వ్యయం, గణనీయంగా 81% పెరిగి, 2021-22 నాటికి రూ.28,874 కోట్లకు చేరుకుంది. అదే సమయంలో, రుణాలు మరియు అడ్వాన్సులు 22% తగ్గి, 10,868 కోట్ల నుండి 8,469 కోట్ల రూపాయలకు చేరాయి. తీసుకున్న రుణాల చెల్లింపుతో సహా మూలధన

పంపిణీలు 17% పెరిగి రూ.7,544 కోట్ల నుంచి రూ.8,851 కోట్లకు చేరాయి. మొత్తం మీద, తెలంగాణ వ్యయం 2020-21 లో 1,57,547 కోట్ల రూపాయల నుండి 2021-22 నాటికి 1,82,998 కోట్ల రూపాయలకు చేరి 16% పెరిగింది.

**పట్టిక 1.6. 2020-21 మరియు 2021-22 ఖర్చుల కూర్పు (రూ. కోట్లలో)**

| Sl. No. | Items | 2020-21 | 2021-22 | % change during 2021-22 over 2020-21 |
|---|---|---|---|---|
| 1 | Revenue Expenditure | 1,23,212 | 1,36,803 | 11% |
| 2 | Capital Outlay | 15,922 | 28,874 | 81% |
| 3 | Loans and Advances | 10,868 | 8,469 | -22% |
| 4 | Capital Disbursements | 7,544 | 8,851 | 17% |
| | **Total Expenditure** | **1,57,547** | **1,82,998** | **16%** |

Source: Telangana Budget at a Glance -2022-23 and 2023-24.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యయం యొక్క కూర్పు (అభివృద్ధి మరియు అభివృద్ధి యేతర)

తెలంగాణ బడ్జెట్ కేటాయింపులు అభివృద్ధి వ్యయం మరియు అభివృద్ధియేతర వ్యయంగా వర్గీకరించబడ్డాయి. ఇది, సాంఘిక, ఆర్థిక రంగాలలో పెట్టుబడులను మరియు అభివృద్ధియేతర వ్యయం, పరిపాలనా పరమైన సాధారణ సేవలను గూర్చి విశదీకరిస్తుంది.

1. **అభివృద్ధి వ్యయం:** తెలంగాణ రాష్ట్రంలో, 2020-21 సంవత్సరానికి సామాజిక సేవలు (విద్య, ఆరోగ్యం, సంక్షేమం, గృహనిర్మాణం) మరియు ఆర్థిక సేవల (వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా మొదలైనవి) కొరకు 1,09,729 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది.

2. **అభివృద్ధియేతర వ్యయం** : 2020-21లో సాధారణ సేవలకు సంబంధించిన ఖర్చులు (ఆర్థిక సేవలు, కార్యనిర్వహణ సేవలు) మొదలైన అభివృద్ధియేతర వ్యయాల నిమిత్తం 40,256 కోట్ల రూపాయలు కేటాయించారు.

3. **రాష్ట్ర మొత్తం వ్యయం:** రాష్ట్ర మొత్తం వ్యయం 2020- 21 నుండి 2021-22 వరకు 16% పెరిగింది. ఇదిలా ఉండగా, 2021-22లో అభివృద్ధి వ్యయం 17% పెరిగి రూ.1,28,735 కోట్లకు మరియు 2021-22లో అభివృద్ధియేతర వ్యయం 13% పెరిగి రూ.45,394 కోట్లకు చేరుకుంది.

**పటం 1.31. తెలంగాణ అభివృద్ధి మరియు అభివృద్ధియేతర వ్యయం**




Source: RBI State Finances - A Study of Budgets of 2023-24

### 2021-22 సంవత్సరానికి నికర వ్యయంలో అభివృద్ధి వ్యయ శాతం

పట్టిక 1.7, 2021-22లో వివిధ రాష్ట్రాలలోని నికర ఖర్చులు మరియు అభివృద్ధి వ్యయాలను పోల్చినపుడు, నికర వ్యయంలో అభివృద్ధి వ్యయానికి సంబంధించి శాతాన్ని తెలియజేస్తుంది. తెలంగాణ యొక్క నికర వ్యయం రూ.1,74,100 కోట్లు కాగా, అభివృద్ధి వ్యయం రూ.1,28,735 కోట్లు.

ముఖ్యంగా, నికర వ్యయంలో అభివృద్ధి వ్యయానికి సంబంధించి చాలా రాష్ట్రాలు 65% నుండి 75% పరిధిలో కలవు. వాటిలో ప్రత్యేకించి, ఛత్తీస్‌గఢ్ (73%), కర్ణాటక (73%), మధ్యప్రదేశ్ (74%), ఒడిశా (74%), తెలంగాణ (74%), మొదలైన రాష్ట్రాలు ఉండగా, ఈ ధోరణి ఆయా రాష్ట్రాలలో నెలకొని ఉన్న సాధారణ ఆర్థిక నమూనాను సూచిస్తుంది. అంతేకాకుండా, మొత్తం వ్యయానికి సంబంధించి అభివృద్ధిలో గణనీయమైన పెట్టుబడిని ప్రతిబింబిస్తుంది. అయితే, ఈ శ్రేణి ఆవల ఉన్న కేరళ (51%) మరియు పంజాబ్ (52%) వంటి రాష్ట్రాలు మరింత సమర్థవంతమైన వ్యయం లేదా విభిన్న ఆర్థిక ప్రాధాన్యతలను సూచిస్తున్నాయి.

**పట్టిక 1.7. నికర వ్యయంలో శాతంగా రాష్ట్రాల వారీగా అభివృద్ధి వ్యయం.**

| Sl. No. | State | Net Exp ( in Rs. crore) | Development Exp ( in Rs. crore) | Dev Exp as % of Net Exp |
|---|---|---|---|---|
| 1 | Andhra Pradesh | 1,75,564 | 1,19,530 | 68% |
| 2 | Bihar | 1,84,349 | 1,31,922 | 72% |
| 3 | Chhattisgarh | 85,750.20 | 62,999 | 73% |
| 4 | Goa | 16,909.50 | 11,553 | 68% |
| 5 | Gujarat | 1,89,522 | 1,32,260 | 70% |
| 6 | Haryana | 1,09,937 | 71,832 | 65% |
| 7 | Jharkhand | 72,326.10 | 51,323 | 71% |
| 8 | Karnataka | 2,61,385 | 1,91,284 | 73% |
| 9 | Kerala | 1,62,746 | 83,167 | 51% |
| 10 | Madhya Pradesh | 2,24,961 | 1,67,448 | 74% |
| 11 | Maharashtra | 3,97,613 | 2,48,395 | 62% |
| 12 | Odisha | 1,32,432 | 98,101 | 74% |
| 13 | Punjab | 1,06,016 | 54,828 | 52% |
| 14 | Rajasthan | 2,32,189 | 1,68,673 | 73% |
| 15 | Tamil Nadu | 2,89,327 | 1,89,455 | 65% |
| **16** | **Telangana** | **1,74,100** | **1,28,735** | **74%** |
| 17 | Uttar Pradesh | 4,09,698 | 2,58,258 | 63% |
| 18 | West Bengal | 2,28,688 | 1,49,351 | 65% |

Source: RBI State Finances - A Study of Budgets 2023-24

### పటం 1.32. మొత్తం నికర వ్యయంలో అభివృద్ధి వ్యయ శాతం




Source: RBI State Finances - A Study of Budgets of 2023-24

## ప్రధాన రంగాలపై వ్యయం

పట్టిక 1.8, 2020-21 ఆర్థిక సంవత్సరం నుండి 2021-22 వరకు తెలంగాణలోని కీలక రంగాల యొక్క వ్యయంలో జరిగిన మార్పులను తెలియజేస్తుంది.

- వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల వ్యయం రూ.17,808 కోట్ల నుండి 11% వృద్ధిని సాధించి రూ.19,712 కోట్లకు చేరుకుంది. విద్య, క్రీడలు, కళలు మరియు సాంస్కృతిక రంగాలపై ఖర్చులు 12,744 కోట్ల నుండి 13% పెరిగి 14,406 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి.
- ముఖ్యంగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీల సంక్షేమం పై ఖర్చులు రూ.9,078 కోట్ల నుండి 75% పెరుగుదలను సూచిస్తూ రూ.15,849 కోట్లకు చేరుకుంది. అదేవిధంగా, నీటిపారుదల మరియు వరద నియంత్రణ రంగం ఖర్చులు రూ.8,715 కోట్ల నుండి 59% పెరిగి, రూ. 13,886 కోట్లకు చేరుకుంది.

### పట్టిక 1.8. 2020-21,2021-22 ఆర్థిక సంవత్సరాల్లో కీలక రంగాల వ్యయం (రూ. కోట్లలో)

| Sl. No. | Key sectors of Telangana | 2020-21 | 2021-22 | % change during 2021-22 over 2020-21 |
|---|---|---|---|---|
| 1 | Agriculture and Allied Activities | 17,808 | 19,712 | 11% |
| 2 | Education, Sports, Arts, and Culture | 12,744 | 14,406 | 13% |
| 3 | Welfare of SC, ST, OBC, and Minorities | 9,078 | 15,849 | 75% |
| 4 | Irrigation and Flood Control | 8,715 | 13,886 | 59% |

Source: RBI State Finances - A Study of Budgets of 2023-24

## రెవెన్యూ వసూళ్లలో కట్టుబడిన ఖర్చుల శాతం:

కట్టుబడిన వ్యయాల కూర్పును రెవెన్యూ వసూళ్ల శాతంగా విశ్లేషించడం ద్వారా తెలంగాణ ఆర్థిక బాధ్యతలపై కీలకమైన అవగాహనను తెలియజేస్తుంది. రాష్ట్ర ఆదాయ వ్యయాల్లో గణనీయమైన భాగాన్ని సూచించే జీతాలు, పెన్షన్‌లు మరియు వడ్డీ చెల్లింపులు కట్టుబడిన వ్యయాల క్రిందకు వస్తాయి. ఆర్థిక స్థిరత్వాన్ని అంచనా వేయడానికి మరియు విచక్షణతో కూడిన వ్యయం కోసం అందుబాటులో ఉన్న ఈ ధోరణులను అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యం.

వడ్డీ చెల్లింపులతో పాటు, జీతభత్యాలు, వేతనాలు మరియు పెన్షన్లు మొత్తం రెవెన్యూ వ్యయంలో గణనీయమైన మార్పుకి దోహదం చేస్తాయి

**జీతాలు :** పట్టిక 1.9, 2020-21 మరియు 2021-22 సంవత్సరాలలో తెలంగాణ ఆర్థిక నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందికరమైన పోకడలను తెలియజేస్తుంది. రెవెన్యూ వసూళ్లు 1,00,914 కోట్ల రూపాయల నుండి 1,27,469 కోట్ల రూపాయలకు పెరిగినప్పటికీ, ప్రధాన వ్యయ వర్గాల్లో వచ్చిన మార్పు శాతం అనేది ఆర్థిక ఒత్తిడిని సూచిస్తుంది. 2020-21 లో వేతనాలపై ఖర్చులు రూ.21,702 కోట్ల నుండి 24.3% పెరిగి, 2021-22లో రూ.26,981 కోట్లకు పెరిగాయి. రెవెన్యూ వసూళ్లలో వేతనాలపై ఖర్చులు 21.2% అధిక నిష్పత్తిని చూపిస్తున్నాయి. వేతన వ్యయంలో ఈ గణనీయమైన పెరుగుదలకు పే స్కేల్ రివిజన్‌లు మరియు సాధారణ ఇంక్రిమెంట్‌ల వంటి అంశాలు కారణమని చెప్పవచ్చు.

**పెన్షన్‌లు:** పెన్షన్‌లపై వ్యయం 2020-21లో రూ.13,599 కోట్ల నుండి 2021-22లో రూ.14,025 కోట్లకు, అంటే 3.1% స్వల్పంగా పెరిగాయి. అయినప్పటికీ రెవెన్యూ వసూళ్లలో 11% వినియోగిస్తున్నారు.

**వడ్డీ చెల్లింపులు:** పెరుగుతున్న రుణ భారాన్ని ప్రతిబింబిస్తూ 2020-21లో రూ.16,841 కోట్ల నుండి 2021-22లో రూ.19,161 కోట్లకు పెరిగి, 13.8% వృద్ధిని నమోదు చేసింది.

**మొత్తం కట్టుబడిన వ్యయం :** 2020-21లో కట్టుబడిన ఖర్చులు (జీతాలు, పెన్షన్లు మరియు వడ్డీ చెల్లింపులు) రూ.52,142 కోట్ల నుండి 15.4% పెరుగుదలతో, 2021-22లో రూ.60,168 కోట్లకు చేరాయి. రెవెన్యూ రాబడులలో ఈ ఖర్చుల సాపేక్ష వాటా 51.7% నుండి 47.2%కి కొద్దిగా తగ్గినప్పటికి, మొత్తం అంకెల పరంగా కట్టుబడిన వ్యయం పెరుగుదల ఇతర అభివృద్ధి వ్యయాలకు ఆర్థిక వెసులుబాటు తగ్గుదలను సూచిస్తుంది.

## పట్టిక 1.౯. కట్టుబడిన వ్యయం యొక్క కూర్పు

| Sl. No. | Items | Accounts 2020-21 (in Rs. crore) | as a % of Revenue Receipts | Accounts 2021-22 (in Rs. crore) | as a % of Revenue Receipts | % change during 2021-22 over 2020-21 |
|---|---|---|---|---|---|---|
| 1 | Salaries | 21,702 | 21.50% | 26,981 | 21.20% | 24.30% |
| 2 | Pensions | 13,599 | 13.50% | 14,025 | 11.00% | 3.10% |
| 3 | Interest Payments | 16,841 | 16.70% | 19,161 | 15.00% | 13.80% |
| **4** | **Committed Expenses (1+2+3)** | **52,142** | **51.70%** | **60,168** | **47.20%** | **15.40%** |
| | **Revenue Receipts** | **1,00,914** | | **1,27,469** | | |

Source: RBI State Finances - A Study of Budgets of 2023-24

### ౨౦౨౧-౨౨లో వివిధ రాష్ట్రాల కట్టుబడిన ఖర్చుల కూర్పు:

పటం 1.33, తెలంగాణ ఆర్థిక నిర్వహణకు సంబంధించిన ముఖ్యంగా రెవెన్యూ వసూళ్లకు మరియు కట్టుబడిన ఖర్చుల నిష్పత్తికి సంబందించిన అంశాన్ని ప్రముఖంగా చూపిస్తుంది. తెలంగాణకు తప్పనిసరి ఖర్చులు రూ. 60,168 కోట్లు, ఇందులో రెవెన్యూ వసూళ్లు రూ.1,27,469 కోట్లు, అనగా 47% కి చేరుకుంది. ఇది కర్నాటక (47%), గుజరాత్ (48%)తో పాటు అధిక ఆర్థిక ఒత్తిడి ఉన్న రాష్ట్రాల సరసన తెలంగాణను ఉంచింది. తెలంగాణా ఆదాయంలో దాదాపు సగం ఆదాయం జీతాలు, పెన్షన్లు మరియు వడ్డీ చెల్లింపుల వంటి స్థిర వ్యయాలకు కేటాయించడం వలన, ఇది రాష్ట్ర ఆర్థిక సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది. ఈ అధిక స్థాయి కట్టుబడిన ఖర్చులు ఆర్థిక వృద్ధి, అభివృద్ధి మరియు ఇతర ముఖ్యమైన రంగాలలో పెట్టుబడి పెట్టే సామర్థ్యాన్ని అడ్డుకుంటాయి. ఒడిశా (34%), బీహార్ (37%) వంటి తక్కువ కట్టుబడిన వ్యయం ఉన్న రాష్ట్రాల కంటే తెలంగాణ పరిస్థితి ప్రమాదకరంగా కనిపిస్తోంది. ఈ ధోరణి రాష్ట్రానికి స్థిరమైన ఆర్థిక నియంత్రణ మరియు స్థిరత్వముతో పాటు సమర్థవంతమైన వ్యయ నిర్వహణ మరియు ఆర్థిక సంస్కరణల అవసరాన్ని నొక్కి చెబుతుంది.

**పటం 1.33. కట్టుబడిన వ్యయాన్ని రెవెన్యూ వసూళ్ల శాతంగా పోల్చడం**




Source: RBI State Finances - A Study of Budgets of 2023-24

### 1.2.3.3 లోటు మరియు రుణాలు (అప్పులు) (డెఫిసిట్స్ అండ్ డెట్స్)

### రెవెన్యూ లోటు:

జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులు, రాయితీలు వంటి సాధారణ మరియు పునరావృత బాధ్యతలపై ప్రభుత్వం చేసే ఖర్చులు, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే గ్రాంట్ల, పన్నులు, పన్నేతర రాబడులు, కేంద్ర పన్నుల నుండి వచ్చే ఆదాయాన్ని మించిపోయినపుడు రెవిన్యూ లోటు ఏర్పడుతుంది. రెవెన్యూ లోటు ఏర్పడినప్పుడు ఈ అంతరాలను పూడ్చేందుకు ప్రభుత్వాలు తప్పనిసరిగా నిధులు (రుణాలు తీసుకోవాలి) సమకూర్చుకోవాలి. అటువంటి రుణాలు తరచుగా ప్రతికూలంగా చూడబడతాయి. ఎందుకంటే ఇది ఆస్తులలో పెట్టుబడుల కంటే ప్రస్తుత వినియోగానికి నిధులను సమకూరుస్తుంది. భవిష్యత్తులో ఆర్థిక వృద్ధికి తోడ్పడకుండా దీర్ఘకాల ఆర్థిక అసమతుల్యతలకు దారితీయవచ్చు.

పట్టిక 1.10, వివిధ సంవత్సరాల్లో తెలంగాణ GSDPలో మిగులు/లోటులలో ఏర్పడే హెచ్చుతగ్గులను శాతం పరంగా తెలియజేస్తుంది మరియు ఆర్థిక అస్థిరత్వాన్ని గూర్చి నొక్కి చెబుతుంది.

- ముఖ్యంగా, 2017-18 మరియు 2018-19 లో GSDPలో రెవెన్యూ మిగులు 0.50% గరిష్ట స్థాయి సాధించిన తర్వాత, 2019-20లో రాష్ట్రం నాటకీయంగా 0.70% రెవెన్యూ లోటును చవిచూసింది.
- 2020-21 లో 2.30% గణనీయమైన లోటుతో పరిస్థితి మరింత దిగజారింది, ఇది తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని సూచిస్తుంది.
- 2021-22 లో 0.80% లోటుతో కొంత కోలుకున్నప్పటికీ, కొనసాగుతున్న ఆర్థిక ఒత్తిడిని ప్రతిబింబిస్తూ ప్రతికూల ధోరణి గరిష్ట స్థాయికి చేరుకుంది.
- 2022-23లో 0.46% మిగులు ఉన్నప్పటికినీ, అంతకుముందు సంవత్సరం ఏర్పడిన అధిక లోటు, ఆర్థిక సవాళ్లకు కారణమైంది.

## పట్టిక 1.10. రెవెన్యూ మిగులు మరియు లోటు పోకడలు

| Sl. No. | Year | Revenue Surplus (in Rs. crore) | Revenue Surplus (+) / Deficit (-) as % of GSDP |
|---|---|---|---|
| 1 | 2014-15 | 369 | 0.10% |
| 2 | 2015-16 | 238 | 0.00% |
| 3 | 2016-17 | 1,386 | 0.20% |
| 4 | 2017-18 | 3,459 | 0.50% |
| 5 | 2018-19 | 4,337 | 0.50% |
| 6 | 2019-20 | -6,254 | -0.70% |
| 7 | 2020-21 | -22,298 | -2.30% |
| 8 | 2021-22 | -9,335 | -0.80% |
| 9 | 2022-23 | 5,944 | 0.46% |

Source: Finance Accounts, Comptroller and Auditor General of India

### 2020-21 మరియు 2021-22 తో పోల్చినప్పుడు రెవెన్యూ లోటు మరియు ఆర్థిక లోటు:

- మొత్తం వ్యయం 2020-21లో రూ.1,57,547 కోట్ల నుండి 16.0% పెరిగి, 2021-22లో రూ.1,82,998 కోట్లకు చేరుకుంది.
- రెవెన్యూ వసూళ్లు 2020-21లో రూ.1,00,914 కోట్ల నుండి 2021-22లో రూ.1,27,469 కోట్లకు పెరిగాయి. అయితే, మూలధన వసూళ్లు (రుణాలు మినహా) 2020-21లో రూ.58 కోట్ల నుండి 2021-22లో రూ.48 కోట్లకు తగ్గాయి. 2020-21లో మూలధన చెల్లింపులు (అంతర్ రాష్ట్ర చెల్లింపులు మినహా) రూ.7,537 కోట్ల నుండి 2021-22లో రూ.8,842 కోట్లకు పెరిగాయి.
- రాష్ట్ర రెవెన్యూ లోటు 2020-21లో రూ.22,298 కోట్ల నుండి 2021-22లో రూ.9,334 కోట్లకు తగ్గింది. అయినప్పటికీ, ఆర్థిక లోటు 2020-21లో రూ.49,038 కోట్ల నుండి స్వల్పంగా తగ్గి, రూ. 2021-22లో 46,639 కోట్లకు చేరుకుంది.

## పట్టిక 1.11. 2020-21, 2021-22 సంవత్సరాలకు గాను రెవెన్యూ లోటు, ఆర్థిక లోటు ల కూర్పు (రూ. కోట్లలో)

| S. No. | Items | Accounts 2020-21 | Accounts 2021-22 |
|---|---|---|---|
| 1 | Total Expenditure | 1,57,547 | 1,82,998 |
| 2 | Revenue Receipts | 1,00,914 | 1,27,469 |
| 3 | Capital Receipts (excluding loans) | 58 | 48 |
| 4 | Capital Disbursements (excluding interstate settlements) | 7,537 | 8,842 |
| 5 | Revenue Expenditure | 1,23,212 | 1,36,803 |
| | **Revenue Deficit (5 -2)** | **22,298** | **9,334** |
| | **Fiscal Deficit (1 - (2+3+4))** | **49,038** | **46,639** |

Source: Telangana Budget Documents - 2022-23 and 2023-24

## ద్రవ్య లోటు (Fiscal Deficit)

ద్రవ్య లోటు అనేది ప్రభుత్వం యొక్క మొత్తం వ్యయం మరియు రాబడులు (రుణాలు మినహాయించి) మధ్య అంతరాన్ని తెలియజేస్తుంది. ఇది, ప్రభుత్వానికి ఎంత మొత్తంలో రుణం తీసుకోవాలో సూచిస్తుంది.

పట్టిక 1.12, ఇటీవలి సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ద్రవ్యలోటును రూపాయలలో మరియు స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో (GSDP) శాతంగా వివరిస్తుంది. 2014-15లో సాపేక్షంగా రూ.9,410 కోట్ల లోటు కలిగి, స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో

(GSDP) 1.90%గా ఉంది, 2016-17 నాటికి ద్రవ్యలోటు గణనీయంగా పెరిగి రూ.35,281 కోట్లకు చేరుకుని, GSDP లో 5.40% గా నమోదైంది, ఇది రాష్ట్ర ఆదాయానికి సంబంధించి విస్తృతమైన ప్రభుత్వ వ్యయాన్ని సూచిస్తుంది.

తరువాతి సంవత్సరాల్లో లోటులను స్థిరీకరించడానికి ప్రయత్నాలు జరిగినప్పటికీ, 2021-22లో రూ.46,639 కోట్లు (GSDPలో 4.10%) మరియు 2022-23లో రూ.32,557 కోట్లు (GSDPలో 2.50%), ఆర్థిక సమతుల్యతను సాధించడంలో కొనసాగుతున్న సవాళ్లను తెలియజేస్తుంది. ఈ నిరంతర లోటులు ఆర్థిక స్థిరత్వానికి ఎదురయ్యే ప్రమాదాలను నొక్కి చెబుతూ, వీటిని సమర్థవంతంగా నిర్వహించకపోతే భవిష్యత్‌లో ఆర్థిక స్థిరత్వంపై అడ్డంకులు ఏర్పడతాయి.

### పట్టిక 1.12. తెలంగాణ ఆర్థిక లోటు ధోరణి

| Sl. No. | Year | Fiscal Deficit of Telangana (in Rs. crore) | Fiscal Deficit as % of GSDP |
|---|---|---|---|
| 1 | 2014-15 | 9,410 | 1.90% |
| 2 | 2015-16 | 18,856 | 3.30% |
| 3 | 2016-17 | 35,281 | 5.40% |
| 4 | 2017-18 | 26,700 | 3.60% |
| 5 | 2018-19 | 26,949 | 3.10% |
| 6 | 2019-20 | 31,759 | 3.30% |
| 7 | 2020-21 | 49,038 | 5.20% |
| 8 | 2021-22 | 46,639 | 4.10% |
| 9 | 2022-23 | 32,557 | 2.50% |

Source: Telangana Budget Documents - 2014-15 to 2023-24

### పటం 1.34. GSDP లో ద్రవ్య లోటు ధోరణి (%)




Source: Telangana Budget Documents - 2014-15 to 2023-24

### 2020-21 మరియు 2021-22 ఆర్థిక సంవత్సరాల ద్రవ్యలోటుకు నిధుల సమకూర్పు

2020-21 మరియు 2021-22 సంవత్సరాల్లో వివిధ రుణాలు మరియు అప్పులు వంటి ఆర్థిక వనరులలో వచ్చిన మార్పులను తెలియజేస్తుంది. బహిరంగ మార్కెట్ ద్వారా పొందిన రుణాలు 2020-21లో రూ.43,784 కోట్ల నుండి 2021-22లో రూ.45,716 కోట్లకు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకున్న రుణాలు 2020-21లో రూ.285 కోట్ల నుండి 2021-22లో రూ.214 కోట్లకు తగ్గాయి. వస్తు సేవల(GST) పరిహారం కోసం, కేంద్ర ప్రభుత్వ పుస్తకాలలో నమోదు చేయబడిన రుణాలతో సహా ఇతర రాబడులు 2020-21లో రూ.2,380 కోట్ల నుండి 2021-22లో రూ.4,569 కోట్లకు పెరిగాయి. LIC, NABARD, NCDC, SBI మరియు ఇతర బ్యాంకుల నుండి తీసుకున్న ఇతర రుణాలు కూడా 2020-21లో రూ.683 కోట్ల నుండి 2021-22లో రూ.1,279 కోట్లకు చేరుకున్నాయి. అయితే, డిపాజిట్ లావాదేవీలు (నికర) 2020-21లో రూ.11,121 కోట్ల నుండి 2021-22లో రూ.3,773 కోట్లకు గణనీయంగా క్షీణించాయి. మొత్తం మీద ఈ కాలంలో మొత్తం రుణాలు రూ.58,254 కోట్ల నుంచి రూ.55,551 కోట్లకు తగ్గాయి.

### పట్టిక 1.13. 2020-21 మరియు 2021-22 ఆర్థిక సంవత్సరానికి రుణాలు మరియు అప్పుల కూర్పు (రూ. కోట్లలో)

| Sl. No. | Loans and Borrowings | 2020-21 | 2021-22 |
|---|---|---|---|
| 1 | Open Market Loans | 43,784 | 45,716 |
| 2 | Loans from the GOI | 285 | 214 |
| 3 | Other Receipts (Loans shown in GOI Books GST Compensation | 2,380 | 4,569 |
| 4 | Other loans | 683 | 1,279 |
| 5 | Deposits Transactions (net) | 11,121 | 3,773 |
| | **Total** | **58,254** | **55,551** |

Source: Telangana Budget Documents - 2014-15 to 2023-24

## 2021-22లో GSDP- ద్రవ్య లోటు

2021-22 సంవత్సరంలో వివిధ రాష్ట్రాల బడ్జెట్ నిర్వహణలో, ద్రవ్యలోటు-రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (GSDP) నిష్పత్తి గణనీయమైన అసమానతలను వెల్లడిస్తుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో, తెలంగాణ ద్రవ్యలోటు-జిఎస్‌డిపి ల నిష్పత్తి 4.1% గా నమోదైంది. ఈ గణాంకాలు తెలంగాణను అధిక ఆర్థిక లోటు ఉన్న రాష్ట్రాల సరసన చేర్చింది, ఇది గణనీయమైన బడ్జెట్ ఒత్తిడిని తెలియజేస్తుంది.

రాష్ట్ర బడ్జెట్‌ను సంతులనం చేయడానికి ప్రయత్నాలు చేసినప్పటికీ, తెలంగాణ ఆర్థిక లోటు ఒడిషా వంటి రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉంది, ఒడిషా 3.1% మిగులును నమోదు చేయగా, అతి తక్కువ 0.7% లోటుతో జార్ఖండ్ నిలిచింది. తెలంగాణ లోటు, మహారాష్ట్ర (2.1%) మరియు ఆంధ్రప్రదేశ్ (2.2%) వంటి రాష్ట్రాలను కూడా అధిగమించింది. ఇది ఆర్థిక ఏకీకరణ మరియు సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ యొక్క అవసరాన్ని ప్రముఖంగా తెలియపరుస్తుంది

### పటం 1.35. ద్రవ్య లోటు-GSDP నిష్పత్తి (2021-22)




Source: RBI State Finances - A Study of Budgets of 2023-24 and White paper on State Finance - December 2023

గమనిక: 1. స్థూల ద్రవ్య లోటు (Gross Fiscal Deficit) రాబడులలో, రెవెన్యూ రాబడులు మరియు ఇతర మూలధన రాబడులు ఉంటాయి.

2. స్థూల ద్రవ్య లోటు వ్యయంలో రెవెన్యూ వ్యయం, మూలధన వ్యయం, రుణాలు మరియు నికర రుణాలు ఉంటాయి.

### 1.2.3.4 రుణ సుస్థిరత (Debt Sustainability)

#### అత్యుత్తమ రుణ ధోరణి

ప్రజా రుణం అనేది రాష్ట్ర ప్రభుత్వం మొత్తం చెల్లించని తీసుకున్న నిధులతో సహా కాలక్రమేణా సేకరించిన మొత్తం ఆర్థిక రుణాలను సూచిస్తుంది. రాష్ట్రం యొక్క సంఘటిత నిధి ఈ రుణానికి పూచీకత్తుగా పనిచేస్తుంది. రుణ-GSDP నిష్పత్తి, రాష్ట్ర మొత్తం రుణాన్ని దాని రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (GSDP)తో పోల్చుతూ, రుణాలను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని అంచనా వేయడానికి కీలకమైన కొలమానం. అధిక రుణ-GSDP నిష్పత్తి, డిఫాల్ట్ యొక్క ప్రమాదాన్ని సూచిస్తుంది. రుణాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో మరియు తీర్చడం లో ఎదురయ్యే ఇబ్బందులను సూచిస్తుంది.

పట్టిక 1.14, చాలా సంవత్సరాలుగా తెలంగాణ కు గల అప్పుల ధోరణిని మరియు స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP) లో అప్పుల శాతాన్ని వివరిస్తుంది. 2014-15 నుండి, రాష్ట్ర అప్పు స్థిరంగా పెరుగుతుంది, ఇది ఆర్థిక రుణాలలో ఇబ్బందికరమైన పెరుగుదలను ప్రతిబింబిస్తుంది. 2014-15లో రూ.72,658 కోట్లతో ప్రారంభమై, GSDPలో 14.4% ప్రాతినిధ్యం వహిస్తూ, రుణం సంవత్సర సంవత్సరానికి గణనీయంగా పెరుగుతూ, 2023-24 నాటికి బడ్జెట్ అంచనాలలో, GSDPలో అప్పు 27.8% వాటాతో రూ.3,89,673 కోట్ల కు చేరి ప్రమాదకర స్థాయి ని సూచిస్తుంది.

2015-16 ఆర్థిక సంవత్సరంలో, రాష్ట్ర రుణం-GSDP నిష్పత్తి దేశంలోనే అత్యల్పంగా 15.7% గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరం నాటికి, ఈ నిష్పత్తి దాదాపు రెండింతలు పెరిగి 27.8%కి చేరుకుంది. గత కొన్నేళ్లుగా రుణం-GSDP నిష్పత్తి పెరుగుతూనే ఉంది, 2014-15 ఆర్థిక సంవత్సరం నుండి 2021-22 ఆర్థిక సంవత్సరం వరకు రుణం-GSDP నిష్పత్తి సగటున 21.5% నికి పెరుగుతూ, Fiscal Responsibility and Budget Management (FRBM) చట్టం ద్వారా సిఫార్సు చేయబడిన 25% పరిమితిని, రాష్ట్రం అధిగమించింది.

ఈ విపరీతమైన పెరుగుదల ఆర్థిక స్థిరత్వాన్ని నిర్వహించడంలో సవాళ్లను నొక్కి చెబుతుంది. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వానికి ఎదురయ్యే ప్రమాదాలను సూచిస్తుంది. పెరుగుతున్న రుణ స్థాయిలు తరచుగా బడ్జెట్ అనుకూలతను నిరోధిస్తాయి, క్లిష్టమైన రంగాలలో పెట్టుబడిని పరిమితం చేస్తాయి. ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించకపోతే, భవిష్యత్ బడ్జెట్‌లపై ఆర్థిక ఒత్తిడి పెరగడానికి దారితీయవచ్చు.

**పట్టిక 1.14. GSDPలో బకాయి ఉన్న అప్పుల ధోరణి (%)**

| Sl. No. | Year | Outstanding Debt (in Rs. crore) | Outstanding Debt as % of GSDP |
|---|---|---|---|
| 1 | 2014-15 | 72,658 | 14.4 |
| 2 | 2015-16 | 90,523 | 15.7 |
| 3 | 2016-17 | 81,821 | 12.4 |
| 4 | 2017-18 | 1,60,296 | 21.4 |
| 5 | 2018-19 | 1,90,203 | 22.2 |
| 6 | 2019-20 | 2,25,418 | 23.7 |
| 7 | 2020-21 | 2,71,259 | 28.8 |
| 8 | 2021-22 | 3,14,853 | 27.9 |
| 9 | 2022-23 (R.E.) | 3,52,061 | 26.8 |
| 10 | 2023-24 (B.E.) | 3,89,673 | 27.8 |

Source: White paper on State Finances- December 2023

## గ్యారెంటీలు (హామీలు, బడ్జెటేతర రుణాలు)

బడ్జెటేతర రుణాలు, ప్రభుత్వం ఆవల ఉన్న సంస్థలు తీసుకున్న రుణాలను తెలియజేస్తాయి, కానీ రాష్ట్రం ద్వారా హామీ ఇవ్వబడతాయి. ఈ సంస్థల ఆర్థిక వనరుల కొరత కారణంగా, వారి రుణాలు రాష్ట్ర సంఘటిత నిధికి అప్పులుగా మారాయి. స్పెషల్ పర్పస్ వెహికల్స్ (SPVలు) ద్వారా సేకరించబడిన ప్రభుత్వ-గ్యారంటీ రుణాలను కలపడం వలన రుణ-GSDP నిష్పత్తి 36.9% కి పెరుగుతుంది.

ప్రస్తుతం, 17 SPVలు మరియు సంస్థలు డిసెంబర్ 2023 నాటికి బడ్జెటేతర రుణాలు ద్వారా రూ.1,85,029 కోట్ల రుణాలు తీసుకున్నాయి. రుణాన్ని తీర్చడంలో వారి అసమర్థత కారణంగా, రుణాలు తిరిగి చెల్లించడానికి రాష్ట్రం మద్దతు ఇస్తుంది. డిసెంబరు 2023 నాటికి ఈ కేటగిరీలో బకాయి ఉన్న రుణం రూ.1,27,208 కోట్లుగా ఉంది. రాష్ట్ర ఆర్థిక నివేదికల్లో అధికారికంగా లేనప్పటికీ, ఇది రాష్ట్ర మొత్తం రుణ భారాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుంది. మరో కేటగిరీలో, 14 SPVలు మరియు సంస్థలు డిసెంబర్ 2023 నాటికి ప్రభుత్వం హామీ ఇచ్చిన బడ్జెట్-రహిత రుణాలలో రూ.1,18,557 కోట్లను సేకరించాయి. డిసెంబరు 2023 నాటికి ఈ కేటగిరీలో బకాయి ఉన్న రూ.95,462 కోట్లతో ఈ సంస్థలు తమ రుణ బాధ్యతలను తీర్చడానికి తగినంత ఆదాయాన్ని కలిగి ఉన్నాయి. అదనంగా, ప్రభుత్వం ద్వారా గ్యారెంటీ లేని కార్పొరేషన్‌లు తీసుకున్న మూడవ కేటగిరీ రుణాలు, డిసెంబర్ 2023 నాటికి మొత్తం రూ.59,414 కోట్లకు చేరుకున్నాయి. రాష్ట్రంపై భారం పడకుండా, గ్యారెంటీ లేని కార్పొరేషన్‌లు తీసుకున్న రుణాల చెల్లింపులో స్వతంత్రంగా వ్యవహరిస్తుంది.

అన్ని రకాల కేటగిరీ రుణాలు, రాష్ట్రప్రభుత్వ రుణం (ఆన్-బుక్ స్టేట్ డెట్), హామీ ఇచ్చి చెల్లించిన అప్పులు, హామీ ఇవ్వబడని చెల్లించిన రుణాలు, మరియు స్వతంత్రంగా సేవలందించిన కార్పొరేట్ అప్పులతో సహా మొత్తం రుణ భారం రూ.6,71,757 కోట్లకు చేరింది. ఈ సమగ్ర దృక్పథం బడ్జెటేతర ఆర్థిక సంక్లిష్టతలను మరియు రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల పై దాని ప్రభావాలను నొక్కి చెబుతుంది.

### పట్టిక 1.15. హామీల కూర్పు

| Sl. No. | Item | Outstanding debt (in Rs. crore) |
|---|---|---|
| 1 | FRBM Loans (2023-24 B.E.) | 3,89,673 |
| 2 | Government loans raised by SPVs but are serviced by the Government | 1,27,208 |
| 3 | Government Guarantee loans, which are raised by SPVs and serviced by them | 95,462 |
| 4 | Non-guaranteed loans, which are raised and serviced by SPVs/ Corporations / Institutions | 59,414 |
| | **Total** | **6,71,757** |

Source: White paper on State Finances- December 2023

మరో ఆందోళన ఏమిటంటే, ప్రభుత్వ గ్యారెంటీలలో 95%కి ప్రాతినిధ్యం వహిస్తున్న అగ్రశ్రేణి ఐదు కార్పొరేషన్లు/సంస్థలు వివిధ ఆర్థిక సంస్థల నుండి సగటు వడ్డీ రేట్లలో 8.93% నుండి 10.49% వరకు రుణాలను పొందాయి. ఇది బహిరంగ మార్కెట్ అప్పులు (బహిరంగ మార్కెట్ రుణాలు (OMB)) సగటు వడ్డీ రేటు 7.63% కంటే చాలా ఎక్కువ. ఈ కార్పొరేషన్లకు గణనీయమైన ఆదాయ వనరులు లేనందున, ప్రభుత్వం అధిక వడ్డీ భారాన్ని భరిస్తూ, ఆర్థిక పరిస్థితిని మరింత కష్టతరం చేస్తోంది.

### పట్టిక 1.16. ఎంపిక చేసిన సంస్థల బకాయి రుణం మరియు సగటు వడ్డీ రేటు

| Sl. No. | Entity | Outstanding Loan as of 01.12.2023 (in Rs. crore) | Average interest rate |
|---|---|---|---|
| 1 | Kaleshwaram Irrigation Project Corporation Ltd | 74,590 | 9.69% |
| 2 | Telangana Drinking Water Supply Corporation Limited | 20,200 | 9.48% |
| 3 | Telangana Water Resources Infrastructure Development Corp. Ltd | 14,060 | 10.49% |
| 4 | Telangana Housing Corporation | 6,470 | 8.98% |
| 5 | Telangana Road Development Corporation | 2,951 | 8.93% |

Source: White paper on state finances - December 2023

### 2021-22లో GSDP - బకాయి ఉన్న అప్పుల నిష్పత్తి

పటం 1.36, వివిధ రాష్ట్రాలు, వాటి స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP)లో వసూలు కాని రుణాల శాతంను నొక్కి చెబుతుంది. గుజరాత్ 20.1% మరియు ఒడిశా 20.7% వరుసగా అత్యల్ప రుణ-GSDP నిష్పత్తులను కలిగి ఉన్నాయి. తరువాత మహారాష్ట్ర 19.5% వద్ద ఉండగా, కర్ణాటక మరియు ఛత్తీస్‌గఢ్‌లు వరుసగా 25.7% మరియు 26.2% నిష్పత్తులను కలిగి ఉన్నాయి.

తెలంగాణ యొక్క వసూలు కాని రుణాలు దాని స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (GSDP)లో 27.9%గా ఉన్నాయి. ఇది రుణ-GSDP నిష్పత్తికి సంబంధించి భారతీయ రాష్ట్రాలలో తెలంగాణను మధ్య-శ్రేణిలో ఉంచుతుంది. పంజాబ్ (46.4%) మరియు పశ్చిమ బెంగాల్ (40.2%) వంటి రాష్ట్రాలతో పోలిస్తే ఇది తక్కువ రుణ భారాన్ని కలిగి ఉండగా, తెలంగాణ రుణ-GSDP నిష్పత్తి, మహారాష్ట్ర (19.5%) మరియు గుజరాత్ (20.1%) కంటే ఎక్కువగా ఉంది. రాష్ట్ర రుణ స్థాయి, స్థిరమైన ఆర్థిక వృద్ధి మరియు స్థిరత్వాన్ని నిర్ధారించడానికి అవసరమైన ఆర్థిక నిర్వహణ అవసరాన్ని తెలియజేస్తుంది.

**పటం 1.36. 2021-22 సంవత్సరానికి స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో శాతంగా మొత్తం అప్పుల నిష్పత్తి (%)**




Source: RBI State Finances - A Study of Budgets of 2023-24

## రెవెన్యూ రాబడులు - వడ్డీ చెల్లింపుల నిష్పత్తి.

పట్టిక 1.17, 2021-22 ఆర్థిక సంవత్సరంలో వివిధ రాష్ట్రాలలో రెవెన్యూ రాబడులకు, వడ్డీ చెల్లింపుల నిష్పత్తి ని తెలియజేస్తుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ వడ్డీ చెల్లింపులు రూ.19,161 కోట్లు కాగా, రెవెన్యూ వసూళ్లు రూ.1,27,469 కోట్లుగా ఉన్నాయి. ఫలితంగా రెవెన్యూ వసూళ్లలో వడ్డీ చెల్లింపులు 15.0 శాతానికి చేరుకున్నాయి.ఈ నిష్పత్తి, రాష్ట్ర ఆదాయంలో గణనీయమైన భాగము రుణాలను తీర్చడానికి కేటాయించబడుతుందని సూచిస్తుంది. తెలంగాణ నిష్పత్తి మహారాష్ట్ర (12.0%) మరియు కర్ణాటక (12.8%) వంటి రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉంది. అయితే గుజరాత్ (15.1%) మరియు రాజస్థాన్ (15.3%) కంటే కొంచెం తక్కువగా ఉంది. ఇది వారి ఆదాయంలో గణనీయమైన భాగాన్ని రుణ సేవల కోసం ఉపయోగించ బడుతుందని సూచిస్తుంది. ఇది వారి ఆర్థిక పటిష్టతను మరియు అభివృద్ధి ప్రాజెక్టులలో పెట్టుబడి పెట్టే సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. సాపేక్షంగా అధిక-వడ్డీ చెల్లింపు భారం ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి, రాష్ట్ర బడ్జెట్‌పై అధిక ఆర్థిక ఒత్తిడిని నివారించడానికి సమర్థవంతమైన రుణ నిర్వహణ వ్యూహాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.

**పట్టిక 1.17. నాన్-స్పెషల్ కేటగిరీ (ప్రత్యేకం కాని) రాష్ట్రాల వడ్డీ చెల్లింపులు మరియు రాబడులు**

| Sl. No. | State | Interest Payments (2021-22) (in Rs. crore) | Revenue Receipts (2021-22) (in Rs. crore) | Interest Payments to Revenue Receipts ratio |
|---|---|---|---|---|
| 1 | Odisha | 6,342 | 1,53,059 | 4.1 |
| 2 | Chhattisgarh | 6,144 | 79,652 | 7.7 |
| 3 | Bihar | 13,822 | 1,58,797 | 8.7 |
| 4 | Jharkhand | 6,286 | 69,722 | 9.0 |
| 5 | Madhya Pradesh | 18,446 | 1,85,876 | 9.9 |
| 6 | Uttar Pradesh | 42,876 | 3,71,011 | 11.6 |
| 7 | Maharashtra | 40,158 | 3,33,312 | 12.0 |

| Sl. No. | State | Interest Payments (2021-22) (in Rs. crore) | Revenue Receipts (2021-22) (in Rs. crore) | Interest Payments to Revenue Receipts ratio |
|---|---|---|---|---|
| 8 | Karnataka | 24,984 | 1,95,762 | 12.8 |
| 9 | Goa | 1,783 | 12,509 | 14.2 |
| 10 | Andhra Pradesh | 22,165 | 1,50,552 | 14.7 |
| **11** | **Telangana** | **19,161** | **1,27,469** | **15.0** |
| 12 | Gujarat | 25,188 | 1,66,830 | 15.1 |
| 13 | Rajasthan | 28,101 | 1,83,920 | 15.3 |
| 14 | Kerala | 23,303 | 1,16,640 | 20.0 |
| 15 | Tamil Nadu | 41,564 | 2,07,492 | 20.0 |
| 16 | West Bengal | 36,672 | 1,78,159 | 20.6 |
| 17 | Haryana | 18,362 | 78,092 | 23.5 |
| 18 | Punjab | 19,064 | 78,168 | 24.4 |

Source: RBI State Finances - A Study of Budgets of 2023-24

**పటం 1.37. ఆదాయ రాబడులకు వడ్డీ చెల్లింపులు నిష్పత్తులు**




Source: RBI State Finances - A Study of Budgets of 2023-24

## 1.3 ప్రగతి వైపు

తెలంగాణ ప్రభుత్వ విత్తం (పబ్లిక్ ఫైనాన్స్) ధోరణుల విశ్లేషణ ఆధారంగా, ఆర్థిక స్థిరత్వం మరియు ఆర్థిక సర్దుబాట్లను పెంపొందించడానికి చేపట్టవలసిన వ్యూహాత్మక పద్ధతులు:

1. ఋణ నిర్వహణ కోసం సమర్థవంతమైన పద్ధతులు: అప్పులు పెరగకుండా నిరోధించడానికి తెలంగాణ సమర్థవంతమైన ఋణ నిర్వహణ వ్యూహాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. తక్కువ వడ్డీ రేట్ల వద్ద ఋణాన్ని రీఫైనాన్స్ చేయడానికి అన్వేషించాలి. ఋణ నిర్వహణ కోసం ప్రస్తుతం ఉన్న ఋణ బాధ్యతలను పునర్నిర్మించడం, మరియు అధిక-వడ్డీ ఋణాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, నిధుల వనరులను వైవిధ్యపరచడం వంటివి చర్యలు చేపట్టాలి.

2. మెరుగైన ఆదాయ సమీకరణ: ఋణ ఫైనాన్సింగ్‌పై ఆధారపడటాన్ని తగ్గించడానికి, సమర్థవంతమైన పన్నుల నిర్వహణ,

పన్నుల (స్థావరాన్ని) పరిధిని విస్తరించడం. వినూత్న ఆదాయ ఉత్పాదక కార్యక్రమాలను ప్రవేశపెట్టడం ద్వారా రాష్ట్ర ఆదాయ మార్గాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టవచ్చు. ఈ విధానం రెవెన్యూ రాబడులను పెంచి, తద్వారా ద్రవ్య లోటును తగ్గించవచ్చు.

3. వ్యయ హేతుబద్ధీకరణ: ఆదాయ సామర్థ్యాలతో ఖర్చును సర్దుబాటు చేయడానికి కఠినమైన వ్యయ నియంత్రణ చర్యలను అమలు చేయడం చాలా అవసరం. ఇందులో అభివృద్ధి అవసరాల ఆధారంగా ఖర్చులకు ప్రాధాన్యత ఇవ్వడం, ప్రజా వ్యయంలో సమర్థతను మెరుగుపరచడం మరియు సమర్థవంతగా వనరుల వినియోగించడానికి అనవసరమైన ఖర్చులను అరికట్టడం వంటివి ఉంటాయి.

4. మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు మరియు అభివృద్ధి: ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ, కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో లక్ష్యంగా పెట్టుకున్న పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి మరియు ఉత్పాదకతను ప్రోత్సహించగలవు. ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు రవాణా రంగాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం మరియు దీర్ఘకాలిక ఆర్థిక అవకాశాలను బలపరచడం.

5. ప్రమాదాలను పర్యవేక్షించడం మరియు తగ్గించడం: అభివృద్ధి చెందుతున్న సవాళ్లను ముందస్తుగా పరిష్కరించడానికి ఆర్థిక సూచికలు మరియు ఆర్థిక నష్టాలను నిరంతరం పర్యవేక్షించడం అవసరం. రిస్క్ మేనేజ్ మెంట్ వ్యూహాలు మరియు పరిస్థితులకు అనుకూలంగా ప్రణాళికలను అవలంబించడం వలన ఆర్థిక ఒడిదుడుకులను సమర్థవంతగా తగ్గించవచ్చు.

సంపూర్ణమైన రుణ నిర్వహణ, రాబడి పెంపుదల, సమర్థవంతమైన వ్యయ కేటాయింపులు, వ్యూహాత్మక పెట్టుబడులు మరియు ప్రమాద రహిత సమగ్ర విధానాన్ని అవలంబించడం ద్వారా, తెలంగాణ ఆర్థిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని స్థిరమైన దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి దిశగా ప్రయాణించగలదు.

Section

2



# వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు


2.1 వ్యవసాయం

2.2 ఉద్యానవనం

2.3 పశుసంవర్ధక మరియు మత్స్య సంపద

2.4 అడవులు మరియు పర్యావరణం


Planted by :
REVANTH REDDY Garu
Chief Minister
GANA STATE

# ముఖ్యాంశాలు

- ప్రస్తుత ధరల ప్రకారం, తెలంగాణలో వ్యవసాయ రంగం యొక్క స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA) 4% పెరిగింది. అనగా, 2022-23 (మొదటి సవరించిన అంచనాలు- 1st FRE) ప్రకారం రూ. 2,03,247 కోట్లు ఉండగా, అది, 2023-24 (ముందస్తు అంచనాలు-AE) ప్రకారం రూ. 2,11,422 కోట్లకు చేరింది.
- ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణలో పంటల రంగం యొక్క స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA) 0.8% తగ్గింది, అనగా 2022-23 (మొదటి సవరించిన అంచనాలు- 1st FRE) ప్రకారం 1,01,279 కోట్ల రూపాయలు ఉండగా, అది, 2023-24 (ముందస్తు అంచనాలు-AE) ప్రకారం 1,00,481 కోట్లకు తగ్గింది. సకాలంలో రుతుపవనాలు మన రాష్ట్రంలో ప్రవేశించక పోవడం తో సరైన వర్షాలు సకాలంలో కురవక పోవడమే, ఈ క్షీణతకు ప్రధాన కారణమని చెప్పవచ్చు.
- 2015-16 వ్యవసాయ గణన ప్రకారం, రాష్ట్రంలో సగటు కమతం పరిమాణం 1.00 హెక్టార్లు ఉండగా, 2021-22 వ్యవసాయ గణన నాటికి, అది 0.89 హెక్టార్లకు తగ్గింది, అనగా, ఇది రాబోవు రోజుల్లో కమతాల స్వభావంలో వచ్చే విచ్ఛిన్నతను సూచిస్తుంది.
- 2022-23 వానాకాలం సీజన్‌లో స్థూల విత్తిన పంటల విస్తీర్ణంలో 44.30% విస్తీర్ణాన్ని ఆక్రమించి, వరి ప్రధాన పంటగా నిలవగా, పత్తి పంట స్థూల విత్తన విస్తీర్ణంలో 34.08% విస్తీర్ణాన్ని నమోదు చేసి వరికి అత్యంత దగ్గరగా నిలిచింది. అంతేకాకుండా, యాసంగి సీజన్‌లో స్థూల విత్తిన మొత్తం విస్తీర్ణంలో వరి 76.66 శాతాన్ని ఆక్రమించి అన్ని పంటలతో పోల్చినపుడు చాలా ముందంజలో ఉంది.
- 2022-23 లో, తెలంగాణ మొత్తం వ్యవసాయోత్పత్తి 414 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా, వీటిలో అత్యంత ఎక్కువ ఉత్పత్తి వరి, పత్తి మరియు మొక్కజొన్న ద్వారానే అవుతున్నది.
- పంటలను వైవిధ్యపరచడం మరియు రైతు ఆదాయాన్ని మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రతిష్ఠాత్మకంగా ప్రోత్సహిస్తోంది. 2024-25లో లక్ష ఎకరాలు మరియు 2024-25 నుండి 2028-29 వరకు 3.5 లక్షల ఎకరాల సాగు చేయడమే లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.
- ప్రభుత్వం, రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా, రైతు భరోసా, పంట రుణ మాఫీ అమలు, కొత్త పంటల బీమా, రైతు బీమాను ప్రవేశపెట్టడం, అలాగే వచ్చే సంవత్సరంలో వరి పంటకు బోనస్ అందించడం వంటి బృహత్తర కార్యక్రమాలను పునఃప్రారంభిస్తోంది.

## 2.1 వ్యవసాయం

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు, వ్యవసాయ మరియు దాని అనుబంధ రంగాలు ప్రధాన వెన్నెముకగా నిలిచాయి. అంతేకాకుండా, రాష్ట్ర జనాభాలో అధిక భాగానికి ఈ రంగం ఉపాధిని కల్పించడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే సగం మందికి పైగా ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గ్రామీణ శ్రామికశక్తిలో 66.15% మరియు రాష్ట్ర శ్రామికశక్తిలో 47.34% ప్రజలు ఈ రంగము నుండే ఉన్నారు. అందుకే, రాష్ట్రానికి ప్రధాన ఆధారమైన వ్యవసాయరంగం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తుంది, అలాగే సాగు చేసే నిజమైన కర్షకులకు మాత్రమే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా విధి విధానాలను మార్చడానికి యోచిస్తోంది.

### 2.1.1 స్థూల ధోరణులు

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం సహకారం GSVAలో దాదాపు 16-17% వద్ద స్థిరంగా ఉంది. ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA) లో ఈ రంగం సహకారం 1.2%నికి తగ్గింది, 2022-23లో 17.0% (మొదటి సవరించిన అంచనాలు- 1st FRE) నుండి 2023-24 (ముందస్తు అంచనాలు- AE)లో 15.8%కి తగ్గింది.

**పటం 2.1. తెలంగాణకు ప్రస్తుత ధరల వద్ద GSVA రంగాల కూర్పు (2022-23 మరియు 2023-24)**




Source: Directorate of Economics and Statistics, Government of Telangana

పంటల రంగం వాటా, ప్రస్తుత ధరల ప్రకారం 2022-23 లో తెలంగాణ స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA) 8.5% (మొదటి సవరించిన అంచనాలు) నుండి 2023-24 (ముందస్తు అంచనాలు) నాటికి 7.5%కి తగ్గింది, అనగా 1.0% క్షీణత నమోదైంది. దీనికి అనేక అంశాలు దోహదపడ్డాయి:

ఆలస్యమైన రుతుపవనాలు: తెలంగాణను తాకాల్సిన నైరుతి రుతుపవనాలు, 17 రోజులు ఆలస్యంగా రాష్ట్రంలోకి ప్రవేశించడం. (అనగా జూన్ 5కు రావాల్సినవి జూన్ 22, 2023న రావడం వలన)

వర్షపాతపు వైవిధ్యం: సీజన్ అంతటా వర్షపాతంలో గణనీయమైన హెచ్చుతగ్గులు గమనించబడ్డాయి., అంతే కాకుండా ఆగస్టు మరియు అక్టోబర్ 2023 లో క్లిష్టమైన వాతావరణ పరిస్థితుల వలన, పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది. అందులో ముఖ్యంగా కందులు, మొక్కజొన్న మరియు శనగలు

వంటి వర్షాధార పంటలపై తీవ్ర ప్రభావం పడింది.

వర్ష రాహిత్యం (డ్రై స్పెల్స్) మరియు నీటి కొరత: దీర్ఘకాలిక వర్ష రాహిత్యం, భూగర్భజలాల క్షీణత మరియు కృష్ణా బేసిన్‌లో నీటి మట్టం తగ్గడం వలన ఇలాంటి పరిస్థితి ఏర్పడింది.

2022-23 (మొదటి సవరించిన అంచనాలు) మరియు 2023-24 (ముందస్తు అంచనాలు) ఆర్థిక సంవత్సరాల మధ్య ప్రస్తుత ధరల ప్రకారం, ప్రాథమిక రంగ స్థూల రాష్ట్ర అదనపు విలువలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల సహకారం కొన్ని ముఖ్యమైన మార్పులకు లోనయింది. స్థూల రాష్ట్ర అదనపు విలువలో పంటల నిష్పత్తి 49.8% నుండి 47.5%కి తగ్గి 2.3% క్షీణతను తెలియజేస్తుంది, ఇది ప్రతికూల వాతావరణానికి నిదర్శనం అని చెప్పవచ్చు. అదే కాలంలో దీనికి విరుద్ధంగా పశు సంపద, 44.7% నుండి 46.8%కి పెరిగి, 2.1% పెరుగుదల నమోదైంది, ఇది మెరుగైన వ్యవసాయ పద్ధతులు మరియు అధిక ఉత్పత్తి కారణంగానే అని చెప్పవచ్చు. అటవీ రంగం స్థిరంగా ఉండి 2.2 శాతంతో స్థిరమైన వృద్ధి రేటును కనబరుస్తుంది. చేపలు మరియు రొయ్యల పెంపకంలో వృద్ధి రేటు 3.3% నుండి 3.5%కి స్వల్పంగా పెరిగింది. పటం 2.2 ఈ ధోరణులను తెలియజేస్తుంది.

**పటం 2.2. వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు ప్రస్తుత ధరల వద్ద 2022-23 మరియు 2023-24 మధ్య GSVA కు సహకారం**




Source: Directorate of Economics and Statistics, Government of Telangana

2022-23 (మొదటి సవరించిన అంచనాలు) మరియు 2023-24 (ముందస్తు అంచనాలు) ఆర్థిక సంవత్సరాల మధ్య మొత్తం వ్యవసాయ రంగ వృద్ధిలో పంటల రంగం వాటా 7.89% నుండి -0.39%కి తగ్గి గణనీయమైన క్షీణతను చవిచూసింది. అయితే, పశువుల పెంపకంలో వృద్ధి మాత్రం 2.35% నుండి 3.99%కి పెరిగింది. అటవీ రంగం (Forestry and logging) -0.93% నుండి 0.07%కి చేరి, కొద్దిగా మెరుగుపడింది. అదే కాలంలో చేపల పెంపకం (Fishing and Aquaculture)మాత్రం 0.44% నుండి 0.36%కి తగ్గింది. ఈ మొత్తం క్షీణతలో ప్రధానంగా పశుసంపదలో సానుకూల వృద్ధి ఉన్నప్పటికీ పంటల ఉత్పత్తిలో మాత్రం గణనీయమైన తగ్గుదల ఏర్పడింది. పటం 2.3 2022-23 (మొదటి సవరించిన అంచనాలు) మరియు 2023-24 (ముందస్తు అంచనాలు)లో వ్యవసాయ వృద్ధికి వ్యవసాయ ఉప-రంగం యొక్క సహకారాన్ని తెలియజేస్తుంది.

**పటం 2.3. 2022-23 మరియు 2023-24 మధ్య మొత్తం రంగాల వృద్ధికి (ప్రస్తుత ధరల వద్ద) ఉప రంగాల వృద్ధి రేటు సహకారం**




Source: Directorate of Economics and Statistics, Government of Telangana

## 2.1.2 భూ వినియోగము

తెలంగాణ రాష్ట్రం 276.95 లక్షల ఎకరాలకు పైగా (112.08 లక్షల హెక్టార్లు) భౌగోళిక విస్తీర్ణంతో దేశంలో 11వ అతిపెద్ద రాష్ట్రంగా ఉన్నది. 2022-23 సంవత్సరం లో 52.61 శాతం నికర సేద్యం క్రింద నమోదు కాగా, దాదాపు 24.70% అటవీ విస్తీర్ణం. 7.62% వ్యవసాయేతర వినియోగం క్రింద నమోదు




కాగా, 5.78% విస్తీర్ణం బీడు భూమి క్రింద, 5.42% బంజరు మరియు సాగుకు పనికిరాని భూమిగా, మిగిలిన విస్తీర్ణంలో 3.87% సాగు చేయదగిన భూమి, శాశ్వత పచ్చికబయళ్ళు మరియు ఇతర మేత భూములు మరియు విత్తిన నికర విస్తీర్ణంలో చేర్చబడని వివిధ చెట్ల క్రింద ఉన్న భూమి.

### 2.1.2.1 భూకమతాల తీరు

ఇటీవల విడుదలైన 11వ వ్యవసాయ గణన (2021-22) లెక్కల ప్రకారం, రాష్ట్రంలో 63.12 లక్షల హెక్టార్ల భూ విస్తీర్ణంలో మొత్తం భూ కమతాల సంఖ్య 70.60 లక్షలు. సన్నకారు మరియు చిన్న రైతులు దాదాపు 91.4% భూకమతాలను కలిగి ఉండి (4.94 ఎకరాల కంటే తక్కువ), 68.2శాతం (43

లక్షల హెక్టార్లు[1]) భూమిని సాగు చేస్తున్నారు. చిన్న మధ్య తరహా, మధ్య తరహా మరియు పెద్ద రైతులు 7.1%, 1.4% మరియు 0.1% భూ కమతాలను కలిగి ఉండి వారి ఆధీనంలో 20.5%, 8.7% మరియు 2.6% భూమిని కలిగి ఉన్నారు. 2015-16 వ్యవసాయ గణన ప్రకారం సగటు భూకమత పరిమాణం 1.00 హెక్టార్లు ఉండగా, 2021-22 గణన నాటికి అది 0.89 హెక్టార్లకు తగ్గింది.

భూకమతాల వర్గాల వారి వివరాలు (11వ వ్యవసాయ గణన ప్రకారం) పటం: 2.4 లో ఇవ్వబడింది.

### పటం 2.4. 11వ వ్యవసాయ గణన ప్రకారం రాష్ట్రంలో భూకమతాల వివరాలు (2021-22)

**Land Holdings by Size Class**

| Size Class (Acres) | No. of Holdings ('000) | % of Holdings | Area Operated ('000 Hects.) | Area Operated ('000 Acres) | % of Area Operated |
|---|---|---|---|---|---|
| Marginal (Below 2.47) | 4,847 | 68.7 | 2,067 | 5,108 | 32.8 |
| Small (2.48 – 4.94) | 1,600 | 22.7 | 2,237 | 5,528 | 35.4 |
| Semi-Medium (4.95 - 9.88) | 505 | 7.1 | 1,297 | 3,205 | 20.5 |
| Medium (9.89 - 24.77) | 99 | 1.4 | 547 | 1,352 | 8.7 |
| Large (24.78 and Above) | 9 | 0.1 | 164 | 405 | 2.6 |
| **Total** | **7,060** | **100** | **6,312** | **15,597** | **100** |

**Land Holdings by Social Groups**

| Social Group | No. of Holdings ('000) | % of Holdings | Area Operated ('000 Hects.) | Area Operated ('000 Acres) | % of Area Operated |
|---|---|---|---|---|---|
| Scheduled Caste | 979 | 13.9 | 611 | 1,510 | 9.7 |
| Scheduled Tribes | 834 | 11.8 | 753 | 1,861 | 11.9 |
| Institutional | 0.2 | 0.0 | 9 | 22 | 0.2 |
| Others | 5,247 | 74.3 | 4,939 | 12,205 | 78.2 |
| **Total** | **7,060** | **100** | **6,312** | **15,597** | **100** |

Source: Agriculture Census 2021-22, Directorate of Economics and Statistics, Government of Telangana

2015-16 మరియు 2021-22 మధ్య, వ్యవసాయ భూకమతాల విభజన గణనీయంగా మారిపోయింది. మొత్తం భూ కమతాల సంఖ్య 59.48 లక్షల నుండి 70.60 లక్షలకు పెరిగింది. సన్నకారు భూ కమతాలు (2.47 ఎకరాల కంటే తక్కువ) 64.6% నుండి 68.7%కి పెరగగా, చిన్నకారు భూ కమతాలు (2.48-4.94 ఎకరాలు) మాత్రం 23.7% నుండి 22.7%కి తగ్గాయి.

1. Agriculture Census 2021-22

పటం 2.5. 2015-16 మరియు 2021-22 మధ్య భూకమతాల పోలిక (పరిమాణాల వారీగా) (వేలల్లో)




Source: Agriculture Census 2021-22, Directorate of Economics and Statistics, Government of Telangana

చిన్న-మధ్య తరహా భూ కమతాలు (4.95-9.88 ఎకరాలు) 9.5% నుండి 7.1%కి, మధ్యతరహా భూ కమతాలు (9.89-24.77 ఎకరాలు) 2.1% నుండి 1.4%కి తగ్గాయి. పెద్ద రైతుల భూ కమతాలు(24.78 ఎకరాలు మరియు అంతకంటే ఎక్కువ) 0.2% నుండి 0.1% వరకు స్వల్పంగా తగ్గాయి. ఈ మార్పులకు ప్రధాన కారణం కమతాల స్వభావం చిన్నగా మారడమే, అయితే సన్నకారు భూ కమతాలలో పెరుగుదల నమోదైంది..

పటం 2.6. 2015-16 మరియు 2021-22 మధ్య భూకమతాల పోలిక (పరిమాణం వారీగా శాతం)




Source: Agriculture Census 2021-22, Directorate of Economics and Statistics, Government of Telangana

షెడ్యూల్డ్ కులాల జనాభా, 13.9% భూకమతాల సంఖ్యను కలిగి మొత్తం విస్తీర్ణంలో 9.7% కాగా, షెడ్యూల్డ్ తెగల జనాభా 11.8% భూకమతాల సంఖ్యను కలిగి మొత్తం విస్తీర్ణంలో 11.9 శాతంగా, అలాగే, ఇతర వర్గాలు 74.3% భూకమతాలు కలిగి మొత్తం విస్తీర్ణంలో 78.2% వాటాను కల్గి ఉన్నారు.

2015-16 వ్యవసాయ గణన నుండి 2021-22 వ్యవసాయ గణన మధ్య, వివిధ సామాజిక వర్గాల మధ్య భూ కమతాలు పంపిణీ చెప్పుకోదగిన మార్పులను ప్రదర్శించింది. మొత్తం భూకమతాలలో షెడ్యూల్డ్ కులాల కమతాల సంఖ్య 11.8% నుండి 13.9%కి పెరిగాయి. షెడ్యూల్డ్ తెగల భూకమతాల సంఖ్య కొద్దిగా తగ్గి 12% నుండి 11.8%కి చేరాయి. ''ఇతరులు'' వర్గం క్రింద భూకమతాల సంఖ్య 2015-16లో 76.2% ఉండగా, అవి 2021-22 నాటికి 74.3%కి తగ్గాయి.

### 2.1.2.2 జిల్లాల వారిగా సగటు భూకమతాలు

తెలంగాణలోని జిల్లాల్లో సగటు భూకమతాల పరిమాణం మారుతూ ఉన్నాయి. దీనికి, స్థానిక వ్యవసాయ పరిస్థితులు మరియు పద్ధతులే, ప్రధాన కారణం. ఆదిలాబాద్, కుమురం భీమ్ మరియు భద్రాద్రి వంటి జిల్లాలు సాపేక్షంగా 1.5 హెక్టార్లు, 1.4 హెక్టార్లు మరియు 1.3 హెక్టార్ల సగటు భూకమతాలను కలిగి మరింత విస్తృతమైన వ్యవసాయ కార్యకలాపాలను సూచిస్తున్నాయి. ఇదిలా ఉండగా, వరంగల్, కరీంనగర్, మెదక్ మరియు కామారెడ్డి జిల్లాలు 0.6 నుండి 0.8 హెక్టార్ల వరకు తక్కువ సగటు భూ కమతాలను కలిగి ఉన్నాయి. ఇది చిన్న తరహా వ్యవసాయం లేదా విభిన్న భూ వినియోగ పద్ధతులను సూచిస్తుంది. ఇవి, తెలంగాణ జిల్లాలలో నెలకొన్న విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను మరియు భూ వినియోగ పద్ధతులను తెలియజేస్తున్నాయి.

**పటం 2.7. జిల్లా వారీగా సగటు భూకమతాలు (హెక్టార్లలో)**




| District | Avg. Lh (Ha) | District | Avg. Lh (Ha) |
|---|---|---|---|
| Adilabad | 1.53 | Wanaparthy | 0.86 |
| Kumuram Bheem | 1.39 | Jayashankar | 0.85 |
| Bhadradri Kothagudem | 1.30 | Rangareddy | 0.83 |
| Jogulamba Gadwal | 1.08 | Mahabubnagar | 0.83 |
| Narayanpet | 1.03 | Sangareddy | 0.83 |
| Nirmal | 1.00 | Rajanna Sircilla | 0.83 |
| Yadadri Bhuvanagiri | 1.00 | Medchal-Malkajgiri | 0.81 |
| Nagarkurnool | 0.98 | Nizamabad | 0.80 |
| Nalgonda | 0.97 | Siddipet | 0.78 |
| Jangaon | 0.95 | Jagtial | 0.77 |
| Mancherial | 0.93 | Peddapalli | 0.76 |
| Vikarabad | 0.92 | Hanumakonda | 0.75 |
| Suryapet | 0.92 | Karimnagar | 0.75 |
| Mulugu | 0.92 | Warangal | 0.74 |
| Khammam | 0.91 | Kamareddy | 0.73 |
| Mahabubabad | 0.87 | Medak | 0.60 |

Source: Agriculture Census 2021-22, Directorate of Economics and Statistics, Government of Telangana

### 2.1.3 వర్షపాతం

తెలంగాణలో 2023-24లో 994.8 మిల్లీమీటర్ల (మిమీ) వర్షపాతం నమోదైంది, ఇది సాధారణ వర్షపాతం 919 మిమీ కంటే 8% అధికం. 2023-24 వివిధ సీజన్లలో వర్షపాతం విచలన శాతంలో గణనీయమైన హెచ్చుతగ్గులను తెలియజేస్తుంది. నైరుతి రుతుపవనాలు 17% సానుకూల విచలనాన్ని కనబర్చగా, ఈశాన్య రుతుపవనాలు గణనీయంగా 53% తగ్గుదలని చవిచూశాయి. అలాగే, శీతాకాలంలో 90% గణనీయమైన లోటును కనబర్చగా. 2023-24 వేసవి కాలం ముగింపు నాటికి వార్షిక విచలనం 8% కి చేరుకొని స్వల్పంగా 45% పెరుగుదలను చవిచూసింది. ఈ వైవిధ్యాలు వివిధ సీజన్లలో ఏర్పడిన వర్షపాతంలోని అస్థిర స్వభావాన్ని నొక్కి చెబుతున్నాయి.

**పట్టిక 2.1. 2022-23 మరియు 2023-24 మధ్య వర్షపాత విచలనం (%)**

| Year | South-West Monsoon (June to September) | North-East Monsoon (October to December) | Winter Period (January and February) | Hot Weather Period (March to May) | Total (June to May) |
|---|---|---|---|---|---|
| 2022-23 | 52 | 1 | -94 | 236 | 53 |
| 2023-24 | 17 | -53 | -90 | 45 | 8 |

Source: Directorate of Economics and Statistics, Government of Telangana

### 2.1.4 వ్యవసాయ ఉత్పత్తిలో ధోరణులు

#### 2.1.4.1 సేద్యపు విస్తీర్ణం

2021-22 మరియు 2022-23 సంవత్సరాలలో స్థూల విత్తిన విస్తీర్ణం వానాకాలం మరియు యాసంగి సీజన్‌లలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సూచిస్తుంది. 2021-22 వానాకాలం సీజన్‌లో, మొత్తం పంటల సాగు విస్తీర్ణం 142 లక్షల ఎకరాలు ఉండగా, 2022-23లో, 147 లక్షల ఎకరాలకు పెరిగి విత్తిన సాగు విస్తీర్ణంలో 3.5% వృద్ధిని తెలియజేస్తుంది. 2021-22 యాసంగి సీజన్‌లో, విత్తన విస్తీర్ణం 56 లక్షల ఎకరాలు ఉండగా, 2022-23 నాటికి, 75 లక్షల ఎకరాలకు గణనీయంగా పెరిగింది. పర్యవసానంగా, 2021-22 లో మొత్తం స్థూల విత్తన విస్తీర్ణం 198 లక్షల ఎకరాల నుండి 2022-23లో 222 లక్షల ఎకరాలకు పెరిగింది. ఇది వ్యవసాయం కింద విత్తిన విస్తీర్ణంలో మొత్తం సానుకూల ధోరణిని తెలియజేస్తుంది.

**పటం 2.8. తెలంగాణలో 2021-22 మరియు 2022-23 సంవత్సరానికి స్థూల విత్తన విస్తీర్ణం (లక్ష ఎకరాల్లో)**




Source: Directorate of Economics and Statistics, Government of Telangana

2021-22 మరియు 2022-23 వానాకాలం సీజన్లో వరి ప్రధాన పంటగా నిలిసింది. స్థూల విత్తిన విస్తీర్ణంలో వరుసగా 43.79% మరియు 44.30% ఆక్రమించింది. అదే కాలంలో పత్తి విస్తీర్ణం 32.90% నుండి 34.08%కి పెరిగింది. మొక్కజొన్న మరియు కందుల విస్తీర్ణం మాత్రం స్వల్పంగా తగ్గింది. మొక్కజొన్న నాటిన విస్తీర్ణంలో 5.04% నుండి 4.23%కి తగ్గగా, కందులు విస్తీర్ణంలో 5.44% నుండి 3.83%కి తగ్గింది. అయితే సోయాబీన్ మాత్రం నాటిన విస్తీర్ణంలో వృద్ధిని కనబరిచి, 2.66% నుండి 3.39%కి పెరిగింది. గత రెండు సంవత్సరాల నుండి వరి మరియు పత్తి విస్తీర్ణంలో స్థిరమైన వృద్ధి కనబడుచుండగా, మొక్కజొన్న, కందులు మరియు సోయాబీన్ సాగు విధానాలలో గుర్తించదగిన మార్పులు కనబడుచున్నాయి..

**పటం 2.9. 2021-22 మరియు 2022-23 సంవత్సరాల్లో వానకాలంలో మొదటి 5 పంటల కింద స్థూల విత్తన విస్తీర్ణం (మొత్తం నాటిన విస్తీర్ణంలో% లో)**




Source: Directorate of Economics and Statistics, Government of Telangana

2021-22 మరియు 2022-23 యాసంగి సీజన్‌లో, వరి స్థూల విత్తన విస్తీర్ణంలో ఆధిపత్యం చెలాయించింది. ఇది మొత్తం స్థూల విత్తన విస్తీర్ణంలో 63.46% నుండి 76.66%కి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో, మొక్కజొన్న మరియు శనగల విస్తీర్ణం తగ్గింది, అనగా మొక్కజొన్న 10.01% నుండి 8.71%కి మరియు శనగలు 6.97% నుండి 4.87%కి పడిపోయాయి. వేరుశెనగ కూడా 6.25% నుండి 3.13%కి క్షీణించింది. జొన్న మాత్రం స్వల్ప తగ్గుదలను కనబరిచి 2.34% నుండి 1.73%కి తగ్గింది.

**పటం 2.10. 2021-22 మరియు 2022-23 సంవత్సరాలో్ల యాసంగిలో మొదటి 5 పంటల కింద స్థూల నాటిన ప్రాంతం (మొత్తం నాటిన విస్తీర్ణంలో% లో)**




Source: Directorate of Economics and Statistics, Government of Telangana

### 2.1.4.2 ప్రధాన పంటల ఉత్పత్తి

2022-23 సంవత్సరంలో తెలంగాణ మొత్తం వ్యవసాయోత్పత్తి 414 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, అందులో ప్రధాన పంటలు వరి, పత్తి మరియు మొక్కజొన్న పంటల ఉత్పత్తి 317 లక్షల మెట్రిక్ టన్నులు. రాష్ట్రంలో 122.45 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, 258 LMTల ఉత్పత్తి జరిగింది. పత్తి 50.03 లక్షల ఎకరాల్లో సాగవగా, 30.59 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. మొక్కజొన్న 12.74 లక్షల ఎకరాల్లో సాగు చేయగా 28.65 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగింది.

### 2.1.4.3 దిగుబడి

2021-22 మరియు 2022-23 మధ్య ఎకరానికి దిగుబడి అయిన ప్రధాన పంటల దిగుబడి రేట్ల కిలోగ్రాముల (కిలోలు/ఎకరం) లో విభిన్న ధోరణులను చూపుతున్నాయి. వరి స్వల్పంగా ఎకరాకు 2,064 నుంచి 2,108 కిలోలకు పెరగగా, మొక్కజొన్న ఎకరానికి 2,350 నుంచి 2,249 కిలోలకు స్వల్పంగా తగ్గింది. కందులు మరియు శనగలు గుర్తించదగిన మెరుగుదలలను కనబర్చాయి. కందులు ఎకరానికి 311 నుండి 357 కిలోలకు మరియు శనగలు 570 నుండి 634 కిలోలకు పెరిగాయి. పత్తి మరియు వేరుశెనగ దిగుబడి కూడా పెరిగింది. పత్తి ఎకరాకు 537 నుండి 611 కిలోలకు మరియు వేరుశెనగ 913 నుండి 990 కిలోలకు పెరిగింది. గత రెండు సంవత్సరాలలో మిగతా పంటలైన నువ్వులు, సోయాబీన్, జొన్న, పచ్చిమిర్చి మరియు మినుములు దిగుబడిలో స్వల్ప మార్పులను కనబర్చాయి.

**పటం 2.11. 2021-22 మరియు 2022-23 లో ప్రధాన పంటల దిగుబడి (కిలోలు/ఎకరాలలో)**




Source: DES

## 2.1.5 రైతుల సంక్షేమ కార్యక్రమాలు

తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి మరియు రైతులకు మద్దతు ఇవ్వడానికి, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్న పథకాలకు అవసరమైన మార్పులను చేయడంతో పాటు రైతుల అవసరాలను తీర్చడానికి కొత్త కార్యక్రమాలను ప్రారంభించడానికి ప్రయత్నిస్తుంది. రాష్ట్రంలోని విభిన్న వ్యవసాయ పద్ధతుల దృష్ట్యా ఈ సమగ్ర విధానం ద్వారా వివిధ జిల్లాల్లో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించవచ్చు.

### 2.1.5.1 రైతు భరోసా

బంజరు, భవన నిర్మిత మరియు ఇండ్ల స్థలాలుగా ఉన్న భూములను కలిగి ఉన్న, అర్హత లేని రైతులు రైతు బంధు పథకం ద్వారా ప్రయోజనం పొందారని ఆరోపణలు వచ్చాయి. దీనికి ప్రతిగా, తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని సంస్కరించి, రైతు భరోసాగా పేరు మార్చాలని యోచిస్తోంది. కౌలు రైతులతో సహా నిజమైన మరియు అవసరమైన రైతులకు ఈ ప్రయోజనాలను అందించడంపై దృష్టి సారించింది. దీనికి అదనంగా, సొంత వ్యవసాయ భూమి ఉన్న యజమానులు మరియు కౌలు రైతులకు సంవత్సరానికి ఎకరాకు రూ.10,000 నుండి రూ.15,000 వరకు సాయాన్ని అందించాలని, అలాగే, వ్యవసాయ కూలీలకు రూ.12,000 అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ వ్యవసాయ సహాయాన్ని అందించడంలో పారదర్శకత, జవాబుదారీతనం మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు రైతు భరోసా కింద మార్గదర్శకాలను ఖరారు చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

### 2.1.5.2 పంట బీమా

తెలంగాణ ప్రభుత్వం గతంలో నిలిపి వేయబడిన ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన (PMFBY) పథకాన్ని వానాకాలం (ఖరీఫ్)2024 నుండి తిరిగి అమలు చేయాలని యోచిస్తోంది.

ఈ పథకానికి సంబంధించిన విధి విధానాలు క్రింది విధంగా ఉన్నాయి:

- సార్వత్రిక పరిధి (నోటిఫైడ్ ఏరియాల్లో అన్ని నోటిఫైడ్ పంటలు పండించే రైతులు ఈ భీమా పరిధిలో చేర్చబడతారు).
- రైతులకు ఉచిత ప్రీమియం (ప్రీమియంలో రైతుల వాటాను కూడా ప్రభుత్వమే భరిస్తుంది).
- సాంకేతికత-ఆధారిత (నమోదు సమయంలో సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించడం, దిగుబడి అంచనా, పంట నష్టం అంచనా, క్లైమ్స్ పరిష్కారం మొదలైనవి)

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY) యొక్క క్లెయిమ్ దిగుబడి గణాంకాలపై ఆధారపడి ఉంటాయి. విస్తీర్ణం మరియు దిగుబడి అనేది, గత మూడు సంవత్సరాలుగా నాటిన విస్తీర్ణం మరియు గత ఏడు సంవత్సరాల దిగుబడి సమాచార లభ్యత ఆధారంగా ప్రతిపాదించబడుతుంది. గ్రామ బీమా విభాగం (VIS) కింద స్థూల పంట విస్తీర్ణంలో 25%

కంటే ఎక్కువ విస్తీర్ణంలో పంట ఉన్న గ్రామాలు మాత్రమే గుర్తించబడతాయి. ఒక విభాగం అర్హత పొందాలంటే, ఒక గ్రామంలో కనీసం 250 ఎకరాలు (100 హెక్టార్లు) నిర్ణయించిన పంట ఉండాలి, లేకుంటే పక్కన ఉన్న గ్రామాలు కలిపి ఒక గ్రూప్ విభాగంగా ఏర్పడతాయి. జిల్లాలో కనీసం 2500 ఎకరాలు లేదా 1000 హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు ఉన్నట్లయితే మండల బీమా విభాగం (MIS) గా ప్రతిపాదిస్తారు. పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (RWBCIS) అనేది క్లెయిమ్ లెక్కలు వాతావరణ ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది, అధికారులు ఆమోదించిన, పత్తి, మిరపకాయ, నారింజ మరియు టమోటా మొదలగు పంటలు ఈ బీమా క్రిందకు వస్తాయి.

## బాక్స్ 2.1

# రైతు నేస్తం

110 రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో కొనసాగుతున్న వ్యవసాయం మరియు దాని అనుబంధ కార్యకలాపాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (PJTSAU) శాస్త్రవేత్తల సమక్షంలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించబడుతోంది. జూమ్ మరియు యూట్యూబ్ చానల్ వంటి ఆన్లైన్ ప్రత్యక్ష ప్రసారాల యొక్క లింక్‌లను రైతు వేదికలకు అనుసంధానం చేసి వ్యవసాయ విస్తరణ కార్యకలాపాలను మెరుగు పరచడం, అలాగే శాస్త్రవేత్తలు, అధికారులు మరియు రైతుల మధ్య పరస్పర సహకారం ఉండేలా చర్యలు తీసుకోవడం ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం. ఇది క్షేత్రస్థాయి సమస్యలకు తక్షణ పరిష్కారాలను మరియు సమయానుకూల నిర్ణయాలను ప్రేరేపిస్తుంది. సుదూర ప్రాంతాలలో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించుటలో ఎదురయ్యే ప్రతికూల సవాళ్లను అధిగమించుటకు వ్యవసాయ విస్తరణ అధికారులకు అవసరమైన సామర్థ్యాలను పెంపొందించడం కూడా దీని లక్ష్యమే. PJTSAU శాస్త్రవేత్తలు మరియు అభ్యుదయ భావాలు గల రైతులచే ప్రతి మంగళవారం ఆన్‌లైన్ శిక్షణా సమావేశాలు నిర్వహించబడతాయి. అదనంగా, రైతులకు అవగాహన కల్పించేందుకు వివిధ శాఖల అధికారులు పాల్గొంటారు. 2వ దశలో, మరో 456 మండల స్థాయి రైతు వేదికల స్థాపన చేయబడుతుంది.



## బాక్స్ 2.2
# పంట రుణ మాఫీ పథకం 2024

అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని, రైతుల యొక్క అన్ని రకాల పంట రుణాలను రూ.2 లక్షల వరకు మాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీ పథకాన్ని ప్రకటించింది. ప్రభుత్వం,G.O Rt.No.567 ప్రకారం, జూలై 15, 2024 న పంట రుణాల మాఫీ అమలు కోసం మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మార్గదర్శకాల ప్రకారం, ఒక రైతు కుటుంబానికి సంబంధించి అసలు మరియు వడ్డీతో సహా 2 లక్షల రూపాయల వరకు రుణాన్ని మాఫీ చేస్తుంది. పౌరసరఫరాల శాఖ జారీ చేసే ఆహార భద్రత కార్డుల ఆధారంగా రైతుల అర్హతలు నిర్ణయిస్తారు. వివిధ షెడ్యూల్డ్ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు మరియు జిల్లా సహకార బ్యాంకుల నుండి డిసెంబర్ 12, 2018 మరియు డిసెంబర్ 9, 2023 మధ్య పొందిన స్వల్పకాలిక రుణాలకు ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకం అమలుకు వ్యవసాయ శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ నోడల్ అధికారిగా ఉండి, వ్యవసాయ శాఖ మరియు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (NIC) ద్వారా అభివృద్ధి చేయబడిన ఐటీ పోర్టల్ ద్వారా అమలు చేయబడుతుంది. ఈ పోర్టల్‌లో అర్హులైన రైతుల అన్ని రుణ ఖాతాల సమాచారం నిక్షిప్తం చేయబడి ఉంటుంది. సంబంధిత శాఖల అధికారుల సమాచార ధృవీకరణ తర్వాత వారి అర్హతను నిర్ధారిస్తుంది. ఋణ పంపిణీ కోసం ఆర్థిక శాఖ నిర్వహించే సమీకృత ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (IFMIS) తో కూడా ఇది అనుసంధానించబడుతుంది. రైతుల నుండి ఫిర్యాదులను స్వీకరించడానికి మాడ్యూల్స్‌ను ఉపయోగిస్తున్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి, మాఫీ మొత్తం నేరుగా ప్రత్యక్ష నగదు బదిలీ విధానం ద్వారా వారి లోన్ ఖాతాలకు బదిలీ చేయబడుతుంది.

రూ.2 లక్షలకు మించిన రుణ మొత్తాలు ఉన్న కుటుంబాలు మాఫీ ప్రయోజనం కోసం అర్హత పొందేందుకు అదనపు మొత్తాన్ని తప్పనిసరిగా కట్టాలి. ప్రత్యేక పోర్టల్‌తో పాటు, రైతుల నుండి ఫిర్యాదులను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేస్తుంది. రైతులు పోర్టల్‌లో లేదా మండల స్థాయి ఫిర్యాదు కేంద్రాల్లో కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఇంకా, ప్రతి బ్యాంకు వ్యవసాయ శాఖ మరియు NICతో సమన్వయం చేయడానికి నోడల్ అధికారిని నియమిస్తుంది, ఇది సజావుగా అమలు చేయబడుతుందని మరియు తలెత్తే ఏవైనా సమస్యలను పరిష్కరించేలా చేస్తుంది.



### 2.1.6 తెలంగాణ మార్క్ ఫెడ్ (TG MARKFED)

తెలంగాణ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (TG MARKFED) సహకార రంగంలో తెలంగాణ వ్యాప్తంగా 592 సహకార సంఘాల నికర సభ్యత్వంతో సేవలందించే ఒక అత్యున్నత సంస్థ. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (PACS) మరియు ఇతర ప్రభుత్వ ఏజెన్సీలకు ఎరువుల నిల్వ మరియు సరఫరా చేయుట కోసం ప్రభుత్వం TG MARKFED ను నోడల్ ఏజెన్సీగా నామినేట్ చేసింది. రాష్ట్ర-స్థాయి నోడల్ ఏజెన్సీగా TG MARKFED ముడి ధాన్యాలు మరియు పప్పుధాన్యాలను కనీస మద్దతు ధర కింద సేకరిస్తుంది, ఫెడరేషన్ యొక్క ఉన్నతికి ఆదాయాన్ని సృష్టించడానికి ఎరువులు మరియు రైతుల ఉత్పత్తులకు నిల్వ సౌకర్యాలను కల్పిస్తుంది. 2023-24లో, TG MARKFED 8,87,647 మెట్రిక్ టన్నుల ఎరువుల విక్రయాలను సాధించింది, ఇందులో 15,744 మెట్రిక్ టన్నుల డీఏపీ, 21,526 మెట్రిక్ టన్నుల సంక్లిష్ట ఎరువులు, 8,49,407 మెట్రిక్ టన్నుల యూరియా, 970 మెట్రిక్ టన్నుల ఇతర ఎరువులు ఉన్నాయి. ఈ విక్రయాల మొత్తం విలువ సుమారు 562 కోట్ల రూపాయలు ఉంటుంది.

### 2.1.7 తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ

రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు విడుదల చేసిన వివిధ రకాల వంగడాలతో పాటు, కార్పోరేషన్ స్థాయిలో నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేసి సరఫరా చేయడంపై ఈ కార్పొరేషన్ దృష్టి పెడుతుంది. ఇది కొంతమంది విత్తనోత్పత్తి చేయు రైతుల నుండి ధృవీకృత విత్తనాలను ఉత్పత్తి చేయించడమే కాకుండా, ప్రభుత్వ పథకాల కోసం పచ్చిరొట్ట మరియు సోయాబీన్ విత్తనాలను సేకరిస్తుంది. ప్రధాన పంటలలో ముఖ్యమైన వరి, శనగలు, వేరుశెనగ మరియు సోయాబీన్‌తో పాటు హైబ్రిడ్ మొక్కజొన్న, జొన్న, నువ్వులు మరియు అనేక ఇతర కూరగాయల పంటలు కూడా ఉన్నాయి. ఈ కార్పొరేషన్ ఏకైక ప్రభుత్వ రంగ సంస్థగా ఉండి, వివిధ ధృవీకరణ ప్రక్రియల ద్వారా నాణ్యమైన విత్తనాలను అభివృద్ధి చేయుటలో హామీ ఇస్తుంది. వివిధ జిల్లాల్లో 45,000 ఎకరాల్లో సుమారు 5,700 మంది రైతులు విత్తనోత్పత్తి చేస్తున్నారు. దీనికి అదనంగా, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం(PJTSAU) మరియు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్(ICAR) నుండి కొత్తగా వృద్ధి చేయబడిన అధిక-దిగుబడిని ఇచ్చే వంగడాల రకాలను విత్తన భాండాగారంతో ఏకం చేసి, వ్యవసాయ సమాజానికి వృద్ధి చేయబడిన నూతన వంగడాలను అందుబాటులో ఉంచుతుంది.

**పట్టిక 2.2. విత్తనాల ఉత్పత్తి (QTLలో పరిమాణం)**

| Crop | 2022-23 | 2023-24[2] |
|---|---|---|
| Paddy | 1,53,871 | 1,50,500 |
| Bengal Gram | 12,678 | 18,950 |
| Groundnut | 4,903 | 4,150 |
| Soybean | 286 | 1,426 |
| Redgram | 562 | 1,477 |
| Greengram | 2,255 | 1,931 |
| Blackgram | 2,824 | 1,155 |
| Maize (Hybrid) | 50 | 130 |
| Sesamum | 31 | 60 |
| Jowar | 201 | 100 |

2. Expected quantities

| Crop | 2022-23 | 2023-24[2] |
|---|---|---|
| Bajra (Hybrid) | 14 | 0 |
| Sunhemp | 1,137 | 75 |
| Mustard | 27 | 4 |
| Ragi | 0 | 2 |
| Fodder Jowar | 9 | 0 |
| Fodder Maize | 19 | 4 |
| Safflower | 15 | 100 |
| TOTAL | 1,78,882 | 1,80,064 |

Source: Department of Agriculture, Government of Telangana

### 2.1.7.1 తెలంగాణ రాష్ట్ర విత్తన మరియు సేంద్రీయ ఎరువుల ధృవీకరణ అథారిటీ (TGSSOCA)

విత్తన ధృవీకరణ ప్రక్రియ ద్వారా గుర్తించ బడిన రకాలకు చెందిన అధిక-నాణ్యత గల విత్తనాలను సంరక్షించడం, మరియు సకాలంలో పంపిణీని చేయడంపై తెలంగాణ రాష్ట్ర విత్తన మరియు సేంద్రీయ ఎరువుల ధృవీకరణ అథారిటీ (TGSSOCA) దృష్టిసారిస్తుంది. ఈ మిషన్‌లో ముఖ్యంగా జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో విత్తన ధృవీకరణ ప్రమాణాలను పాటించడం, విత్తన నాణ్యత మరియు స్వచ్ఛతను నిర్ధారించడం, నాణ్యమైన విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించడం, ధృవీకరించిన సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం మరియు లబ్ధిదారులలో సమన్వయాన్ని పెంపొందించడం లాంటివి ఉన్నాయి. TGSSOCA, జాతీయ విత్తన ధృవీకరణ కింద సంవత్సరానికి సుమారు 20 లక్షల క్వింటాళ్ల విత్తనాలను ధృవీకరిస్తుంది. అలాగే, ధృవీకరించబడిన విత్తనాలను పొరుగు రాష్ట్రాలకే కాకుండా తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు సరఫరా చేయడంలో గణనీయమైన పాత్ర పోషిస్తోంది. 2016-17 నుండి, TGSSOCA విత్తన ఎగుమతులను మెరుగుపరచడానికి అంతర్జాతీయ (OECD) విత్తన ధృవీకరణను కూడా ప్రారంభించి సుమారు 1,500 ఎకరాలలో 42,700 క్వింటాళ్లలో విత్తనాలను ధృవీకరించి ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేసింది. అదనంగా, 2017లో నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ ఆర్గానిక్ ప్రొడక్షన్ (NPOP) మరియు PGS ప్రమాణాలను అనుసరించి TGSSOCA, వ్యవసాయ మరియు ఆహార ఉత్పత్తుల మరియు ఎగుమతుల అభివృద్ధి అథారిటీ (Agricultural and Processed Food Products Export Development Authority-APEDA) తో కలిసి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి సేంద్రీయ ధృవీకరణను (Organic Certification) ను ఏర్పాటు చేసింది.

### గత సంవత్సరంలో సాధించిన విజయాలు

2023-24లో, TGSSOCA జాతీయ విత్తన ధృవీకరణ కింద 1,06,548 ఎకరాలను గుర్తించి తెలంగాణ అవసరాలను తీర్చడానికి 16,46,000 కింటాళ్ల విత్తనాలు అవసరమని అంచనా వేసింది. డిసెంబర్ 2023 నుండి, 13 లక్షల క్వింటాళ్ల విత్తన ఉత్పత్తి అంచనాతో 78,918.75 ఎకరాల విస్తీర్ణం నమోదు చేయబడింది, అలాగే, అంతర్జాతీయ (OECD) ధృవీకరణ ద్వారా 15,164 క్వింటాళ్ల ఉత్పత్తి అంచనాతో 1,015.41 ఎకరాల విస్తీర్ణం నమోదు చేయబడి 20,000 క్వింటాళ్లను ఈజిప్టు కు ఎగుమతి చేసింది. సేంద్రీయ ధృవీకరణ (Organic Certification) కోసం 33,775 మంది రైతులు 1,58,906 ఎకరాలు నమోదు చేసుకున్నారు. 2023- 24లో TGSSOCA సుమారు రూ.980.48 లక్షల ఆదాయాన్ని ఆర్జించింది. విత్తన ఎగుమతులను ప్రోత్సహించడానికి మరియు ఫైటో-శానిటరీ సర్టిఫికేషన్ జారీ చేయడానికి TGSSOCA యొక్క ప్రయోగశాలకు భారత ప్రభుత్వం అధికారం ఇచ్చింది.

## బాక్స్2.3 వ్యవసాయ మద్దతును హేతు బద్ధీకరించడం మరియు పునర్నిర్మించడం[3]

రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు రైతుల ఆదాయాన్ని మెరుగు పరిచేందుకు వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఈ కార్యక్రమాలలో రైతులకు విత్తనాలు మరియు ఎరువులకు నేరుగా పెట్టుబడి రాయితీలు అందించడం, ప్రత్యక్ష నగదు బదిలీల ద్వారా పెట్టుబడికి మద్దతు అందించడం, నీటిపారుదల కోసం ఉచిత విద్యుత్ మరియు కనీస మద్దతు ధర కల్పించడం మొదలైనవి. అలాగే, ఈ కార్యక్రమాలను సమీక్షిస్తూ వాటి ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ రాయితీలను హేతు బద్ధీకరిస్తూ, వాటిని పునర్వినియోగించాలనే వాదనలను వినిపిస్తున్నాయి. కొన్ని ఆలోచనలు క్రింద ఇవ్వబడ్డాయి :

### 1. ప్రత్యక్ష వ్యవసాయ ఆదాయ మద్దతుతో జోడించిన భూ కమతాలు

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి మద్దతు అందించడానికి రైతులకు నగదు బదిలీలు ప్రారంభించింది. తెలంగాణలో, రైతు భరోసా ద్వారా ఎటువంటి పరిమితులు లేకుండా అందరి భూములకు పెట్టుబడి మద్దతు అందించే ఉద్దేశంతో నగదు బదిలీ చేయుటకు అవసరమైన భూ యాజమాన్యంపై ఖచ్చితమైన సమాచారంను అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉంది. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, మద్దతు అందుకున్న రైతులు అట్టి ధనాన్ని వ్యవసాయ పెట్టుబడులకు మాత్రమే ఉపయోగిస్తున్నారని, వాటిని మరే ఇతర వ్యవసాయేతర ప్రయోజనాలకు మళ్లించడం లేదని నిర్ధారించడం.

### 2. పర్యావరణ వ్యవస్థ సేవలకొరకు చెల్లింపు

వ్యవసాయం అనేది మానవ నిర్మిత పర్యావరణ వ్యవస్థ, ఇది సానుకూల (పోషక చక్రం, నీటి పునరుద్ధరణ, కార్బన్ ఉద్గారాలు మొదలైనవి) మరియు ప్రతికూల పర్యావరణ వ్యవస్థ సేవలు (నేల రసాయనీకరణ, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు, నేల అవక్షేపం మొదలైనవి) రెండింటినీ ఉత్పత్తి చేస్తు, రైతులు అనుసరించే వ్యవసాయ పద్ధతులపై ఆధారపడి ఉంటుంది. సానుకూల పర్యావరణ వ్యవస్థ సేవలను ఉత్పత్తి చేసే స్థిరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ రైతులను ప్రోత్సహించవచ్చు.

### 3. లోటు ధర చెల్లింపువిధానం

రైతులకు, కనీస మద్దతు ధరల వద్ద లభించిన ధరకుమరియుబహిరంగమార్కెట్‌లోలభించిన ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని, ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకు చెందిన బ్యాంకు ఖాతాలలో చెల్లించవచ్చు. ఈ విధానాన్ని లోటు ధర చెల్లింపు (Price Deficiency Payment-PDP) అంటారు. నూనె గింజల ఉత్పత్తిదారులకు లాభదాయకమైన ధరలను అందించడానికి, 2018 లో Pradhan Mantri Annadata AaySanrakshan Abhiyan (PM-AASHA) పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం లోటు ధర చెల్లింపు పథకాన్ని (PDPS) ప్రారంభించింది. పారదర్శక వేలం విధానం ద్వారా, గుర్తించబడిన APMC

3. The ideas for the box have been taken from a policy paper prepared by the National Academy of Agricultural Sciences. See following publication for more details: NAAS 2023. Beyond Price Support and Subsidy, Policy Paper No.122, National Academy of Agricultural Sciences, New Delhi: 24 pp.

యార్డులలో ఉత్పత్తులను విక్రయించే రైతులకు కనీస మద్దతు ధర మరియు మార్కెట్ ధర మధ్య వ్యత్యాసాన్ని నేరుగా చెల్లించేలా ఈ పథకం ఉద్దేశించబడింది.

### 4. ధరలను నియంత్రించ డానికి విపణి ఆధారిత సాధనాలను ఉపయోగించడం

భారీ ఆహార రాయితి చట్టం ఉన్నప్పటికీ, ధరల అనిశ్చితి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. విపణిలో వస్తువుల మధ్య ఉత్పన్నమయ్యే ధరలను విపణి-ఆధారిత సాధనం (MBI) అందిస్తు ప్రతికూల ధరల ప్రభావాన్ని నివారిస్తుంది మరియు ధరలు పెరిగినప్పుడు రైతులకు లాభాలను చేకూర్చడానికి ప్రయత్నిస్తుంది. నవంబర్ 2020లో, the National Commodity and Derivatives Exchange Ltd (NCDEX), the Securities and Exchange Board of India (SEBI) సహకారంతో, రైతు ఉత్పత్తిదారుల సంస్థల (the Farmer Producer Organizations-FPO) ద్వారా రైతుల కోసం ధరల సంరక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

### 5. పర్యావరణ అనుకూల పెట్టుబడి మరియు ఆరోగ్యకరమైన ఆహారాలకు అనుకూలంగా ఉండేలా రాయితిలను వైవిధ్యపరచడం.

మారుతున్న జీవనశైలి మరియు తలసరి ఆదాయం మెరుగుపడడం వలన, బియ్యం మరియు గోధుమల యొక్క వినియోగ విధానం (రాయితీల ద్వారా లభించే నిత్యావసర వస్తువులు) నుండి అధిక పోషకాలు గల ఇతర ఆహార ఉత్పత్తుల పైకి మారుతోంది, అయితే వీటికి అంతగా వ్యవసాయ మద్దతు లేదు. అందువల్ల,పౌర సరఫరాల ద్వారా పంపిణీ చేసే నిత్యావసర వస్తువులలో మార్పులు చేస్తే బాగుంటుంది. ఇంకా, హరిత పరికరాలు (ఉదా: జీవ-పురుగుమందులు మరియు బయో-ఎరువులు) మరియు సహజ మరియు సేంద్రీయ వ్యవసాయం, సూక్ష్మ నీటిపారుదల మరియు సౌరశక్తి వంటి స్థిరమైన పద్ధతులకు రాయితీలు విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### 6. పరిశోధన మరియు అభివృద్ధి (R&D) లో పెట్టుబడి పెట్టడం

నీటి వినియోగం మరియు గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించే సాంకేతికతలు/పద్ధతులను అభివృద్ధి చేయడానికి మరియు ప్రామాణీకరించడానికి (R&D) తన ప్రయత్నాలను బలోపేతం చేయాలి.

### 7. ఆర్థిక ప్రోత్సాహకాలతో పంటకు ప్రణాళికను ప్రోత్సహించడం

సహజ వనరులకు నిలయమైన తెలంగాణ వంటి రాష్ట్రానికి అవసరమైన పంట ప్రణాళికలు తయారు చేయడం మరియు ఉత్తమ పంటలకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించడం వంటి చర్యల వలన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు, 2022-23 సంవత్సరంలో రాష్ట్రంలోని మొత్తం స్థూల విత్తిన విస్తీర్ణంలో వరి మరియు పత్తి కలిసి 78 శాతం విస్తీర్ణాన్ని ఆక్రమించాయి. తెలంగాణలో పంటల మార్పు విధానాన్ని ప్రోత్సహించే ఆవశ్యకతను తెలియజేస్తుంది.

## ౨.౨ ఉద్యానవన పంటలు

ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచడం, పోషక భద్రతను పెంపొందించడం మరియు అధిక దిగుబడిని సాధించడం ద్వారా రైతులకు అధిక రాబడిని చేకూర్చాలని ఉద్యానవన శాఖ లక్ష్యంగా పెట్టుకొని, దానిని సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు చేస్తుంది. ప్రధాన పథకాలు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ (TGMIP), స్టేట్ హార్టికల్చర్ మిషన్ (2005 నుండి MIDH అని పిలుస్తున్నారు), రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (RKVY), నేషనల్ బాంబూ మిషన్ అండ్ సబ్-మిషన్ ఆఫ్ అగ్రోఫారెస్ట్రీ, మరియు ది నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ - ఆయిల్ పామ్ (2021-22 నుండి).

2022-23లో, రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం 12.12 లక్షల ఎకరాలు కాగా, 53.06 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించబడింది. తెలంగాణ రాష్ట్రంలో మామిడి, నారింజ, నిమ్మ, జామ, దానిమ్మ, టొమాటో, వంకాయ, ఆయిల్ పామ్, జీడిపప్పు, మిరపకాయలు మరియు పసుపు పంటలు ప్రధానమైన ఉద్యానవన పంటలు.

### పట్టిక ౨.3. ఉద్యానవనం కింద విస్తీర్ణం (లక్ష ఎకరాలలో) మరియు ఉత్పత్తి (లక్ష మెట్రిక్ టన్నులలో)

| Sl. No. | Name of the sector | Area | Production |
|---|---|---|---|
| 1 | Fruits | 4.44 | 24.33 |
| 2 | Vegetables | 1.35 | 14.64 |
| 3 | Spices | 3.44 | 7.74 |
| 4 | Plantation, Agro - Forestry and Others | 2.8 | 5.58 |
| 5 | Flowers | 0.09 | 0.72 |
| 6 | Medicinal & Aromatic crops | 0.005 | 0.05 |
| | Total | 12.12 | 53.06 |

Source: Department of Horticulture, Government of Telangana

### ౨.౨.1 ఆయిల్ పామ్

సంవత్సరానికి దాదాపు 100 లక్షల మెట్రిక్ టన్నుల పామాయిల్ డిమాండ్ ఉన్న అతిపెద్ద వినియోగదారులలో భారతదేశం ఒకటి, ప్రస్తుతం మన దేశంలో 11.37 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగవుతు, ఏటా 22.29 లక్షల మెట్రిక్ టన్నుల తాజా పండ్ల గుత్తుల (Fresh Fruit Bunches-FFB) నుండి 3.91 లక్షల మెట్రిక్ టన్నుల ముడి పామాయిల్ ఉత్పత్తి అవుతుంది. ఆయిల్ ఫామ్ సేద్యం లో స్వయం సమృద్ధి సాధించాలంటే 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవసరమని అంచనా వేయబడింది. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ (NMEO-OP) అనేది మన దేశంలో తినదగిన నూనె గింజల ఉత్పత్తిని పెంచడం మరియు ముడి పామాయిల్ ఉత్పత్తిని పెంచడం, పామాయిల్ దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకుంది. 2025-26 నాటికి తెలంగాణలో సాగవుతున్న 3.125 లక్షల ఎకరాల ఆయిల్ ఫామ్ సాగును 16.25 లక్షల ఎకరాలను పెంచాలని ఈ మిషన్ లక్ష్యంగా పెట్టుకుంది.

2020-21 నాటికి, తెలంగాణలో కేవలం 46,324 ఎకరాలు మాత్రమే ఆయిల్ పామ్ సాగులో ఉండి, కేవలం నాలుగు జిల్లాలకే పరిమితమై ఉంది, అందులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ మరియు సూర్యాపేట జిల్లాలు ఉన్నాయి. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ (NMEO-OP) అనే సంస్థ 2021-22 లో ఏర్పడి హైదరాబాద్ మరియు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలు మినహా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఈ సంస్థ తెలంగాణ ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుని,43 నర్సరీలతో పాటు 31 జిల్లాల్లో 14 ప్రాసెసింగ్ కంపెనీలు దీని ఆధ్వర్యంలో

పనిచేస్తున్నాయి. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో M/s. TS Oil Fed ద్వారా గంటకు 120MTs సామర్థ్యముతో రెండు యూనిట్లు పనిచేస్తున్నాయి, మరో ఐదు మిల్లులు ప్రారంభ దశలో ఉన్నాయి. ఈ మిషన్ ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచడం, ఉద్యానవన పంటల నిర్వహణ, అంతర పంటలు, విత్తన తోటలు, నర్సరీలు, కస్టమ్ హైరింగ్ కేంద్రాలు రైతులు మరియు అధికారుల సామర్థ్యాలను పెంపొందించడానికి సహకారం అందిస్తుంది. తెలంగాణలో, 2021-22 నుండి 2023-24 వరకు NMEO-OP కింద ఆయిల్ ఫామ్ సాగు క్రింద 1,56,927 ఎకరాలు ఉండగా, అది, 2023-24 నాటికి 2.03 లక్షల ఎకరాలకు చేరుకుంది.

**పటం 2.12. ఆయిల్ పామ్ సాగు కింద పనితీరు (ఎకరాల్లో)**




Source: Department of Horticulture, Government of Telangana

### వచ్చే ఏడాదికి కార్యాచరణ ప్రణాళిక.

2024-25 సంవత్సరంలో NMEO-OP పథకం ద్వారా ఆయిల్ ఫామ్ సాగును 1 లక్ష ఎకరాల్లో విస్తరించాలని 348.81 కోట్ల రూపాయలను కేటాయించి, పంటల వైవిధ్యీకరణ ద్వారా ఆయిల్ పామ్ సాగును విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, రైతులు ఉత్పాదన సమయంలో తోట నిర్వహణ, అంతర పంటల సహాయంతోపాటు మెరుగైన దిగుబడి మరియు ఆదాయం కోసం మద్దతును అందిస్తుంది. 2024-25 నుండి 2028-29 వరకు ప్రతిపాదిత కార్యాచరణ ప్రణాళికద్వారా 1279.53 కోట్ల రూపాయలతో 3.50 లక్షల ఎకరాల సాగు లక్ష్యంగా చేసుకుంది. ఇప్పటివరకు ఈ మిషన్ వలన ఆయిల్ పామ్ విస్తీర్ణం పెరగడం, ఎడిబుల్ ఆయిల్ దిగుమతులపై ఆధారపడటం తగ్గడం, రైతులకు 25 ఏళ్ల పాటు భరోసా లభించడం, ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చడం, గ్రామీణ జనాభాకు ఉపాధి అవకాశాలు మరియు అనుబంధ చిన్న తరహా పరిశ్రమల వృద్ధి లాంటి ఆశించిన ఫలితాలు లభించాయి.

### 2.2.2 రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (RKVY)-పర్ డ్రాప్ మోర్ క్రాప్ (ప్రతి పంటకు నీరు అందించడం)

మెరుగైన నీటి వినియోగ సామర్థ్యంతో బిందు సేద్యం మరియు స్ప్రింక్లర్ వ్యవస్థ ద్వారా ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించుకోవడం. సూక్ష్మ నీటిపారుదల (Micro Irrigation Project-

MIP) ప్రధాన లక్ష్యం. అలాగే, అందుబాటులో ఉన్న నీటి వనరులను ఉపయోగించడం వలన సూక్ష్మ నీటిపారుదల క్రింద సాగయ్యే విస్తీర్ణాన్ని మరింత పెంచడం. 2023-24 సంవత్సరములో సాగైన విస్తీర్ణం క్రింది విధంగా ఉంది:

బిందు సేద్యం క్రింద సాగయ్యే ఇతర పంటలు 63.2 హెక్టార్లలో, ఆయిల్ పామ్ సాగు 16,563 హెక్టార్లలో మరియు స్ప్రింక్లర్ ఇరిగేషన్ క్రింద సాగు విస్తీర్ణం 3,048.3 హెక్టార్లలో సాగు అవుతుండగా, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (RKVY) పథకం ద్వారా సుమారు 94.7 కోట్ల రూపాయలతో 19,674.5 హెక్టార్ల విస్తీర్ణంలో బిందు మరియు స్ప్రింక్లర్ వ్యవస్థ ద్వారా సాగు విస్తీర్ణాన్ని ప్రోత్సహిస్తున్నారు.

### 2.2.3 నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం

సకాలంలో వర్షాలు పడని సీజన్లో, రైతులను రక్షించడానికి మరియు పంట ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచడానికి, ముఖ్యంగా రైతుల ఆదాయాన్ని పెంచడానికి ప్రధాన కారణం నీటిపారుదల సౌకర్యాలే. అలాగే, నీటిపారుదల శాఖ కరువు పీడిత ప్రాంతాలను మరియు ఉపరితల నీటిపారుదల సామర్థ్యాన్ని పెంపొందించడం, ఇప్పటికే ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ మరియు వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి అదనంగా, కమాండ్ ఏరియా అభివృద్ధి మరియు వరద నియంత్రణని పర్యవేక్షిస్తుంది. రాష్ట్రంలోని దాదాపు 127.59 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం, నీటి వనరులను సమర్థవంతంగా, సక్రమంగా, సుస్థిరంగా వినియోగించేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యం.

## 2.3 పశు సంవర్ధక మరియు మత్స్య రంగం

వ్యవసాయం మరియు పశుపోషణ ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి మరియు రైతులకు ఆదాయాన్ని పెంపొందించడంలో సమాన పాత్రను పోషిస్తాయి. భారతదేశంలో వ్యవసాయ కుటుంబాల యొక్క మొత్తం ఆదాయంలో పశువుల రంగం వాటా 2002-03[4]లో 4 శాతం ఉండగా, అది 2018-19 నాటికి 16 శాతానికి పెరిగిందని తాజా అధ్యయనం తెలియజేసింది. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 29 లక్షల కుటుంబాల ప్రజలు తమ జీవనోపాధి కోసం పశుసంవర్ధక రంగంలో నిమగ్నమై ఉన్నారు. గ్రామీణ మరియు పాక్షిక పట్టణ ప్రాంతాలకు అత్యంత సామర్థ్యాన్ని మరియు ఆదాయాన్ని అందించే రంగాలలో పశుసంవర్ధక రంగం ఒకటిగా అభివృద్ధి చెందుతోంది. 2012 మరియు 2019 మధ్య రాష్ట్రంలో పశువుల జనాభా 26.7 మిలియన్ల నుండి 32.6 మిలియన్లకు పెరిగి, వృద్ధి రేటు 22.09%గా నమోదైంది.

### 2.3.1 పశు సంపద మరియు చిన్న/ సన్నకారు రైతులు

రాష్ట్రంలో, చిన్న మరియు సన్నకారు రైతులు మరియు భూమి లేని నిరు పేదలు మొత్తం పాల ఉత్పత్తిలో 62% వాటా కలిగి ఉండటమే కాకుండా 70% పశువులను కలిగి ఉన్నారు. పశుసంవర్ధక రంగంయొక్క శ్రామికశక్తిలో 69%మంది మహిళలు నిమగ్నమై ఉన్నారు. అదేవిధంగా, గ్రామీణ గొర్రెల కాపరులు 90% గొర్రెలను కలిగి ఉన్నారు. మొత్తం పందుల పెంపకంకూడా బలహీన వర్గాల అధీనంలోనే ఉంది. ఈ విధంగా, పశుసంవర్ధక రంగం సామాజిక-ఆర్థిక మార్పులకు శక్తివంతమైన సాధనంగా నిలవడమే కాకుండా రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి మరియు

[4]. Gulati, A., Roy, R., & Juneja, R. (2024). New Deal for Agriculture for Viksit Bharat@ 2047 (No. 18). Indian Council for Research on International Economic Relations (ICRIER), New Delhi, India.

పేదరిక నిర్మూలన కార్యక్రమాలలో ప్రాధాన్యత అంశంగా మారింది.

తెలంగాణ రాష్ట్రం పశు సంపదకు ప్రసిద్ధి. ప్రస్తుతం, మన రాష్ట్రంలో గొర్రెల జనాభా (190.63 లక్షలు), కోళ్ల జనాభా (799.99 లక్షలు), గేదెల జనాభా (42.26 లక్షలు), మేకల జనాభా (49.35 లక్షలు), పశువులు (42.31 లక్షలు) మరియు పందుల జనాభా (1.78 లక్షలు). 2022-23లో తలసరి గుడ్ల లభ్యత 392 కాగా, మాంసం తలసరి లభ్యత 23.97 కిలోగ్రాములుగా ఉంది.

### పట్టిక 2.4. 20వ పశుగణన (లక్ష సంఖ్యలో) ప్రకారం భారతదేశం మరియు తెలంగాణలలో పశువుల వనరులు

| Type of Animals | India | Telangana | % of Contribution to India |
|---|---|---|---|
| Cattle | 1,925.23 | 42.31 | 2.2 |
| Buffalo | 1,098.52 | 42.26 | 3.85 |
| Sheep | 742.61 | 190.63 | 25.67 |
| Goat | 1,488.85 | 49.35 | 3.31 |
| Pig | 90.55 | 1.78 | 1.97 |
| Horses & Ponies | 3.42 | 0.04 | 1.13 |
| Mule | 0.84 | 0 | 0.11 |
| Donkey | 1.24 | 0.02 | 1.64 |
| Camel | 2.52 | 0 | 0.03 |
| **Total Livestock** | **5,358.22** | **326.39** | **6.09** |
| Backyard poultry | 3,170.73 | 175.44 | 5.53 |
| Commercial Poultry | 5,347.37 | 624.55 | 11.68 |
| **Total Poultry** | **8,518.10** | **799.99** | **9.39** |

Source: Animal Husbandry Department, Government of Telangana

### పటం 2.13. భారతదేశానికి తెలంగాణ పశువుల సహకారం (%లో)




Source: Animal Husbandry Department, Government of Telangana

ప్రాథమిక రంగ వృద్ధికి పశువుల రంగం వాటానే అతి ప్రధానమైనది. ఈ రంగం వాటా ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ స్థూల రాష్ట్ర అదనపు విలువ(GSVA)కి, 2022-23 (మొదటి సవరించిన అంచనాలు) లో రూ.90,857 కోట్ల ఉండగా, 2023-24 (ముందస్తు అంచనాలు) నాటికి రూ.98,961 కోట్లకు పెరిగింది.

తెలంగాణ ప్రభుత్వం పశు సంవర్ధక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోంది. 2017 నుండి, ఐటీతో అనుసంధానించబడిన 100 మొబైల్ పశు వైద్య క్లినిక్‌ల ద్వారా రైతుల ఇంటి వద్దకే పశుసంవర్ధక సేవలు అందించబడుతున్నాయి. ఏప్రిల్ 2024 నాటికి 39,10,853 పశువులకు చికిత్స అందించబడింది. సగటున రోజుకు 937 కేసులు నమోదు అవుతుండగా, మొబైల్ పశు వైద్య క్లినిక్‌లు 9.4 ట్రిప్పులు తిరిగాయి. పాలకు ప్రోత్సాహకం అందించడంలో భాగంగా విజయ, నార్మల్, ముల్కనూర్ మరియు కరీంనగర్ వంటి పాల సహకార కేంద్రాలకు, సరఫరా చేయబడే పాలకు లీటరుకు రూ.4 అందించడం ద్వారా పాడి రైతులకు మద్దతు అందిస్తుంది. పశువుల పెంపకందారులకు ఉచిత పశువైద్య మరియు జంతు ఆరోగ్య సేవలను అందించడానికి భారత ప్రభుత్వం తెలంగాణకు 100 మొబైల్ వెటర్నరీ యూనిట్లను మంజూరు చేసింది. అలాగే, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద మామిడిపల్లిలో ఏర్పాటు చేయబడిన కొత్త వ్యాక్సిన్ ఉత్పత్తి యూనిట్ రూ.75 కోట్లతో ఏటా 10 లక్షల డోసులను ఉత్పత్తి చేస్తుంది. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో 25 ఏరియా పశు వైద్యశాలలను జిల్లా

**పటం 2.14. తెలంగాణలో పశుసంపద వస్తువుల ఉత్పత్తి**




Source: Animal Husbandry Department, Government of Telangana

పశు వైద్యశాలలుగా మరియు 63 సబ్ సెంటర్లను ప్రాథమిక పశు వైద్యశాలలను అప్‌గ్రేడ్ చేసే యోచనలతో పశువైద్య సంస్థలు విస్తరిస్తున్నాయి. రూ.22 కోట్లతో కంసాన్పల్లిలో కొత్త ఫ్రోజెన్ సెమెన్ బుల్ స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల రాష్ట్రం మొత్తంలో 37 లక్షల మోతాదుల వీర్యం ఉత్పత్తి పెరిగింది. అంతేకాకుండా, కొడంగల్‌లో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో రూ.4.50 కోట్లతో మంజూరు చేయబడిన స్టేట్ ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (SAITI) సంతానోత్పత్తి చేయగల పశు జనాభాలో AI పరిమితిని 70%కి పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది. సాహివాల్, గిర్, ఒంగోలు, ముర్రా మరియు మెహసానా వంటి దేశీయ జాతులపై దృష్టి సారించి, పాల దిగుబడిని మెరుగుపరచడానికి బోవిన్ బ్రీడింగ్ పాలసీని కూడా అమలు చేయాలని రాష్ట్రం యోచిస్తోంది.

### అభివృద్ధికి అవకాశం

రాష్ట్రంలో పాల ఉత్పత్తి మరియు సరఫరా పెరగాల్సిన అవసరం ఉంది. 2022-23లో, లీటరు పాలకు 4 రూపాయల ప్రోత్సాహకం అందించే పథకానికి ఎలాంటి నిధులు విడుదల చేయలేదు. అయితే, 2024 ఏప్రిల్ నుండి పాడి రైతులకు చెల్లించాల్సిన చెల్లింపుల పునఃప్రారంభానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అన్ని పాల డెయిరీల నుండి రైతులు మరియు పాలు పోసేవారి యొక్క వివరాలను ఈ-లాభ్ పోర్టల్ లో నవీనీకరించాలని, బిఆర్‌కె భవన్‌లోని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ డైరెక్టర్‌ను ఆదేశించింది. రోజు వారి బిల్లులు మరియు వివరాల సమర్పణను సులభతరం చేయడానికి ఈ-లాభ్ సాఫ్ట్ వేర్ అభివృద్ధి చేయబడింది. అలాగే గత నెలల చెల్లింపులను ప్రత్యక్ష నగదు బదిలీ (DBT) ద్వారా నేరుగా పాడి రైతుల బ్యాంకు ఖాతాలకు చెల్లింపులు జరిగేలా చూడడం, DBTపద్ధతి ద్వారా ప్రతి ఒక్కరు రోజువారి చెల్లింపులకు అలవాటు పడాలనే ఈ నిర్ణయం వల్ల పాల ప్రోత్సాహక పథకం యొక్క సమర్థత మరియు పారదర్శకతను పెంపొందించే ఒక బృహత్తర మార్పుగా చెప్పవచ్చు. అయినప్పటికీ, 2022-23లో నిధుల విడుదల జరగక పోవడం వలన, ఈ ప్రోత్సాహకంపై ఆధారపడి జీవిస్తున్న పాడి రైతులు కష్టాలను ఎదుర్కొన్నారు. ఇంకా, కృత్రిమ గర్భధారణ ద్వారా ఆవులు మరియు గేదెల జనాభాను అభివృద్ధి పరచి పాల ఉత్పత్తిని మెరుగుపరచడానికి కృషిచేయాల్సిన అవసరం ఉంది. పాడి రైతులను ప్రోత్సహించి పశుగ్రాసం ఉత్పత్తిని మరియు సరఫరాను పెంచాల్సిన అవసరం ఉంది.

### 2.3.2 మత్స్య సంపద

తెలంగాణలో ఉపాధిని కల్పిస్తూ, ఎక్కువ ఆదాయం ఆర్జించడంతో పాటు త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న రంగాలలో మత్స్య పరిశ్రమ ఒకటి. పౌష్టికాహారం మరియు ఆహార భద్రతను మత్స్యకారుల కుటుంబాలకు అందించడం ద్వారా సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో ఈ రంగం కీలక పాత్ర పోషిస్తుంది. 2022-23లో తెలంగాణలో చేపల ఉత్పత్తి 4,24,327 టన్నులకు చేరుకోగా, మంచినీటి రొయ్యల ఉత్పత్తి 14,142 టన్నులు. తరువాతి సంవత్సరం, 2023-24, లో చేపల ఉత్పత్తి 3.58% పెరిగి మొత్తం 4,39,513 టన్నులకు చేరుకుంది. మంచినీటి రొయ్యల ఉత్పత్తి 16.90% గణనీయమైన వృద్ధిని సాధించి 16,532 టన్నులకు పెరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా మత్స్యకారుల ఆదాయాన్ని పెంచేందుకు ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (FFPOs) ఏర్పాటును ప్రోత్సహిస్తుంది. హైదరాబాద్ జిల్లాలో అత్యంత ప్రేరేపిత మహిళా సమూహం అయిన

''తరుణి FFPO'' 250 మంది సభ్యులతో నమోదు చేయబడింది, ఇది టి-హబ్ ఇంక్యుబేషన్‌లో ఉంది. దేశీయ చేపల ఎగుమతి విక్రయాలను ప్రోత్సహించేందుకు హైదరాబాద్‌లోని కోహెడలో రూ.47.00 కోట్లతో ఎగుమతి ఆధారిత హోల్‌సేల్ చేపల మార్కెట్‌ను నిర్మిస్తున్నారు. 2024-25లో, మత్స్యకారుల సంక్షేమం కోసం గ్రూప్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకం కింద రూ.139.77 లక్షల ప్రీమియం చెల్లించడం ద్వారా 4.16లక్షల మంది మత్స్యకారుల జీవితాలను ప్రభుత్వం బీమా పరిధిలోకి చేర్చింది. ఎవరైనా మత్స్యకారుడు ప్రమాదవశాత్తూ మరణిస్తే లేదా శాశ్వత వైకల్యానికి గురైతే రూ.5.00 లక్షలు, పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.2.50 లక్షలు, ప్రమాదం కారణంగా ఆసుపత్రిలో చేరితే రూ.0.25 లక్షల బీమా చెల్లించబడుతుంది.

## 2.4 అడవులు మరియు పర్యావరణం

గ్రామీణ ప్రజల జీవనోపాధికి మద్దతు ఇవ్వడం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చేయూతనందించడం, వాతావరణ మార్పుల ముప్పును తగ్గించడం మరియు సారవంతమైన నేల మరియు హాని కలిగించే వన్యప్రాణులను సంరక్షించడంలో అడవులు కీలక పాత్ర పోషిస్తాయి. కార్బన్ నిల్వలు మరియు వాటి పనితీరు ప్రధానమైన పర్యావరణ ఆస్తిగా వాటి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. భారత ప్రభుత్వ సహకారంతో, రాష్ట్ర అటవీ పరిపాలన పరిరక్షణ మరియు స్థిరమైన వనరుల వినియోగానికి ఉద్దేశించిన జాతీయ విధాన ఆదేశాలను అనుసరించి అడవుల నిర్వహణ బాధ్యతను కలిగి ఉంటుంది. అటవీ రంగపు అభివృద్ధి వ్యూహం యొక్క ప్రాథమిక లక్ష్యం, జీవనోపాధి అవకాశాలతో మిళితం చేసి పచ్చని అటవీ విస్తీర్ణాన్ని పెంచడం. తెలంగాణ రాష్ట్రం అనేక రకాల వృక్షజాలం, జంతుజాలం మరియు పర్యావరణ వ్యవస్థలను కలిగి ఉంది. రాష్ట్రంలో 2939 వృక్ష జాతులు, 365 పక్షి జాతులు, 103 క్షీరద జాతులు, 28 సరీసృపాల జాతులు మరియు అనేక అకశేరుక జాతులు ఉన్నాయి. ఈ గొప్ప జీవవైవిధ్యాన్ని పరి రక్షించడానికి, ప్రభుత్వం 5692.48 చ.కి.మీ విస్తీర్ణంలో 9 వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు మరియు 3 జాతీయ ఉద్యానవనాలతో సహా 12 రక్షిత ప్రాంతాల పరిధిని ప్రకటించింది.

రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం 1,12,077 చ.కి.మీలో, అటవీ భూములు 26,969 చదరపు అడుగుల విస్తీర్ణాన్ని కలిగి ఉండి, అటవీ విస్తీర్ణంలో 24% వాటా కలిగి ఉన్నాయి. జాతీయ సగటు 21.34% కంటే రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం స్వల్పంగా మెరుగ్గా ఉంది. రాష్ట్రంలో రక్షిత అటవీ ప్రాంతాల వలయం ఏర్పాటై ఉంది. ఇందులో మంజీర వన్యప్రాణుల అభయారణ్యం మరియు శివరామ్ వన్యప్రాణుల అభయారణ్యం ఉన్నాయి. ఇందులో అంతరించి పోతున్న మార్ష్ మొసలి లేదా మగ్గర్ అని పిలువబడే మొసళ్ళు కూడా ఉన్నాయి. మంజీర వన్యప్రాణుల అభయారణ్యం కూడా పెయింటెడ్ స్టోర్క్, ఓపెన్ బిల్డ్ కొంగ, హెరాన్లు, ఐబిస్, బాతులు, పెద్ద బాతులు మొదలైన వలస పక్షులను కలిగి ఉండి వేల మందిని ఆకర్షిస్తుంది.

### రాబడి

తెలంగాణ రాష్ట్రంలో అటవీ రంగం నుండి 2021-22 సంవత్సరానికి రూ.26.54 కోట్లు మరియు 2022-23 సంవత్సరానికి రూ.30.06 కోట్ల రాబడి రాగా, ఇది 13.26% పెరుగుదలను తెలియజేస్తుంది

పట్టిక 2.5. చట్టపరమైన స్థితి, 2023-24 ప్రకారం సర్కిల్ వారీగా అటవీ ప్రాంతం (ఎకరాల్లో విస్తీర్ణం)

| Sl. No. | Circle | Reserve Forest | Protected Forest | Unclassified Land | Total |
|---|---|---|---|---|---|
| 1 | Kaleshwaram | 21,17,394.3 | 119,999.0 | 28,155.6 | 22,65,548.9 |
| 2 | Basara | 10,73,617.7 | 22,668.6 | 6,327.1 | 11,02,613.4 |
| 3 | Rajanna | 4,69,322.5 | 5,685.3 | 26,873.5 | 5,01,881.2 |
| 4 | Bhadradri | 15,12,617.6 | 49,235.4 | 9,999.3 | 15,71,852.3 |
| 5 | Yadadri | 2,14,023.1 | 120.4 | 10,064.4 | 2,24,208.0 |
| 6 | Charminar Circle | 2,00,982.3 | 16,712.1 | 34,992.0 | 2,52,686.3 |
| 7 | Jogulamba Circle | 1,13,578.8 | 453.0 | 3,593.1 | 1,17,624.9 |
| 8 | Amrabad TR | 5,03,009.7 | 93,030.0 | 858.1 | 5,96,897.8 |
| | **Grand Total** | **62,04,545.9** | **3,07,903.8** | **1,20,863.1** | **66,33,312.8** |

### 2.4.1వనమహోత్సవం

వనమహోత్సవం కార్యక్రమం ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 24%అటవీ విస్తీర్ణాన్ని 33%కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. పైన పేర్కొన్న లక్ష్యాన్ని సాధించడానికి ద్విముఖ వ్యూహం అనుసరించాలి. అవి, నోటిఫైడ్ అటవీ ప్రాంతాలలో చేపట్టాల్సిన చర్యలు మరియు నోటిఫైడ్ అటవీ ప్రాంతాల ఆవల తీసుకోవాల్సిన జాగ్రత్తలు.

2022-23లో 1,954 లక్షల లక్ష్యాన్ని అధిగమించి 2,293 లక్షల మొక్కలు నాటారు. కానీ, 2023-24లో 1,929 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకొని, కేవలం 1,807 లక్షల మొక్కలు మాత్రమే నాటారు. 2024-25 సంవత్సరంలో మొత్తం 2,002 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుని, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 1,009 లక్షల మొక్కలు, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 637 లక్షల మొక్కలు, అటవీ శాఖ ఆధ్వర్యంలో 134 లక్షల మొక్కలు నాటడం జరిగింది.

పటం 2.15. మొక్కలు నాటడం లక్ష్యం Vs అచీవ్‌మెంట్ (లక్షల్లో మొక్కలు)




Source: Dept of Environment, Forests, Science and Technology, Government of Telangana

### 2.4.1 తెలంగాణ రాష్ట్రంలో అర్బన్ ఫారెస్ట్ పార్కులు

నగరాలు మరియు పట్టణాల్లోని పట్టణ అడవి బ్లాకులను, అర్బన్ ఫారెస్ట్ పార్కులుగా మార్చాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రయత్నం వలన రాష్ట్రంలోని నగర మరియు పట్టణాలలో నివసించే ప్రజలకు, ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన ఆకుపచ్చటి ప్రాంతాల అభివృద్ధిని ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన హరిత ప్రదేశాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. 75,740 ఎకరాల విస్తీర్ణంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (HMDA) పరిధితో సహా రాష్ట్రంలోని 109 ప్రదేశాల్లో (హెచ్ఎండీఏ పరిధిలో 59 మరియు HMDA పరిధి ఆవల 50)అర్బన్ ఫారెస్ట్ పార్కులు అభివృద్ధి చేయబడుతున్నారు. ఇప్పటి వరకు 73 అర్బన్ ఫారెస్ట్ పార్కులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ పార్కులను నిర్వహణకు సందర్శకుల నుండి ప్రవేశ రుసుమును వసూలు చేస్తున్నారు. ఈ పార్కులను ప్రధానంగా మార్నింగ్ వాకర్లు, రోజు వారి సందర్శకులు, పాఠశాల పిల్లలు మరియు విద్యార్థినీ విధ్యార్థులు ఉపయోగిస్తున్నారు.

### 2.4.2 తెలంగాణ పరిహార అటవీ నిర్మూలన నిధి నిర్వహణ మరియు ప్రణాళికా అథారిటీ (TGCAMPA)

జూన్2, 2014న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుగుణంగా, ప్రభుత్వం తెలంగాణ పరిహార అటవీ నిర్మూలన నిధి నిర్వహణ మరియు ప్రణాళికా సంస్థ (TGCAMPA)ను ఏర్పాటు చేసింది. అటవీ (పరిరక్షణ) చట్టం 1980 ప్రకారం, అటవీయేతర వినియోగానికి మళ్లించిన అటవీ భూమికి బదులుగా, అడవుల పెంపకం మరియు వినియోగదారు ఏజెన్సీల నుండి వచ్చే నిధులను పర్యవేక్షించడానికి తెలంగాణ కంపాను ఏర్పాటు చేసారు.

### CAMPA కార్యకలాపాలు

పరిహార అటవీ భూములు మరియు నశించిన అటవీ భూములలో తోటల పెంపకం , సహజ పునరుత్పత్తి, అటవీ రక్షణ, అటవీ నిర్వహణ, జీవవైవిధ్యం మరియు వన్యప్రాణుల సంరక్షణ, సమాచార సాంకేతికత మరియు కమ్యూనికేషన్, పర్యవేక్షణ మొదలైనవి కార్యక్రమాలు నిర్వహించడం.

2014-15 నుండి 2023-24 వరకు, పరిహార అటవీ నిర్వహణ మరియు ప్రణాళికా సంస్థ (CAMPA) కార్యక్రమాల క్రింద 63,475 హెక్టార్ల విస్తీర్ణం సాగు చేయబడింది. ఇందులో 19,874.78 హెక్టార్లు పరిహార అటవీ విభాగం కింద మరియు 43,600 హెక్టార్లు నికర వర్తమాన విలువ విభాగం కింద సాగు చేయడం జరిగింది. ఈ అటవీ తోటల పెంపకం మరియు సంబంధిత కార్యకలాపాల కొరకు రూ.2,407.77 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

2014-15 మరియు 2023-24 మధ్య అడవుల పెంపకం నిధి కింద చేసిన ఖర్చులను పరిశీలిస్తే వాటి మొత్తం కేటాయింపులలో జరిగిన వ్యయాలు విభిన్న స్థాయిలను తెలియజేస్తుంది. ఖమ్మం జిల్లాలో 84.9% ఖర్చవగా, ఆదిలాబాద్ లో 82.60, భూపాలపల్లి, హనుమకొండ, కరీంనగర్ మరియు హైదరాబాద్ లలో వరుసగా 81.88%, 71.55%, 73.6% మరియు 70.21% తో నిలిచాయి. మంచిర్యాల (41.90), సంగారెడ్డి (29.16%) వంటి జిల్లాలు తక్కువ వ్యయ రేట్లు కనబర్చాయి. పటం 2.16 జిల్లా స్థాయి ఖర్చుల వివరాలను తెలియజేస్తుంది.

### పటం 2.16. 2014-15 మరియు 2023-24 మధ్య అడవుల పెంపకం నిధి కింద జిల్లాల వారీ వ్యయం (%లో)




| District | Expenditure (%) | District | Expenditure (%) |
|---|---|---|---|
| Khammam | 84.89 | Warangal | 64.55 |
| Adilabad | 82.60 | Rangareddy | 64.41 |
| Jayashankar | 81.88 | Kamareddy | 64.19 |
| Suryapet | 81.87 | Mahabubabad | 63.69 |
| Peddapalli | 81.20 | Medchal-Malkajgiri | 62.67 |
| Nizamabad | 80.96 | Mulugu | 61.27 |
| Nalgonda | 80.08 | Jangaon | 58.89 |
| Medak | 77.73 | Rajanna Sircilla | 52.46 |
| Mahabubnagar | 74.43 | Kumuram Bheem | 52.16 |
| Karimnagar | 73.60 | Jogulamba Gadwal | 51.51 |
| Wanaparthy | 73.55 | Bhadradri Kothagudem | 50.41 |
| Vikarabad | 73.22 | Narayanpet | 49.10 |
| Hanumakonda | 71.55 | Nirmal | 47.99 |
| Siddipet | 71.01 | Jagtial | 43.92 |
| Hyderabad | 70.21 | Mancherial | 41.90 |
| Nagarkurnool | 67.78 | Sangareddy | 29.16 |
| Yadadri Bhuvanagiri | 67.01 | | |

Source: Dept of Environment, Forests, Science and Technology, Government of Telangana

### 2.4.3 ప్రాజెక్ట్ టైగర్

అంతరించి పోతున్న పెద్ద పులిని రక్షించడానికి మరియు సంరక్షించడానికి తెలంగాణలో రెండు పులుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పులుల మనుగడను మరియు వాటి వ్యాప్తిని వృద్ధి చెందించడానికి ఈ కేంద్రాలు నిర్వహించబడుతున్నాయి.

#### 1) అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ATR)

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ నల్లమల అటవీ ప్రాంతాలలో ఉంది. 2166.37 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో నాగరకర్నూల్ మరియు నల్గొండ జిల్లాల్లో విస్తరించి ఉంది. దాని బఫర్ జోన్ 445.02 చదరపు కిలోమీటర్లు. 2006లో ఒకే అంకెకు దిగజారిన పులుల జనాభా, నేడు సరైన పర్యవేక్షణ మరియు నిర్వహణతో, పులుల సంతానోత్పత్తి ఇప్పుడు పుంజుకుంటున్నది.

#### 2) కవాల్ టైగర్ రిజర్వ్

892.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. 1123.21 చదరపు కిలోమీటర్ల బఫర్ జోన్ ను కలిగి ఉండి, మహారాష్ట్రలోని తడోబా అంధారి టైగర్ రిజర్వ్ మరియు ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌కు ఆనుకుని ఈ కవాల్ టైగర్ రిజర్వ్ విస్తరించి ఉంది. కవాల్ పులుల సంరక్షణ కేంద్రం లోని బఫర్ జోన్ లో నాలుగు పులులు మరియు అటవీ కేంద్రంలో రెండు పులులు ఇటీవల కనుగొనబడ్డాయి. జాతీయ పులుల అంచనా నివేదిక (AITE)2022 ప్రకారం, కవాల్ పులుల సంరక్షణా కేంద్రపు ప్రధాన అటవీ భాగంలో, బఫర్‌జోన్ మరియు కారిడార్ ప్రాంతాలలో 07 పులులు ఉన్నాయి. కవాల్‌తో సహా మిగిలిన తెలంగాణ అటవీ భూభాగంలో 41 చిరుత పులుల ఉనికిని కూడా (AITE) 2022 తెలియజేసింది. ఇది గత కాలం కంటే ఇప్పుడు పులుల సంఖ్యలో ఉన్న

మెరుగుదలను తెలియజేసింది. పటం 2.6 మరియు 2.7 తెలంగాణ మరియు ఆయా ప్రాంతాల్లో ఉన్న వన్యప్రాణుల అభయారణ్యాలు మరియు జాతీయ ఉద్యానవనాల వివరాలను చూపుతుంది.

### పట్టిక ౨.౬. తెలంగాణలోని వన్యప్రాణుల అభయారణ్యాలు మరియు వాటి ప్రాంతం (చదరపు కిలోమీటర్లలో)

| Name of the sanctuary/ District | Area (sq. km) |
|---|---|
| Kawal Tiger Reserve (core area) Mancherial and Nirmal | 892.23 |
| Pranahita WildLife Sanctuary Mancherial | 136.02 |
| Siwaram WildLife Sanctuary Mancherial and Peddapalli | 29.81 |
| Eturnagaram WildLife Sanctuary Mulugu | 803 |
| Pakhal WildLife Sanctuary Mahbubabad and Warangal | 860.2 |
| Kinnerasani WildLife Sanctuary Bhadradri Kothagudem | 635.4 |
| Manjira WildLife Sanctuary Sangareddy | 20 |
| Pocharam WildLife Sanctuary Medak and Kamareddy | 129.84 |
| Amrabad Tiger Reserve Nagarkurnool and Nalgonda | 2,166.37 |
| **Total Area** | **5,672.87** |

Source: Dept. of Environment, Forests, Science and Technology, Govt. of Telangana

### పట్టిక ౨.౭. తెలంగాణలో జాతీయ ఉద్యానవనాలు

| Name of the National Park / District | Area. (sq. km) |
|---|---|
| Kasu Brahmananda Reddy National Park Hyderabad | 1.42 |
| Mrugavani National Park Rangareddy | 3.6 |
| Mahavir Harina Vanasthali National Park Rangareddy | 14.59 |
| Total Area | 19.61 |

Source: Dept. of Environment, Forests, Science and Technology, Govt. of Telangana

### మానవ-వన్యప్రాణుల సంఘర్షణను తగ్గించడం

వన్యమృగాల దాడిలో మరణించే ప్రతి మనిషి యొక్క మరణానికి చెల్లించాల్సిన పరిహారపు రేటును ప్రస్తుతం ఉన్న 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే, అటవీ జంతువుల దాడిలో ప్రజలకు గాయాలు జరిగినా లేదా ఏవైనా పశువులు చంపబడినా లేదంటే పంట నష్టం జరిగినా మొదలగు వాటికి చెల్లించాల్సిన పరిహారం రేట్లు సవరించబడ్డాయి.

### ౨.4.4 పర్యావరణ పరిరక్షణ శిక్షణ మరియు పరిశోధన సంస్థ (EPTRI)

ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (EPTRI) అనేది తెలంగాణ ప్రభుత్వ పరిధిలోని స్వయంప్రతిపత్తి కలిగిన పర్యావరణ సంస్థ. ఇది భారత ప్రభుత్వం, తెలంగాణ మరియు స్వీడిష్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (SIDA) యొక్క సహకారం ద్వారా 1992లో స్థాపించబడింది. రాష్ట్రంలోని వాతావరణ మార్పులను అధ్యయనం చేయుటకు తెలంగాణ వాతావరణ మార్పు కేంద్రం (TGCCC) నాలెడ్జ్ వెబ్ పోర్టల్‌ను నోడల్ ఏజెన్సీగా స్థాపించింది. ఇది, పదేళ్ల పాటు రాష్ట్ర వాతావరణ మార్పులపై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తోంది మరియు రంగాల వారీగా దుర్బలమైన ప్రమాద అంచనాలను తయారు చేస్తుంది.

ఈ సంస్థ GHMC ద్వారా సమీకృత పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ సంస్థ కోసం స్వతంత్ర ఇంజనీర్‌గా పనిచేస్తుంది, అలాగే జవహర్ నగర్ లో 339 ఎకరాల్లో 1.5 మిలియన్ టన్నుల వ్యర్థాలతో విస్తరించి ఉన్న డంపింగ్ యార్డ్ ను 125 ఎకరాల

విస్తీర్ణంలోకి కుదించి పర్యావరణహితంగా మార్చింది. ఈ ప్రయత్నంలో భాగంగా హైదరాబాద్‌కు చెత్త నిర్వహణలో కనబర్చిన ఉత్తమ శుద్ధి మరియు అత్యుత్తమ నిర్వహణకు గాను 'గ్రీన్ సిటీ అవార్డు' లభించింది.

ఈ ఇన్‌స్టిట్యూట్ యొక్క ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ హబ్ కూడా ఐడియాథాన్‌లు, హ్యాకథాన్‌లు, వ్యాపార ప్రణాళిక పోటీలు, ఇ-సమ్మిట్‌లు మరియు కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌ల ద్వారా పర్యావరణ పరిష్కారాలపై దృష్టి సారించిన స్టార్టప్‌లను ప్రోత్సహిస్తుంది.

### 2.4.5 తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (TGFDC)

కలప ఆధారిత పరిశ్రమల డిమాండ్‌కు అనుగుణంగా తోటల పెంపకం కోసం తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని వివిధ పేపర్ మిల్లుల గుజ్జు కలప (Pulp wood) పల్ప్‌వుడ్ డిమాండ్‌ను తీర్చడానికి 32,951.39 హెక్టార్లలో యూకలిప్టస్, వెదురు, జీడి, టేకు, ఔషధ మొక్కలు మొదలైన వివిధ జాతుల తోటలను ఈ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పెంచబడుతున్నాయి . తద్వారా సహజ అడవులకు ముడి పదార్థాలను సరఫరా చేసే భారం నుండి విముక్తి లభిస్తుంది.

వివిధ పరిశ్రమల అవసరాల ఆధారంగా, 2014-15 మరియు 2023-24 మధ్య మొత్తం 16,31,711 MT యూకలిప్టస్ గుజ్జు కలప, 2,28,21,051 సంఖ్యల పొడవు వెదురు, 5,211 MTల పారిశ్రామిక వెదురు మరియు 45.42 MTల జీడిపప్పు పండించబడ్డాయి. ఫలితంగా వీటి వల్ల రాష్ట్రానికి 934 కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతోంది.

### 2.4.6 తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (TGPCB)

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (TGPCB) ''తెలంగాణలో మెరుగైన జీవన నాణ్యత కోసం పర్యావరణ నిర్వహణతో ఆర్థిక వృద్ధిని సాధించడం'' అనే దృక్పథంతో పనిచేస్తుంది. తెలంగాణలో పర్యావరణ చట్టాలను అమలు చేయడంలో మరియు పారిశ్రామిక కాలుష్యాన్ని నియంత్రించడానికి మరియు ప్రజలకు అవగాహన కల్పించడానికి కొత్త కార్యక్రమాలు మరియు సాంకేతికతలను అమలు చేయడంలో బోర్డు ముందంజలో ఉంది.

దీని కోసం,TGPCB సమగ్ర మరియు అధునాతన చర్యల ద్వారా పర్యావరణ నాణ్యతను పర్యవేక్షిస్తుంది మరియు నిర్వహిస్తోంది. నదులపై 51 ప్రదేశాలతో సహా 244 స్టేషన్లలో నీటి నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇక్కడే కాక 135 సరస్సులు, ట్యాంకులు మరియు చెరువులపై, 25 మురుగునీటి శుద్ధి కేంద్రాలు మరియు 46 భూగర్భజలాల బోర్ వెల్ సైట్‌లలో నీటి నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలు కొనసాగించ బడుతున్నాయి. 38 మాన్యువల్ స్టేషన్లు మరియు 14 నిరంతర పరిసర గాలి నాణ్యతా పర్యవేక్షణ కేంద్రాలు (Continuous Ambient Air Quality Monitoring Stations-CAAQMS) తో 52 ప్రదేశాలలో ద్వారా వాటి పరిసరాలలోని గాలి నాణ్యత పర్యవేక్షించబడుతుంది. ఇందులోని 10కేంద్రాలలో రియల్ టైమ్ నాయిస్ మానిటరింగ్ ద్వారా పూర్తి చేయబడుతుంది. TGPCBపారిశ్రామిక వనరుల నుండి కాలుష్య స్థాయిలను సమర్థవంతంగా పర్యవేక్షించడానికి మరియు నియంత్రించడానికి, పర్యావరణ ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా మరియు ప్రజారోగ్యం మరియు పర్యావరణ వ్యవస్థను పరిరక్షించడానికి తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగిస్తుంది.

### 2.4.7 ప్రకృతి పర్యాటక విధానం (ఎకో-టూరిజం) వృద్ధి చెందే ఆస్కారం

సహజమైన ఆవాసాలు మరియు విస్తారమైన అడవులు మరియు సుసంపన్నమైన వారసత్వ దేవాలయాలు మన రాష్ట్రంలో ఉండడం వలన పర్యావరణ-పర్యాటకానికి (Eco-Tourism) తెలంగాణ పుష్కలమైన అవకాశాలను కల్పిస్తోంది. అలాగే, రాష్ట్రం అనేక సుందరమైన సరస్సులకు మరియు గొప్ప పర్వతాలకు నిలయంగా ఉంది. ప్రకృతి ఆధారిత పర్యాటక కార్యకలాపాలకు సరైన అమరికలను అందిస్తుంది. వ్యూహాత్మక ప్రణాళికతో, పర్యావరణ అనుకూలమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం మరియు సందర్శకుల అనుభవాన్ని మెరుగుపరచడం ద్వారా తెలంగాణ తన సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చు. అటవీ పరిరక్షణ మరియు ప్రజల ప్రమేయంపై దృష్టి పెట్టడం ద్వారా, రాష్ట్రం పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరిచి, నూతన ఉద్యోగాలను సృష్టించవచ్చు, భవిష్యత్ తరాలకు సహజ మరియు సాంస్కృతిక వారసత్వాన్ని అందించవచ్చు. తద్వారా తెలంగాణ సుస్థిర ఆర్థిక వృద్ధికి ఎకో-టూరిజం కీలక సాధనంగా మారవచ్చు.

## 2.5 ప్రగతి వైపు

రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ వ్యవసాయ రంగానికి చేయూతనిచ్చేందుకు నిజమైన రైతులకు లబ్ధి చేకూర్చడం కొరకు నిర్దేశిత కార్యక్రమాలను అమలు చేస్తుంది. రైతు భరోసా కార్యక్రమం కింద,ఇప్పటికే ఉన్న పథకాల ద్వారా రైతుల అవసరాలను తీర్చడమే కాకుండా ఈ పథకాన్ని మెరుగు పర్చడానికి ప్రభుత్వం పునరాలోచిస్తుంది, అలాగే, రైతులకు అత్యంత అవసరమైన చోట సహాయం సమర్ధవంతంగా అందేలా చర్యలు చేపట్టింది. వ్యవసాయ రుణమాఫీ కార్యక్రమం రైతులపై ఉన్న రుణ భారాన్ని తగ్గించడం, వారు వ్యవసాయ కార్యకలాపాల్లో మరింత నమ్మకంగా పెట్టుబడి పెట్టేందుకు వీలు కల్పిస్తుంది. పంట ఉత్పత్తికి సంబంధించిన నష్టాలను నివారించడానికి పటిష్టమైన పంటల బీమా పథకాన్ని రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు మరియు చీడ పీడలు వంటి ఊహించలేని వ్యాధుల వంటి నష్టాల నుండి రైతులకు ఆర్థిక రక్షణను కల్పించడానికి ఈ పథకం రూపొందించబడింది. ఇంకా,పాల ఉత్పత్తిని పెంచే ప్రయత్నంలో, పాల ప్రోత్సాహక పథకం కింద ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రోజువారీ చెల్లింపులకు మారాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ చర్య పాడి రైతులకు సకాలంలో మరియు స్థిరమైన చెల్లింపులను అందజేసేలా చూడడం, తద్వారా పాల ఉత్పత్తిని పెంచడం మరియు పాడి పరిశ్రమలో జీవనోపాధికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చర్యలు వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం, రైతు సంక్షేమాన్ని పెంపొందించడం మరియు ఈ రంగంలో స్థిరమైన వృద్ధిని ప్రోత్సహించడంలో ప్రభుత్వ నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి.

Section

# 3



# సామాజిక మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి

3.1 సంక్షేమం

3.2 విద్య మరియు నైపుణ్యాభివృద్ధి

3.3 ఆరోగ్యం మరియు శ్రేయస్సు

3.4 మాతా శిశు సంక్షేమం

3.5 పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి

3.6 పట్టణాభివృద్ధి


ఇందిరమ్మ ఇండ్లు
ఇందిరమ్మ ఇండ్లు


ప్రభుత్వ ఉన్నత పాఠశాల, NSC

# 3.1 సంక్షేమం

## ముఖ్యాంశాలు

- అభయ హస్తం - ఆరు హామీలు: ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ LPG సిలిండర్లు, రైతులకు మద్దతు, అర్హులైన గృహాలకు ఉచిత విద్యుత్, గృహనిర్మాణ సహాయం, విద్యా స్కాలర్‌షిప్‌లు, ఆరోగ్య బీమా మరియు బలహీన వర్గాలకు పెన్షన్‌లు అందించడంతో పాటు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం మరియు చేయూత వంటి సమగ్ర పథకాలను రూపొందించింది.

- అభయ హస్తం కింద వాగ్దానం చేసిన వివిధ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించే లక్ష్యంతో రాష్ట్రంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించబడింది ఇందులో 1.28 కోట్లకు పైగా దరఖాస్తులు వచ్చాయి.

- తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే నాలుగు హామీలను అమలు చేసింది. 30 జూన్ 2024 నాటికి, మొత్తం 62.13 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచిత బస్సు ప్రయాణం చేశారు మరియు 54.75 లక్షల సబ్సిడీ LPG సిలిండర్‌లను మహా లక్ష్మి పథకం కింద పంపిణీ చేశారు.

- గృహ జ్యోతి కింద, జూన్ 30, 2024 నాటికి 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగించే గృహాలకు మొత్తం 1.37 కోట్ల 'సున్నా' విద్యుత్ బిల్లులు పంపిణీ చేయబడ్డాయి.

- 956 ప్రజాపాలన సేవా కేంద్రాలు (PPSKలు) (గ్రామీణంలో 556, పట్టణాలలో 400) రాష్ట్రంలో పనిచేస్తున్నాయి, ఇవి ప్రజాపాలన దరఖాస్తుదారులు కొత్తగా ప్రారంభించిన గృహజ్యోతి మరియు మహాలక్ష్మి పథకాల కింద ప్రయోజనాలను పొందేందుకు వారి సమాచారంను సరిదిద్దుకునేందుకు వీలు కల్పిస్తున్నాయి.

- షెడ్యూల్ద్ కులాలు (SC) మరియు షెడ్యూల్ద్ తెగల (ST) ఆర్థిక, విద్య మరియు సామాజిక అభివృద్ధిపై దృష్టి సారించడం ద్వారా వారి సంక్షేమానికి మద్దతుగా ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించింది. 2023-24లో SC అభివృద్ధికి రూ.14,648.94 కోట్లు, ST అభివృద్ధికి రూ.10,398.96 కోట్లు ఖర్చు చేశారు.

- 2023-24లో కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం కింద 23,636 SC, 17,715 ST, 83,067 BC/EBC మరియు 41,858 అల్పసంఖ్యాక కుటుంబాలకు రూ.1,664.82 కోట్లు పంపిణీ చేశారు.
- 1,42,785 SC, 1,36,600 ST, 2,44,766 BC మరియు 44,949 అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులకు ప్రీ-మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కింద మొత్తం రూ.505.26 కోట్లు పంపిణీ చేశారు.
- 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,92,908 BCలు, 21,482 EBC, 53,883 అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ కింద మొత్తం రూ.484.9 కోట్లు పంపిణీ చేశారు.
- SC/ST/BC/EBC మరియు అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో 268 సాంఘిక సంక్షేమ గురుకులాలు (రెసిడెన్షియల్స్), 188 గిరిజన సంక్షేమ గురుకులాలు, 327 వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకులాలు మరియు ఆర్థికంగా వెనుకబడిన అల్పసంఖ్యాక వర్గాల కొరకు 204 గురుకులాలు విద్యను అందిస్తున్నాయి.
- విదేశీ స్కాలర్‌షిప్ పథకం కింద 252 మంది SC, 164 ST, 285 BC, 15 EBC, 250 మంది మైనారిటీ విద్యార్థులు ఇప్పటి వరకు రూ.281.17 కోట్లతో లబ్ధి పొందారు.
- 2023-24లో 2,239 SC, 2,802 ST, 48,120 BC, EBC లబ్ధిదారులకు, 11,649 అల్పసంఖ్యాక లబ్ధిదారులకు, 426 మంది క్రిస్టియన్ అల్పసంఖ్యాక లబ్ధిదారులకు ఆర్థిక సహాయ పథకం కింద రూ.680.31 కోట్ల మొత్తం సబ్సిడీ అందించారు.
- ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) ద్వారా 17,235 దుకాణాల (FPS) పరిధిలో గల 89.97 లక్షల ఆహార భద్రత కార్డులలో గల 281.71 లక్షల మంది లబ్ధిదారులకు సేవలు అందుతున్నాయి.
- ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం: ఈ కార్యక్రమం ద్వారా రాబోవు ఐదేళ్లలో పేదరికాన్ని అనుభవిస్తున్న ప్రజల కోసం పూర్తి సబ్సిడీతో 22.50 లక్షల ఇళ్లను నిర్మించడం మరియు మహిళల పేర్లతో ఇళ్లను మంజూరు చేసి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంమే లక్ష్యంగా పెట్టుకుంది.

### 3.1.1 పరిచయం

సంక్షేమ రాజ్యం యొక్క ప్రాథమిక లక్ష్యం సామాజిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, దాని ద్వారా పౌరులకు స్థిరమైన మరియు మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించడం. షెడ్యూల్డ్ కులాలు (SCలు), షెడ్యూల్డ్ తెగలు (STలు), వెనుకబడిన తరగతులు (BCలు) మరియు అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం, విద్య, ఆరోగ్యం మరియు సమతుల్య గ్రామీణ మరియు పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సామాజిక అభివృద్ధికి సమగ్ర విధానాన్ని కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ అధ్యాయం ప్రస్తుత స్థితి మరియు సంక్షేమం మరియు సామాజిక అభివృద్ధి పట్ల ప్రభుత్వ దృష్టి గురించి లోతైన అవలోకనాన్ని అందిస్తుంది. సామాజిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, జీవన నాణ్యతను మెరుగుపరచడం మరియు తెలంగాణా నివాసులందరికీ మరింత సమానమైన సమాజాన్ని పెంపొందించడం వంటి ప్రభుత్వ వ్యూహాత్మక విధానాన్ని తెలుపుతుంది.

## Box 3.1

# అభయ హస్తం

### (ఆరు హామీలు)

వివిధ సమగ్ర పథకాల ద్వారా తన పౌరుల సంక్షేమాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం “ఆరు హామీలు” (అభయ హస్తం) అమలు చేయాలని భావిస్తోంది. ఈ కార్యక్రమాలు వ్యవసాయ కార్మికులు, కౌలుదారులు, కార్మికులు, మహిళలు, పిల్లలు మరియు దివ్యాంగులు మొదలగు వ్యక్తులతో సహా అన్ని రంగాలకు చెందిన వ్యక్తులకు మద్దతుగా నిలుస్తుంది. వ్యక్తుల సమగ్ర ఆర్థికవృద్ధిని సాధించడంలో వారికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించాలనే ప్రాథమిక దృక్పథంతో ఈ ఆరు హామీలు అయిన “మహాలక్ష్మి”, “రైతు భరోసా”, “గృహ జ్యోతి”, “ఇందిరమ్మ ఇండ్లు”, “యువ వికాసం” మరియు “చేయూత” మొదలగు పథకాలనే అభయ హస్తంగా పిలుస్తారు.



## 1. మహాలక్ష్మి:

- మహిళలకు నెలవారీ రూ.2,500 ఆర్థిక సహాయం
- రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- రూ.500కు LPG సిలిండర్

## 2. రైతు భరోసా:

- ప్రతి సంవత్సరం రైతులకు మరియు కౌలు రైతులకు ఎకరాకు రూ.15,000.
- వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12,000.
- వరి పంటకు రూ.500 బోనస్.

## 3. గృహ జ్యోతి:

- ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్.

## 4. ఇందిరమ్మ ఇండ్లు:

- ఇల్లు లేని వారికి ఇంటి కోసం భూమి మరియు రూ.5 లక్షలు.
- తెలంగాణ ఉద్యమకారులందరికీ 250 చ.గజాల ఇంటి స్థలం.

## 5. యువ వికాసం:

- విద్యార్థులకు రూ.5 లక్షల విలువైన విద్యా భరోసా కార్డ్.
- ప్రతి మండలంలో తెలంగాణ అంతర్జాతీయ పాఠశాల.

## 6. చేయూత:

- వృద్ధులకు రూ.4,000 నెలవారీ పింఛన్లు.
- రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా.

తక్కువ వ్యవధిలో, ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతంగా అమలు చేసింది. మహాలక్ష్మి పథకం కింద రూ.500/- సబ్సిడీతో LPG సిలిండర్లు అందజేస్తున్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారు మరియు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా వర్తింపును రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచారు.

రాష్ట్ర ప్రజల సమగ్ర సంక్షేమానికి భరోసానిస్తూ, మిగిలిన పథకాలన్నింటినీ త్వరలో అమలు చేసేందుకు ప్రభుత్వం నిబద్ధతతో కట్టుబడి ఉంది.

30 జూన్ 2024 నాటికి ప్రారంభించబడిన కొన్ని పథకాల ఫలితాలు.

- మహాలక్ష్మి పథకం కింద ప్రయాణించిన మహిళా ప్రయాణికుల సంఖ్య : 62.13 కోట్లు
- రూ.500/- సబ్సిడీతో పంపిణీ చేయబడిన LPG సిలిండర్ల సంఖ్య : 54.75 లక్షలు
- 200 యూనిట్లలోపు ఉత్పత్తి చేయబడిన 'సున్నా' విద్యుత్ బిల్లుల సంఖ్య : 1.37 కోట్లు

### 3.1.2 ప్రజాపాలన కార్యక్రమం

ప్రజాకేంద్రీకృత ప్రభుత్వాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్రంలోని వివిధ వర్గాల ప్రజలకు సమగ్రమైన సామాజిక భద్రతా చర్యలు మరియు సంక్షేమ పథకాలను దశలవారీగా మరియు కాలపరిమితిలో అమలు చేయడానికి మరియు ప్రభుత్వం చేసిన ఆరు వాగ్దానాలను నెరవేర్చడానికి 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని చేపట్టింది.

తమ జిల్లాల్లో 'ప్రజాపాలన' కార్యకలాపాల అమలును సమీక్షించడానికి మరియు పర్యవేక్షించడానికి జిల్లా-ఇంఛార్జి-మంత్రులుగా మంత్రి మండలిని ప్రభుత్వం నియమించింది.

28 డిసెంబర్ 2023 నుండి 6 జనవరి 2024 వరకు అన్ని గ్రామ పంచాయతీలు మరియు అన్ని ULBల వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించబడింది. దీని యందు 5 హామీల పథకాల (మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మరియు చేయూత) కోసం పౌరుల నుండి దరఖాస్తులను స్వీకరించింది. ఈ కాలంలో సుమారు 1.28 కోట్ల దరఖాస్తులు అందగా, 5 హామీల కోసం 1.09 కోట్ల దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులన్నీ కంప్యూటరీకరించి 'ప్రజాపాలన' వెబ్ పోర్టల్‌లోకి అప్‌లోడ్ చేశారు. ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను ఆయా శాఖలు అమలు చేస్తున్నాయి.

ప్రజాపాలన దరఖాస్తుదారులు ప్రయోజనాలను పొందేందుకు వారి సమాచారంను సరిదిద్దడానికి వీలుగా అన్ని MPDO కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు మరియు GHMCలోని సర్కిల్ కార్యాలయాల్లో 'ప్రజాపాలన సేవా కేంద్రాలు' (PPSKలు) స్థాపించబడ్డాయి. రాష్ట్రంలో 956 PPSKలు (గ్రామీణ ప్రాంతంలో 556, పట్టణ ప్రాంతంలో400) పనిచేస్తున్నాయి.

జూలై 10, 2024 నాటికి, 42.05 లక్షల దరఖాస్తుల్లో 7.14 లక్షల దరఖాస్తులు సరిచేయబడ్డాయి.

### 3.1.3 షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు అల్పసంఖ్యాకుల సంక్షేమం.

షెడ్యూల్డ్ కులాలు, గిరిజన సమూహాలు, వెనుకబడిన వర్గాలు మరియు మతపరమైన అల్పసంఖ్యాకుల వంటి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఈ అల్పసంఖ్యాకులు సామాజిక న్యాయాన్ని సాధించడానికి మరియు ఈ సమూహాల యొక్క నిర్దిష్ట అవసరాలను పరిష్కరించడం ద్వారా సమ సమాజాన్ని నిర్మించడానికి రూపొందించబడింది. ఇది సామాజిక, విద్యా మరియు ఆర్థిక సమానత్వానికి లక్ష్య సిద్ధికి అవకాశాలను అందిస్తుంది. విద్యా కార్యక్రమాలు అక్షరాస్యత మరియు నైపుణ్యపు అంతరాలను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకొని, ఉద్యోగ సృష్టి, ఆర్థిక సహాయం మరియు వ్యవస్థాపక మద్దతును కల్పిస్తుంది అందిస్తాయి. ఆరోగ్యం మరియు పోషకాహార కార్యక్రమాలు శ్రేయస్సును మెరుగుపరుస్తూనే, సామాజిక సాధికారత కార్యక్రమాలపై అవగాహనను పెంచుతాయి మరియు హక్కులను పరిరక్షిస్తాయి. మొత్తం వెరసి, ఈ ప్రయత్నాల వలన సమూహాలను మరింత అభివృద్ధి చెందిన సంఘాల స్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, శాశ్వత సమానత్వం మరియు న్యాయాన్ని ప్రోత్సహిస్తాయి.

### 3.1.3.1 షెడ్యూల్డ్ కులాలు/ షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధులు (SC/ST SDFలు)

ఆర్థిక, విద్య మరియు మానవాభివృద్ధిపై దృష్టి సారించి, ఎస్సీ/ఎస్టీల సంక్షేమం కోసం పథకాలను అమలు చేయడానికి మరియు వారి సామాజిక భద్రత, గౌరవం మరియు సమానాత్వాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం "షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం, 2017ను (ఆర్థిక వనరుల ప్రణాళిక, కేటాయింపు మరియు వినియోగం)" అమలులోకి తెచ్చింది .

2023-24 కోసం, SC ప్రత్యేక అభివృద్ధి నిధి (SCSDF) రూ.36,750.48 కోట్లు కేటాయించబడింది, ఇది మొత్తం రాష్ట్ర ప్రగతిపద్దులో 23.03%. షెడ్యూల్డ్ కులాల (SCs) అభివృద్ధికి రూ.14,648.94 కోట్లు ఖర్చు చేయబడింది.

అదేవిధంగా, ST ప్రత్యేక అభివృద్ధి నిధికి (STSDF) రూ.15,232.62 కోట్ల కేటాయింపు జరిగింది, ఇది మొత్తం రాష్ట్ర ప్రగతిపద్దులో 9.45%. షెడ్యూల్డ్ తెగల (STలు) అభివృద్ధికి రూ.10,398.96 కోట్లు ఖర్చు చేసింది.

### 3.1.3.2 కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ (వివాహ సహాయం)

SC/STలు/BCలు/EBCలు మరియు అల్పసంఖ్యాక వర్గాల కుటుంబాలలో ఆర్థిక ఇబ్బందులను తగ్గించే లక్ష్యంతో పెళ్లికాని బాలికలకు (18 ఏళ్లు పైబడిన) వారి వివాహ సమయంలో ప్రభుత్వం రూ.1,00,116/- ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పథకం ప్రేమ వివాహాలతో సహా అన్ని కులాంతర వివాహాలకు కూడా వర్తింప చేసినది.

కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ (వివాహ సహాయం) పథకం కింద 2023-24 సంవత్సరంలో 23,636 మంది ఎస్సీలకు రూ.236.67 కోట్లు, 17,715 ఎస్టీలకు రూ.177.38 కోట్లు, 83,067 బీసీ/ ఈబీసీలకు రూ.831.64 కోట్లు, అల్పసంఖ్యాక వర్గాల వారి 41,858 కుటుంబాలకు రూ.419.13 కోట్లు పంపిణీ చేశారు.

### 3.1.3.3 SC, ST, BC మరియు అల్పసంఖ్యాకులకు విద్యాపరమైన మద్దతు

#### గురుకుల (రెసిడెన్షియల్స్) విద్యా సంస్థలు

అణగారిన పిల్లలను విద్య ద్వారా ఉన్నతీకరించడం కోసం విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు ఇతర సౌకర్యాలను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గురుకులాల ద్వారా వారిని సామాజికంగా మరియు ఆర్థికంగా సాధికారత కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దాలని ఉద్దేశించింది. ఈ సంస్థలన్నీ 2023-24లో SSCలో 80% కంటే ఎక్కువ మరియు ఇంటర్మీడియట్‌లో 90% కంటే ఎక్కువ ఉత్తీర్ణత సాధించాయి.

#### i. తెలంగాణ సామాజిక సంక్షేమం గురుకుల విద్యా సంస్థల సొసైటీ (TSWREIS)

TGSWREI సొసైటీ ఆధ్వర్యంలో 1,52,345 మంది విద్యార్థులతో 268 (174 బాలికలు, 94 బాలురు) విద్యా సంస్థలను నడుపుతోంది. 238 సంస్థలు 5 నుండి 12 తరగతుల వరకు విద్యను అందిస్తాయి మరియు 30 అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యను అందిస్తున్నాయి. ఈ సొసైటీ భారతదేశం అంతటా మరియు ప్రపంచవ్యాప్తంగా, USA, స్కాట్లాండ్ మొదలైన వివిధ ప్రతిష్ఠాత్మక సంస్థలలో విద్యా అవకాశాలను అందిస్తుంది.

### ii. తెలంగాణ గిరిజన సంక్షేమం గురుకుల విద్యా సంస్థల సొసైటీ (TGTWREIS)

గిరిజన సంక్షేమ శాఖ కింద, TGTWREI సొసైటీ గ్రేడ్ I నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిల వరకు 165 గురుకుల విద్యా సంస్థలను నిర్వహిస్తూ దాదాపు 77,440 మంది విద్యార్థులకు సేవలు అందిస్తోంది. సొసైటీ 23 ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలను కూడా నడుపుతోంది.

### iii. మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సంఘం (MJPTBCWREIS)

BC మరియు EBC విద్యార్థుల కోసం, MJPTBCWREI సొసైటీ రాష్ట్రంలోని 33 పాఠశాలలు, 261 పాఠశాలలు-గురుకుల కళాశాలలు మరియు 33 డిగ్రీ కళాశాలలతో సహా 327 విద్యా సంస్థలను నిర్వహిస్తోంది. ఈ డిగ్రీ కళాశాలల్లో వ్యవసాయం, చట్టం, లలిత కళలు మరియు హోటల్ నిర్వహణ వంటి ప్రత్యేక కోర్సులు ఉన్నాయి.

2023-24లో ఈ సొసైటీ రూ.683.27 కోట్లతో 1,49,189 మంది విద్యార్థులకు ఉచిత విద్య, వసతి, మరియు ఇతర సౌకర్యాలను అందించింది. 2024-25లో, ఈ సంస్థలలో విద్యార్థుల సంఖ్య 2,06,680 మంది. మార్చి 2024లో, విద్యాపరమైన మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం 3,805 మంది ఉపాధ్యాయులను వివిధ స్థానాల్లో నియమించింది.

### iv. తెలంగాణ అల్పసంఖ్యాక గురుకుల విద్యా సంస్థల సొసైటీ (TGMREIS)

రాష్ట్రంలో 204 అల్పసంఖ్యాక గురుకుల పాఠశాలలతో కూడిన జూనియర్ కళాశాలలు (బాలుర కోసం 107 మరియు బాలికలకు 97) పనిచేస్తూ ఉచిత విద్యను అందిస్తున్నాయి. దిగువ సామాజిక-ఆర్థిక వర్గాలకు చెందిన 1,30,560 (బాలురు-68480, బాలికలు-62,080) విద్యార్థులు ఈ సంస్థల నుండి ప్రయోజనం పొందుతున్నారు. ఈ సొసైటీ విద్యార్థులు SSC మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు మరియు JEE, NEET, ICAI, CLAT మరియు EAPCET వంటి పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచారు.

### స్కాలర్‌షిప్‌లు

అట్టడుగు వర్గాల పిల్లలలో అధిక డ్రాపౌట్ రేటును తగ్గించడానికి, ప్రభుత్వం నిర్వహణ ఛార్జీలు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో సహా నివాస మరియు నివాసేతర విద్యార్థులకు ప్రత్యక్ష నగదు బదిలీ (DBT) ద్వారా ప్రీ-మెట్రిక్ & పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను వివిధ విద్యా స్థాయిలలో అర్హత కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.

2023-24 సంవత్సరంలో ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లలో భాగంగా రూ.219.50 కోట్లను 1,42,785 మంది SC విద్యార్థిని-విద్యార్థులకు, రూ.163.09 కోట్లను 1,36,600 మంది ST విద్యార్థిని-విద్యార్థులకు, రూ.106.47 కోట్లను 2,44,766 మంది BC విద్యార్థిని-విద్యార్థులకు, రూ.16.2 కోట్లను 44,949 అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థిని-విద్యార్థులకు అందజేయబడ్డాయి.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,92,908 BC మరియు 21,482 EBC విద్యార్థులకు రూ.365.37 కోట్లు, 53,883 అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులకు రూ.119.53 కోట్లు పంపిణీ చేశారు.

## అట్టడుగు వర్గాలకు వసతి గృహాలు

విద్యార్థుల విద్యా పనితీరును మెరుగుపరచడానికి ఆధునిక మౌలిక సదుపాయాలు మరియు విద్యా సౌకర్యాలతో కూడిన హాస్టళ్లను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ప్రీ మరియు పోస్ట్-మెట్రిక్ విద్యను అభ్యసించాలనుకునే అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత వసతి మరియు బసను కల్పిస్తుంది.

**షెడ్యూల్డ్ కులాలు (SC):** రాష్ట్రంలో 647 ప్రీ-మెట్రిక్ మరియు 213 పోస్ట్-మెట్రిక్ హాస్టళ్లు పనిచేస్తున్నాయి ఇందులో 77,824 మంది విద్యార్థులు ప్రీ మరియు పోస్ట్-మెట్రిక్ చదువులను అభ్యసిస్తున్నారు.

**షెడ్యూల్డ్ తెగ (ST):** ప్రభుత్వం 322 ఆశ్రమ పాఠశాలలు, 138 ప్రీ-మెట్రిక్ మరియు 163 పోస్ట్-మెట్రిక్ హాస్టళ్లను 1,32,743 మంది వసతి గృహ విద్యార్థులతో నిర్వహిస్తోంది.

**వెనుకబడిన తరగతులు (BC):** ప్రభుత్వం 3వ తరగతి నుండి PG వరకు BC మరియు EBC విద్యార్థులకు 700 ప్రీ-మెట్రిక్ మరియు పోస్ట్-మెట్రిక్ హాస్టళ్లను నిర్వహిస్తుంది. వీటిలో 380 ప్రభుత్వ భవనాలలో మరియు మిగిలిన 320 ప్రైవేట్ భవనాలలో ఉన్నాయి. 2023-24 సంవత్సరంలో మొత్తం 72,770 మంది విద్యార్థులు బీసీ హాస్టళ్లలో చేరారు.

**మైనారిటీ సంక్షేమం:** మైనారిటీల కోసం ప్రభుత్వం 6 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లను నిర్వహిస్తోంది. 2023-24 సంవత్సరంలో మొత్తం 200 మంది విద్యార్థులు ఈ హాస్టళ్లలో చేరారు.

## విదేశీ విద్య కోసం స్కాలర్‌షిప్‌లు

రూ.5 లక్షల లోపు వార్షికాదాయం కలిగిన అట్టడుగు కుటుంబాలకు చెంది, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు ప్రభుత్వం రూ.20.00 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుంది. డా. బి.ఆర్. అంబేద్కర్ విదేశీ విద్యా నిధి పథకం ద్వారా SC మరియు ST విద్యార్థులకు, మహాత్మా జ్యోతిబా పూలే BC విదేశీ విద్యా నిధి క్రింద BC & EBC విద్యార్థులకు మరియు ముఖ్యమంత్రి విదేశీ స్కాలర్‌షిప్ పథకం కింద మైనారిటీలకు విదేశీ స్కాలర్‌షిప్‌లు అందించబడుతున్నాయి.

2023-24లో 252 మంది ఎస్సీ విద్యార్థులు, 164 మంది ఎస్టీ విద్యార్థులు, 285 మంది బీసీ విద్యార్థులు, 15 మంది ఈబీసీ విద్యార్థులు, 250 మంది మైనార్టీ విద్యార్థులకు మొత్తం రూ.296.19 కోట్లు ప్రభుత్వం అందజేసింది.

## స్టడీ సర్కిల్స్ మరియు కోచింగ్ కేంద్రాలు

నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం స్టడీ సర్కిల్స్ మరియు కోచింగ్ కేంద్రాలను నిర్వహిస్తోంది, వారికి పోటీ పరీక్షలకు సిద్ధపడేందుకు మరియు వారి విద్యా ఫలితాలను మెరుగుపరచడానికై, అదనపు విద్యా సహాయం, ఉద్యోగ అన్వేషణలో అవసరమైన శిక్షణ మరియు నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం ద్వారా వారికి సహాయం చేస్తుంది.

## తెలంగాణ SC మరియు ST స్టడీ సర్కిల్స్

తెలంగాణ SC మరియు ST స్టడీ సర్కిల్స్ ద్వారా యువతకు కేంద్ర మరియు రాష్ట్ర సేవల, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, SSC మరియు బ్యాంకులు నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి కోచింగ్‌ను అందిస్తుంది. హైదరాబాద్ లోని శాఖ సివిల్ సర్వీసు పరీక్షల కోచింగ్‌పై దృష్టి పెడుతుంది.

SC విద్యార్థుల చిరకాల ఆకాంక్షలను పరిష్కరించడానికి, రాష్ట్ర సర్వీసులు, బ్యాంకింగ్

సేవలు, RRB మరియు SSC పునాది కోర్సులకు ఉచిత కోచింగ్‌ను అందించడానికి 12 జిల్లా ప్రధాన కార్యాలయాలలో కొత్త స్టడీ సర్కిల్స్ స్థాపించబడ్డాయి. 2023-24లో 147 మంది విద్యార్థులకు కోచింగ్ కోసం రూ.14.88 కోట్లు ఖర్చు చేశారు.

## తెలంగాణ BC స్టడీ సర్కిల్స్

12 BC స్టడీ సర్కిల్స్ వివిధ పోటీ పరీక్షలు మరియు ఇతర నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల కోసం అర్హులైన BC, నిరుద్యోగ BC గ్రాడ్యుయేట్లు మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్‌లకు ఉచిత కోచింగ్‌ను అందిస్తాయి. 2023-24లో, ఉపాధ్యాయుల నియామక పరీక్ష కోసం ఆన్‌లైన్ కోచింగ్ మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయ సహకారంతో UPSC పరీక్షల కోసం ఉమ్మడి కోచింగ్ సహా అనేక కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించింది. 2023-24లో, DSC నియామక పుస్తకాల కోసం 10,000 మంది BC అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ.1500/- చొప్పున ఆర్థిక సహాయం అందించబడింది.

హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ & ఫైనాన్స్ శిక్షణ పూర్తయిన తర్వాత ప్రైవేట్ బ్యాంకుల్లో ఉద్యోగాల హామీ ఉన్న 30 మంది బీసీ అభ్యర్థులకు రెండు నెలల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినది.

## తెలంగాణ అల్పసంఖ్యాకుల స్టడీ సర్కిల్స్ మరియు వృత్తి సలహా కేంద్రం

వివిధ రంగాల్లో అల్పసంఖ్యాకులకు ఉపాధిని పెంచేందుకు ప్రభుత్వం హైదరాబాద్‌లో తెలంగాణ అల్పసంఖ్యాకుల అధ్యయన వలయాలు (TGMSC) మరియు వృత్తి సలహా కేంద్రంను ఏర్పాటు చేసింది. వారు గ్రూప్ I, II, III, IV, సిబ్బంది ఎంపిక, పోలీస్ నియామక మరియు అఖిల భారత సర్వీసుల వంటి పోటీ పరీక్షలకు కోచింగ్ అందిస్తారు. అదనంగా, దేశవ్యాప్త సేవా పరీక్షల కోచింగ్ కోసం ప్రభుత్వం అల్పసంఖ్యాక అభ్యర్థులను అగ్రశ్రేణి సంస్థలకు స్పాన్సర్ చేస్తుంది. మొత్తం 9,805 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందగా 823 మంది విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలకు ఎంపికయ్యారు. 2023-24లో, ఈ స్టడీ సర్కిల్స్ మరియు కోచింగ్ కేంద్రాలలో మొత్తం 325 మంది విద్యార్థులు శిక్షణ పొందారు.

### 3.1.3.4 ఆర్థిక సహాయ పథకాలు (ESS)

ఎస్సీ, ఎస్టీ, బీసీ, అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక ఆర్థిక సహాయ పథకాలను అమలు చేస్తోంది. ఆదాయాన్ని పెంచే ఆస్తులు కోసం ఆర్థిక సహాయం మరియు స్వయం ఉపాధి వీటిలో ఉన్నాయి.

2023-24లో 2,239 మంది SC లబ్ధిదారులకు రూ.51.40 కోట్లు, 2,802 మంది ST లబ్ధిదారులకు రూ.26.96 కోట్లు, 48,120 మంది BC కి, EBC లబ్ధిదారులకు రూ.481.20 కోట్లు, 11,649 అల్పసంఖ్యాకులకు రూ.116.49 మరియు 426 మంది క్రైస్తవ అల్పసంఖ్యాక లబ్ధిదారులకు రూ.4.26 కోట్లు ఆర్థిక సహాయ పథకాల కింద సబ్సిడీ మొత్తంగా అందించబడింది.

తెలంగాణ అల్పసంఖ్యాక వర్గాల ఫైనాన్స్ కార్పొరేషన్ (TGMFC) మొత్తం రూ.65.49 కోట్లతో అల్పసంఖ్యాక వర్గాలను ఆదుకోవడానికి 2024-25 కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ఆర్థిక మద్దతు పథకం కింద 2,500 యూనిట్లు, డ్రైవర్ సాధికారత కార్యక్రమంలో 100 మంది లబ్ధిదారులు, 266 మందికి ఇ-ఆటోలు (166 మంది పురుషులు మరియు 100 మంది మహిళలు), 1,245 మంది నైపుణ్యాభివృద్ధి శిక్షణ, మహిళా సాధికారత మరియు స్వయం ఉపాధి కార్యక్రమాలలో 2,100 మంది పాల్గొన్న వివిధ సమూహాలకు మరియు

వరుసగా 400 మరియు 100 న్యాయ మరియు MBBS వృత్తిపరమైన గ్రాడ్యుయేట్లకు ప్రయోజనం చేకూర్చడం ఈ ప్రణాళిక లక్ష్యం. సామాజిక-ఆర్థిక వృద్ధి మరియు సమైఖ్యతను పెంపొందించడంతో పాటు ఆర్థిక వ్యవస్థని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి అల్పసంఖ్యాక వర్గాల కోసం రూపొందించబడ్డాయి.

2024-25లో తెలంగాణ అల్పసంఖ్యాక వర్గాల ఫైనాన్స్ కార్పొరేషన్ (TGMFC) ఉద్యోగ కల్పన శిక్షణ, స్వయం ఉపాధి కార్యక్రమాలు మరియు డ్రైవర్ సాధికారత కార్యక్రమాల ద్వారా ఉపాధిపై దృష్టి పెడుతూ కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. రూ.20.24 కోట్ల బడ్జెట్ 1,060 మంది క్రైస్తవ అల్పసంఖ్యాక లబ్ధిదారులకు మద్దతునిస్తుంది.

### 3.1.3.5 నైపుణ్యాభివృద్ధి

నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు విద్యావంతులైన మరియు నిరుద్యోగ SC యువతకు రవాణా, IT, ఆరోగ్య సంరక్షణ మరియు ఆతిథ్యం వంటి రంగాలలో కనీసం 75% ఉద్యోగ హామీతో వివిధ శిక్షణ అవకాశాలను అందిస్తుంది. ఈ కార్యక్రమం ప్రసిద్ధ సంస్థలతో నిర్వహించబడుతుంది మరియు స్వయం ఉపాధి కోసం కుట్టడం మరియు డ్రైవింగ్ వంటి ఆచరణాత్మక కోర్సులను కలిగి ఉంటుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.31.75 కోట్లు కేటాయించగా 4,163 మందికి లబ్ధి చేకూరింది. గత పదేళ్లలో 25,816 మంది లబ్ధిదారులు ఈ పథకం కింద రూ.123.58 కోట్ల మద్దతు పొందారు.

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ST నిరుద్యోగ యువతకు యువత శిక్షణా కేంద్రాలు (YTCలు) మరియు ముందస్తు పరీక్ష శిక్షణా కేంద్రాలు (PETCs) ద్వారా మద్దతు లభిస్తుంది. జూన్ 2024 నాటికి, మొత్తం 45,607 మంది ST యువత రూ.136.80 కోట్ల వ్యయంతో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు ద్వారా లబ్ధి పొందారు మరియు 6,920 మంది ST విద్యావంతులైన యువత రూ.17.49 కోట్లతో పోటీ పరీక్షల కోసం శిక్షణ పొందారు.

### 3.1.3.6 ST ఆవాసాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి

గతంలో అనుసంధానం కాని నివాసాలకు తారు రోడ్లను నిర్మించడం ద్వారా ప్రభుత్వం గిరిజన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచింది. ఈ రహదారుల నిర్మాణం ద్వారా ప్రజలకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు రోజువారీ అవసరాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2023-24 సంవత్సరంలో, 754 ST ఆవాసాలను కలుపుతూ 11 జిల్లాలు మరియు 3 ITDAలలో షెడ్యూల్డ్ మరియు మైదాన ప్రాంతాలలో TWD కింద మొత్తం 748 ప్రాజెక్టులు ఆమోదించబడ్డాయి. 1325.17 కి.మీ పొడవుతో సాగే ఈ కార్యక్రమానికి రూ.1146.81 కోట్ల బడ్జెట్ కేటాయించారు.

గురుకుల పాఠశాలలు, హాస్టళ్లు, తరగతి గదులు, నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం, నైపుణ్యాభివృద్ధి కోసం యువత శిక్షణా కేంద్రాలు మరియు గ్రామీణ ST శ్రామిక మహిళలకు సురక్షితమైన వసతి కల్పించడానికి పనిచేసే మహిళలకు హాస్టళ్ల వంటి విద్యాపరమైన మౌలిక సదుపాయాలను నిర్మించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి విద్యా మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1,011.63 కోట్లతో 575 పనులు చేపట్టారు. 2023-24 సంవత్సరంలో, 3 TTWRSC లకు రూ.4,156.00 లక్షలు మంజూరు చేయబడ్డాయి మరియు విద్యా మౌలిక సదుపాయాల మంజూరు కింద రూ.18.64 కోట్లు ఖర్చు చేయబడ్డాయి.

### 3.1.3.7 గిరి వికాసం

గిరి వికాసం పథకం చిన్న మరియు సన్నకారు ST రైతుల బీడు మరియు సాగు చేయలేని వ్యవసాయ భూములకు నీటిపారుదల సౌకర్యాన్ని అందించడం మరియు స్థిరమైన వ్యవసాయ అభివృద్ధికై వాటిని సాగు మరియు ఉత్పాదక భూములుగా మార్చడంపై దృష్టి పెడుతుంది. 2023-24 సంవత్సరంలో 4,167 మంది ST రైతులకు చెందిన 12,343 ఎకరాల బీడు భూమిని వ్యవసాయ భూమిగా మార్చడం కోసం రూ.43.06 కోట్లు వెచ్చించారు.

### 3.1.3.8 ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు – ST నివాసాలు

గిరిజన సంక్షేమ శాఖ ద్వారా గిరిజన ప్రజల ఆరోగ్య సంరక్షణ అవసరాలను పరిష్కరించడానికి ప్రభుత్వం అనేక ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేసింది. ICRISAT సహకారంతో గిరి పోషణ-న్యూట్రి బాస్కెట్ పథకం ద్వారా, గర్భిణీ మరియు బాలింతలు మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేయబడుతుంది, రక్తహీనత మరియు పోషకాహారలోపం కేసులను తగ్గిస్తుంది.

ST గర్భిణీ స్త్రీలకు సకాలంలో సహాయం అందించడానికి, శిశు మరియు మాతా శిశు మరణాల రేటు సమస్యలను పరిష్కరించడానికి మారుమూల గ్రామాలలో 20 జనన నిరీక్షణ గదులు నిర్మించబడ్డాయి. ఇంకా, రోగనిర్ధారణ కేంద్రాల ఏర్పాటు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ద్విచక్రవాహన అంబులెన్స్ లకు మరమ్మతులు వంటి ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, గిరిజన జనాభాకు ఆరోగ్య సంరక్షణ పొందు మరియు ఫలితాలను పెంపొందించే లక్ష్యంతో ఉన్నాయి.

### 3.1.3.9 గిరి సూపర్ బజార్

తెలంగాణ గిరిజన సహకార కార్పొరేషన్ (TGGCC) ద్వారా స్థాపించబడిన గిరి సూపర్ బజార్, మూడు ITDA ప్రాంతాలలో కల్తీ లేని, నాణ్యమైన బ్రాండెడ్, సహజంగా వినియోగించే వస్తువులను తక్కువ ధరలకు అందిస్తుంది. గిరిజన ఫిల్లింగ్ స్టేషన్లు షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఇంధన కొరతను పరిష్కరిస్తాయి, స్థానిక గిరిజన యువతకు ఉపాధి కల్పన అవకాశాలను కల్పిస్తూ, కలుషిత ఇంధనం అమ్మకాలను నిరోధిస్తాయి. TGGCC తేనె, మిర్చి మరియు పసుపు కోసం విలువ ఆధారిత ప్రక్రియల యూనిట్లను ఏర్పాటు చేసింది, గిరిజన రైతులకు సరసమైన ధరలను అందిస్తోంది మరియు గిరిజన సంక్షేమం మరియు విద్యా సంస్థలకు నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేస్తూ ఉపాధిని కల్పిస్తుంది. వాన్ ధన్ వికాస్ యోజన (VDVK) సుస్థిరమైన MFP ఉత్పత్తిని పెంపొందించడం ద్వారా భద్రతా పరికరాల పంపిణీ మరియు శిక్షణ ద్వారా స్థిరమైన చిన్న అటవీ ఉత్పత్తుల (MFP) సేకరణకు మద్దతు ఇస్తుంది.

### 3.1.3.10 అల్పసంఖ్యాకుల విద్యా అభివృద్ధి కేంద్రం (CEDM)

అల్పసంఖ్యాకుల శాఖ ఉస్మానియా విశ్వవిద్యాలయంని అల్పసంఖ్యాక వర్గాల విద్యా అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేయడానికి నోడల్ ఏజెన్సీగా నియమించింది. ఈ బాధ్యతలను నెరవేర్చడానికి, ఉస్మానియా విశ్వవిద్యాలయం అల్పసంఖ్యాకుల విద్యా అభివృద్ధి కేంద్రాన్ని (CEDM) స్థాపించింది. 2023-24 విద్యా సంవత్సరంలో, 1,461 మంది పదో తరగతి ఉర్దూ-మీడియం అల్పసంఖ్యాక విద్యార్థులు తమ తరగతి గది పనితీరును మెరుగుపరచుకోవడానికి ఉచిత ప్రత్యేక కోచింగ్ మరియు అధ్యయన సామగ్రి ద్వారా

ప్రయోజనం పొందారు. అదనంగా, వివిధ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న అల్పసంఖ్యాక అభ్యర్థులకు మరియు ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే వారి భాగస్వామ్యం మరియు పనితీరు మెరుగుపరచడానికి ఉచిత కోచింగ్ మరియు అధ్యయన సామగ్రి అందించబడ్డాయి.

2024-25 సంవత్సరానికి, 30 కేంద్రాల ద్వారా మొత్తం 3,317 మంది వ్యక్తులు ప్రయోజనం పొందుతారు, రూ.66.67 కోట్ల బడ్జెట్ కేటాయింపులో రూ.50.01 కోట్లు ఇప్పటికే జారీ చేయబడ్డాయి.

### 3.1.3.11 ముస్లిం అల్పసంఖ్యాకుల కోసం హజ్ తీర్థయాత్ర కార్యకలాపాలు

తెలంగాణ హజ్ కమిటీ హజ్ తీర్థయాత్రను సులభతరం చేయడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఫారమ్‌ల సమర్పణ, శిక్షణా శిబిరాలు, ఆరోగ్యం మరియు టీకా శిబిరాలు నిర్వహించడం మరియు యాత్రికులకు రవాణా మరియు వసతి కల్పించడం వంటి అనేక రకాల కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. హైదరాబాద్ నుండి బయలుదేరే 11,414 మంది యాత్రికులు విజయవంతంగా బయలుదేరడం, 17 రాష్ట్రాల నుండి యాత్రికులకు సేవలందించడం మరియు హజ్ సువిధ మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించడం 2024-25కి సంబంధించిన ముఖ్యమైన విజయాలు. తెలంగాణ హజ్ కమిటీకి 11,313 దరఖాస్తులు వచ్చాయి, 7,790 సీట్లు రాష్ట్ర కోటాలో మరియు అదనపు రిజర్వ్‌డ్ కేటగిరీలలో నిర్ధారించబడ్డాయి, ఇది తీర్థయాత్ర ప్రక్రియ యొక్క బలమైన మద్దతు మరియు సమర్థవంతమైన అమలును ప్రతిబింబిస్తుంది.

### 3.1.3.12 కొత్త కార్యక్రమాలు

#### అంబేద్కర్ అభయ హస్తం (AAH)

ప్రస్తుతం ఉన్న పథకాన్ని మెరుగుపరచడానికి ప్రతి కుటుంబానికి రూ.12.0 లక్షల యూనిట్ వ్యయంతో అంబేద్కర్ అభయ హస్తం (AAH)ను ప్రయోగాత్మకంగా అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. త్రివిధ ప్రయోజన ప్యాకేజీగా రూపొందించబడిన AAH, BPL SC కుటుంబాలకు గరిష్ట సాధ్యత మరియు కనిష్ట నిర్వహణను నిర్ధారించడానికి స్వయం ఉపాధి పథకం మరియు రెండు సామాజిక భద్రతా పథకాలను కలిగి ఉంది. 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో 11,900 ఎస్సీ కుటుంబాలను లక్ష్యంగా చేసుకుంది, దీనికి మొత్తం బడ్జెట్ రూ.1,428 కోట్లు అవసరం అవుతుంది.

#### కుల సర్వే (కులగణన)

తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ రాష్ట్ర జనాభా మొత్తాన్ని సమగ్రంగా కులాల సర్వే నిర్వహించాలని సిఫారసు చేసింది. "కులగణన (కులాల సర్వే)" అని పిలువబడే ఈ అపూర్వమైన వివరణాత్మక సామాజిక-ఆర్థిక, విద్యా, ఉద్యోగ మరియు రాజకీయ డేటాను సేకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఫిబ్రవరి 4, 2024న రాష్ట్ర మంత్రివర్గం సర్వేను ఆమోదించింది, ఆ తర్వాత ఫిబ్రవరి 16, 2024న రాష్ట్ర శాసనసభ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని అధికారికంగా ఒక ఉత్తర్వు జారీ చేయడం ద్వారా మార్చి 15, 2024న అధికారికం చేసింది (G.O.Ms.No.26, BCW(B) శాఖ). రాష్ట్రవ్యాప్తంగా సాక్ష్య-ఆధారిత విధాన రూపకల్పనకు సమ్మిళిత వృద్ధిని మరియు సమాన వనరుల కేటాయింపును ప్రోత్సహించడానికి ఈ సర్వే ఒక పునాదిగా ఉపయోగ పడుతుంది.

### కొత్త బీసీ కార్పొరేషన్లు

ముదిరాజ్, యాదవ కుర్మ, మున్నూరు కాపు, పద్మశాలి, పెరిక, లింగాయత్, మేర, గంగపుత్ర మరియు ప్రత్యేక EBC సంక్షేమ బోర్డులతో సహా వివిధ వర్గాలకు మద్దతుగా ప్రభుత్వం 2024లో (9) కొత్త BC కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసింది.

### 3.1.4 గృహనిర్మాణ కార్యక్రమం

ప్రతి BPL కుటుంబానికి తగిన సౌకర్యాలతో కూడిన శాశ్వత (పక్కా) గృహాలను నిర్మించడంలో ఆర్థికంగా మరియు సాంకేతికంగా సహాయం చేయడం ద్వారా వారికి గౌరవం తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వం మరియు భారత ప్రభుత్వం యొక్క వివిధ పథకాల ప్రకారం ఆర్థిక సహాయం అందించబడుతుంది.

బలహీన వర్గాల గృహనిర్మాణ కార్యక్రమం అట్టడుగు-సామాజిక-ఆర్థిక వర్గాలు మరియు BPL కుటుంబాలకు ప్రతి ఇంటికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.5.04 లక్షల చొప్పున, పట్టణ ప్రాంతాల్లో రూ.5.30 లక్షలు మరియు GHMC పరిదిలో రూ.7.0 లక్షలు మరియు రూ.7.90 లక్షల చొప్పున గృహాలను రెండు కేటగిరీలలో నిర్మించడానికి నిర్దేశించారు. 31 మార్చి 2024 నాటికి, ప్రభుత్వం రూ.15,698.56 కోట్ల ప్రాజెక్ట్ వ్యయంతో 2,30,336 ఇళ్లను చేపట్టింది. ఇప్పటి వరకు రూ.12,560.74 కోట్లతో 1,54,260 ఇళ్లు పూర్తయ్యాయి. 42,047 ఇళ్లు చివరి దశలో ఉన్నాయి, మిగిలిన 34,029 ఇళ్లు నిర్మాణం వివిధ దశల్లో ఉంది. 1,31,237 ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు.

## Box 3.2

## ఇందిరమ్మ ఇండ్లు

ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన 'ఇందిరమ్మ ఇండ్లు' గృహనిర్మాణ కార్యక్రమం, సమాజంలోని అట్టడుగు-సామాజిక-ఆర్థిక వర్గాల నుండి అర్హులైన కుటుంబాల గృహ అవసరాలను తీర్చడానికి ఒక సమగ్ర పథకం. వచ్చే ఐదేళ్లలో, 22.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ఈ కార్యక్రమం యోచిస్తోంది, లబ్ధిదారులపై ఆర్థిక భారం లేకుండా చూసేందుకు ఒక్కో ఇంటికి ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో రూ.5.00 లక్షలు అందజేస్తుంది. ఇప్పటికే ఇంటిస్థలం ఉన్నవారికి నియోజకవర్గానికి 3 వేల ఇళ్ల చొప్పున మొదటి సంవత్సరంలో 4.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమాలన్నీ బలహీన వర్గాల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి మరియు మహిళా సాధికారతకు మద్దతు ఇవ్వడానికి అమలు చేయబడుతున్నాయి.



2024-25లో (మే 2024 వరకు) ఈ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో 228 ఇళ్లను నిర్మించారు.

### 3.1.5 ప్రజా పంపిణీ వ్యవస్థ - పౌర సరఫరాలు

ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS)లో భాగంగా సరసమైన ధరల దుకాణాల (FHP)ల ద్వారా నిత్యావసర వస్తువులను సబ్సిడీ ధరకు ప్రభుత్వం అందిస్తుంది, క్షేత్రస్థాయిలో PDS అమలు, మార్కెట్ జోక్యం మరియు ధరల నియంత్రణను పర్యవేక్షించడానికి మరియు వికేంద్రీకృత, వరి సేకరణ కార్యకలాపాల ద్వారా రైతులకు కనీస మద్దతు ధర (MSP) ని నిర్ధారించడానికి పౌర సరఫరాల కార్పొరేషన్ లిమిటెడ్ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుంది. అదనంగా, ఈ శాఖ మధ్యాహ్న భోజన కార్యక్రమం, ICDS మరియు మహాలక్ష్మి పథకం కింద రాయితీ LPG వంటి సంక్షేమ పథకాలను నిర్వహిస్తుంది, అలాగే సమాజంలోని బలహీన వర్గాలకు ఆహార భద్రతను కల్పించడానికి ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

#### 3.1.5.1 ప్రజా పంపిణీ వ్యవస్థ

ప్రస్తుతం, రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను అమలు చేయడానికి 17,235 సరసమైన ధరల (FP) దుకాణాలు పనిచేస్తున్నాయి మరియు సగటున, ప్రతి FP దుకాణం 522 కార్డులు/కుటుంబాలకు సేవలు అందిస్తోంది. రాష్ట్రంలో ప్రతి 2030 మంది వ్యక్తులకు ఒక FP దుకాణం ఉంది. 30 జూన్ 2024 నాటికి రాష్ట్రంలో ఉన్న కేటగిరీల వారీగా రేషన్ కార్డుల సంఖ్య, పట్టిక 3.1 లో చూపబడింది మరియు జిల్లా వారీగా కార్డుల స్థానం అనుబంధం 35లో ఇవ్వబడింది.

ఈ విధానం 89.97 లక్షల ఆహార భద్రత కార్డుల ద్వారా 281.71 లక్షల మంది లబ్ధిదారులకు ప్రతినెలా 6 కిలోల బియ్యం చొప్పున బియ్యాన్ని పంపిణీ చేస్తుంది. మధ్యాహ్న భోజన కార్యక్రమం, సంక్షేమ సంస్థలు, హాస్టళ్లు మరియు ICDS వంటి ఇతర సంక్షేమ పథకాల కింద 49 లక్షల మంది విద్యార్థులు/ఖైదీలు/లబ్ధిదారులకు సన్నబియ్యం అందించబడుతోంది.

SMART-PDS ద్వారా వ్యవస్థను ఆధునీకరించడానికి మరియు సంస్కరించాలని ప్రభుత్వం యోచిస్తోంది, ఇది మూడు సంవత్సరాలు (ఏప్రిల్ 2023 నుండి మార్చి 2026 వరకు) ఉంటుంది మరియు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య 60:40 భాగస్వామ్య నమూనాను ఉపయోగిస్తూ, అవసరమైన వస్తువుల పంపిణీ సామర్థ్యాన్ని మెరుగుపరచడం దీని లక్ష్యం.

**పట్టిక 3.1 ఆహార భద్రత కార్డులు**

| Sl. No. | Type | Number of cards | Number of beneficiaries |
|---|---|---|---|
| 1 | Food Security Cards | 84,28,642 | 2,65,71,886 |
| 2 | Anthyodaya Food Security Cards (AFSC) | 5,62,996 | 15,93,078 |
| 3 | Annapurna Cards (AAP) | 5,417 | 5,645 |
| | **Total Cards** | **89,97,055** | **2,81,70,609** |

Source: Civil Supplies Corporation Limited.

PDS మరియు సేకరణ సేవల కోసం ప్రభుత్వం 100% ఆధార్- అనుసంధాన సమాచారము, ఆన్‌లైన్ కేటాయింపు, ePoS పంపిణీ, IRIS స్కానర్‌లు, పారదర్శకత పోర్టల్‌లు, GPS ట్రాకింగ్, టోల్-ఫ్రీ నంబర్లు మరియు IVRS వంటి అనేక IT కార్యక్రమాలను అమలు చేసింది. అంతేకాక, ప్రభుత్వం వివిధ కార్యక్రమాల ద్వారా వినియోగదారుల హక్కుల రక్షణ, ఫిర్యాదులను పరిష్కరించడం, తప్పుదారి పట్టించే ప్రకటనలు, ఆహార కల్తీలు మరియు నకిలీ మందుల గురించి అవగాహన పెంచడంపై దృష్టి సారిస్తుంది.

ఈ విస్తృతమైన పరిమితి ఏ వ్యక్తి ఆకలితో చనిపోకుండా కాపాడుతుంది. ఈ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ఆహార భద్రత మరియు పౌరుల శ్రేయస్సు పట్ల ప్రభుత్వానికి ఉన్న అంకితభావాన్ని తెలియపరుస్తుంది.

### 3.1.5.2 వరి సేకరణ

ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (OPMS) ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాలకు నిధులను బదిలీ చేయడం ద్వారా రైతులకు కనీస మద్దతు ధర (MSP) చెల్లింపును ప్రభుత్వం సమర్థవంతంగా నిర్ధయిస్తుంది. ఈ వ్యవస్థ మధ్యవర్తి ప్రమేయాన్ని తొలగిస్తూ, ప్రక్రియను గణనీయంగా నిర్వహిస్తుంది. వరి ఉత్పత్తి మరియు సేకరణలో గణనీయమైన పెరుగుదల ఉన్నప్పటికీ, OPMSలో సాంకేతిక పురోగతిని నిరంతరం స్వీకరించడం మరియు మెరుగుపరచడం ద్వారా ప్రభుత్వం సజావుగా సేకరణ కార్యకలాపాలను నిర్వహిస్తోంది.

2023-24 రబీ (యాసంగి) సీజన్‌లో, ప్రభుత్వం 7.56 లక్షల మంది రైతుల నుండి కనీస మద్దతు ధర (MSP) వద్ద 75.40 LMTల వరిని అంచనా వేయగా, 44.15 లక్షల మెట్రిక్ టన్నుల (LMT) వరిని విజయవంతంగా సేకరించింది. మొత్తం విలువ రూ.9,710.85 కోట్లతో 7,174 వరి సేకరణ కేంద్రాల (PPCs) ద్వారా సేకరణ చేయబడింది.

## Box 3.3

## మహాలక్ష్మి

### రూ.500 కే LPG సిలిండర్

ఫిబ్రవరి 27, 2024న ప్రారంభించబడిన మహాలక్ష్మి LPG పథకం ప్రస్తుతం పౌరసరఫరాల శాఖ ద్వారా G.O.Ms.No.2, తేదీ:27-02-2024 క్రింద జారీ చేయబడిన స్పష్టమైన మార్గదర్శకాలు మరియు విధివిధానాలతో అమలు చేయబడుతోంది. ఈ పథకం సరసమైన ధరలో @Rs.500/- LPGని అందించడం లక్ష్యం, శుభ్రమైన వంట ఇంధనానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుంది. ఈ పథకం వార్షిక బడ్జెట్ రూ.707 కోట్లు, నెలవారీ కేటాయింపు రూ.59 కోట్లు. తెలంగాణ అంతటా జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మరియు దిగువ తరగతి కుటుంబాలకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

## పథకం పనితీరు (02.07.2024 నాటికి)

| క్ర. సం. | వివరణ | మార్చి, 2024 వరకు | 01.04.2024 నుండి | మొత్తం |
|---|---|---|---|---|
| 1 | రీఫిల్ తీసుకున్న లబ్ధిదారులు (సంఖ్య) | 17,55,141 | 40,75,958 | 58,31,099 |
| 2 | ప్రేరేపించబడిన లబ్ధిదారులు (సంఖ్య) | 15,14,991 | 39,60,449 | 54,75,440 |
| 3 | OMCల నుండి ప్రేరేపించబడిన రాయితీ మొత్తం (రూ. కోట్లలో) | 49.06 | 114.90 | 163.96 |
| 4 | సబ్సిడీ జమచేయబడిన లబ్ధిదారులు (సంఖ్య) | 14,62,955 | 37,30,009 | 51,92,964 |
| 5 | లబ్ధిదారులకు జమ చేయబడిన సబ్సిడీ మొత్తం (రూ. కోట్లలో) | 47.52 | 108.10 | 155.62 |



# 3.2 విద్య మరియు నైపుణ్యాభివృద్ధి

## ముఖ్యాంశాలు

- SC, ST, BC మరియు మైనారిటీలకు విద్యా మరియు ఆర్థిక మద్దతు: తెలంగాణలో విద్యా అసమానతలను తగ్గించి, నాణ్యమైన విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో అట్టడుగు వర్గాలకు ప్రీ మరియు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యా పథకాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు పోటీ పరీక్షల కోసం ఉచిత కోచింగ్‌లను అందిస్తుంది. ఆర్థిక మద్దతులో ఆదాయాన్ని పెంచే ఆస్తులు, భూమి కొనుగోలు పథకాలు మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తుంది.

- 1,788 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, 10,684 స్కూల్ అసిస్టెంట్లతో సహా 12,472 బదిలీలను ప్రభుత్వం పూర్తి చేసింది. అదనంగా, 1,250 ప్రధానోపాధ్యాయ పదోన్నతులు ఆమోదించబడ్డాయి. విద్య నాణ్యతను పెంచేందుకు ప్రభుత్వం ఖాళీలను గుర్తించి 11,062 ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం కొత్త DSC-2024 నోటిఫికేషన్‌ను జారీచేసింది.

- విద్యపై దృష్టి: మానవాభివృద్ధి మరియు పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యతనిస్తూ, స్త్రీ-పురుషుల మధ్య అక్షరాస్యత అంతరాన్ని తగ్గించే ప్రయత్నాలతో, తెలంగాణ 2030 నాటికి 100% యువత అక్షరాస్యతను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

- సమగ్ర శిక్షా కార్యక్రమం: ఈ కార్యక్రమం బాల్యప్రారంభ మరియు సార్వత్రిక ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య, ఉపాధ్యాయ శిక్షణ మరియు కంప్యూటర్ కోర్సులతో పాటు మధ్యాహ్న భోజన పథకాలు మరియు పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదలను అనుబంధంగా అందిస్తుంది.

- విద్యార్థుల పోషకాహార స్థితిని మెరుగుపరిచేందుకు, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 28,807 పాఠశాలల్లో అల్పాహారం మరియు రాగి జావను అందజేయడం ద్వారా 23,05,801 మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు. ఇది ప్రస్తుతం నడుస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి అదనం.

- బాలికల హాస్టళ్లతో సహా దేశంలోనే అత్యధిక సంఖ్యలో పనిచేసే కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (KGBV) తెలంగాణలో

ఉన్నాయి. దేశం మొత్తంలో ఐదవ వంతుతో, KGBVలలో బాలికల నమోదులో రాష్ట్రం ముందుంది. ప్రస్తుతం 31 జిల్లాల్లో (హైదరాబాద్ మరియు మేడ్చల్ మినహా) 479 KGBVలు ఉన్నాయి. UDISE సమాచారం ప్రకారం, మొత్తం నమోదు 1,24,153 మంది బాలికలు ఉన్నారు.

- ఉన్నత విద్య మరియు సాంకేతిక విద్య: కళాశాల విద్య సంచాలకుల వారు 146 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను నిర్వహిస్తున్నారు. విద్యా కార్యక్రమాలు పాఠ్యాంశాల నవీకరణలు మరియు పరిశ్రమ భాగస్వామ్యాలకు ప్రాధాన్యత, 39.3% స్థూల నమోదు నిష్పత్తితో ఉన్నత విద్యను మెరుగుపరుస్తుంది. TASK (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఉపాధిని మెరుగుపరుస్తూ విద్యార్థులు మరియు అధ్యాపకులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

- విద్యా శాఖ కోసం 21,19,439 పాఠశాల ఏకరూప దుస్తువులను కుట్టించే బాధ్యత మహిళా స్వయం సహాయక బృందాలకు (SHG) అప్పగించబడింది. ఇది సుమారు 30,000 SHG సభ్యులకు విలువైన ఆదాయ వనరులను అందించడం ద్వారా వారికి మద్దతు ఇస్తుంది. పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని గౌరవ ముఖ్యమంత్రి గౌరవ వేతనాన్ని ఏకరూప దుస్తువు ఒకటికి రూ.50 నుండి రూ.75కి పెంచారు. ఇది వారి కృషికి న్యాయమైన పరిహారం.



### 3.2.1 పరిచయం

మానవ అభివృద్ధికి, పేదరికాన్ని తగ్గించడంలో, ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో, శాంతిని పెంపొందించడంలో మరియు పర్యావరణ మరియు రాజకీయ స్థిరత్వాన్ని నిర్ధారించడంలో గణనీయమైన పురోగతిని సాధించడంలో విద్య అనేది మూలస్తంభం. 2030 నాటికి 100% యువత అక్షరాస్యత యొక్క సుస్థిర అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడానికి కూడా ఇది చాలా కీలకం. NFHS-5 (2019-20) ప్రకారం, తెలంగాణ అక్షరాస్యత రేటు 73.4%, అందులో పురుషుల అక్షరాస్యత 82% మరియు స్త్రీ అక్షరాస్యత 64.8%. 6-14 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ అధిక-నాణ్యత గల ఉచిత నిర్బంధ విద్యను అందించాలని బాలల హక్కు చట్టం (2009) నిర్దేశిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం నాణ్యమైన విద్యకు సమాన అవకాశాలను కల్పించడం, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు మరియు కళాశాలలకు మౌలిక సదుపాయాలు మరియు సామర్థ్యాలను పెంపొందించడం మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడటం కోసం అంకితభావంతో పని చేస్తుంది.

### 3.2.2 పాఠశాల విద్య

ప్రాథమిక మరియు మాధ్యమిక విద్య యొక్క లక్ష్యాలు 3-5 సంవత్సరాల మధ్య వయస్సు పిల్లలకు బాల్య విద్య మరియు సమగ్ర శిక్ష ద్వారా 6-14 సంవత్సరాల పిల్లలకు ప్రాథమిక విద్యను సార్వత్రికీకరించడం చేస్తుంది. 14-18 సంవత్సరాల వయస్సు వారికి మాధ్యమిక విద్యను అందించడం, SCERT, IASE, CTEలు మరియు DIETల శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల నాణ్యతను మెరుగుపరచడం, మాధ్యమిక స్థాయిలో కంప్యూటర్ కోర్సులను ప్రవేశపెట్టడం, I-X తరగతుల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించడం వంటి లక్ష్యాలను కలిగి ఉంది. అధునాతన మౌలిక సదుపాయాలతో ఉన్నత-ప్రమాణాలు గల ప్రభుత్వ, ఎయిడెడ్ మరియు 194 ఆదర్శ మాధ్యమిక పాఠశాలలను 391 EBB మండలాల్లో స్థాపించడం జరుగుతుంది.

పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మరియు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు కీలకమైన కొలమానం. దీని ప్రకారం, దిగువ వివరించిన విధంగా విద్యా హక్కు చట్టం నిబంధనలకు అనుగుణంగా అన్ని అవసరమైన ప్రాంతాలు మరియు పాఠశాలల్లో మంచి వసతి మరియు నాణ్యమైన ఉపాధ్యాయులను నియమించడానికి ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోంది:

**పట్టిక 3.2 కేటగిరీ వారీగా పాఠశాలల సంఖ్య - 2023-24**

| Sl. No. | Management | Schools | Enrollment | % of Enrollment | Teachers Working |
|---|---|---|---|---|---|
| 1 | Govt. Local Body, KGBV, Model School, TREIS, URS | 26,819 | 23,07,396 | 39.1 | 1,12,463 |
| 2 | Welfare Residential Schools | 1231 | 4,32,234 | 7.32 | 10,110 |
| 3 | Welfare Day Schools | 1425 | 22,411 | 0.38 | 1,450 |
| 4 | Remaining State Govt., NCLP | 9 | 1,011 | 0.02 | 49 |

| Sl. No. | Management | Schools | Enrollment | % of Enrollment | Teachers Working |
|---|---|---|---|---|---|
| 5 | Central Govt. (Navodaya, KVs, Railway Schools etc.) | 52 | 43,121 | 0.73 | 936 |
| 6 | Private Aided Schools | 642 | 74,636 | 1.27 | 1,510 |
| 7 | Private Un-Aided Schools | 10,478 | 30,17,877 | 51.18 | 1,43,258 |
| | **Total** | **40,656** | **58,98,686** | **100** | **2,69,776** |

పై పట్టిక యొక్క విశ్లేషణ ద్వారా తెలంగాణలోని వివిధ పాఠశాల నిర్వహణ విద్యార్థుల నమోదు వాటాను వెల్లడిస్తుంది. మొత్తం నమోదులలో ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలు 30,17,877 మంది విద్యార్థులతో 51.18%, అత్యధిక వాటాను కలిగి ఉన్నాయి, ప్రభుత్వ నిర్వహణలో ఉన్న పాఠశాలలు, స్థానిక సంస్థల, KGBVలు, ఆదర్శ TREIS & URS పాఠశాలలు 23,07,396 మంది విద్యార్థులలో 39.10% వాటా, సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు 4,32,234 మందితో 7.32%, సంక్షేమ పాఠశాలలు 22,411 మందితో 0.38% ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలలు 74,636 మంది విద్యార్థులతో 1.27% వాటాను, నవోదయ మరియు కేవి (కేంద్రీయ విధ్యాలయాలు) వంటి కేంద్ర ప్రభుత్వ పాఠశాలలు 43,121 మందితో 0.73% వాటాను కలిగి ఉన్నాయి. మొత్తంగా, అన్ని రకాల నిర్వహణ యాజమాన్యముల క్రింద 58,98,686 మంది విద్యార్థులు సంఖ్య నమోదు అయింది.

### పాఠశాల విద్య కింద ప్రధాన కార్యక్రమాలు క్రింద వివరించబడ్డాయి

### 3.2.2.1 ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు

ప్రభుత్వం 2022-23 నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా మాధ్యమంగా ఆంగ్లాన్ని ప్రవేశపెట్టింది. ప్రారంభంలో I నుండి VIII వ తరగతి వరకు అమలు చేయబడిన ఈ కార్యక్రమం 2024-25 విద్యా సంవత్సరం నాటికి X తరగతి వరకు విస్తరించబడుతుంది. తరగతి I మినహాయించి, బదిలీని సులభతరం చేయడానికి 2వ నుండి 8వ తరగతులకు ద్విభాషా పాఠ్యపుస్తకాలు ముద్రించబడ్డాయి. 80,564 మంది ఉపాధ్యాయులు అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం నుండి ఆంగ్ల భాషా సుసంపన్నత శిక్షణ పొందారు. విద్యార్థులకు ఆంగ్లంలో ప్రావీణ్యం సంపాదించడం ద్వారా విద్యా ఫలితాలను మెరుగుపరచడం ఈ మార్పు లక్ష్యం.

### 3.2.2.2 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించడంపై కార్యక్రమం

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మూడు సంవత్సరాలలో రూ.7,289.54 కోట్ల బడ్జెట్‌తో మూడు దశల్లో 26,065 పాఠశాలల్లో సమగ్ర అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. నీరు, విద్యుదీకరణ, తాగునీటి సరఫరా, ఉపకరణాలు, బొమ్మలు, మరమ్మతులు, ఆకుపచ్చని సుద్ద బోర్డులు, ప్రాంగణ గోడలు, వంటగదులు, కొత్త తరగతి గదులు, భోజనశాలలు మరియు డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేయడం వంటివి కీలకమైన అంశాలలో ఉన్నాయి. మెరుగైన మౌలిక సదుపాయాలు మరియు సమాజ భాగస్వామ్యం ద్వారా విద్యా నాణ్యతను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యం.

### 3.2.2.3 బదిలీలు, పదోన్నతులు మరియు నియామకాలు

విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మెరుగైన బోధనా వనరులను సమీకరించేందుకు ప్రభుత్వం అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు మరియు పదోన్నతులను పరిష్కరించింది. ఇప్పటి వరకు 12,472 మంది బదిలీలు పూర్తి కాగా అందులో 1,788 మంది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, 10,684 మంది స్కూల్ అసిస్టెంట్ బదిలీలు ఉన్నాయి. అదనంగా, 1,250 ప్రధానోపాధ్యాయ పదోన్నతులు చేయబడ్డాయి. నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం పోస్టుల అప్‌గ్రేడేషన్‌ను కూడా ప్రకటించింది. 11,062 ఉపాధ్యాయ పోస్టులకు కొత్త DSC-2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

### 3.2.2.4 PM-POSHAN

రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం క్రింద 2003 నుండి I-V తరగతులకు మరియు 2008-09 నుండి VI-X తరగతులకు అమలులో ఉంది. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకంలో వంట సహాయకులకు గౌరవేతనంతో సహా వంట ఖర్చుల కింద I-V తరగతులకు రూ. 5.45, VI-VIII తరగతులకు రూ. 8.17 మరియు IX-X తరగతులకు రూ. 10.67 ఇస్తున్నారు. మొత్తం 54,201 మంది వంటమనిషి సహిత సహాయకులు పాల్గొంటున్నారు. ఈ పథకంలో 28,807 పాఠశాలలు మరియు 23,05,801 మంది విద్యార్థులు ఉన్నారు. సమతుల్య పోషణను అమలు చేయుటకు వివిధ రకాల పోషక విలువలు గల భోజన పట్టిక ఉంటుంది.

### 3.2.2.5 అల్పాహార పథకం అమలు

అన్ని ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలల్లో 1 నుండి X వరకు తరగతుల విద్యార్థులకు పరి పూర్ణమైన అల్పాహారం అందించడానికి ప్రభుత్వం అల్పాహార పథకాన్ని ప్రారంభించింది. ప్రారంభంలో 119 పాఠశాలల్లో ప్రారంభించబడిన ఈ పథకం ఇప్పుడు 27,147 పాఠశాలల్లో 23,05,801 మంది విద్యార్థులకు వర్తిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని SHG లు (స్వయం సహాయక బృందాలు) మరియు పట్టణ ప్రాంతాల్లో అక్షయ పాత్ర ఫౌండేషన్ వంటి NGOలు నిర్వహించే వివిధ పోషకమైన అల్పాహార తినుబండారాలు పట్టికలో ఉన్నాయి. ఈ పథకం విద్యార్థుల పోషకాహారాన్ని మెరుగుపరచడం మరియు ఆరోగ్యకరమైన ఆహారంతో రోజును ప్రారంభించేలా చేయడం ద్వారా అభ్యాస ఫలితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

### 3.2.2.6 విద్యార్థులకు రాగి జావ అందించడం

తెలంగాణ, 2023-24 సంవత్సరంలో అనుబంధ పోషకాహార కార్యక్రమంలో భాగంగా 27,147 పాఠశాలల్లో 23,05,801 మంది విద్యార్థులకు రాగి జావను పరిచయం చేసింది. ప్రభుత్వం మరియు శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ సమానంగా నిధులు సమకూరుస్తూ పటిష్టమైన రాగి ముద్దను రోజు విడిచి రోజు ప్రార్థనకు ముందు అందించబడుతుంది. ఈ మిశ్రమంలో రాగుల పిండి, సోయాపిండి, బియ్యప్పిండి, పసుపు పొడి, విటమిన్లు, ఖనిజాలు మరియు బెల్లం పొడి ఉన్నాయి. ఇవి విద్యార్థులకు పోషకమైన ప్రోత్సాహాన్ని అందిస్తాయి. ఈ ప్రయత్నం పాఠశాల పిల్లల మొత్తం ఆరోగ్యం మరియు పోషకాహారాన్ని మెరుగుపరచడం, వారి

శారీరక మరియు అభిజ్ఞా అభివృద్ధికి తోడ్పడటం లక్ష్యంగా పెట్టుకుంది.

### 3.2.2.7 RTE చట్టం 2009 అమలు

భారత ప్రభుత్వం పిల్లల ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం (RTE చట్టం 2009)ని, ఏప్రిల్ 2010లో దేశవ్యాప్తంగా అమలులోకి తెచ్చింది. పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి RTE చట్టం అనేక కీలకమైన భాగాలను నిర్దేశిస్తుంది. వ్యక్తిగత దృష్టిని మెరుగుపరచడానికి ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తిని తగ్గించడం, అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడం విద్యా నిర్వహణ మరియు ఉపాధ్యాయ శిక్షణకు మద్దతుగా మండల వనరు కేంద్రాలు (MRCలు) మరియు క్లస్టర్ వనరు కేంద్రాలను (CRCలు) బలోపేతం చేయడం ఉన్నాయి.

### 3.2.2.8 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు

సమగ్ర శిక్షా కార్యక్రమం VI నుండి XII తరగతులపై దృష్టి సారించి, సమాజంలోని అట్టడుగు సామాజిక-ఆర్థిక వర్గాల బాలికలకు నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కింద తెలంగాణ గణనీయమైన విజయాన్ని సాధించి, బాలికల హాస్టళ్లతో సహా దేశంలో అత్యధిక సంఖ్యలో పనిచేయు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను (KGBVలు) నిర్వహిస్తోంది. జాతీయ మొత్తంలో ఐదవ వంతుతో రాష్ట్రంలో అత్యధికంగా KGBVలలో బాలికల నమోదు ఉంది. ప్రస్తుతం హైదరాబాద్ మరియు మేడ్చల్ మినహా 31 జిల్లాల్లో 479 KGBVలు పనిచేస్తున్నాయి, 283 పాఠశాలలు ఇంటర్మీడియట్ స్థాయికి పెంచబడ్డాయి మరియు 196 తరగతులు VI నుండి X వరకు సేవలు అందిస్తున్నాయి. UDISE సమాచారము ప్రకారం, 475 KGBVలలో 1,24,153 మంది బాలికల మొత్తం నమోదులో, 99,423 మంది బాలికలు 10వ తరగతి వరకు మరియు 24,730 మంది ఇంటర్మీడియట్ వరకు ఉన్నారు.

### 3.2.2.9 తెలంగాణ ఆదర్శ పాఠశాలలు

విద్యాపరంగా వెనుకబడిన మండలాలలో 6,000 ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసేందుకు భారత ప్రభుత్వ పథకం కింద ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వం 194 ఆదర్శ పాఠశాలను నిర్వహిస్తోంది. 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందించే ఈ పాఠశాలలు అధిక అర్హత కలిగిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడమే వీటి లక్ష్యం 2023-24 విద్యా సంవత్సరంలో, 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మొత్తం నమోదు 1,21,346, అందులో X తరగతిలో 95.06% మరియు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 62.42% ఉత్తీర్ణత సాధించారు. అంతేకాక ఆదర్శ పాఠశాలల విద్యార్థులు IIT-JEE, EAPCET, IIIT బాసర, NEET మరియు NMMSల వంటి పోటీ పరీక్షలలో ఎంపిక కావడమే కాకుండా అనేక అవార్డులు సాదించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థులకు ప్రోత్సాహక కోచింగ్, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, స్కాలర్‌షిప్‌లు మరియు ఉచిత బస్ పాస్‌లను అందిస్తారు.

### 3.2.2.10 బడి బాట

ప్రొ.జయశంకర్ బడి బాట కార్యక్రమం విద్యార్థుల నమోదును పెంచడం మరియు సమాజ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంపై దృష్టి పెడుతుంది. ఈ కార్యక్రమం

గ్రామ విద్యా రిజిస్టర్‌లను నవీనీకరించడం, తక్కువ హాజరు నమోదు ఉన్న పాఠశాలల సమస్యలను పరిష్కరించడం మరియు సమర్థవంతమైన పాఠశాల విద్యలో తల్లిదండ్రుల కీలక పాత్రను తెలుపుతోంది. ఉచిత ద్విభాషా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, ఏకరీతి దుస్తులు, మధ్యాహ్న భోజనం మరియు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు అందించే వివిధ తరగతి గది సౌకర్యాలు మరియు ప్రయోజనాల గురించి తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు తెలియజేయడం కూడా బడి బాట లక్ష్యం. 2024-25 విద్యాసంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తేది 06.06.2024 నుండి తేది 19.06.2024 వరకు పాఠశాలల్లో బడి వయస్సు పిల్లలందరినీ 'చేర్పించడానికి/ తిరిగి నమోదు చేయడానికి' కార్యక్రమం ప్రారంభించబడింది.

### 3.2.2.11 అమ్మ ఆదర్శ పాఠశాల (AAP)

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం "అమ్మ ఆదర్శ పాఠశాల" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా, విద్యార్థులకు అభ్యాస వాతావరణాన్ని పెంపొందించడానికి అన్ని పాఠశాలలు బాగుచేసి మరియు నిర్వహించబడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీని కింద, "అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు" అని పిలిచే కమిటీలు పాఠశాల స్థాయిలో ఏర్పాటు చేయబడ్డాయి, ఇందులో సమీపంలోని మహిళా స్వయం సహాయక సంఘాలు (SHGలు), స్లమ్ లెవెల్ ఫెడరేషన్ (SLF) సమూహాలు మరియు స్థానిక సంస్థల సభ్యులు ఉన్నారు. ఈ కమిటీలు ప్రాథమిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, మరుగుదొడ్లను నిర్మించడం మరియు పునరుద్ధరించడం, తాగునీరు అందించడం మరియు పారిశుద్ధ్య నిర్వహణ వంటి వివిధ పనులకు బాధ్యత వహిస్తాయి. విద్యుద్దీకరణ, సౌర ఫలకాలను అమర్చడం మరియు పాఠశాల ఏకరీతి దుస్తులను కుట్టడం వంటి వాటిలో కూడా పాల్గొంటారు.

విద్యాశాఖ, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, ఇతర వర్గాలకు సేవలందిస్తున్న సంక్షేమ హాస్టళ్లకు 21,19,439 ఏకరీతి దుస్తులను కుట్టించే బాధ్యత మహిళా స్వయం సహాయక బృందాలకు (SHG) అప్పగించారు. ఈ కార్యక్రమం SHG లలోని సుమారు 30,000 మంది సభ్యులకు ప్రయోజనం చేకూర్చడం, విలువైన ఆదాయ వనరులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ధరల పెరుగుదల ప్రభావాన్ని గుర్తించిన గౌరవ ముఖ్యమంత్రి ఏకరీతి దుస్తులు కుట్టినందుకు ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.50 నుండి రూ.75కి పెంచారు, ఇది వారి కృషికి న్యాయమైన పరిహారం. ఈ ముఖ్యమైన కార్యక్రమంను సులభతరం చేయడానికి అధికారిక ఉత్తర్వు జారీ చేయబడింది.

### 3.2.2.12 ప్రతి మండలంలో ఒక అంతర్జాతీయ పాఠశాల

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలో ఒక అంతర్జాతీయ పాఠశాలను నెలకొల్పేందుకు ప్రభుత్వం ఒక కార్యక్రమంను కూడా ప్రారంభించింది. ఈ కార్యక్రమం విద్య నాణ్యతను మెరుగుపరచడం మరియు విద్యార్థులకు, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలకు మరింత అందుబాటులో ఉండేలా చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతర్జాతీయ పాఠశాలలు విద్యార్థులు ఉన్నత-స్థాయి విద్యను పొందేలా అధునాతన విద్యా సౌకర్యాలు మరియు పాఠ్యాంశాలను అందిస్తాయి. ఈ ప్రాజెక్ట్ ప్రభుత్వం యొక్క విస్తృత విద్యా సంస్కరణల ఎజెండాలో

భాగం, ఇందులో రాష్ట్రంలో విద్యాపరమైన మౌలిక సదుపాయాలు మరియు అవకాశాలను మెరుగుపరచడానికి అనేక కార్యక్రమాలు ఉన్నాయి.

### 3.2.3 ఇంటర్మీడియట్ విద్య

తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విద్య, రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను పర్యవేక్షిస్తుంది (10+2). రాష్ట్రంలో మొత్తం ఇంటర్మీడియట్ కళాశాలల సంఖ్య 4,180, సామర్థ్యం 9,77,537, 2023-24 సంవత్సరంలో నమోదు చేసుకున్న వారి సంఖ్య 4,77,266 (బాలురు:2,37,353; బాలికలు:2,39,913).

### 3.2.4 కళాశాల విద్య

కళాశాల విద్య ద్వారా ఉన్నత విద్యను మెరుగుపరచడం, సమానత్వం, అందుబాటు మరియు నాణ్యతను నిర్ధారించడంపై దృష్టి పెడుతుంది. రాష్ట్రంలో ప్రస్తుతం 146 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు (GDCలు) ఉన్నాయి. వీటిలో 22 UGC స్వయంప్రతిపత్తి హోదాను కలిగి ఉన్నాయి మరియు 94 NAACచే గుర్తింపు పొందాయి. 2023-24లో, 39.3 స్థూల నమోదు నిష్పత్తి (GER)తో 48,954 మంది విద్యార్థుల ప్రవేశాలు జరిగాయి. ప్రభుత్వం మౌలిక సదుపాయాలను కూడా విస్తరించింది, 2023-24లో 13 కొత్త GDCలను స్థాపించింది మరియు కంప్యూటర్ విజ్ఞానము మరియు జీవసాంకేతిక విజ్ఞానంలో B.Sc (ఆనర్స్) వంటి కొత్త కోర్సులను ప్రవేశపెడుతోంది.

విద్యార్థుల విద్యా అనుభవం మరియు ఉపాధిని మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను కూడా ప్రారంభించింది. వీటిలో నైపుణ్య రంగాల కార్యక్రమాలు మరియు శిక్షణకాలం పొందుపరిచిన డిగ్రీ కార్యక్రమాలు, అధ్యాపకుల కోసం వివిధ శిక్షణా కార్యక్రమాలు మరియు "పిల్లల కోసం" సంఘ కార్యక్రమాలు ఉన్నాయి. అదనంగా, రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (RUSA) ఉన్నత విద్యలో మౌలిక సదుపాయాలు మరియు నాణ్యతను గణనీయంగా మెరుగుపరిచింది. డిగ్రీ ఆన్‌లైన్ సేవలు, తెలంగాణ (DOST) మరియు మొక్కలునాటే కార్యక్రమాలు ప్రవేశాలను క్రమబద్ధీకరించింది మరియు పర్యావరణ స్పృహను ప్రోత్సహించింది. ఈ ప్రయత్నాలు తెలంగాణలో ఉన్నత విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి మరియు సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించడానికి బలమైన నిబద్ధతను చెబుతున్నాయి.

### 3.2.5 సాంకేతిక విద్య

సాంకేతిక విద్యా శాఖ ద్వారా, డిగ్రీ మరియు డిప్లొమా స్థాయిలలో సాంకేతిక విద్యను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అమలు చేస్తుంది ఇంజినీరింగ్, MBA/MCA కళాశాలలు మరియు పాలిటెక్నిక్‌ల స్థాపనకు, దరఖాస్తులను నిర్వహించడానికి, మంజూరైన నమోదును పెంచడానికి మరియు కొత్త కోర్సులను ప్రవేశపెట్టడానికి ఆల్-ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (AICTE)తో కలిసి పనిచేస్తుంది. ఈ శాఖ 56 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను పర్యవేక్షిస్తూ, ఏటా దాదాపు 12,000 మంది గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు డిప్లొమా-స్థాయి విద్యను అందిస్తోంది.

సమర్థత మరియు ఉత్పాదకతను పెంచడానికి సమగ్ర పరిజ్ఞానం మరియు సానుకూల పని సంస్కృతితో నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు మరియు సాంకేతిక నిపుణులను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టింది. ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న సాంకేతిక నిపుణులు మరియు ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వడం, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను

నవీకరించడం, అత్యాధునిక సాంకేతికతతో ప్రయోగశాలలు మరియు పనికేంద్రాలను సన్నద్ధం చేయడం మరియు శిక్షణ మరియు ఉద్యోగం కోసం పరిశ్రమ-కళాశాల అనుసంధానాలను ప్రోత్సహించడం వంటి ముఖ్య లక్ష్యాలు ఉన్నాయి. ఈ కార్యక్రమాలు పరిశ్రమ డిమాండ్‌లతో విద్యా ఫలితాలను సరిపోల్చడం శ్రామిక శక్తిని తయారుచేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

### విజయాలు

ఈ శాఖ, 2023-24లో 28 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో 57 డిప్లొమా కోర్సులకు గుర్తింపు ఇచ్చింది మరియు కొన్ని కోర్సులలో ఓపెన్ బుక్ పద్ధతిని ప్రవేశపెట్టింది. ఇంజినీరింగ్ కోర్సుల కోసం ఎలక్ట్రిక్ వాహనాలపై దృష్టి సారించి 60 మంది అధ్యాపక సభ్యులకు హరిత సాంకేతికతలలో శిక్షణ ఇచ్చారు. 390 మంది ఒప్పంద అధ్యాపకులు మరియు 129 మంది ఒప్పంద శిక్షణ కేంద్రంలో పాలుపంచుకునేవారి సేవలను క్రమబద్ధీకరించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 247 మంది అధ్యాపకుల మరియు 31 మంది గ్రంథాలయ అధికారులను నియమించడానికి అర్హత జాబితాలను ప్రచురించింది. డిసెంబర్ 2023 నుండి, కోస్గిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌ని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలగా అభివృద్ధి చేయడం, 2024-25 డిప్లొమా పాఠ్యాంశాలను సవరించడం, ఉద్యోగుల ఫిర్యాదులను పరిష్కరించడానికి EASY యాప్‌ను అభివృద్ధి చేయడం, నైపుణ్య విశ్వవిద్యాలయాల కోసం ప్రణాళికను సిద్ధం చేయడం మరియు Confederation of Indian Industry (CII)) మరియు Telangana Council of Higher Education (TGCHE)తో పరిశ్రమ-కళాశాల పరస్పర చర్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

విద్య నాణ్యత మరియు సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి అనేక ఉత్తమ పద్ధతులను అవలంబించింది. చివరి సంవత్సరం డిప్లొమా విద్యార్థులకు ఆరు నెలల పారిశ్రామిక శిక్షణ కార్యక్రమం ఆచరణాత్మక అనుభవం మరియు నైపుణ్యాభివృద్ధిని అందిస్తుంది. నిరంతర మూల్యాంకన పథకం మరియు గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థుల ఒత్తిడి మరియు తప్పుడు వర్గీకరణను తగ్గించడంలో సహాయపడుతుంది. వార్షిక రాష్ట్ర-స్థాయి సృజన టెక్-ఫెస్ట్ డిప్లొమా విద్యార్థులలో సృజనాత్మకత మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తుంది. ఇంకా, ఆన్‌లైన్ ఫైల్ ప్రాసెసింగ్ కోసం ఇ-ఆఫీస్‌ను ఏర్పాటు చేయడం వల్ల పరిపాలనా పారదర్శకత మరియు సామర్థ్యాన్ని పెంచుతుంది. అదే సమయంలో, అన్ని పాలిటెక్నిక్‌లలో ఆధార్-ఆధారిత బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్ (ABAS) అమలు చేయడం వల్ల సిబ్బంది మరియు విద్యార్థుల మధ్య క్రమశిక్షణ పెరిగింది.

## 3.2.6 జనాభా దృశ్యము

### 3.2.6.1 జనాభా గమనాత్మకత

భారతదేశం యొక్క తాజా జనాభా అంచనాలు గణనీయమైన జనాభా మార్పులను సూచిస్తున్నాయి. జనాభా 1.4 బిలియన్లకు మించి, ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించడానికి సిద్ధంగా ఉంది. పట్టణీకరణ మరియు మెరుగైన ఉపాధి మరియు జీవన పరిస్థితుల కోసం గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వలసలు నడపబడుతున్నందున జనాభా వృద్ధి రేటు మందగిస్తోంది. సంతానోత్పత్తి రేటు దాదాపు పునఃస్థాపన స్థాయికి క్షీణించి స్థిరమైన జనాభా పెరుగుదల వైపు మార్పును సూచిస్తుంది.

తెలంగాణ దాని వేగవంతమైన పట్టణీకరణతో, ముఖ్యంగా హైదరాబాద్‌లో మరియు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు గణనీయమైన అంతర్గత వలసలతో భారతదేశం యొక్క విస్తృత జనాభా గతిశీలతను ప్రతిబింబిస్తుంది. రాష్ట్రంలో తగ్గుతున్న సంతానోత్పత్తి రేటు జనాభా స్థిరీకరణ వైపు జాతీయ ధోరణికి అద్దం పడుతుంది.

### 3.2.6.2 జనాభా విభజన

పని వయస్సు గల జనాభా సమూహంలో భారతదేశం 62% మంది తో సంతృప్తికరంగా ఉంది. ఆరోగ్యం, విద్య మరియు ఉద్యోగ కల్పనలో పెట్టుబడులు పెడితే ఆర్థిక వృద్ధికి ఇది ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. 2055 వరకు పని చేసే వయస్సు జనాభా ఎక్కువగా ఉంటుంది, ఈ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి భారతదేశానికి సుదీర్ఘమైన సమూహమును అందిస్తుంది.

గణనీయ శ్రామిక-వయస్సు జనాభాతో తెలంగాణ కూడా అదే విధంగా ప్రయోజనం పొందుతుంది. విద్య మరియు వృత్తి శిక్షణను మెరుగుపరచడానికి మరియు ఆరోగ్య సంరక్షణలో ముఖ్యంగా తల్లి మరియు శిశు ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టాలని, ఆరోగ్యవంతమైన శ్రామికశక్తికి భరోసా ఇవ్వాలని రాష్ట్రం యోచిస్తోంది. తెలంగాణ పట్టణాభివృద్ధి మరియు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు ఈ జనాభా సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సమగ్ర విధానం రాష్ట్రం మరియు నివాసితులు పరస్పర వృద్ధి మరియు శ్రేయస్సు కోసం వారి సామర్థ్యాన్ని ఉపయోగించుకునేలా చేస్తుంది.

### 3.2.6.3 అక్షరాస్యత రేట్లు

NFHS-5 (2019-20) ప్రకారం, జనగణన 2011 సమాచారం 66.54% తో పోల్చితే తెలంగాణ అక్షరాస్యత రేటు 73.4% (పురుషుల అక్షరాస్యత 82% మరియు స్త్రీల అక్షరాస్యత 64.8%) చెప్పుకోదగ్గ అభివృద్ధి కలిగి ఉంది. ఏది ఏమైనప్పటికీ, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలు మరియు స్త్రీ మరియు పురుషుల అక్షరాస్యత రేట్ల మధ్య అసమానతలు ఉన్నాయి. జాతీయ సగటుతో పోల్చితే తెలంగాణలో 14-18 సంవత్సరాల వయస్సు గల పిల్లల శాతం ఎక్కువ మంది బడిబయటే ఉన్నారని కూడా గమనించబడింది. జాతీయ సగటు 13.2% అయితే, తెలంగాణలో, 22.1% మంది పిల్లలు ఈ వయస్సులో ఏ పాఠశాల లేదా కళాశాలలో చేరలేదు. ప్రత్యేకించి, 26% బాలురు మరియు 17.4% బాలికలు విద్యావ్యవస్థకు దూరంగా ఉన్నారు. 17-18 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో ఈ సంఖ్య 40.1%కి పెరిగింది. పెద్ద యువకులలో 68.7% మంది నెలకు 15 రోజుల కంటే ఎక్కువ పని చేస్తున్నారు. అయితే, ఈ 17-18 సంవత్సరాల వయస్సు గల వారిలో 89.2% మంది, బడి బయట ఉన్నప్పటికీ, సాంకేతిక విజ్ఞానంని ఉపయోగించడంలో ప్రావీణ్యం కలిగి ఉన్నారు. వారు వీడియోలను శోధించడంలో మరియు కనుగొనడంలో ముందున్నారు మరియు ఆన్‌లైన్‌లో కంటెంట్‌ను భాగస్వామ్యం చేయడంలో నైపుణ్యం కలిగి ఉంటారు (2022 సంవత్సరానికి సంబంధించిన వార్షిక విద్యా స్థితి నివేదిక (గ్రామీణ) ప్రకారం).

ఈ అంతరాలను పూడ్చేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. అక్షరాస్యతను మెరుగుపరచడం రాష్ట్ర ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి కీలకమైనది. ఇది ఉపాధి, ఉత్పాదకత మరియు మొత్తం జీవన నాణ్యతను నేరుగా ప్రభావితం చేస్తుంది. అధిక అక్షరాస్యత రేట్లు మరియు నైపుణ్యం కార్యక్రమాలు రాష్ట్ర శ్రామిక శక్తిని పెంచుతాయి,

పెట్టుబడులను ఆకర్షించగలవు మరియు సాంకేతిక మరియు ఆర్థిక పురోగతులను నడపగలవు. అందువల్ల, జనాభా విభజనను పెంచడానికి మరియు తెలంగాణలో సమ్మిళిత వృద్ధిని పెంపొందించడానికి విద్య, అక్షరాస్యత మరియు నైపుణ్య కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా అవసరం.

### 3.2.6.4 నైపుణ్యాభివృద్ధి

నిరుద్యోగ సమస్య ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన ఒక ముఖ్యమైన అంశం. యువతకు ఉద్యోగ అవకాశాల ఆవశ్యకతను ప్రత్యేకంగా చెప్పింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక మరియు ఆర్థిక దృశ్యంలో కీలకమైన నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించడం ద్వారా దీనిని పరిష్కరించడానికి ప్రభుత్వం అంకితభావంతో ఉంది. నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని పెంపొందించడం, తద్వారా సామాజిక-ఆర్థిక అభివృద్ధిని నడిపించడం మరియు భారతదేశంలో ప్రముఖ కేంద్రంగా మారాలనే దాని ఆకాంక్షలను నెరవేర్చడం ద్వారా తెలంగాణ ఆవిష్కరణ, వ్యవస్థాపకత మరియు సమ్మిళిత వృద్ధికి కేంద్రంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### 3.2.6.5 సొసైటీ ఫర్ తెలంగాణ నెట్‌వర్క్ (SoFTNET)

SoFTNET అనేది లాభాపేక్ష లేని సంస్థ, దాని మొదటి అడుగులోభాగంగా,ఉపగ్రహసమాచారప్రసారాలను ఉపయోగించి టెలివిజన్ ద్వారా దూరవిద్య కోసం తెలంగాణ నైపుణ్యాలు, విద్యాసంబంధాలు మరియు శిక్షణ (TSAT)ని నిర్వహిస్తుంది. దీని ఛానెల్‌లు ఇతర విషయాలతోపాటు విద్య, ఉపాధి, ఆరోగ్య సంరక్షణ మరియు వ్యవసాయంపై కార్యక్రమాలను ప్రసారం చేస్తాయి. సంతృప్తితో కూడిన విషయాలను వ్యాప్తి చేయడానికి యాప్ మరియు యూట్యూబ్ ఛానెల్ కూడా ఉన్నాయి.

### 3.2.6.6 అధునాతన సాంకేతికత కేంద్రాలు (ATCలు)

గౌరవ ముఖ్యమంత్రి 2024 జూన్ 18న హైదరాబాద్‌లోని మల్లేపల్లి ఐటీఐలో అధునాతన సాంకేతిక కేంద్రం (ATC)కి శంకుస్థాపన చేశారు. తెలంగాణ చరిత్రలో ముఖ్యమైన నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, రూ.2700 కోట్లతో మరియు టాటా టెక్నాలజీస్ సహకారంతో, ATC కార్యక్రమం కింద 65 ప్రభుత్వ ITIలను ATCలుగా అభివృద్ధి చేయనున్నారు. రాష్ట్రంలోని ఈ ITIలలో నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరియు టాటా టెక్నాలజీస్ MOU కుదుర్చుకున్నాయి. ఈ చొరవ విద్యార్థులు మరియు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను పొందేందుకు మరియు జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి విద్యా ధృవీకరణకు మించి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను సమకూర్చడమే లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ శిక్షణా సంస్థలు మహిళలతో సహా యువతకు నైపుణ్యాభివృద్ధిని కల్పించడం ద్వారా నిరుద్యోగులకు సాధికారత కల్పిస్తాయి. సంస్థలో భాగంగా, ఈ విద్యా సంవత్సరం (2024-25)లో 9 కొత్త దీర్ఘకాలిక మరియు 23 స్వల్పకాలిక కోర్సులకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని రంగాల నుంచి నైపుణ్యాభివృద్ధి కోర్సులను ఎంపిక చేస్తారు. సంవత్సరానికి 9,000 మందికి ప్రవేశాలు మరియు సుమారు లక్ష మందికి స్వల్పకాలిక కోర్సులలో శిక్షణ ఇవ్వబడుతుంది.

### 3.2.6.7 నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయం

సాంకేతిక రంగం యొక్క నిర్దిష్ట అవసరాలను తీర్చే అత్యంత నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని పెంపొందించడం కోసం IT పరిశ్రమకు సమీపంలో హైదరాబాద్‌లో నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని

స్థాపించడం చాలా కీలకం. ఈ సామీప్యం విద్యార్థులు ఆచరణాత్మక, పరిశ్రమ-సంబంధిత విద్య మరియు శిక్షణ పొందేలా చేస్తుంది. వారి ఉపాధి అవకాశాలు విద్యావిషయక జ్ఞానం మరియు వృత్తిపరమైన నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా, విద్యాసంస్థ మరియు పరిశ్రమల మధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది వినూత్న పరిశోధనలు, ఇంటర్న్‌షిప్‌లు మరియు ఉద్యోగ నియామకాలకు దారితీస్తుంది. అటువంటి సంస్థ ఈ ప్రాంతం యొక్క ఆర్థిక వృద్ధికి తోడ్పడుతు పెట్టుబడులను ఆకర్షిస్తూ సాంకేతికత మరియు ఆవిష్కరణలకు ప్రముఖ కేంద్రంగా హైదరాబాద్ స్థానాన్ని బలోపేతం చేస్తుంది.

నైపుణ్య అభివృద్ధి యొక్క ఆవశ్యకతను గుర్తిస్తూ, గౌరవ ముఖ్యమంత్రి, జూలై 8, 2024న జరిగిన సమావేశంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలో నైపుణ్య విశ్వవిద్యాలయం ఏర్పాటును ప్రతిపాదించారు. IT కంపెనీలు మరియు ఇతర పరిశ్రమలకు కళాశాల సమీపంలో ఉన్నందున, గౌరవ ముఖ్యమంత్రి కళాశాల మైదానంలో విశ్వవిద్యాలయం ఏర్పాటు సాధ్యాసాధ్యాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మరియు పరిశ్రమ ప్రముఖుల మధ్య సహకారం యొక్క ప్రాముఖ్యతను చెప్పుతూ త్వరితగతిన నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమగ్రంగా అభివృద్ధి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.



# 3.3 ఆరోగ్యం మరియు శ్రేయస్సు

## ముఖ్యాంశాలు

- ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు: రాష్ట్రంలో విస్తృతమైన ఆరోగ్య సదుపాయాలు ఉన్నాయి, అందులో 2 జిల్లా ఆసుపత్రులు (మిగతా జిల్లా ఆసుపత్రులను బోధన ఆసుపత్రులుగా ప్రమోట్ చేయబడ్డాయి), 26 బోధన ఆసుపత్రులు, 72 ఏరియా ఆసుపత్రులు, 97 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, 882 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4,745 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. వైద్య సంస్థలను విస్తరించడంలో కూడా ముఖ్యమైన పెట్టుబడులు పెట్టారు.
- ఆరోగ్య కార్యక్రమాలు: రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, తల్లి మరియు శిశు ఆరోగ్య కార్యక్రమాలు వంటి కార్యక్రమాలు ఆర్థిక భద్రతను అందించడంతో పాటు మెరుగైన ఆరోగ్య ఫలితాలను అందిస్తాయి. వీటిని MCH కిట్, న్యూట్రీషన్ కిట్ వంటి పథకాలు కూడా మద్దతు ఇస్తున్నాయి.
- 2024 జూన్‌లో, ప్రజా వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్లను బర్తీ చేయడం ప్రారంభించింది. ఇందులో 431 పోస్టులు మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్‌లో, 4 పోస్టులు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (IPM) లో ఉన్నాయి.
- అత్యవసర రవాణా సేవలు: 108 అత్యవసర ఆరోగ్య రవాణా పథకం, 102 సర్వీసులు (అమ్మ ఒడి) వంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్రం అత్యవసర సేవలు అందిస్తుంది. గర్భిణీ స్త్రీల కోసం అంబులెన్సులు, రవాణా సేవలు అందుబాటులో ఉన్నాయి.
- తెలంగాణ శిశు ఆరోగ్య కార్యక్రమం ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ యూనిట్లను (SNCUs) ఏర్పాటు చేస్తోంది, తెలంగాణలో మొత్తం 46 SNCUs అధునాతన వైద్య సాంకేతికతతో మేళవించి, శిక్షణ పొందిన ఆరోగ్య సంరక్షణ సిబ్బందితో పనిచేస్తున్నాయి. 2023-24 సంవత్సరం (జూన్ 2024 వరకు) లో మొత్తం 64,310 పిల్లలు SNCUs లో చేరారు.
- వైద్య విద్య మీద దృష్టి: తెలంగాణ ప్రభుత్వం వైద్య కళాశాలల సంఖ్యను పెంచుతోంది, MBBS మరియు పీజీ సీట్ల సంఖ్యను పెంచుతూ, వైద్య విద్య మరియు ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడంలో ముందడుగు వేస్తోంది. ఈ దిశగా మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ విస్తృత పర్యవేక్షణ అందిస్తోంది.





### 3.3.1 పరిచయం

ఆరోగ్యం మరియు సంక్షేమం కొనసాగింపు సుస్థిర అభివృద్ధికి అత్యంత ముఖ్యమైనవి, ఐక్యరాజ్య సమితి యొక్క సుస్థిర అభివృద్ధి లక్ష్యం#3 కి ఇది సమపరచడం జరిగింది. ఇది అన్ని వయసుల వారికి ఆరోగ్యకరమైన జీవితం మరియు సంక్షేమాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆరోగ్యం మరియు సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడం ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడంలో, పేదరికాన్ని తగ్గించడంలో, జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ లక్ష్యం కీలకంగా ఉంది.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద మెడికల్ వర్తింపు మొత్తాన్ని రూ. 5.0 లక్షల నుంచి రూ. 10.0 లక్షల వరకు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం, పేదరిక రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఆర్థిక రక్షణ మరియు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించడానికి కృషి చేస్తోంది. ఆరోగ్య సంరక్షణ సదుపాయాలను అన్ని స్థాయిలలో విస్తరించడం ద్వారా రాష్ట్రం ఆరోగ్య సంబంధిత వ్యత్యాసాలను తగ్గిస్తోంది, సంక్రమణ మరియు అసంక్రమణ వ్యాధులను నియంత్రిస్తోంది, మరియు మాతృ మరియు శిశు ఆరోగ్య ఫలితాలను మెరుగుపరుస్తోంది.

తెలంగాణ తక్షణ ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి ఆరోగ్య మౌలిక సదుపాయాలు, నివారణా ఔషదం (Prevention Medicine), సమగ్ర ఆరోగ్య సేవల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా ఒక నిర్దిష్టమైన ఆరోగ్య వ్యవస్థను నిర్మిస్తోంది, ఇది ఆరోగ్యకరమైన మరియు సమానత్వంతో కూడిన సమాజాన్ని ఏర్పరచడానికి తోడ్పడుతుంది. ఈ విభాగంలో రాష్ట్రంలోని ఆరోగ్య మౌలిక సదుపాయాలు, వివిధ ఆరోగ్య పథకాలు, మరియు ముఖ్యమైన సూచికలను వివరంగా చెప్పడం జరుగుతుంది.

**పట్టిక 3.3 ముఖ్యమైన ఆరోగ్య సూచికలు**

| సం. | సూచిక పేరు | నిర్వచనం | తెలంగాణ | భారత దేశం | మూలం |
|---|---|---|---|---|---|
| 1 | మాతృ మరణాల రేటు | ప్రతి 1,00,000 సజీవ శిశు జననాలకు మాతృ మరణాల సంఖ్య | 43 | 97 | SRS 2018 |
| 2 | శిశు మరణాల రేటు | ప్రతి 1,000 సజీవ శిశు జననాలకు శిశు మరణాల సంఖ్య | 21 | 28 | SRS 2020 |
| 3 | 5 సంవత్సరాల లోపు మరణాల రేటు | ప్రతి 1,000 సజీవ శిశువు జననాలకు 5 సంవత్సరాల లోపు మరణాల సంఖ్య | 23 | 32 | NFHS-5 |
| 4 | నవజాత శిశు మరణాల రేటు | ప్రతి 1,000 సజీవ శిశువు జననాలకు నవజాత శిశు మరణాల సంఖ్య | 15 | 20 | SRS 2020 |
| 5 | మొత్తం ఫర్టిలిటీ రేటు | పునరుత్పత్తి వయస్సులో ఉన్న ప్రతి ఒక్క మహిళకు పుట్టిన పిల్లల సంఖ్య | 1.5 | 2 | SRS 2020 |
| 6 | సంస్థాగత ప్రసవాలు | శాతం | 97 | 88.6 | NFHS-5 |
| 7 | జననాల రేటు | సంవత్సరానికి ప్రతి 1,000 మందికి జన్మించిన సజీవ శిశువుల సంఖ్య | 16.4 | 19.4 | SRS 2020 |
| 8 | మరణాల రేటు | సంవత్సరానికి ప్రతి 1,000 మందికి మరణించిన వారి సంఖ్య | 6 | 6 | SRS 2020 |

తెలంగాణలో ప్రసూతి మరణాల నిష్పత్తి (MMR) 1,00,000 సజీవ శిశు జననాలకు 43 మరణాలుగా ఉంది, ఇది జాతీయ సగటు 97 కన్నా తక్కువ ఇది మాతృ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు బాగా ఉన్నాయని సూచిస్తుంది. అదే విధంగా, తెలంగాణలో శిశు మరణాల నిష్పత్తి (IMR) 1,000 సజీవంగా పుట్టిన పిల్లలకు 21 గా ఉంది, ఇది భారతదేశ సగటు 28, కన్నా తక్కువగా ఉంది. 5 సంవత్సరాల లోపు పిల్లల మరణాల నిష్పత్తి (U5MR) తెలంగాణలో 1,000 సజీవంగా పుట్టిన పిల్లలకు 23 గా ఉంది, ఇది దేశవ్యాప్తంగా 32 కన్నా తక్కువగా ఉంది. ఇది పిల్లల ఆరోగ్య సంరక్షణలో తెలంగాణ యొక్క కృషిని ప్రతిబింబిస్తుంది.

తెలంగాణలో నవజాత శిశు మరణాల నిష్పత్తి (NMR) కూడా 1,000 సజీవంగా పుట్టిన పిల్లలకు 15 గా ఉంది, ఇది జాతీయ స్థాయి 20 కన్నా తక్కువగా ఉంది. అదనంగా, తెలంగాణలో మొత్తం సంతానోత్పత్తి నిష్పత్తి (TFR) 1.5 గా ఉంది, ఇది దేశవ్యాప్తంగా కనిపించే పునరుత్పత్తి స్థాయి 2.0 కన్నా తక్కువగా ఉంది, ఇది కుటుంబ నియంత్రణ చర్యలు విజయవంతంగా అమలులో ఉన్నాయని సూచిస్తుంది. తెలంగాణలో ఆసుపత్రి ప్రసవాల శాతం 97% గా ఉంది, ఇది జాతీయ స్థాయి 88.6% కన్నా ఎక్కువగా ఉంది, ఇది సురక్షిత ప్రసవానికి దోహదం చేస్తోంది.

ఈ గణాంకాలు తెలంగాణలోని ఆరోగ్య మౌలిక సదుపాయాలు మరియు సేవల్లో సానుకూల పురోగతిని సూచిస్తున్నాయి, వీటి వల్ల తల్లి మరియు పిల్లల ఆరోగ్య ఫలితాలు మెరుగవుతాయి.

### 3.3.2 ఆరోగ్య మౌలిక సదుపాయాలు

#### 3.3.2.1 భౌతిక ఆరోగ్య మౌలిక సదుపాయాలు (2023-24)

ఆరోగ్య మౌలిక సదుపాయాలు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడంలో మరియు ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో ముఖ్యమైనవి. తెలంగాణ ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమం కోసం, ప్రభుత్వం ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో కృషి చేస్తోంది. మాతృ ఆరోగ్య సంరక్షణ, శిశు ఆరోగ్య సంరక్షణ, మరియు కుటుంబ ఆరోగ్య సేవలను రాష్ట్రంలోని ఆసుపత్రుల ద్వారా అందించడం జరుగుతోంది, దీని వివరాలు పట్టిక 3.4 లో ఇవ్వబడ్డాయి.

**పట్టిక 3.4: రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలు (అల్లోపతి)**

| క్ర. సం | ఆరోగ్య సదుపాయం రకం | సంఖ్య |
|---|---|---|
| 1 | జిల్లా ఆసుపత్రులు | 2 (మిగతా జిల్లా ఆసుపత్రులు శిక్షణ ఆసుపత్రులుగా ప్రమోట్ చేయబడ్డాయి) |
| 2 | శిక్షణ ఆసుపత్రులు | 26 |
| 3 | ప్రాంతీయ (ఏరియా) ఆసుపత్రులు | 72 |
| 4 | ESI ఆసుపత్రులు | 4 |
| 5 | నిర్ధారణ కేంద్రాలు | 2 |
| 6 | ప్రత్యేక చికిత్స కోసం ఆసుపత్రులు | 14 |
| 7 | కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ | 97 |
| 8 | గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు | 636 |

| క్ర. సం | ఆరోగ్య సదుపాయం రకం | సంఖ్య |
|---|---|---|
| 9 | పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు | 246 |
| 10 | డిస్పెన్సరీలు | 75 |
| 11 | ఆరోగ్య ఉపకేంద్రాలు | 4,745 |
| 12 | ప్యానెల్ క్లినిక్స్ | 20 |
| 13 | బస్తీ దవాఖానాలు | 462 |
| | మొత్తం | **6,401** |
| 14 | అందుబాటులో ఉన్న పడకలు | 12,484 |
| 15 | పనిచేస్తున్న వైద్యులు | 8,072 |
| | నియమిత వైద్యులు | 6,307 |
| | ఒప్పంద వైద్యులు | 1,765 |

మూలం: ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ.

### 3.3.2.2 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్‌ల నియామక నోటిఫికేషన్

ప్రజారోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ 2024 జూన్‌లో రాష్ట్ర మెడికల్ మరియు హెల్త్ రిక్రూట్‌మెంట్ సర్వీస్ బోర్డ్ ద్వారా 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల నియామకానికి ప్రక్రియను ప్రారంభించింది. వీటిలో 431 పోస్టులు వైద్య విద్యా డైరెక్టరేట్‌లో, 4 పోస్టులు ప్రివెంటివ్ మెడిసిన్ ఇనిస్టిట్యూట్ (IPM) లో ఉన్నాయి. ఈ నియామక డ్రైవ్ లక్ష్యం వైద్య సేవలను బలోపేతం చేయడం, అర్హత కలిగిన వైద్య నిపుణులతో కీలకమైన ఖాళీలను భర్తీ చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వైద్య సేవలను మెరుగుపరచడం.

### 3.3.2.3 ప్రధాన ఆరోగ్య సంస్థలు

#### అఖిల భారత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ స్ (AIIMS), బీబీనగర్

ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ స్ (AIIMS), బీబీనగర్ సేవలను పూర్తి స్థాయిలో మెరుగుపరచాలని ప్రభుత్వం సంకల్పించింది. రాష్ట్ర ప్రజలకు సమగ్ర సూపర్-స్పెషాలిటీ వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

#### నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ స్ (NIMS)

హైదరాబాద్‌లోని నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ స్ (NIMS) 1962లో నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌గా 246 పడకలతో ప్రారంభమైంది. ఇది వైద్య శాస్త్రంలో ఉన్నత ప్రమాణాల వైద్య సంరక్షణ, వైద్య విద్య, పరిశోధన సౌకర్యాలను అందించే కేంద్రంగా విస్తరించింది. ప్రస్తుతం NIMSలో 37 విభాగాలు, అనేక ప్రత్యేక బ్లాకులు ఉన్నాయి, మొత్తం 1,639 పడకల సామర్థ్యంతో, బయట నుండి వచ్చే రోజు వారి సగటు రోగుల సంఖ్య 3,500 గా ఉంది. NIMS అరుదైన వ్యాధుల నిర్వహణ, మరియు వైద్య జన్యుశాస్త్రంలో ప్రత్యేకత కలిగిన కేంద్రంగా మారింది, మరియు 30కి పైగా పరిధిలోని డయాలిసిస్ కేంద్రాలకు నోడల్ సెంటర్‌గా పని చేస్తోంది.

2023లో, NIMS రికార్డు స్థాయిలో రోగులకు చికిత్స చేసింది, OPD సందర్శనలు, ఇన్‌పేషెంట్ అడ్మిషన్లు,

మరియు సర్జరీలు, 190 ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలతో సహా గణనీయంగా పెరిగాయి. ఆసుపత్రి ఆదాయం 29.8% పెరిగి, రూ. 338.94 కోట్లు సాధించింది. 2024 మార్చిలో, ప్రస్తుత ప్రభుత్వ సహకారంతో, NIMS కొత్త సౌకర్యాలు ప్రారంభించింది, వాటిలో ఇంటర్వెన్షనల్ రేడియాలజీ DSA మరియు IGT సౌకర్యం, కార్డియోథోరాసిక్ ICU, మరియు సాంకేతికత ఆధారిత సిమ్యులేషన్ సెంటర్ ఉన్నాయి. ఈ పురోగతులు రోగి సంరక్షణ సేవల్లో గణనీయమైన అభివృద్ధిని సూచిస్తాయి. NIMS తన కేర్ సేవలను సాంకేతిక పెట్టుబడులు, సిబ్బంది అభివృద్ధి, మరియు ఆర్థిక సమర్థత ద్వారా మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (TIMS)

తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (TIMS) హైదరాబాద్‌లో ఉన్న ప్రముఖ ఆరోగ్య సంస్థ, ఇది ఆధునిక వైద్య సేవలు మరియు విద్యను అందిస్తుంది. ఇది వివిధ వైద్య పరిస్థితులకు చికిత్స చేయడానికి మరియు భవిష్యత్తు ఆరోగ్య నిపుణులకు శిక్షణ ఇచ్చేందుకు ముఖ్యమైన సౌకర్యం. TIMS మొత్తం 1,261 పడకల సామర్థ్యంతో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో మరిన్ని ఇలాంటి ఆసుపత్రులను స్థాపించాలని ప్రతిపాదించింది, వీటిలో ఆధునిక వైద్య సేవలు అందించడం, వైద్య పరిశోధనను ప్రోత్సహించడం మరియు ప్రజలకు మరింత నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## మెహది నవాజ్ జంగ్ (MNJ) ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ

మెహది నవాజ్ జంగ్ (MNJ) ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, తెలంగాణలోని ప్రధాన క్యాన్సర్ హాస్పిటల్. ఇది రాష్ట్రంలోని ఆర్థికంగా వెనుకబడిన రోగులకు ఉచిత, సమగ్ర క్యాన్సర్ సంరక్షణను అందిస్తుంది. ఈ 450 పడకల స్పెషాలిటీ ఆసుపత్రి సంవత్సరానికి సుమారు 10,000 మంది కొత్త రోగులను నమోదు చేస్తుంది. సంవత్సరానికి సుమారు 2,500 ప్రధాన మరియు చిన్న శస్త్రచికిత్సలు నిర్వహిస్తుంది. ఇనిస్టిట్యూట్ రోజుకు 400 మంది రోగులకు రేడియోథెరపీ, 350 మంది రోగులకు కీమోథెరపీ చికిత్స అందిస్తుంది. ఆసుపత్రి సంవత్సరానికి 1,50,000 కంటే ఎక్కువ క్యాన్సర్-సంబంధిత డయాగ్నస్టిక్ పరీక్షలు నిర్వహిస్తుంది మరియు రోజు వారి గా 500 నుండి 550 రోగులకు ఇన్‌పేషెంట్ సంరక్షణ అందిస్తుంది. MNJ ఇనిస్టిట్యూట్ ఆరోగ్య పర్యాటక కేంద్రంగా కూడా ఉంది, ఇందులో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక మరియు ఒడిశా రాష్ట్రాల నుండి క్యాన్సర్ రోగులు వస్తున్నారు.

## తెలంగాణ వైద్య విధాన పరిషత్ (TVVP)

2016లో స్థాపించబడిన తెలంగాణ వైద్య విధాన పరిషత్ (TVVP) రాష్ట్రంలో చికిత్సాత్మక ఆరోగ్య సేవలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టింది. 175 TVVP ఆసుపత్రులు 11,960 పడకల సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. ప్రత్యేక సేవలు, కిడ్నీ డయాలసిస్, ICU సౌకర్యాలు మరియు డీ-అడిక్షన్ సెంటర్‌లు ఆర్థికంగా వెనుకబడిన రోగులకు ప్రయోజనం కలిగిస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణతో అనుసంధానం ద్వారా దూర ప్రాంతాలకు చేరుకోడానికి కష్టమైన ప్రాంతాలకు చేరువ అవుతోంది, మహిళలు మరియు పిల్లల ఆరోగ్యంపై దృష్టి పెట్టి పనిచేస్తోంది.

TVVP ఆసుపత్రులలో, మహిళలు 52% ఇన్‌పేషెంట్లు మరియు 50% ఔట్‌పేషెంట్లను కలిగి ఉన్నారు;

పురుషులు 37% ఇన్‌పేషెంట్లు మరియు 39% ఔట్‌పేషెంట్లను కలిగి ఉన్నారు; 14 సంవత్సరాల లోపు పిల్లలు ఇన్‌పేషెంట్లు మరియు ఔట్‌పేషెంట్లలో 11% కంటే ఎక్కువ ఉన్నారు.

TVVP తన బడ్జెట్‌ను గణనీయంగా పెంచింది, అవసరమైన మందులు మరియు వినియోగ వస్తువులను అందుబాటులో ఉంచి, వివిధ నాణ్యత హామీ కార్యక్రమాల ద్వారా అధిక నాణ్యత సంరక్షణను నిర్వహిస్తుంది. సమగ్ర ఆరోగ్య సదుపాయాల నిర్వహణ సేవలను అమలు చేయడం ద్వారా పారిశుధ్యం, భద్రత మరియు రోగి సంరక్షణను మెరుగుపరిచింది, రోగి సంతృప్తిని పెంచింది.

2023-24 సంవత్సరంలో, తెలంగాణ వైద్య విధాన పరిషత్ (TVVP) ఆసుపత్రులు చికిత్సా సేవలను అందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది, ముఖ్యంగా ప్రసూతి, బాలల సంరక్షణ మరియు బహుళ విశేషమైన సంరక్షణలో ఔట్‌పేషెంట్ సందర్శనలు, ఇన్‌పేషెంట్ చేరికలు మరియు వివిధ వైద్య ప్రక్రియలు గణనీయంగా పెరిగాయి, ఆర్థోపెడిక్ సర్జరీలు, డయాలసిస్ సేవలు మరియు సంస్థాపిత ప్రసవాలు పెరిగాయి మరియు సిజేరియన్ కాన్పులు గణనీయంగా తగ్గాయి. గత ఆరు నెలలుగా, ఆసుపత్రులు అధిక స్థాయిలో చికిత్సలు మరియు డయాగ్నస్టిక్ పరీక్షలను నిర్వహించాయి. TVVP యొక్క క్రమమైన వనరుల నిర్వహణ మరియు పర్యవేక్షణ వారి సేవలను ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణతో పోలిస్తే ఖర్చును సమర్థమైనవిగా చూపించింది, తద్వారా రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను పెంచడంలో సహకరిస్తుంది.

TVVP ఆసుపత్రుల పనితీరు గత రెండు సంవత్సరాల్లో పట్టిక 3.5 లో చూపిన విధంగా ఉంది.

### పట్టిక 3.5: TVVP ఆసుపత్రుల కార్యకలాపాలు

| క్రమ సంఖ్య | ఆసుపత్రి కార్యకలాప సూచికలు | 2022-23 | 2023-2024 | 2023 డిసెంబర్ నుండి ఇప్పటి వరకు |
|---|---|---|---|---|
| 1 | ఔట్‌పేషెంట్లకు చికిత్సలు | 1,43,90,137 | 1,55,76,358 | 57,98,485 |
| 2 | ఇన్‌పేషెంట్ల చేరికలు | 12,44,400 | 14,01,307 | 4,74,399 |
| 3 | ప్రధాన శస్త్రచికిత్సలు | 1,00,704 | 88,602 | 28,078 |
| 4 | చిన్న శస్త్రచికిత్సలు | 2,89,942 | 3,30,807 | 1,15,661 |
| 5 | కుటుంబ నియంత్రణ కేసులు | 29,643 | 23,986 | 8,116 |
| 6 | ప్రసవాలు | 1,50,857 | 1,29,184 | 43,052 |
| 7 | ఇమేజింగ్ పరీక్షలు (TIFFA, USG, ఎక్స్-రే మరియు ECGs) | 10,87,493 | 9,96,274 | 4,14,432 |
| 8 | ల్యాబ్ పరీక్షలు | 93,77,384 | 1,09,11,030 | 37,74,855 |

మూలం: ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ

### 3.3.3 వైద్య విద్య

వైద్య విద్యా విభాగం (DME) నాణ్యమైన వైద్య విద్యను అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ మరియు సూపర్-స్పెషాల్టీ విద్యార్థులకు అందించడానికి మరియు ఆసుపత్రుల నెట్‌వర్క్ ద్వారా అభివృద్ధి చెందిన వైద్య సేవలను అందించడానికి బాధ్యత వహిస్తుంది. రాష్ట్రంలో 26 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉన్నాయి, వీటిలో 3,690 MBBS సీట్లు, 1,144 పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు మరియు 104 సూపర్-స్పెషాల్టీ సీట్లు ఉన్నాయి. DME పూర్తిస్థాయిలో ఆరోగ్య సేవలను పర్యవేక్షిస్తుంది, ఇందులో ఔట్‌పేషంట్, ఇన్‌పేషంట్, ల్యాబరేటరీ, ఫోరెన్సిక్, ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్, క్యాథ్ లాబ్ మరియు ఆధునిక డయాగ్నొస్టిక్ సేవలు ఉన్నాయి. వైద్య విద్యను మరియు రోగి సంరక్షణను మెరుగుపరచడానికి CT మరియు MRI స్కాన్లు, ఫర్టిలిటీ సెంటర్లు మరియు నైపుణ్య ప్రయోగశాలలు వంటి కొత్త మౌలిక సదుపాయాలను ప్రవేశపెట్టారు. DME యొక్క యాజమాన్యంలోని అన్ని ఆసుపత్రుల పనితీరు గణాంకాలను 2023 సంవత్సరానికి చెందిన అనుబంధంలో చూడవచ్చు.

వైద్య కళాశాలలకు అదనంగా, ప్రభుత్వం హైదరాబాద్‌లో ఒక దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రిని నడుపుతుంది, ఇది 100 గ్రాడ్యుయేట్లను మరియు 27 పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుంది. ప్రభుత్వాలు 28 నర్సింగ్ కళాశాలలను నడుపుతున్నాయి, వీటితో అధిక నాణ్యత గల వైద్య సేవలను అందించేందుకు. 2024లో వికారాబాద్ జిల్లా కోడంగల్ ల్లో 60 సీట్లతో కొత్త ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను 2024-25 విద్యాసంవత్సరం నుండి ప్రారంభించడానికి పరిపాలన అనుమతి లభించింది.

### 3.3.3.1 మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ లోని వైద్య సంస్థలు

రాష్ట్రంలో, వైద్యవిద్యా డైరెక్టరేట్ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉన్న 26 బోధనాసుపత్రులనును పర్యవేక్షిస్తుంది, మరియు మొత్తం 12,484 పడకల సమర్థ్యంతో పనిచేస్తున్నాయి. ఈ బోధనాసుపత్రుల్లో ఔట్‌పేషంట్ మరియు ఇన్‌పేషంట్లకు పూర్తిసేవలను అందిస్తాయి, ల్యాబరేటరీ పరిశీలనలు, ఫోరెన్సిక్ మెడిసిన్ (ఆటోప్సీ) సేవలు, క్యాథ్ ల్యాబ్ సేవలు, కొత్త CT మరియు MRI స్కాన్లు మరియు ఇతర మౌలికసదుపాయాలను అందిస్తాయి. రాష్ట్రంలో దీర్ఘ కాల కిడ్నీ సమస్యలు ఉన్న (CKD) రోగులకోసం అన్ని బోధనాసుపత్రులలో డయాలిసిస్ సెంటర్లను కూడా ప్రారంభించారు.

రాష్ట్రంలో అవయవ దాతల ట్రాన్స్‌ప్లాంట్లు మరియు బ్రతికి ఉన్న దాతల ట్రాన్స్‌ప్లాంట్లు వేరు చేసే రెండు రకాల ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్లు ఉన్నాయి. ప్రైవేట్ సెక్టార్‌లో ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్సలు ఖర్చుగా ఉన్నందున, ప్రభుత్వం గాంధీ ఆసుపత్రిలో ఒక ఆధునిక ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నది. అదనంగా, ప్రభుత్వం మూడు బోధనాసుపత్రులలో ఫర్టిలిటీ సెంటర్లను ప్రారంభించడానికి అనుమతించింది, ఇది హైదరాబాద్‌లో గాంధీ ఆసుపత్రి, పేట్లబుర్జ్‌లో అధునాతన ప్రభుత్వ మాతృ ఆసుపత్రి మరియు వరంగల్‌లో MGM ఆసుపత్రి.

### 3.3.3.2 కొత్త వైద్య కళాశాలలు

ప్రభుత్వం 2024-25 విద్యా సంవత్సరానికి ములుగు, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వరంగల్ మరియు మెదక్ జిల్లాల్లో 8 కొత్త ప్రభుత్వ

వైద్య కళాశాలలకు ఆమోదాన్ని ఇచ్చింది, ఇందులో ప్రతి కళాశాలలో 50 MBBS సీట్లతో 433 పోస్టులను ఆమోదించారు, మొత్తం 400 MBBS సీట్లు మరియు 3464 పోస్టులు ఉన్నాయి. 2025-26 విద్యా సంవత్సరానికి, కోడంగల్, వికారాబాద్ జిల్లాలో 50 MBBS సీట్లతో ఒక ప్రభుత్వ వైద్య కళాశాలను స్థాపించడానికి ప్రభుత్వంలో పరిపాలనా ఆమోదం తెలిపింది.

### 3.3.3.3 తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TGMSIDC)

తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రభుత్వానికి చెందిన ఒక సంస్థ. ఈ కార్పొరేషన్ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు మందులు, వైద్య సామగ్రి, శస్త్రచికిత్స వస్తువులు, వస్త్రాలు, టెంట్లు, స్టోర్ సామాగ్రి డయాగ్నొస్టిక్ రీ-ఏజెంట్లు, వైద్య ఉపకరణాలు మరియు ఫర్నిచర్‌ను కొనుగోలు చేసి సరఫరా చేసే బాధ్యత వహిస్తుంది. ఇది ఆసుపత్రులు, వైద్య కళాశాలలు మరియు 'ఆరోగ్యం, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ' పర్యవేక్షణలో పనిచేసే ఇతర సంస్థల నిర్మాణం వంటి సివిల్ పనులను కూడా చేస్తుంది.

### 3.3.3.4 ఆయుర్వేద, యోగా మరియు నాచూరోపతి, యునాని, సిద్ధా మరియు హోమియోపతి (AYUSH)

ప్రభుత్వం, నేషనల్ AYUSH మిషన్ (NAM) తో కలిసి, AYUSH వైద్య వ్యవస్థలను సమర్థంగా మద్దతు అందించింది మరియు AYUSH డిస్పెన్సరీస్ మరియు ఆసుపత్రుల స్థాయిపెంపు కోసం అనేక కార్యక్రమాలను అమలు చేసింది; కాయకల్ప కార్యక్రమం ద్వారా AYUSH సదుపాయాలలో పరిశుభ్రత, మరియు అంటు వ్యాధుల నియంత్రణను ప్రోత్సహిస్తుంది, అయితే, ఆయుర్వేద మరియు మాతృ యోగా మరియు పిల్లల కార్యక్రమాల ద్వారా మాతృ మరియు పిల్లల మరణాలు మరియు అనారోగ్యాన్ని తగ్గించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి. మూడు ఇ-ఔషధి ఫార్మసీలు ఆయుర్వేద, యునాని మరియు హోమియోపతి కోసం పనిచేస్తున్నాయి. AYUSH కింద పనిచేస్తున్న సంస్థల సంఖ్యను పట్టిక 3.6లో చూడవచ్చు.

**పట్టిక 3.6 AYUSH కింద పనిచేస్తున్న సంస్థలు**

| క్రమ సంఖ్య | అంశం | ఆయుర్వేదం | యునాని | హోమియోపతి | నాచ్యురో పతి మరియు యోగా | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1 | ఆసుపత్రులు | 4 | 3 | 3 | 1 | 11 |
| 2 | కళాశాలలు | 2 | 1 | 1 | 1 | 5 |
| 3 | సాధారణ బెడ్స్ | 309 | 190 | 110 | 184 | 793 |
| 4 | కళాశాలలో ప్రవేశం (UG) | 126 | 94 | 125 | 60 | 405 |
| 5 | కళాశాలలో ప్రవేశం (PG) | 48 | 45 | 38 | 0 | 131 |
| 6 | పరిశోధనా విభాగం | 1 | 1 | 1 | 2 | 5 |
| 7 | ఫార్మసీలు | 1 | 1 | 1 | 0 | 3 |
| 8 | హెర్బేరియం | 1 | 1 | 0 | 0 | 2 |
| 9 | ఆయుష్ ఆరోగ్య మందిరాలు | 224 | 122 | 94 | 0 | 440 |
| 10 | NRHM డిస్పెన్సరీస్ | 199 | 62 | 105 | 28 | 394 |

మూలం: ఆయుష్ శాఖ

### 3.3.4. అటవీ ప్రాంతంలో ఆరోగ్య సేవలు

రాష్ట్రంలో 9.07% అటవీ జనాభా ఉంది, ఇది ప్రధానంగా నాలుగు సమ్మిళిత అటవీ అభివృద్ధి ఏజెన్సీల (ITDAs) ద్వారా సేవలందించబడుతోంది: అవి, భద్రాచలం, ఏటూరునాగారం, ఉట్నూర్, మరియు మన్ననూరు. ఆరోగ్య సేవలు 599 ఉప-కేంద్రాలు (SCs), 86 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHCs), 10 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ (CHCs), 6 ప్రాంతీయ ఆసుపత్రులు, మరియు 12 బర్త్ వైటింగ్ హోమ్స్ (BWHs) ద్వారా అందించబడతాయి. ఆరోగ్య సేవల అందుబాటును పెంచడానికి, 2,987 కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ (CHWs) ఈ అటవీ ప్రాంతాలలో పనిచేస్తున్నారు. CHCs మరియు ప్రాంతీయ ఆసుపత్రుల్లో మల్టీ-స్పెషాలిటీ క్యాంపులు నిర్వహించబడతాయి, గిరిజనేతర ప్రాంతాల నుండి స్పెషలిస్టులు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తారు, 2023-24 సంవత్సరానికి జనవరి 2024 వరకు ఈ క్యాంపులలో 10,358 రోగులకు పరీక్షలు నిర్వహించారు. 12 జనన నిరీక్షణ గృహాలు గర్భవతులైన అటవీ ప్రాంత మహిళలు సంస్థాగత ప్రసవాలకు ప్రేరేపిస్తాయి, సురక్షితమైన ప్రసవాలను మరియు ప్రసవం తర్వాత కనీసం 48 గంటల కాలం ఆసుపత్రిలో ఉండే వీలు కల్పిస్తాయి.

అదనంగా, 19 మాతృ మరియు శిశు ఆరోగ్య (MCH) teams అటవీ ప్రాంతాలలో గర్భవతులను గుర్తించి సహాయం అందించేందుకు కృషి చేస్తున్నాయి. ఈ teams ప్రసవానికి పూర్వం మరియు ప్రసవానంతర సంరక్షణను అందిస్తాయి, హై-రిస్క్ గర్భధారణలను గుర్తిస్తాయి, మరియు స్పెషలిస్ట్ శ్రేణి అవసరమైన కేసులను సమీప మొదటి రిఫెరల్ యూనిట్ (FRU) కి పంపిస్తాయి.

### 3.3.5. మాతృ ఆరోగ్యం మరియు పోషణ

రాష్ట్రంలో గర్భవతులు మరియు పాలిచ్చే తల్లులకు వివిధ పథకాలను అమలు చేయడం ద్వారా మాతా ఆరోగ్య సేవలు అందించబడుతున్నాయి, వీటిలో ముఖ్యంగా MCH కిట్, పోషణ కిట్, ఆరోగ్య మహిళ, టీమ్-ఆధారిత ప్రోత్సాహాలు (TBI), జనన పర్యవేక్షణ వ్యవస్థ (BMS), పిండం క్రమరాహిత్యాల కోసం లక్ష్యనిర్దేశిత ఇమేజింగ్ (TIFFA) స్కాన్లు, ఆరోగ్య కేర్ ప్రొవైడర్ల సామర్థ్య పెంపు, మరియు మాతృ మరియు శిశు ఆసుపత్రులు (MCH) ఉన్నాయి.

i. MCH కిట్: తెలంగాణలో MCH కిట్ పథకం మాతృ ఆరోగ్య సూచికలను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తుంది. మహిళలు పబ్లిక్ సదుపాయాలలో ప్రసవం కోసం ప్రోత్సహించబడుతూ, 4 విడతలుగా ఆన్లైన్ ట్రాన్స్ఫర్ విధానంలో మగ బిడ్డకు 12,000 రూపాయలు మరియు ఆడ పిల్ల పుడితే 13,000 రూపాయలు అందిస్తున్నారు, అలాగే దీనితో పాటు 4 ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలను కూడా కల్పిస్తున్నారు (2 ANC చెకప్స్ వైద్య అధికారితో, పబ్లిక్ సదుపాయంలో ప్రసవం, 3½ నెలల రోగనిరోధకత మరియు పూర్తిస్థాయి టీకాలు). ప్రసవం తర్వాత తక్షణమే 14 అంశాలతో కూడిన కిట్ అందించబడుతుంది. ఇప్పటివరకు 14.95 లక్షల కిట్లు పంపిణీ చేయబడినవి.

ii. పోషణ కిట్: 2022 డిసెంబర్ 21న 9 జిల్లాలలో ప్రారంభించబడిన ఈ పథకం మాతృ మరియు శిశు పోషణ ఫలితాలను

మెరుగుపరచడంలో సహాయపడుతుంది. 14వ జూన్ 2023 నుండి ఈ కిట్ 33 జిల్లాలలో అందించబడింది. సుమారు 6.87 లక్షల గర్భవతులు ఈ పథకంతో ప్రయోజనం పొందబోతున్నారు. 14-26 వారాల మధ్య మరియు 27-34 వారాల మధ్య రెండు సార్లు ఈ కిట్ పంపిణీ చేయబడుతుంది. ఈ కిట్‌లో 1kg పోషణ మిక్స్, ½ Kg నెయ్యి, 1 kg ఖర్జూరాలు, 3 సిరప్ లు, 200 గ్రాముల నెయ్యి ఒక కప్ మరియు వస్తువులను నిల్వ చేయడానికి ఒక డబ్బా ఉంటుంది. ఇప్పటివరకు 2.78 లక్షల కిట్లు గర్భవతులకు పంపిణీ చేయబడ్డాయి.

iii. ఆరోగ్య మహిళ: “ఆరోగ్య మహిళ” కార్యక్రమం మహిళల వైద్య అవసరాలను తీర్చడానికి మరియు వారి ఆరోగ్య సేకరణ ప్రవర్తనను మెరుగుపరచడానికి పనిచేస్తుంది. ప్రతి మంగళవారం మహిళల వైద్య అధికారులతో 372 సదుపాయాలు కల్పించ బడుతున్నాయి, 8 ప్యాకేజీల కింద ఇప్పటివరకు 4.95 లక్షల మంది మహిళలను పరీక్షించారు.

iv. టీమ్-ఆధారిత ప్రోత్సాహాలు (TBI): అనవసరపు సిజేరియన్ సెక్షన్ రేట్లను తగ్గించేందుకు ఇది ఒక వ్యూహం సాధారణ ప్రసవాలను నిర్దిష్టమైన మాపు రేట్లకు పైగా నిర్వహించే ఆసుపత్రులకు Rs. 3000/- టీమ్-ఆధారిత ప్రోత్సాహాలు అందించడం. ఆసుపత్రుల రేట్లు వారి ప్రస్తుత పనితీరుపై ఆధారపడి ఉంటాయి. ఇప్పటికే వాంఛనీయ స్థాయిలో (శాతం) సాధారణ ప్రసవాలను నిర్వహిస్తున్న ఆసుపత్రులకు ప్రోత్సాహాలు అందించబడుతున్నాయి, ఇక్కడ రేట్ల పట్టిక గత సరాసరి కంటే అధికంగా ఉంటుంది. TBI అమలు ఆగస్టు 2022 లో ప్రారంభించబడింది, ఇప్పటివరకు 10,192 ప్రసవాలకు అమలు చేసిన రేట్లకు ప్రోత్సాహాలు అందించబడ్డాయి, మొత్తం Rs. 305.76 లక్షల రూపాయలు ప్రోత్సాహాల క్రింద అందించబడ్డాయి.

v. జనన పర్యవేక్షణ వ్యవస్థ (BMS): సిజేరియన్ సూచనల కోసం ఈ-జనన పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా ప్రైవేట్ వైద్య రంగాన్ని మానిటర్ చేయడం, సిజేరియన్ల సంఖ్యను నియంత్రించడానికి సౌకర్య ఆధారిత సమీక్ష మరియు ఆడిటింగ్ ని ప్రోత్సహించడం.

vi. గర్భాశయ అనోమలీస్ కోసం లక్ష్యనిర్దేశిత ఇమేజింగ్ (TIFFA) స్కాన్లు: 2022 నవంబరులో, 44 పబ్లిక్ సదుపాయాలకు 56 TIFFA స్కాన్ యంత్రాలు అందించబడ్డాయి. ఇప్పటివరకు 70,000కు పైగా స్కాన్లు ఉచితంగా చేయబడ్డాయి.

vii. ఆరోగ్య కేర్ ప్రొవైడర్ల సామర్థ్య పెంపు: రాష్ట్రం ప్రాధాన్యమైన ప్రాంతాలలో దక్షతా, హై-రిస్క్ ప్రోటోకాల్‌లు, పెరినేటల్ మానసిక ఆరోగ్యం, మరియు గర్భాశయ బరువు పర్యవేక్షణకు సంబంధించి మాస్టర్ ట్రైనర్లకు రిఫ్రెషర్ ట్రైనింగ్ అందించడంపై దృష్టి పెట్టింది. అనంతరం, శిక్షణ లో పొందిన జ్ఞానం మరియు నైపుణ్యాలు ప్రోగ్రాం అమలులోకి అనువదించబడుతున్నాయి అవి నిర్ధారించడానికి జిల్లా స్థాయి కాస్కేడ్ శిక్షణ రాష్ట్రంలో అమలు చేయబడుతుంది. 440 పైగా స్పెషలిస్టులు, 1,500 వైద్యాధికారులు, 1,799 సిబ్బంది నర్సులు, మరియు 6,534 ANMs కు శిక్షణ ఇవ్వబడింది.

**పట్టిక 3.7: ప్రధాన మాతృ ఆరోగ్య సూచికలు**

| సూచికలు | NFHS V | Program data - MCH Kit | |
|---|---|---|---|
| | (2019-21) | (2022-23) | 2023-24 (ఏప్రిల్-డిసెంబర్) |
| 1వ త్రైమాసిక నమోదు | 88.50% | 87.40% | 92.20% |
| 4 ANC పరీక్షలు | 70.40% | 99.00% | 99.90% |
| సంస్థాగత ప్రసవాలు | 97.00% | 99.90% | 99.90% |
| ప్రభుత్వ సంస్థాగత ప్రసవాలు | 50.00% | 61.10% | 65.80% |
| సీజేరియన్ సెక్షన్ (పబ్లిక్ మరియు ప్రైవేట్) | 61.00% | 56.10% | 55.10% |

### 8. మాతృ మరియు శిశు ఆస్పత్రులు (MCH):

|---|---|---|---|---|---|---|---|
| | | | | Wage | Material | Admin | |
| 2014-15 | 1,13,217 | 2,21,795 | 10.57 | 1,212.3 | 642.7 | 183.2 | 2,038.2 |
| 2015-16 | 1,75,013 | 3,10,983 | 13.71 | 1,779.6 | 449.2 | 164.2 | 2,393.0 |
| 2016-17 | 1,21,775 | 1,90,295 | 10.68 | 1,422.7 | 981.9 | 221.3 | 2,625.9 |
| 2017-18 | 1,53,140 | 2,99,836 | 11.46 | 1,592.5 | 1,055.1 | 282.0 | 2,929.6 |
| 2018-19 | 1,21,589 | 2,58,183 | 11.72 | 1,706.3 | 1,043.2 | 278.8 | 3,028.3 |
| 2019-20 | 1,11,657 | 2,08,219 | 10.71 | 1,637.8 | 8,36.9 | 258.5 | 2,733.2 |
| 2020-21 | 3,41,292 | 7,28,446 | 15.79 | 2,606.0 | 1,732.1 | 205.4 | 4,543.5 |
| 2021-22 | 1,40,123 | 2,91,783 | 14.75 | 2,572.0 | 1,911.0 | 188.0 | 4,671.0 |
| 2022-23 | 67,988 | 1,80,792 | 12.19 | 2,032.6 | 1,175.3 | 235.2 | 3,443.1 |
| 2023-24 | 1,06,481 | 2,68,109 | 12.09 | 2,178.2 | 1,658.6 | 266.1 | 4,075.7 |
| **Total** | **14,52,275** | **29,58,441** | **123.67** | **18,740.0** | **11,486.0** | **2,282.7** | **32,481.5** |

Source: Panchayat Raj & Rural Development Department, Government of Telangana

2024-25 కోసం రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలో, రూ.1,760 కోట్ల అంచనా వ్యయంతో 12 కోట్ల వ్యక్తిగత పని దినాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న కార్యక్రమాలు ఉన్నాయి. ఇప్పటివరకు అనుసంధానంలేని గ్రామాలను రూ.500 కోట్ల ఖర్చుతో అనుసంధానంచేసి BT రోడ్లను నిర్మించారు. వచ్చే మూడు సంవత్సరాల్లో, రూ.742 కోట్ల అంచనా వ్యయంతో 3,522 గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించబడతాయి. అదనంగా, రూ.450 కోట్లతో 143 అంగన్వాడీ కేంద్రాలు మరియు 6,104 పాఠశాల మరుగుదొడ్లకు మౌలిక వసతులు అభివృద్ధి చేయబడుతున్నాయి. ఈ ప్రణాళికలో భాగంగా రాబోవు మూడేళ్లలో నిరుపేద కుటుంబాల కోసం ఆస్తుల కల్పన మరియు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఈ ప్రయత్నాలు గౌరవనీయులు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ మంచినీటి సరఫరా మంత్రిగారి ఆదేశాలతో చేపట్టబడుతున్నాయి.

## పటం 3.2. 2023-24 ఆర్థిక సంవత్సరంలో MGNREGS కార్యక్రమ విశ్లేషణ

| Sl.No | District Name | Person days (Lakhs) Targeted | Person days (Lakhs) Generated | Achievement (%) |
|---|---|---|---|---|
| 1 | Yadadri Bhuvanagiri | 25.4 | 33.4 | 131 |
| 2 | Karimnagar | 22.2 | 28.7 | 129 |
| 3 | Siddipet | 40.6 | 51.1 | 126 |
| 4 | Kamareddy | 27.8 | 34.6 | 125 |
| 5 | Rajanna Sircilla | 17.6 | 21.8 | 124 |
| 6 | Jangaon | 24.8 | 30.5 | 123 |
| 7 | Mancherial | 22.5 | 27.5 | 122 |
| 8 | Adilabad | 36.6 | 44.6 | 122 |
| 9 | Jagtial | 30.7 | 37.3 | 122 |
| 10 | Peddapalli | 20.6 | 25.0 | 121 |
| 11 | Kumuram Bheem | 31.7 | 37.7 | 119 |
| 12 | Khammam | 46.4 | 54.8 | 118 |
| 13 | Narayanpet | 20.5 | 24.0 | 117 |
| 14 | Medak | 40.6 | 47.0 | 116 |
| 15 | Warangal | 17.5 | 20.3 | 116 |
| 16 | Vikarabad | 55.5 | 63.5 | 114 |
| 17 | Hanumakonda | 19.3 | 21.9 | 114 |
| 18 | Sangareddy | 56.7 | 64.3 | 113 |
| 19 | Mahabubnagar | 31.1 | 35.1 | 113 |
| 20 | Rangareddy | 24.0 | 27.2 | 113 |
| 21 | Nalgonda | 68.5 | 77.3 | 113 |
| 22 | Wanaparthy | 26.2 | 29.5 | 112 |
| **23** | Nizamabad | 49.0 | 54.6 | 111 |
| 24 | Mulugu | 12.1 | 13.4 | 111 |
| 25 | Jogulamba Gadwal | 21.8 | 24.1 | 111 |
| 26 | Nagarkurnool | 35.1 | 38.9 | 111 |
| 27 | Bhadradri Kothagudem | 43.2 | 47.5 | 110 |
| 28 | Nirmal | 52.5 | 56.8 | 108 |
| 29 | Jayashanker | 19.9 | 21.2 | 106 |
| 30 | Suryapet | 55.1 | 58.2 | 106 |
| 31 | Mahabubabad | 53.3 | 55.9 | 105 |
| 32 | Medchal-Malkajgiri | 1.1 | 0.9 | 85 |
|  | Total | 1,050.0 | 1,208.6 | 115 |

Source: Panchayat Raj & Rural Development Department, Government of Telangana

### 3.5.5.2 శ్యామా ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ (NRuM)

NRuM, గ్రామీణ సమూహాలను 'రూర్బన్ విలేజ్'గా అభివృద్ధి చేయడం ద్వారా ఆధునిక మౌలిక సదుపాయాలను, స్థానిక ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరచి, గ్రామీణ జీవితాన్ని సంరక్షిస్తూ ప్రణాళిక చేయబడిన సమూహాలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. 2023-24లో, రూర్బన్ మిషన్ కింద 1,257 పనులు పూర్తి చేయడానికి రూ.4,247.25 లక్షలు ఖర్చు చేశారు. 2023 డిసెంబరు నుండి, మొత్తం 48 పనులు పూర్తి చేయడం ద్వారా, రూ.1,700.86 లక్షల వ్యయం జరిగింది. మోడల్ ప్రణాళిక పూర్తి చేయడం, వివిధ ప్రాజెక్టులను అమలు చేయడం వంటి విజయాలు రాష్ట్రం పనితీరును తెలియజేస్తున్నాయి. భవిష్యత్తు కార్యకలాపాలలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం మరియు సౌరఅనుసంధానం వంటి ఉత్తమ అనుభవాలను అమలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

### 3.5.5.3 ప్రధాన్ మంత్రి కృషి సించాయీ యోజన - వాటర్‌షెడ్ భాగం (WDC-PMKSY)

WDC-PMKSY, పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరించడం, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం మరియు జీవన భద్రతను కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో 21 జిల్లాల్లోని 248 మైక్రో-వాటర్‌షెడ్స్/ గ్రామ పంచాయతీలను కలుపుతూ భారత ప్రభుత్వం ఆమోదించిన 35 వాటర్‌షెడ్డు అభివృద్ధి ప్రాజెక్టులకు రూ.368.07 కోట్ల వ్యయంతో వివరణాత్మక ప్రాజెక్ట్ రిపోర్టులు (DPRs) సిద్ధం చేయబడ్డాయి. ఈ పథకం కింద 3 నుండి 5 సంవత్సరాల అమలు కాలంలో 1,46,686 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టులు అమలు చేయబడుతున్నాయి.

#### 2023-24లో WDC-PMKSY ప్రభావం

ఈ పథకం కింద జల సంరక్షణ మరియు మొక్కల పెంపకం ద్వారా 2,123 రైతులకు ప్రయోజనం చేకూరేలా 2,011 హెక్టార్ల అదనపు భూమిని సాగులోకి తీసుకురాబడింది. సహజ వనరుల నిర్వహణ (NRM) కింద, రూ.15.48 కోట్లు ఖర్చుతో ఆనకట్టలు, గేబియన్ నిర్మాణాలు, అమృత సరోవర్లు/ ఊటకుంటలు వంటి 704 పనులు నిర్వహించబడ్డాయి. ప్రవేశద్వారా కార్యకలాపాలు (EPA) కింద, రూ.2.66 కోట్లు ఖర్చుతో కమ్యూనిటీ షెడ్స్, టెంట్ హౌస్ సామాగ్రి, ట్రావిస్ మొదలైన 129 కమ్యూనిటీ-ఇంట్రెస్ట్ పనులు చేపట్టబడ్డాయి. జీవనోపాధి భాగం (LH) కింద కార్యకలాపాలు ప్రారంభదశలో ఉన్నాయి మరియు ఈ మొత్తం వ్యయం రూ.55.21 కోట్లు. భవిష్యత్తు కార్యాచరణ MGNREGAతో సమన్వయాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ప్రతి మైక్రో వాటర్‌షెడ్‌లో 50 హెక్టార్ల విస్తీర్ణంలో 12,400 హెక్టార్ల వరకు ఉద్యానవనాలను విస్తరించడం మరియు అన్ని 35 వాటర్‌షెడ్డు అభివృద్ధి పనుల్లో రూ.50 కోట్ల విలువైన NRM పనులను అమలు చేయడం జరిగింది.

### 3.5.5.4 ఉపాధి సృష్టి మరియు మార్కెటింగ్ మిషన్ (EGMM)

EGMM, గ్రామీణ యువతకు నైపుణ్యాలను కల్పించి వారికి స్థిరమైన ఉపాధిని అందించేందుకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (DDU-GKY) పథకాన్ని అమలు చేస్తుంది. 2023 డిసెంబరు నుండి, రూ.750.96 లక్షల ఖర్చుతో 1,043 మంది యువతకు శిక్షణ ఇచ్చి, ఉపాధి

కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2024-25లో గ్రామీణ కుటుంబాలకు ఉద్యోగం ద్వారా సుమారు రూ. 493.09 కోట్ల వేతన ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో 26,876 మంది యువతకు శిక్షణ ఇవ్వడానికి, రూ.267.82 కోట్ల అంచనాతో, 18,800 మందికి ఉపాధి కల్పించేందుకు EGMM ప్రణాళికలు తయారుచేస్తుంది. ప్రణాళికా కార్యక్రమాలలో విస్తృత శిక్షణ కార్యక్రమాలు, నైపుణ్య అధ్యయనాలు మరియు గ్రామీణ ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుంది.

### 3.5.5.5 స్వచ్ఛ్ భారత్ మిషన్ (గ్రామీణ)

భారత ప్రధాన మంత్రి, స్వచ్ఛ్ భారత్ మిషన్‌ను 2014 అక్టోబర్ 2న ప్రారంభించారు, అందరూ సార్వత్రిక పారిశుద్ధ్య వ్యాప్తికి ప్రాధాన్యత ఇవ్వడాన్ని మరియు దాని ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఉపయోగపడుతుంది. 2019 అక్టోబర్ 2, మహాత్మా గాంధీ 150వ జయంతి నాటికి, భారతదేశంలోని అన్ని గ్రామాలు, గ్రామ పంచాయతీలు, జిల్లాలు, రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల యొక్క గ్రామీణ ప్రాంతాల్లో 100 మిలియన్లకు పైగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి “బహిరంగ మలవిసర్జన రహితం ప్రాంతాలుగా” (ODF) ప్రకటించుకున్నారు. జాతీయ స్వచ్ఛ్ భారత్ మిషన్ ప్రకారం, 2024 జులై 12 నాటికి, తెలంగాణలో 8,990 గ్రామాలు ODF ప్లస్ స్థాయిని, 3 గ్రామాలు ODF ప్లస్ రైజింగ్ మరియు 8,379 గ్రామాలు ODF ప్లస్ మోడల్ స్థాయిని పొందాయి.

### 3.5.6 గ్రామీణ దారిద్ర్య నిర్మూలన సమితి (SERP)

గ్రామీణ దారిద్ర్య నిర్మూలన సమితి (SERP) తెలంగాణ ప్రభుత్వంలో ఒక కీలక సంస్థ, ఇది వివిధ చర్యల ద్వారా గ్రామీణ సంఘాలను/ సమూహాలను అభివృద్ధి పరచడానికి సమర్ధవంతంగా పనిచేస్తుంది. శాశ్వత సంస్థలను నిర్మించడం, ఆర్థిక తోడ్పాటును అందించడం, జీవనోపాధి మరియు మానవ అభివృద్ధి విలువ స్రవంతులను అభివృద్ధి చేయడం మరియు సామాజిక భద్రతా వలయాలకు చేరువకావడం లాంటి లక్ష్యాలను పెట్టుకుని, SERP గొప్ప పురోగతిని సాధించింది. మొత్తం 46.68 లక్షల మంది మహిళలు 4.37 లక్షల SHG (స్వయం సహాయక సంఘం)లను ఏర్పాటుచేయడం ద్వారా మహిళల యొక్క విస్తృత పరిధి మరియు స్వయం సహాయక సంఘాలలో వారి భాగస్వామ్యాన్ని తెలియజేస్తుంది. ఈ సంఘాలలో 18,000 గ్రామ సంఘాలు (VOs), 553 మండల సమాఖ్యలు (MSs) మరియు 32 జిల్లా సమాఖ్యలు (ZSs) గా విభజించబడ్డాయి.

2023-24లో, 145 మండల సమాఖ్యలకు రూ.14.5 కోట్లు సంఘ పెట్టుబడి నిధి విడుదల చేశారు. అంతే కాకుండా, బ్యాంక్ లింకేజీ కింద 2023-24 లో 2,66,669 స్వయం సహాయక సంఘాలకు 15,652.70 కోట్ల రూపాయల రుణాలను పంపిణీ చేయడం ద్వారా సగటు రుణ మొత్తాలలో పెరుగుదలను సూచించడంతో పాటు, ఆర్థికంగా ఆకట్టుకునే గణాంకాల యొక్క ప్రభావాన్ని తెలియజేస్తున్నాయి. అంతేకాక, వ్యవసాయ మరియు వ్యవసాయేతర రంగాల్లో SERP చేపట్టిన చర్యలు మరియు పంపిణీలు యొక్క బహుముఖ విధానాన్ని తెలియజేస్తుంది. ప్రతిపాదిత మహిళ శక్తి కార్యక్రమాయలు మరియు నిర్ధేశిత పశువుల పోషణ వంటి జీవనోపాధి యూనిట్ల స్థాపనను లక్ష్యంగా పెట్టుకొని, SERP సమగ్ర గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు నొక్కిచెబుతుంది, ఇది సమాజాన్ని శక్తివంతంగా మార్చడం మరియు స్థిరమైన మార్పు తీసుకురావడానికి ఉద్దేశించినది.

### 3.5.6.1 చేయూత పింఛన్లు

'చేయూత' పింఛన్ పథకం వివిధ సున్నితమైన సామాజిక తరగతుల రక్షణ కోసం ఒక సమగ్ర భద్రతా వలయంగా అమలవుతోంది. ఇందులో వృద్ధులు మరియు అనారోగ్యంతో ఉన్నవారు, వికలాంగులు, వితంతువులు, HIV/AIDSతో జీవిస్తున్న వారు, ఫైలేరియాతో బాధపడుతున్న రోగులు, చేతకాని నేతకార్మికులు, గీత కార్మికులు, బీడి కార్మికులు, ఒంటరి మహిళలు, మరియు డయాలిసిస్ పైన ఉన్న వారికి అందిస్తుంది. డిసెంబరు, 2023 నుండి మే, 2024 వరకు 43 లక్షలకు పైగా లబ్ధిదారులకు 5,774.15 కోట్ల రూపాయలు పంపిణీ చేయబడింది.

**పట్టిక 3.9 చేయూత పింఛన్లు**

| పింఛన్ రకం | పింఛన్ లబ్ధిదారులు |
|---|---|
| వృద్ధులు | 15,42,877 |
| వితంతువులు | 15,35,865 |
| వికలాంగులు | 4,96,825 |
| గీత కార్మికులు | 63,663 |
| నేత కార్మికులు | 36,259 |
| HIV రోగులు | 35,416 |
| ఫైలేరియా రోగులు | 17,854 |
| డయాలిసిస్ | 4,214 |
| బీడి కార్మికులకు ఆర్థిక సహాయం | 4,23,208 |
| బీడి టేకేదారులకు ఆర్థిక సహాయం | 3,836 |
| ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం | 1,41,174 |
| మొత్తం | **43,01,191** |

### 3.5.7 తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ (TGRID)

తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ (TGIRD) పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి కార్మికుల శిక్షణ మరియు సామర్థ్య నిర్మాణానికి ఉన్న అగ్రస్థాయి సంస్థ, ఇది జ్ఞానాన్ని పెంపొందించడం, నైపుణ్యాలను మెరుగు పరచడం మరియు స్థిరమైన గ్రామీణాభివృద్ధికి సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది. TGIRD ఉత్తమ కేంద్రంగా వృద్ధి చెందడానికి, ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులు, కార్మికులు మరియు దిగువ సామాజిక- ఆర్థిక గ్రామీణ వర్గాల వారికి లాభం చేకూర్చడంపై దృష్టి సారించింది. దీని ప్రధాన విజయాలలో వివిధ విషయాలపై నేపథ్య శిక్షణ కార్యక్రమాలు, సాధించిన విజయాలు మరియు ఆర్థిక వ్యయాల గూర్చి ఉంటుంది. 2024-25 వార్షిక కార్యాచరణ ప్రణాళికలో 3,91,620 మందికి శిక్షణ అందించడానికి TGIRD రూ.101.05 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు రూపొందించింది. పంచాయతీ రాజ్ యొక్క స్థానిక సంస్థల ద్వారా సుస్థిర అభివృద్ధి, 'ప్రజా పాలన' మరియు 'అభయ హస్తం'పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

### 3.5.8 స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ (SRTRI)

స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ (SRTRI) అనేది, తెలంగాణ యొక్క పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖకు చెందిన ఒక విభాగం. ఇది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని గ్రామీణ యువత మరియు మహిళల మధ్య వేతన మరియు స్వీయ ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు విపణి-స్నేహపూర్వక నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను

అందిస్తుంది. ఈ సంస్థ జాతీయ నైపుణ్య అర్హతా నిర్మాణ సంస్థతో అనుసంధానించబడి వివిధ ఉచిత శిక్షణా కార్యక్రమాలను నిర్వయిస్తూనే, IT, ఆర్థికం, దుస్తులు మరియు పునరుత్పాదక శక్తి రంగాలతో పాటు, సాఫ్ట్ నైపుణ్యాలు మరియు వ్యాపార మార్గదర్శకాలను కూడా తెలియజేస్తుంది. స్థానిక NGOs మరియు ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో శిక్షణా తరగతులు నిర్వహించడానికి, 38 SRTRI విస్తరణ కేంద్రాలను తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తుంది. దీని ప్రధాన విజయాలలో 2 లక్షలకు పైగా గ్రామీణ యువత మరియు మహిళలను శక్తివంతం చేయడంతో పాటు, విస్తరణ కేంద్రాల ద్వారా శిక్షణ అందించడం. భవిష్యత్తు ప్రణాళికలు తయారు చేయడం, శిక్షణా కార్యక్రమాలను విస్తరించడం, కొత్త విస్తరణ కేంద్రాలను స్థాపించడం మరియు శిక్షణ విశ్వవిద్యాలయాన్ని మెరుగు పరచడం. ఉత్తమ నైపుణ్యాల ద్వారా ఉపాధి మరియు స్వీయ ఉపాధిపై దృష్టి సారించడంతో పాటు, శిక్షణ పొందిన వారికి ప్రతిష్ఠాత్మక లాభదాయకమైన ఉపాధిని అందించడం లేదా పరిశ్రమలను స్థాపించడం జరుగుతుంది.

### 3.5.9 ఆకాంక్షిత జిల్లా కార్యక్రమం (Aspirational Districts Programme -ADP)

ప్రధానమంత్రి గారిచే జనవరి, 2018లో ప్రారంభించబడిన ఈ ఆకాంక్షిత జిల్లా కార్యక్రమం, భారతదేశంలోని 28 రాష్ట్రాలలో 112 జిల్లాలను మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర పథకాల మీద దృష్టి సారిస్తూనే, వివిధ అధికారులతో మరియు జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ జిల్లాల మధ్య మంచి పోటీని ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తుంది. ప్రతిజిల్లా తన యొక్క శక్తి సామర్థ్యాలను ఉపయోగించి, స్థానిక స్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంతో పాటు దేశ అభివృద్ధికి సహకరించడం. ఈ పథకం క్రింద తెలంగాణలో మూడు జిల్లాలు ఉన్నాయి: కుమురం భీమ్ ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం మరియు జయశంకర్ భూపాలపల్లి (ములుగు).

ఈ జిల్లాల యొక్క బలాలు మరియు బలహీనతలను గుర్తిస్తూనే, వాటి పరివర్తనలో సమగ్ర మార్పుకు ఒక ఉద్యమ పంథాలో కొనసాగిస్తూ, ఆరోగ్యం మరియు పోషణ, విద్య, వ్యవసాయం మరియు ఐదు విస్తృత సామాజిక-ఆర్థిక నేపథ్యాల కింద పనితీరు సూచిక (KPI)ల ఆధారంగా ప్రగతి నిఘా ఉంటుంది. ఈ అంశాలు అన్నీ జిల్లాలకు ముఖ్యమైన నీటి వనరులు, ఆర్థిక చేయూత మరియు నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, రహదారులు, త్రాగునీరు, గ్రామీణ విద్యుదీకరణ మరియు ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు ఇతర అవసరమైన సదుపాయాలు కల్పించుటలో అత్యంత కీలకం.

### 3.5.10 ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ABP)

గౌరవ ప్రధానమంత్రి గారిచే జనవరి 7, 2023 న, 2వ జాతీయ ముఖ్య కార్యదర్శుల సమావేశంలో ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ABP) ప్రారంభించబడింది. ఇది భారతదేశం యొక్క అత్యంత దూర మరియు అభివృద్ధి చెందని బ్లాకులలో పాలనా మెరుగుదల మరియు జీవన స్థాయిని మెరుగుపరచడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఉన్న పథకాలను అనుసంధానించడం, ఫలితాలను నిర్వచించడం మరియు నిరంతర ప్రగతిని పర్యవేక్షించడంపై దృష్టి సారిస్తుంది. NITI Aayog బ్లాక్ అధికారులను ఈ బహు-సామర్థ్య కార్యక్రమాన్ని నిర్వహించడానికి అవసరమైన నాయకత్వ నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చింది.

ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, ప్రాథమిక మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి, తాగునీరు, పారిశుద్ధ్యం మరియు ఆర్థిక చేరిక వంటి కీలక రంగాలపై ABP దృష్టి పెడుతుంది.

తెలంగాణలో ఆదిలాబాద్‌లోని నార్నూర్, కుమురం భీమ్-ఆసిఫాబాద్‌లోని తిర్యాణితో సహా వివిధ జిల్లాల నుంచి 10 బ్లాకులను ఆకాంక్షితంగా గుర్తించారు. ఈ బ్లాక్‌లు 2023-24 నాటి వివిధ డెల్టా ర్యాంకింగ్స్ లో మొదటి మరియు రెండవ స్థానం సాధించినందుకు NITI Aayog నుండి నగదు బహుమతులు అందుకున్నాయి. ఈ కార్యక్రమం లక్ష్యపరమైన దృక్పథం, అభివృద్ధి చెందని ప్రాంతాలను ప్రత్యేకమైన మరియు కొనసాగుతున్న కృషితో అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఉంది.

## బాక్స్ 3.5

## మహిళా శక్తి

ప్రభుత్వం ప్రారంభించిన మహిళా శక్తి కార్యక్రమం, స్వయం సహాయ సమూహాలకు (SHGs) ఆర్థిక, విద్యా, మరియు మౌలిక సదుపాయాలు అందించి మహిళల శక్తిని పెంపొందించడం లక్ష్యంగా ఉంది. ఈ కార్యక్రమం కింద వచ్చే ఐదేళ్లలో బ్యాంకులు మరియు స్త్రీనిధి ద్వారా SHGలకు లక్ష కోట్ల రూపాయల ఆర్థిక అనుసంధానాలను అందించడం, మహిళా శక్తి కార్యక్రమం బలమైన నిర్మాణాన్ని ఆధారంగా చేసుకొని రాష్ట్రంలోని కోటి మంది మహిళలను రాబోయే ఐదు సంవత్సరాల్లో లక్షాధికారులుగా మార్చాలని గౌరవ ముఖ్యమంత్రి నిర్ణయించారు 2024 మార్చి 12న జరిగిన 'మహాలక్ష్మి-స్వశక్తి మహిళా సమావేశం' లో, ఒక లక్ష మంది మహిళా గ్రూపుల సభ్యులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 63 లక్షల మహిళలు SHGsలో భాగంగా ఉన్నారు మరియు ఈ సంఖ్యను ఒక కోటికి పెంచే ప్రణాళికలు రూపొందించబడ్డాయి.



ఈ మహోన్నత దృక్పథం, మహిళల సామాజిక-ఆర్థిక స్థాయిని పెంపొందించడం మరియు వారి పిల్లలు డాక్టర్లు, లాయర్లు, పౌర సేవకులుగా మారాలని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఉంది. మహిళా శక్తి కార్యక్రమం “బంగారు తెలంగాణ మరియు సుసంపన్న తెలంగాణ” సృష్టించడానికి మహిళలను శక్తివంతం చేయాలని సంకల్పించింది.

ఈ కార్యక్రమం SHGsకి బ్యాంకు మరియు స్త్రీనిధి రుణాలపై వడ్డీ లేకుండా (VLR) రుణాలు అందిస్తు ఆర్థిక సౌలభ్యాన్ని నిర్ధారిస్తుంది. అదనంగా, ఈ కార్యక్రమం వ్యక్తిగత ఇష్టాలకు అనుగుణంగా నైపుణ్య అభివృద్ధి శిక్షణ, SHG ఉత్పత్తుల బ్రాండింగ్ మరియు బలమైన మార్కెటింగ్ వ్యూహాలపై దృష్టి సారిస్తుంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సాధారణ ప్రాసెసింగ్ సెంటర్లు మరియు చిన్న పరిశ్రమ పార్కులను ఏర్పాటు చేస్తుంది.

ఇంకా, రుణాలు మరియు జీవిత బీమా కోసం నిబంధనలు, మరియు విద్యా కార్యక్రమాలను మద్దతు ఇచ్చే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేస్తుంది.

హైదరాబాద్‌లో, DWCRA మహిళా బజార్‌లో SHG ఉత్పత్తులకు ఒక మార్కెట్ అందించేందుకు 106 స్టాల్లు ఏర్పాటు చేయబడుతుంది. అదనంగా, 2,183 కుట్టు కేంద్రాలు, 32 కేఫ్‌లు మరియు క్యాంటీన్లు, మరియు 936 Mee-Seva సెంటర్లు వంటి వివిధ ఉపాధి కార్యకలాపాలకు మద్దతు ఇవ్వబడతాయి.

ఈ కార్యక్రమంలో 30 వన్-స్టాప్ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సర్వీస్ యూనిట్లు ఏర్పాటు చేయడం, 2.25 లక్షల సూక్ష్మ సంస్థలు మరియు 5,000 సూక్ష్మ ఆహార సంస్థలు సీడ్ క్యాపిటల్ తో ఏర్పాటు చేయడం వంటివి ఉన్నాయి. ఇంకా, ఈ చొరవ ఆర్థిక లావాదేవీలు, డిజిటల్ చెల్లింపులు, పశుసంవర్ధక మరియు డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానంలో సహాయపడటానికి 5,000 బ్యాంక్ మిత్రాలు, డిజి-పే మిత్రాలు, పశు మిత్రాలు మరియు డ్రోన్ మిత్రాలను ప్రవేశపెడుతుంది. 50,000 పాలు ఇచ్చే జంతువులను చేర్చడంతో పాడి రంగం బలోపేతం అవుతుంది మరియు 50,000 మంది గ్రామీణ మహిళలను కొత్త మరియు ఇప్పటికే ఉన్న స్వయం సహాయక సంఘాలలోకి సమీకరించడానికి ప్రత్యేక కార్యక్రమం చేపట్టబడుతుంది. ఈ ప్రయత్నాలు సమిష్టిగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో మహిళల ఆర్థిక మరియు సామాజిక స్థితిని పెంపొందించడం, స్వయం సమృద్ధి మరియు సమాజ అభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

### మహిళా శక్తి క్యాంటీన్లు

ప్రభుత్వం మహిళా స్వయం సహాయ సమూహాలు (SHGs) ద్వారా వివిధ ప్రాంతాల్లో మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించనుంది. ఈ ప్రణాళిక, ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పర్యాటక కేంద్రాలు, దేవాలయాలు, బస్సు స్టాండ్లు మరియు పరిశ్రమల ప్రాంతాల్లో కనీసం 150 క్యాంటీన్లు స్థాపించడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్యాంటీన్లు నిర్వహించేవారు సమర్థవంతంగా కార్యకలాపాలను నిర్వహించడానికి శిక్షణ పొందుతారు.

2024 జూన్ 21న, పంచాయతీ రాజ్ మంత్రి గారు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించారు. సచివాలయ భవనం యొక్క గ్రౌండ్ మరియు మూడవ అంతస్తుల్లో ఉన్న క్యాంటీన్లు మహిళా శక్తి ప్రణాళికలో భాగం. ఈ కార్యక్రమం ఇతర సేవలకు విస్తరించబడుతుందని మంత్రి హామీ ఇచ్చారు.





# 3.6 పట్టణాభివృద్ధి

## ముఖ్యాంశాలు

- రోడ్డు మరియు వంతెనల అనుసంధానమును అభివృద్ధిపరచడానికి, ప్రభుత్వం 2023-24లో రూ.1385.00 కోట్ల అంచనా వ్యయంతో 1837 కి.మీ రోడ్లు మరియు 72 వంతెనలను మంజూరు చేసింది.

- 2023-24 వర్షాకాల సీజన్లో హైదరాబాద్ మహానగరంలో 600 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వాటిలో 322.25 లక్షల మొక్కలు నాటి 72.50 లక్షల మొక్కలు పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రేటర్ మున్సిపాలిటీ పరిధిలో కోటి మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోని 72.8 లక్షల మొక్కలు పంపిణీ చేశారు.

- హైదరాబాద్ ప్రాంతీయ వలయ రహదారి (RRR) : 17 జాతీయ మరియు రాష్ట్ర రహదారులతో పాటు సంగారెడ్డి, తూప్రాన్, చౌటుప్పల్, ఆమన్గల్, శంకర్పల్లిలను కలుపుతూ 340 కి.మీ మేర నాలుగు వరుసల ప్రాంతీయ వలయ రహదారిని హైదరాబాద్ చుట్టూ నిర్మించేందుకు ప్రభుత్వం ఆసక్తి చూపుతోంది.

- మూసీ నది పరీవాహక ప్రాంతం అభివృద్ధి: వినోద ఉద్యానవనంలు, పిల్లల నీటి క్రీడలు, జలపాతాలు, వీధి వ్యాపార జోన్లు, వ్యాపార ప్రాంతాలు మరియు షాపింగ్ మాల్ లను రూపొందించడానికి మూసీ నది వెంబడి 55 కి.మీ విస్తరణను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2024-25 కోసం ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్లో ప్రభుత్వం రూ.1,000 కోట్లు కేటాయించింది.

- వనమహోత్సవం కార్యక్రమం కింద 2024-25 సంవత్సరానికి 2,002 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 1,009 లక్షల మొక్కలు నాటనున్నారు.

- మార్చి 2024లో, దుండిగల్లో 'ఉత్పన్నమైన ఇంధనాన్ని తిరస్కరణ' (RDF)ని ఉపయోగించి 14.5 మెగావాట్ల సామర్థ్యం గల 'చెత్త నుండి శక్తి' ప్లాంట్ కార్యకలాపాలు ప్రారంభించింది. మే 24, 2024 నాటికి, ఈ ప్లాంట్ దాదాపు 0.75 లక్షల మెట్రిక్ టన్నుల RDFని వినియోగించి దాదాపు 25.39 MU విద్యుత్ను ఉత్పత్తి చేసింది. రోజుకు 500 టన్నుల సామర్థ్యంగల నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాల ప్లాంట్ ప్రస్తుతం శంషాబాద్లో పరీక్ష దశలో ఉండగా, తూంకుంటలో మరో ప్లాంట్ నిర్మాణంలో ఉంది.


Government of Telangana
HMWSSB
Hyderabad Metropolitan Water Supply & Sewerage Board
Construction of 31 STPs
of 1259 MLD Capacity


TRANSFORMING MUSI RIVERFRONT
FOR A SUSTAINABLE FUTURE

### 3.6.1 పరిచయం

దేశంలో శరవేగంగా పట్టణీకరణ జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. శక్తిశీల మహానగరం మరియు రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్, అభివృద్ధి చెందుతున్న IT పరిశ్రమ, బలమైన మౌలిక సదుపాయాలు మరియు గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రసిద్ధి చెందింది. ఒక ప్రధాన పట్టణ కేంద్రంగా, హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులు మరియు ప్రతిభను ఆకర్షిస్తుంది, వేగవంతమైన ఆర్థిక వృద్ధినిమరియుసాంకేతికపురోగతినిప్రోత్సహిస్తుంది. హైదరాబాద్ అభివృద్ధికి అనుబంధంగా వరంగల్, నిజామాబాద్ మరియు ఖమ్మం వంటి తదుపరి-స్థాయి నగరాలు గణనీయమైన వృద్ధితో ప్రాంతీయ కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ నగరాలు పట్టణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రజా సేవలను మెరుగుపరచడం మరియు పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించే వ్యూహాత్మక కార్యక్రమాల నుండి ప్రయోజనం పొందుతున్నాయి. వరంగల్ నగరం ఆరోగ్య, విద్యా, ఐటీ కేంద్రంగా రూపుదిద్దుకోగా, నిజామాబాద్, ఖమ్మంలు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, తయారీ రంగాల్లో వృద్ధిని సాధిస్తున్నాయి. సమిష్టిగా, ఈ పట్టణ కేంద్రాలు తెలంగాణ యొక్క మొత్తం సామాజిక-ఆర్థిక అభివృద్ధికి దోహదపడతూ, భారతదేశ పట్టణీకరణలో రాష్ట్రాన్ని కీలక పాత్రలో నిలుపుతాయి.

### 3.6.2 పట్టణీకరణ

పట్టణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం రోడ్లు, తగిన మురుగునీటి వ్యవస్థలు, పారిశుధ్యం, గ్యాస్ మరియు విద్యుత్ కనెక్షన్లు మరియు ప్రజారోగ్య సేవలను చురుకుగా నిర్మిస్తోంది. ఫలితంగా, ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులోకి తెస్తూ పట్టణ అభివృద్ధికి దోహదం చేస్తుంది.

ప్రతి ఇంటికి సురక్షితమైన కుళాయి నీటి సరఫరాను అందించడం, మెరుగైన నీటి భద్రత కోసం నీటి వనరులను పునరుద్ధరించడం మరియు ఘన, ద్రవ మరియు మల వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం అనేది ప్రభుత్వము యొక్క ప్రాథమిక లక్ష్యం. ఉద్యానవనాలు మరియు పచ్చదనం, నీటి వనరులు మరియు వైకుంఠ ధామాలను అభివృద్ధి చేయడంతోపాటు ICT-ఆధారిత పాలనను అమలు చేయడం కూడా ఇందులో ఉంది. అదనంగా, ప్రభుత్వం పెద్ద నగరాల్లో వరద నియంత్రణపై దృష్టి పెడుతుంది మరియు పౌరుల అవసరాలకు, ముఖ్యంగా తక్కువ సామాజిక ఆర్థిక మరియు అట్టడుగు వర్గాలకు ప్రాధాన్యతనిస్తుంది. స్వయం-సహాయ సంఘాలకు (SHG) సాధికారత కల్పించడం మరియు నిశ్చయాత్మక చర్యలను అమలు చేయడం ద్వారా మహిళలు మరియు లింగత్వ సమస్యలను పరిష్కరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

#### 3.6.2.1 పట్టణ అడవులు

కాలుష్యం నుండి పౌరులను రక్షించడానికి, ప్రభుత్వం ఉద్యానవనాలు నిర్మించడం మరియు ఫ్లైఓవర్ల క్రింద, మార్గాల వెంట మరియు సరస్సుల చుట్టూ తోటలను విస్తరించడం ద్వారా పచ్చదనాన్ని పెంచుతోంది. 2023-24 కాలంలో హైదరాబాద్ మహానగరంలో 600 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 322.25 లక్షల మొక్కలు నాటి, 72.50 లక్షలు పంపిణీ చేశారు. గ్రేటర్ మున్సిపాలిటీ పరిధిలో కోటి మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకొని, 2023-24లో 72.8 లక్షల మొక్కలు పంపిణీ చేశారు.

### 3.6.2.2 నీటి సరఫరా పథకం

పట్టణ ప్రాంతాలలో నివసించే పౌరులకు సురక్షితమైన త్రాగునీటిని అందించడానికి మరియు పట్టణ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచడానికి మురుగునీటిని శాస్త్రీయంగా పారవేసేందుకు నీటి సరఫరా పథకం పట్టణ స్థానిక సంస్థలలో (ULBs) నీటి సరఫరా, మురుగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది.

మొత్తం 142 పట్టణ స్థానిక సంస్థల (ULBలు)లో, నీటి సరఫరా పథకాలను వివిధ విభాగాలు అమలు

**పట్టిక 3.10 తెలంగాణలో జిల్లాల వారీగా పట్టణ స్థానిక సంస్థలు (2024)**

**Name of Municipality/Municipal Corporation**

1. District: **Adilabad**
**No. of ULBs: 1**
1. Adilabad

2. District: **Asifabad**
**No. of ULBs: 1**
2. Kagaznagar

3. District: **Hyderabad**
**No. of ULBs: 1**
3. GHMC (MC)

4. District: **Jagitial**
**No. of ULBs: 5**
4. Dharmapuri,
5. Jagityal
6. Koratla,
7. Metpalli
8. Raikal

5. District: **Jangaon**
**No. of ULBs: 1**
9. Jangaon

6. District: **Jayashankar**
**No. of ULBs: 1**
10. Bhupalpally

7. District: **Jogulamba Gadwal**
**No. of ULBs: 4**
11. Alampur
12. Gadwal
13. Leeja
14. Waddepalle

8. District: **Kamareddy**
**No. of ULBs: 3**
15. Banswada
16. Kamareddy
17. Yellareddy

9. District: **Karimnagar**
**No. of ULBs: 5**
18. Choppandandi
19. Huzurabad
20. Jammikunta
21. Karimnagar (MC)
22. Kothapalli

10. District: **Khammam**
**No. of ULBs: 4**
23. Khammam (MC)
24. Madhira
25. Sattupalli
26. Wyra

11. District: **Kothagudem**
**No. of ULBs: 4**
27. Kothagudem
28. Manuguru
29. Palvancha
30. Yellandu

12. District: **Mahabubabad**
**No. of ULBs: 4**
31. Dornakal
32. Mahabubabad
33. Maripeda
34. Thorrur

13. District: **Mahbubnagar**
**No. of ULBs: 3**
35. Bhoothpur
36. Jadcherla,
37. Mahabubnagar

14. District: **Mancherial**
**No. of ULBs: 7**
38. Bellampally
39. Cheenur
40. Kyathanpally
41. Luxettipet
42. Mancherial
43. Mandammari
44. Naspur

15. District: **Medak**
**No. of ULBs: 4**
45. Medak
46. Narsapur
47. Ramayampet
48. Thoopran

16. District: **Medchal-Malkajgiri**
**No. of ULBs: 13**
49. Boduppal (MC)
50. Dhammaiguda
51. Dundigal
52. Ghatkesar,
53. Gundlapochampally
54. Jawaharnagar (MC)
55. Kompally
56. Medchal
57. Nagaram
58. Nizampet (MC)
59. Peerzadiguda (MC)
60. Pocharam
61. Thumkunta

17. District: **Mulugu**
**No. of ULBs: 0**
No ULBs

18. District: **Nagarkurnool**
**No. of ULBs: 4**
62. Achampet
63. Kalwakurthy,
64. Khollapur
65. Nagarkurnool

19. District: **Nalgonda**
**No. of ULBs: 8**
66. Chandur
67. Chityal
68. Devarakonda
69. Haliya
70. Miryalaguda
71. Nakrekal
72. Nalgonda
73. Nandikonda

20. District: **Narayanpet**
**No. of ULBs: 3**
74. Kosgi
75. Makthal
76. Narayanpet

21. District: **Nirmal**
**No. of ULBs: 3**
77. Bhainsa
78. Khanapur
79. Nirmal

22. District: **Nizamabad**
**No. of ULBs: 4**
80. Armoor
81. Bheemgal
82. Bodhan
83. Nizamabad (MC)

23. District: **Peddapalli**
**No. of ULBs: 4**
84. Manthani
85. Peddapalli,
86. Ramagundam (MC)
87. Sulthanabad

**24. District: Rangareddy**
**No. of ULBs: 16**
88. Adibatla
89. Amangal
90. Badangpet (MC)

Continued on next page...

**తెలంగాణలో జిల్లాల వారీగా పట్టణ స్థానిక సంస్థలు (2024)**

**Name of Municipality/Municipal Corporation**

**24. District: Rangareddy**
91. Bandlagudajagir (MC)
92. Ibrahimpatnam
93. Jalpally
94. Kothur
95. Manikonda
96. Meerpet (MC)
97. Narsingi
98. Pedda-Amberpet
99. Shadnagar
100. Shamshabad
101. Shankarpally
102. Thukkuguda,
103. Turkayamjal

25. District: **Sangareddy**
**No. of ULBs: 8**
104. Ameenpur
105. Andol-Jogipet
106. Bollaram
107. Narayankhed
108. Sadasivapet
109. Sangareddy
110. Tellapur
111. Zaheerabad

26. District: **Siddipet**
**No. of ULBs: 5**
112. Cherial
113. Dubbaka
114. Gajwel
115. Husnabad
116. Siddipet

27. District: **Sircilla**
**No. of ULBs: 2**
117. Sircilla
118. Vemulavada

28. District: **Suryapet**
**No. of ULBs: 5**
119. Huzurnagar
120. Kodada
121. Neredcherla
122. Suryapet
123. Tirumalagiri

29. District: **Vikarabad**
**No. of ULBs: 4**
124. Kodangal
125. Pargi
126. Tandur
127. Vikarabad

30. District: **Wanaparthy**
**No. of ULBs: 5**
128. Amarchinta
129. Atmakur
130. Kothakota
131. Pebbair
132. Wanaparthy

31. District: **Warangal**
**No. of ULBs: 3**
133. Narsampet
134. Parakala,
135. Wardhannapet

32. District: **Hanumakonda**
**No. of ULBs: 1**
136. GWMC (MC)

33. District: **Yadadri Bhuvanagiri**
**No. of ULBs: 6**
137. Alair
138. Bhongir
139. Choutuppal
140. Mothkur
141. Pochampally,
142. Yadagirigutta

Source: Municipal administration & Urban Development Department, GoTS
Note: MC: Municipal Corporation

చేస్తున్నాయి. ప్రజారోగ్య మున్సిపల్ ఇంజనీరింగ్ (PHME) శాఖ 61 ULBలలో, బాహ్య వలయ రహదారి (ORR) లోపల గల 26 ULBలలో HMWSSB శాఖ మరియు మిగిలిన 55 ULBలలో RWS&S శాఖ నీటి సరఫరాను నిర్వర్తిస్తున్నాయి.

### 3.6.2.3 పట్టణ సమాజ అభివృద్ధి

ప్రభుత్వ చొరవ సమ్మిళిత మరియు స్థిరమైన ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం, అందరికీ పూర్తి మరియు ఉత్పాదక ఉపాధి మరియు గౌరవప్రదమైన పనిని కల్పించడం. ముఖ్యంగా తక్కువ-సామాజిక-ఆర్థిక పట్టణ విభాగాలు మరియు మహిళలు, శారీరక వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ వంటి బలహీన వర్గాల వారికి అందించడం. ఈ సమూహాలను స్వయం సహాయక బృందాలలో (SHGs) నమోదు చేయడం ద్వారా వారిని ప్రేరేపించడం, క్రమ శిక్షణ ద్వారా వారి సామర్థ్యాలను పెంపొందించడం మరియు వారి జీవనోపాధి మరియు జీవన ప్రమాణాల స్థిరత్వం మరియు మెరుగుదలని సులభతరం చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది.

### 3.6.3 పట్టణ పారిశుద్ధ్యం

పట్టణ జనాభా పెరుగుతూనే ఉన్నందున, సరైన పారిశుధ్యం అవసరం చాలా అవసరం. జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో సమర్థవంతమైన పారిశుద్ధ్యం ప్రజారోగ్యం, పర్యావరణ స్థిరత్వం మరియు జీవన నాణ్యతకు అవసరం.

పౌరులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంలో, చెత్త సేకరణ ప్రక్రియ ద్వారా, ప్రభుత్వం పట్టణ పరిశుభ్రతను చురుకుగా నిర్వహిస్తోంది.

### 3.6.3.1 ఘన వ్యర్థాల నిర్వహణ

ఘన వ్యర్థాల నిర్వహణ శాఖ పట్టణ ప్రాంతంలోని ఘన వ్యర్థాల యొక్క సేకరణ, రవాణా, ప్రక్రియ మరియు పారవేయడం మరియు నగర పరిధిలో ఉత్పత్తి చేయబడిన నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాలను నిర్వహిస్తుంది. సురక్షితమైన, స్థిరమైన, సమర్థవంతమైన వ్యర్థాల సేకరణను చేపట్టడం ప్రధాన లక్ష్యం. ఇది పర్యావరణాన్ని రక్షించే రవాణా, చికిత్స మరియు పారవేసే వ్యవస్థ.

'ఉత్పన్నమైన ఇంధనాన్ని తిరస్కరణ' (RDF) ని ఉపయోగించే 14.5 MW సామర్థ్యం గల 'చెత్త నుండి శక్తి' ప్లాంట్, మార్చి 2024లో దుండిగల్‌లో పని చేయడం ప్రారంభించింది. 24 మే 2024 చివరి నాటికి, ప్లాంట్ దాదాపు 0.75 లక్షల MT RDFని వినియోగించడం ద్వారా దాదాపుగా 25.39 MU విద్యుత్ ఉత్పత్తి చేయబడింది. శంషాబాద్‌లో 500-TPD సామర్థ్యం గల కొత్త నిర్మాణ ప్లాంట్ & కూల్చివేత వ్యర్థాల ప్లాంట్ పరీక్ష దశలో ఉండగా, తూంకుంటలో మరో ప్లాంట్ నిర్మాణంలో ఉంది.

GHMC జవహర్‌నగర్ మరియు దుండిగల్‌లో ఏర్పాటు చేసిన 24 మెగావాట్లు మరియు 14.5 మెగావాట్ల సామర్థ్యం గల చెత్త నుండి విద్యుత్ శక్తి ప్లాంట్‌లలో చెత్త-ఉత్పన్న ఇంధనాన్ని ఉపయోగించి విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేయడం ద్వారా గృహజ్యోతి పథకానికి సహకరిస్తోంది.

## 3.6.4 పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన మిషన్ (MEPMA)

పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన మిషన్ (MEPMA) అనేది రాష్ట్రంలోని అన్ని పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన కార్యక్రమాలను అమలు చేయడానికి రాష్ట్ర నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుంది. ఇది తక్కువ-సామాజిక ఆర్థిక విభాగాల స్వీయ-స్థిరమైనసంస్థలను ప్రోత్సహిస్తూ, బలపరుస్తూ పెంపొందిస్తుంది. కేంద్ర ప్రాయోజిత పథకాలతో పాటు రుణాల అందుబాటు, ఆర్థిక చేయూత, ఆరోగ్యం, వైకల్యం మరియు దుర్బలత్వంతో సహా పేదరిక సమస్యలను పరిష్కరిస్తుంది.

### 3.6.4.1 సామాజిక సమీకరణ మరియు సంస్థ అభివృద్ధి (SM&ID)

సామాజిక సమీకరణ మరియు సంస్థ అభివృద్ధి ద్వారా స్వావలంబనలో సహాయపడటానికి తక్కువ-సామాజిక-ఆర్థిక విభాగాల నుండి మహిళలందరినీ స్వయం సహాయక సంఘాలుగా (SHGలు) ఏర్పాటు చేయడం ప్రాథమిక లక్ష్యం. ఈ SHGలు మురికివాడల స్థాయి సమాఖ్యల (SLFలు)చే ఏర్పాటు చేయబడ్డాయి మరియు పట్టణ స్థాయి సమాఖ్యల (TLFలు)చే నిర్వహించబడుతున్నాయి. ఇప్పటి వరకు 1.74 లక్షల SHGలు, 6,382 SLFలు మరియు 189 TLFలు స్థాపించబడ్డాయి. ఆర్థిక మద్దతులో భాగంగా 17,193 స్వయం సహాయక సంఘాలకు రూ.10,000 చొప్పున రూ.17.19 కోట్లు, SLFలకు రూ.50,000 చొప్పున 480 SLFలకు రూ.2.40 కోట్లు అందజేస్తున్నారు.

### 3.6.4.2 స్వయం ఉపాధి కార్యక్రమం (SEP)

ఈ కార్యక్రమం సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుక బడిన పట్టణ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు మరియు సంఘాలకు స్వయం ఉపాధి వ్యాపారాలు మరియు సూక్ష్మ-సంస్థలను ఏర్పాటు చేయడానికి ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం రూ.16,086.96 లక్షల పెట్టుబడితో పట్టణ SHG మహిళల ద్వారా 18,110 సూక్ష్మ-సంస్థలు స్థాపించబడ్డాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో

స్వయం ఉపాధి పథకం (SEP) కింద 1,726 మంది లబ్ధిదారులకు రూ.1,739.19 లక్షలు మంజూరు చేశారు.

### 3.6.4.3 SHG-బ్యాంక్ అనుసంధానం

పబ్లిక్ మరియు ప్రైవేట్ రంగ బ్యాంకులతో కూడిన కమ్యూనిటీ-ఆధారిత సంస్థలు ULBలలోని పేద మహిళల SHGలకు రుణాల అందుబాటును మరియు వడ్డీ-రహిత బ్యాంకు రుణాలను అందిస్తాయి. ఇది దిగువ స్థాయి సామాజిక-ఆర్థిక పట్టణ వర్గాల ఆదాయానికి అనుబంధంగా మహిళా సాధికారత మరియు వివిధ రకాల జీవనోపాధిని ప్రోత్సహిస్తుంది.

పట్టణ స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు అనుసంధానం ద్వారా ప్రభుత్వం ఈ ఏడాది రూ.1,862.23 కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకుంది మరియు రూ.2,857.42 కోట్లతో (153.44%) 29778 స్వయం సహాయక సంఘాలకు అనుసంధానం చేసింది.

### 3.6.4.4 పట్టణ వీధి వ్యాపారులకు మద్దతు (SUSV)

DAY-NULM కార్యక్రమంలో భాగంగా, వీధి వ్యాపారులను (SVలు) గుర్తించడం, గుర్తింపు కార్డులు జారీ చేయడం, అమ్మకపుదారులకు ధృవపాత్రలు, ఆర్థిక చేయూత, సామాజిక భద్రత మరియు అమ్మకపు కూడళ్ళను అభివృద్ధి చేయడం ద్వారా పట్టణ వీధి వ్యాపారులకు మద్దతు ఇవ్వడంపై దృష్టి సారిస్తుంది. మొత్తం 6,74,374 మంది వీధి వ్యాపారులను గుర్తించి, 6,70,913 మందికి గుర్తింపు కార్డులు జారీ చేశామని, 4,20,865 అమ్మకపుదారులకు ధృవపాత్రలు పంపిణీ చేశారు.

### 3.6.5 అభివృద్ధి కారిడార్ గా హైదరాబాద్

హైదరాబాద్ వివిధ సేవలకు కేంద్రంగా మరియు ముఖ్యమైన పర్యాటక కేంద్రంగా ఉంది. ఇది అనేక స్మారక నిర్మాణాలను కలిగి ఉంది మరియు గణనీయమైన ప్రపంచ పెట్టుబడులను ఆకర్షిస్తుంది. నగరం చుట్టూ ప్రయాణ సౌలభ్యాన్ని పెంపొందించడానికి అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ద్వారా అనుసంధానమును మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రధాన కార్యక్రమాలను చేపడుతోంది.

### 3.6.5.1 హైదరాబాద్ మెట్రో రైలు

IT కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తూ, మూడు కారిడార్లుతో, హైదరాబాద్ మెట్రో రైలు (HMR) అనేది 69 కి.మీ.ల మేర విస్తరించి ఉన్న ఒక స్థిరమైన రవాణా వ్యవస్థ. ప్రాజెక్ట్ యొక్క 2వ దశ విమానాశ్రయానికి అనుసంధానంతో సహా ఐదు కొత్త కారిడార్లలో అదనంగా 73 కి.మీ విస్తరింప చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఫేజ్ 2కి సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు (DPRలు) ఖరారు చేయబడుతున్నాయి, నగరం అంతటా అన్ని దిశలలో సమానమైన వృద్ధిని ప్రోత్సహించే ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయి.

### 3.6.5.2 హైదరాబాద్ ప్రాంతీయ వలయ రహదారి (RRR)

హైదరాబాద్ ప్రాంతీయ వలయ రహదారి ప్రాజెక్టు పనులు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. మారుమూల ప్రాంతాలకు మెరుగైన రహదారి వ్యవస్థను అందుబాటులోకి తేవడం ద్వారా మరియు నగరాల్లో ట్రాఫిక్‌ను తగ్గించడం వంటి

మరింత సమర్థవంతమైన ట్రాఫిక్ వ్యవస్థను రూపొందించడం, అవసరమైన ప్రదేశాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడం మరియు స్థానిక ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడం దీని లక్ష్యం.

340 కి.మీ హైదరాబాద్ ప్రాంతీయ వలయ రహదారి సంగారెడ్డి, తూప్రాన్, చౌటుప్పల్, ఆమనగల్, శంకర్‌పల్లితో పాటు 17 జాతీయ మరియు రాష్ట్ర రహదారులను కలుపుతూ ఏర్పాటు చేయునదే నాలుగు వరుసల ప్రాంతీయ వలయ రహదారి. ఇది సెమీ గ్రీన్ ఫీల్డ్ మార్గంలో కొత్తగా నిర్మించిన విభాగాలను అవసరమైనచోట ఇప్పటికే ఉన్న రహదారులతో అనుసంధానిస్తుంది.

### 3.6.6.3 మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్ట్

హైదరాబాద్ నగరం మూసీ నది ఒడ్డున ఉంది, ఇది సహజ సరస్సులైన ఉస్మాన్ సాగర్ మరియు హిమాయత్ సాగర్ లోకి ప్రవహిస్తుంది. మూసీ నది వెంబడి 55 కి.మీ పొడవునా వినోద పార్కులు, పిల్లల జల క్రీడలు, వాటర్‌ఫాల్స్, వీధి వ్యాపార కూడళ్ళు, వ్యాపార ప్రాంతాలు మరియు షాపింగ్ మాల్స్‌ను రూపొందించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి చార్మినార్, కుతుబ్ షాహీ సమాధులు మొదలైన వారసత్వ ప్రదేశాలను అనుసంధానం చేయడం ద్వారా పర్యాటక వలయంకు కూడా సహాయపడుతుంది. 2024-25 కోసం ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ కోసం రూ.1,000 కోట్లు కేటాయించడం జరిగింది.

## 3.7 ప్రగతి వైపు

సామాజిక మౌలిక సదుపాయాల పెంపుదలకు తెలంగాణ సమగ్ర విధానం మరియు SCలు, STలు, BCలు, మైనారిటీలు మరియు ట్రాన్స్ జెండర్ వర్గాల సంక్షేమంపై దృష్టి సారించడం ప్రభుత్వం సమగ్రత మరియు సమానత్వానికి కల్పించే నిబద్ధతను తెలుపుతుంది. అభయహస్తం మరియు విస్తృతమైన విద్యా మరియు ఆరోగ్యసంరక్షణ సంస్కరణల వంటి విజయవంతమైన కార్యక్రమాలను నిర్మించడం, అసమానతలను తగ్గించడం మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం రాష్ట్రం యొక్క ప్రధాన లక్ష్యం. నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్య సంరక్షణ సౌలభ్యం, దృఢమైన గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు గృహనిర్మాణం మరియు నీటి సరఫరాలో చురుకైన చర్యలకు ప్రాధాన్యతనిస్తూ, తెలంగాణ తన పౌరులందరికీ జీవన ప్రమాణాలను మెరుగుపరచడం మరియు సమగ్ర వృద్ధిని నిర్ధారించడం కొనసాగించడానికి సిద్ధంగా ఉంది.

విభాగం

# 4



# ఆర్థిక మౌలిక సదుపాయాలు


4.1 విద్యుత్ శక్తి

4.2 నీటిపారుదల

4.3 రవాణా

4.4 సాంకేతిక మౌలిక సదుపాయాలు




ఉత్తర తెలంగాణకు ముఖద్వారం
hmda
Growing Global
ప్యారడైజ్ జంక్షన్ నుంచి బోయినిపల్లి, డెయిరీ ఫామ్ రోడ్ వరకు
రూ. 1580 కోట్ల అంచనా వ్యయంతో...
ఎలివేటెడ్ డబుల్ డెక్కర్
hmda

# ముఖ్యాంశాలు

- రాష్ట్ర ఆర్థిక పురోగతికి అధిక విద్యుత్ వినియోగం అనేది ఒక సూచిక వంటిది. రాష్ట్ర గ్రిడ్, మార్చి 8, 2024న 15,623 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను తీర్చింది మరియు మార్చి 14, 2024 న 308.54MU అత్యధిక వినియోగాన్ని నమోదు చేసింది.
- తెలంగాణ ప్రభుత్వం, సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న వారి గృహావసరాలను తీర్చడానికి ''గృహ జ్యోతి పథకం'' క్రింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తుంది. జూన్ 30, 2024 నాటికి, ఈ పథకం క్రింద 487.93 కోట్ల రూపాయల సబ్సిడీతో, 137.43 లక్షల 'జీరో' బిల్లులు పంపిణీ చేయబడ్డాయి.
- అధిక రాబడి ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఫిబ్రవరి 21, 2024న, నారాయణపేట జిల్లాలోని మక్తల్, నారాయణపేట మరియు కొడంగల్ నియోజకవర్గాల్లోని కరువు పీడిత ప్రాంతాలలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యం తో గౌరవ ముఖ్యమంత్రి గారు ''నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం'' ను ప్రారంభించారు.
- రాష్ట్ర ప్రభుత్వం, పట్టణ ప్రణాళిక మరియు మౌలిక సదుపాయాల కల్పనలో కూడా నూతన ప్రమాణాలను పాటిస్తుంది. రెండవ దశ మెట్రో నిర్మాణంలో భాగంగా, హైదరాబాద్ యొక్క మెట్రో రైలు వలయంను 73 కిలోమీటర్ల వరకు విస్తరించడానికి ప్రాధాన్యత నిచ్చారు.

## పరిచయం

సాంప్రదాయకంగా, ఒక ప్రాంతం లేదా దేశ ప్రాథమిక మరియు భౌతిక వ్యవస్థలైన రవాణా, నీటిపారుదల, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ శక్తి మరియు కమ్యూనికేషన్ వంటి మౌలిక సదుపాయాలు ఆ ప్రాంతం యొక్క అభివృద్ధికి కీలకమైనవి. ఇవి ఆయా ప్రాంతాల యొక్క, సామాజిక మరియు ఆర్థిక మౌలిక సదుపాయాలను నిర్మించడానికి మరియు మనుగడకు పునాదిని ఏర్పరుస్తుంది. తెలంగాణ ప్రభుత్వం అవసరమైన భౌతిక మౌలిక సదుపాయాలను పెంపొందించడానికి కృషి చేస్తూనే, AI- ఆధారిత సాంకేతికత లాంటి భౌతికేతర, డిజిటల్ మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పై దూరదృష్టిని తెలియజేస్తుంది. ఈ అధ్యాయం మౌలిక సదుపాయాల యొక్క నాలుగు ముఖ్య విభాగాలలో సాధించిన పురోగతిని వివరిస్తుంది. అవి, విద్యుత్ శక్తి, నీటిపారుదల, రవాణా మరియు సాంకేతిక మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఆరోగ్యం, విద్య మరియు సేవా రంగాలకు సంబంధించిన మౌలికాంశాల యొక్క వివరాలు ఈ అధ్యాయాలలో వివరించడం జరిగింది.

## 4.1 విద్యుత్ శక్తి

అత్యంత ముఖ్యమైన మౌలిక సదుపాయాలలో ఇంధన రంగం ఒకటి. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అందుబాటులో ఉన్న హైడ్రో, థర్మల్, సౌర మరియు ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల యొక్క వాంఛనీయ ఉత్పత్తి మరియు వినియోగంపై దృష్టి సారిస్తుంది. ప్రధానంగా రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించే దిశగా ముందుకు సాగుతోంది. 2022-23లో రూ.22,229 కోట్లు (మొదటి సవరించిన అంచనాలు) 2023-24లో రూ.24,520 కోట్లకు (ముందస్తు అంచనాలు) చేరి ఇంధన రంగం స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (ప్రస్తుత ధరల ప్రకారం) రూ.2,291 కోట్లకు పెరిగింది.

### 4.1.1 అందుబాటులో విద్యుత్ శక్తి, సరఫరా నమూనా మరియు స్థాపిత సామర్థ్యం

డిసెంబర్ 1, 2023 నాటికి, తెలంగాణ కాంట్రాక్టెడ్ కెపాసిటీ 19,475 మెగావాట్లు మరియు రాష్ట్ర స్థాపిత సౌర సామర్థ్యం 6,123 మెగావాట్లు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ విద్యుత్‌కు ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రంలో 28.34 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి, 2014-15లో వ్యవసాయ అవసరాల కోసం వినియోగించిన వార్షిక వినియోగం 11,671 మిలియన్ యూనిట్లు కాగా, అది 2023-24 నాటికి 19,995 మిలియన్ యూనిట్లకు పెరిగి వ్యవసాయ విద్యుత్ వినియోగంలోని గణనీయమైన వృద్ధి ధోరణిని తెలియజేస్తుంది. వ్యవసాయ విద్యుత్ యొక్క గరిష్ట డిమాండ్ 6,003 మెగావాట్లకు (MW) చేరుకుని, విద్యుత్ డిమాండ్ పెరగడం ద్వారా వ్యవసాయ విద్యుత్ అవస్థాపన మరియు సేవల పంపిణీలో బలమైన పురోగతిని తెలియజేస్తుంది.

[1] White Paper on Telangana State Power Sector by Energy Department, Government of Telangana
[2] As on 21st december 2023. White paper tabled in the state assembly on the same date.

### 4.1.2 విద్యుత్ శక్తి ప్రసారం మరియు పంపిణీ

తెలంగాణ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (TGTRANSCO) రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కేంద్రాల నుండి సురక్షితంగా మరియు సమర్థవంతంగా విద్యుత్‌ను ప్రసారం చేయడానికి బాధ్యత వహిస్తుంది. TG TRANSCO యొక్క ప్రధాన లక్ష్యం అత్యధిక లభ్యత, తక్కువ కార్యాచరణ ఖర్చులు, విశ్వసనీయ, భద్రతను నిర్ధారించడానికి ప్రపంచ-స్థాయి సాంకేతికతను ఉపయోగించి పెరుగుతున్న డిమాండ్ మరియు పెరుగుతున్న ఉత్పత్తికి అనుగుణంగా ప్రసార వలయాల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేస్తుంది. దీనికి అనుగుణంగా నిర్మాణాలు చేపట్టడమే కాక వాటిని నిర్వహిస్తోంది. గృహ, వ్యవసాయ మరియు పారిశ్రామిక వినియోగదారులందరికీ 24X7 విద్యుత్ సరఫరాను అందించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది.

2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో విద్యుత్ ప్రసార నష్టాలు కేవలం 2.30 శాతానికి పరిమితమయ్యాయి. రాష్ట్ర గ్రిడ్ మార్చి 8, 2024న గరిష్టంగా 15,623 మెగావాట్ల డిమాండ్‌ను అందుకుంది మరియు మార్చి 14, 2024న 308.54 మిలియన్ యూనిట్ల రోజువారి వినియోగాన్ని నమోదు చేసింది. 17,000 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ను తీర్చడానికి ప్రసారం మరియు పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేశారు, అలాగే జంట నగరాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (GHMC) చుట్టూ 400KV వలయ వ్యవస్థ ఏర్పాటు చేయబడింది. ఈ వ్యవస్థలో ఆరు 400KV సబ్‌స్టేషన్‌లను ఇంటర్‌లింక్ చేసే 142CKM లైన్‌లు మరియు నగరం చుట్టూ ఎనిమిది 220KV సబ్‌స్టేషన్‌లను నిర్మించడం జరిగింది.

తెలంగాణ యొక్క ప్రస్తుత విద్యుత్ ఉత్పాదక సామర్థ్యం బలమైన మరియు విభిన్నమైన ఇంధన మౌలిక సదుపాయాలను కలిగి ఉంది. తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్(TGGENCO), మొత్తం సామర్థ్యం 6,485.26MW, థర్మల్ పవర్ నుండి 4,042.50MW, జలవిద్యుత్ నుండి 2,441.76MW మరియు సౌరశక్తి నుండి ఒక MW విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. TGGENCO సౌర సామర్థ్యాన్ని కలిపే అన్ని అవకాశాలను అన్వేషిస్తోంది. అలాగే, MHS పెద్దపల్లి వద్ద 4.6MW సోలార్ PV స్ఫటికాకార విద్యుత్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఉంది, ఇది 2024-25లో ప్రారంభించబడుతుంది.

#### 4.1.1.1 విద్యుత్ వినియోగ నమూనాలు

గృహ, వ్యవసాయ, పారిశ్రామిక మరియు ఇతర వినియోగదారులు తెలంగాణలో విద్యుత్ కనెక్షన్ల వినియోగదారులుగా ఉన్నారు. రాష్ట్రంలో, 2023-24 నాటికి, 183.23 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 131.73 లక్షలు (71.9%) గృహ కనెక్షన్లు, 28.34 లక్షలు (15.5%) వ్యవసాయ కనెక్షన్లు మరియు 23.15 లక్షలు (12.6%) పారిశ్రామిక మరియు ఇతర కనెక్షన్లు ఉన్నాయి.

రాష్ట్రంలోనే, అత్యధికంగా హైదరాబాద్‌లో 22.79 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. అయితే కుమురం భీమ్ జిల్లాలో కేవలం 1.68 లక్షల కనెక్షన్లు మాత్రమే ఉన్నాయి, అన్ని జిల్లాలతో పోల్చినప్పుడు ఇక్కడ అత్యల్పంగా ఉన్నాయి. మేడ్చల్ అత్యధిక శాతం గృహ వినియోగదారులను కలిగిఉండగా, 17.40 లక్షల కనెక్షన్లు గల 86.3% గృహ వినియోగదారులు ఉన్నారు. అయితే, రాష్ట్రంలో అత్యధిక 18.47 లక్షలు గృహ కనెక్షన్లు హైదరాబాద్‌లో ఉన్నాయి.

## పటం 4.1. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కనెక్షన్ల పంపిణీ (2023-24)

**District-wise distribution of electrical connections (%)**




| District | Domestic | Agricultural | Industrial and other |
|---|---|---|---|
| Medchal-Malkajgiri | 86.3 | 1.3 | 12.4 |
| Kumuram Bheem | 81.5 | 7.6 | 10.9 |
| Hyderabad | 81.0 | 0.0 | 19.0 |
| Rangareddy | 80.0 | 5.8 | 14.2 |
| Bhadradri Kothagudem | 76.5 | 11.8 | 11.6 |
| Adilabad | 76.3 | 11.6 | 12.1 |
| Mancherial | 74.8 | 13.4 | 11.7 |
| Sangareddy | 74.7 | 13.2 | 12.1 |
| Hanumakonda | 74.0 | 14.2 | 11.9 |
| Khammam | 71.8 | 17.0 | 11.2 |
| Warangal | 70.8 | 17.0 | 12.2 |
| Mahabubnagar | 69.2 | 18.0 | 12.8 |
| Nirmal | 68.8 | 20.8 | 10.4 |
| Karimnagar | 68.4 | 18.6 | 13.0 |
| Peddapalli | 68.2 | 21.3 | 10.6 |
| Vikarabad | 67.9 | 20.2 | 11.9 |
| Jayashankar* | 67.1 | 23.6 | 9.3 |
| Jogulamba Gadwal | 65.9 | 23.8 | 10.3 |
| Nizamabad | 65.5 | 22.7 | 11.8 |
| Kamareddy | 63.7 | 25.8 | 10.5 |
| Jagtial | 63.6 | 26.2 | 10.1 |
| Mahabubabad | 63.6 | 27.4 | 9.0 |
| Wanaparthy | 63.1 | 25.6 | 11.3 |
| Narayanpet | 62.2 | 26.7 | 11.0 |
| Yadadri Bhuvanagiri | 61.9 | 26.3 | 11.8 |
| Rajanna Sircilla (CESS) | 61.4 | 27.3 | 11.2 |
| Suryapet | 61.1 | 28.4 | 10.5 |
| Siddipet | 60.5 | 29.3 | 10.2 |
| Nalgonda | 60.2 | 28.6 | 11.2 |
| Jangoan | 59.2 | 31.2 | 9.7 |
| Medak | 58.3 | 30.4 | 11.3 |
| Nagarkurnool | 57.7 | 31.8 | 10.4 |

* Including Mulugu
Source: Energy department, Government of Telangana

3.51 లక్షల కనెక్షన్లలో 31.8% వ్యవసాయ కనెక్షన్లతో నాగర్‌కర్నూల్ అత్యధిక శాతం వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి, మరోవైపు రాష్ట్రంలోనే అత్యధికంగా 2.31 లక్షల వ్యవసాయ కనెక్షన్లు నల్గొండలో ఉన్నాయి. పారిశ్రామిక మరియు ఇతర కనెక్షన్ల యొక్క సంఖ్య మరియు శాతంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకంటే హైదరాబాద్‌లో ఎక్కువగా ఉన్నాయి. అలాగే, హైదరాబాద్ యొక్క మొత్తం 22.79 లక్షల కనెక్షన్లలో 19% పారిశ్రామిక మరియు ఇతర వినియోగదారులయొక్క 4.32 లక్షల కనెక్షన్లు ఉన్నాయి.

### 4.1.1.2 సింగరేణి బొగ్గు గనులు

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) అనేది 51:49 ఈక్విటీ ప్రాతిపదికన తెలంగాణ ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సంయుక్త యాజమాన్యంగా గల బొగ్గు మైనింగ్ కంపెనీ. సింగరేణి బొగ్గు నిల్వలు తెలంగాణలోని ప్రాణహిత-గోదావరి లోయలో 350 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి, నిరూపితమైన భౌగోళిక నిల్వలు 8,791 మిలియన్ టన్నులకు చేరాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం లోని 6 జిల్లాల్లో 39 గనులు (17 ఓపెన్‌కాస్ట్ మరియు 22 భూగర్భ గనులు), దాదాపు 41,660 మంది కార్మికులతో (30.04.2024 నాటికి) దేశం మొత్తం బొగ్గు ఉత్పత్తిలో 7.5% వాటాను SCCL అందిస్తోంది. అలాగే, ఒడిశాలోని నైని బొగ్గు బ్లాక్‌ను కూడా SCCL కి కేటాయించారు.

SCCL భూమిపై 229.5MW మరియు నీటిపై 5MW తో 234.5 MW సౌర విద్యుత్ ప్లాంట్ల అభివృద్ధిని ప్రారంభించి, 2024-25 మొదటి త్రైమాసికం నాటికి అదనంగా 65.5MW సౌర విద్యుత్ ఉత్పత్తిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. SCCL తన నికర జీరో లక్ష్యాన్ని సాధించడానికి మరో 232MW మెగావాట్ల ప్రాజెక్టును స్థాపించాలని యోచిస్తోంది. అదనంగా, మొత్తం 1300 మెగావాట్ల కొత్త సోలార్ ప్రాజెక్టుల ప్రతిపాదనలు వివిధ దశల్లో ఉన్నాయి.

మార్చి 2024 చివరి నాటికి, SCCL 944.74 మిలియన్ యూనిట్ల (MU) సౌర శక్తిని ఉత్పత్తి చేయడమే కాకుండా గ్రిడ్‌కు 925.57MU ఎగుమతి చేసింది. 2022-23లో, సౌర విద్యుత్ ఉత్పత్తి 324.51 MU కి చేరుకోవడమే కాకుండా, 318.08 MU ఎగుమతి చేశారు. 2023-24లో, మొత్తం 348.52 MU విద్యుత్ ఉత్పత్తి చేసి, 341.24 MU ఎగుమతి చేశారు. ఇది 2022-23తో పోలిస్తే సౌర విద్యుత్ ఉత్పత్తిలో 7.40% పెరుగుదల నమోదు చేయగా, గ్రిడ్‌కు ఎగుమతుల్లో 7.28% పెరుగుదలను సూచిస్తుంది.

బెంగుళూరులోని జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్ (JNCASR) వారి భాగస్వామ్యంతో మంచిర్యాలలోని జైపూర్ లో STPP ప్లాంట్‌లో $CO_2$ని మిథనాల్‌గా మార్చే పైలట్ ప్రాజెక్ట్ తో సహా అనేక హరిత శక్తి కార్యక్రమాలను SCCL కంపెనీ చేపట్టింది. ఈ ప్రాజెక్ట్ 500 కిలోల/రోజు వారి సామర్థ్య లక్ష్యంగా నిర్ణయించి దాని నిర్మాణం చేపడుతున్నారు.

అదనంగా, SCCL 28.0MW మందమర్రి ప్లాంట్‌లో 1MW/2.5MWh బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఇది షిఫ్ట్ మార్పులు మరియు విశ్రాంతి విరామాల సమయంలో అనుకోకుండా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను సమర్థవంతంగా ఉపయోగించడానికి ఉద్దేశించబడింది. రామగుండం ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ (RFCL) సమీపంలోని RG-I

వద్ద ఖాళీ స్థలంలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి SCCL అన్వేషిస్తోంది, ఇది అమ్మోనియా ఉత్పత్తికి హైడ్రోజన్ యొక్క ముఖ్యమైన వినియోగదారుగా ఉంటుంది. 100MW పవన శక్తి ప్రాజెక్ట్ కోసం ప్రీ ఫీజిబిలిటీ రిపోర్ట్ (PFR) మరియు డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (DPR) సిద్ధం చేయడానికి M/s PEC లిమిటెడ్‌తో SCCL ఒప్పందం చేసుకుంది.

## బాక్స్ 4.1

# గృహ జ్యోతిపథకం

### ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్.

ఆరు పథకాల హామీలు అమలు చేయడంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం 'గృహ జ్యోతి' పథకాన్ని ప్రారంభించింది, మార్చి 2024 నుండి అర్హులైన గృహావసరాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది. ముఖ్యంగా సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించడం, ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం. 30 జూన్ 2024 నాటికి, పథకం కింద మొత్తం రూ.487.93 కోట్ల సబ్సిడీతో మొత్తం 137.43 లక్షల 'జీరో' బిల్లులు పంపిణీ చేయబడ్డాయి.



తెలంగాణలో, ముఖ్యంగా SCCL కార్యకలాపాలకు సమీపంలో ఉన్న మణుగూరు మండలంలోని పగిడేరులో గణనీయమైన భూవాతావరణ వనరులు ఉన్నాయి. SCCL యొక్క భూవాతావరణ విద్యుత్ ప్లాంట్ ప్రణాళికలు, శుభ్రమైన ఎనర్జీ పట్ల దాని నిబద్ధతను సూచిస్తున్నాయి. ఇది విజయవంతంగా 5KW ట్రయల్‌ను అమలు చేయడంతో పాటు 20KWకు విస్తరించే ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఇటీవల నిర్వహించిన ప్రాథమిక అధ్యయనాలు ఈ ప్రాంతం నుండి 200 MW పైగా భూవాతావరణ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉందని సూచిస్తున్నాయి. ONGC, SCCL మరియు తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TGREDCO) సహకారంతో ఈ వనరులను మరింత అభివృద్ధి చేయడానికి మరియు అంచనా వేయడానికి ఒక వివరణాత్మక అన్వేషణను చేపట్టింది.

### 4.1.2 పునరుత్పాదక విద్యుత్ శక్తి

ఇంధన భద్రత, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడం మరియు సుస్థిరమైన అభివృద్ధిని నిర్ధారించే సామర్థ్యం ఉన్నందున, పునరుత్పాదక శక్తి భారతదేశ ఇంధన రంగానికి, మరీ ముఖ్యంగా తెలంగాణలో కీలకమైనదిగా చెప్పవచ్చు. అనుకూల వాతావరణ పరిస్థితులను ఉపయోగించుకుని తెలంగాణ సౌర మరియు పవన శక్తి ప్రాజెక్టులను చురుకుగా ప్రోత్సహిస్తుంది. మన రాష్ట్రం ఒక సంవత్సరంలో 300 కంటే ఎక్కువ సూర్యరశ్మి రోజులు కలిగి ఉండడం వలన, దాదాపు 5.5kWh/sq.m సగటు సౌరశక్తితో విస్తారమైన సౌర సామర్థ్యాన్ని కలిగి ఉంది. పునరుత్పాదక ఇంధన వనరులను ఏకీకృతం చేయడం ద్వారా పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడంతో పాటు ఉద్యోగ అవకాశాలను సృష్టించి, స్థానిక ఆర్థిక వ్యవస్థలను ఉత్తేజపరుస్తుంది. పునరుత్పాదకానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, రాష్ట్రం శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించి, భవిష్యత్తు కోసం పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన మరియు మరింత స్థితిస్థాపక శక్తికి దారితీయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు దోహదం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

**పటం 4.2. దక్షిణాది రాష్ట్రాల్లో పునరుత్పాదక విద్యుత్ యొక్క స్థాపిత సామర్థ్యం (MW) (30 జూన్ 2024 నాటికి)**




Source: Ministry of New and Renewable Energy, Government of India

తెలంగాణలో ప్రస్తుతం 7,649.95 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ శక్తి సామర్థ్యం ఉంది. ఇందులో సౌర, పవన, ఇతర సంప్రదాయేతర ఇంధన వనరులున్నాయి. కేటగిరీ వారిగా పునరుత్పాదక శక్తి సామర్థ్యం వివరాలు పటం 4.3 లో చూపడం జరిగింది.

**పటం 4.3. తెలంగాణలో పునరుత్పాదక శక్తి స్థాపిత సామర్థ్యం (30.06.2024 నాటికి) (%లో)**




Source: Ministry of New and Renewable Energy, Government of India

### 4.1.2.1 తెలంగాణ సౌర విద్యుత్ విధానం

తెలంగాణ సౌర విద్యుత్ విధానం దీర్ఘకాలిక ఇంధన భద్రతను నిర్ధారించడానికి మరియు స్థిరమైన ఇంధన మిశ్రమాన్ని ప్రోత్సహించడంతో పాటు, రాష్ట్రము యొక్క సౌర శక్తి సామర్థ్యాన్ని వృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విధానం సోలార్ పార్కుల అభివృద్ధిని, సౌర విద్యుత్ ఉత్పత్తిలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే, వికేంద్రీకృత మరియు పంపిణీ ఉత్పత్తికి మద్దతు ఇస్తుంది. ఇది సమర్థవంతమైన శక్తి పరిరక్షణ చర్యలతో పాటు గ్రిడ్-కనెక్ట్ మరియు ఆఫ్-గ్రిడ్ సోలార్ అప్లికేషన్‌లను ప్రోత్సహించడాన్ని కూడా నొక్కి చెబుతూనే, సౌర శక్తిని వినియోగించుకోవడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాలకు మద్దతు ఇస్తుంది. భవిష్యత్ సోలార్ శక్తి ఉత్పత్తిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడమే కాకుండా, సౌర విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి ప్రయత్నిస్తుంది. ఈ ముందుచూపు వలన వినియోగదారులకు పోటీతత్వ మరియు విశ్వసనీయమైన విద్యుత్ సరఫరాను అందిస్తుంది. కాలక్రమేణా స్థిరమైన ఇంధన మిశ్రమాన్ని నిర్వహించడం వంటి లక్ష్యాలను సాధించడంలో రాష్ట్రానికి సహాయపడుతుందని భావిస్తున్నారు.

## 4.2 నీటిపారుదల మరియు నీటి సరఫరా

### 4.2.1 నీటిపారుదల

కరువు పీడిత మరియు ఎత్తైన ప్రాంతాలలో నీటిపారుదల సామర్థ్యాన్ని పెంచడం మరియు పెరిగిన నీటి వినియోగ సామర్థ్యంతో ప్రతి నీటి యూనిట్ కు నీటికి వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఇప్పటికే ఉన్న ప్రాజెక్టులను నిర్వహించడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సాగునీటి శాఖ రాష్ట్రంలో ఆదేశిత ప్రాంత అభివృద్ధి (Command Area Development) మరియు వరద నియంత్రణ పనుల బాధ్యతను నిర్వహిస్తోంది.

రాష్ట్రంలోని దాదాపు 127.58 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాలను కల్పించడం, సమర్థవంతమైన, సమానమైన మరియు స్థిరమైన నీటిపారుదల సేవల పంపిణీ ద్వారా రాష్ట్ర నీటి వనరులను సక్రమంగా వినియోగించుకునేలా చూడటం ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలోని అన్ని రకాల నీటిపారుదల వనరుల కింద మొత్తం నీటిపారుదల సామర్థ్యం (IP) 127.58 లక్షల ఎకరాలు కాగా, అది అధిక, మధ్య తరహా, చిన్న మరియు అతి చిన్న లిఫ్ట్ (IDC)ల ద్వారా పంపిణీ జరుగుతుంది. ఇందులో ప్రధాన ప్రాజెక్టులు 91.79 లక్షల ఎకరాలతో అతిపెద్ద వాటాతో మొత్తంలో 71.95% గా నిలిచింది.

మధ్యతరహా ప్రాజెక్టుల క్రింద 4.86 లక్షల ఎకరాలు (3.81%), చెరువులు మరియు చిన్న నీటి వనరులతో సహా చిన్న ప్రాజెక్టుల క్రింద 25.71 లక్షల ఎకరాలు (20.15%). చిన్న లిఫ్టుల(IDC పథకాలు) క్రింద మిగిలిన 5.22 లక్షల ఎకరాల విస్తీర్ణం కలిగి, మొత్తం నీటిపారుదల సామర్థ్యం (IP) లో 4.09% గా ఉంది.

### పట్టిక 4.1. రంగాల వారిగా నీటిపారుదల సామర్థ్యం (లక్ష ఎకరాల్లో)

| Sector | Total IP (Lakh Acres) | % out of Total |
|---|---|---|
| Major (IP of more than 25,000 Acre) | 91.79 | 71.95 |
| Medium (IP between 5,000 to 25,000 Acre) | 4.86 | 3.81 |
| Minor (Irrigation Tanks & Water Bodies) (IP upto 5,000 Acre) | 25.71 | 20.15 |
| Small Lifts (IDC Schemes) | 5.22 | 4.09 |
| **Total** | **127.58** | **100** |

Source: White Paper on Irrigation, Government of Telangana

రాష్ట్ర ఏర్పాటుకు ముందు నీటిపారుదల సామర్థ్యం (IP) 57.79 లక్షల ఎకరాల్లో ఉంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అదనంగా 15.81 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించడం జరిగింది. దీంతో మొత్తం 127.58 లక్షల ఎకరాలకు గాను, 73.60 లక్షల ఎకరాలకు నీటిపారుదల సామర్థ్యం కల్పించడం జరిగింది. దీంతో ఇంకా 53.98 లక్షల ఎకరాలు అభివృద్ధి చేయాల్సి ఉంది.

### పట్టిక 4.2. నీటిపారుదల పథకాల యొక్క భౌతిక & ఆర్థిక పురోగతి

| S. No | Description | Before 2014 | | After 2014 | |
|---|---|---|---|---|---|
| | | Expenditure Incurred (In crores) | IP Created (Lakh Acre) | Expenditure Incurred (In crores) | IP Created (Lakh Acre) |
| 1 | Major | 45,827.19 | 57.79 | 1,68,622.61 | 13.04 |
| 2 | Medium | 2,441.35 | | 1,270.74 | 0.59 |
| 3 | Minor | 4,582.92 | | 10,873.29 | 0.60 |
| 4 | IDC | 1,382.40 | | 301.20 | 1.58 |
| | Total | 54,233.86 | 57.79 | 1,81,067.84 | 15.81 |

Source: White Paper on Irrigation, Government of Telangana

రాష్ట్రం ఏర్పడక ముందు, నీటిపారుదల సౌకర్యాలను కల్పించుటకు రూ. 54,234 కోట్లు ఖర్చు చేయగా, రాష్ట్రం ఏర్పడిన తర్వాత రూ.1,81,068 కోట్లు ఖర్చు చేయడం ద్వారా మొత్తంగా రూ.2,35,302 కోట్లు ఖర్చు చేసినట్లు అయింది. రంగాల వారి నిర్దిష్ట విజయాలకు సంబంధించి, ప్రధాన ప్రాజెక్టుల క్రింద 39.66 లక్షల ఎకరాల IPని సృష్టించబడగా, ఇంకా 52.13 లక్షల ఎకరాలకు IP అభివృద్ధి చేయవలసియున్నది, అలాగే మధ్యస్థ ప్రాజెక్టుల క్రింద 4.07 లక్షల ఎకరాల IPని సృష్టించబడగా, ఇంకా 0.79 లక్షల ఎకరాలు మిగిలి ఉంది.

## బాక్స్ 4.2

# నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం

అధిక రాబడినిచ్చే నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని ప్రస్తుత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి అనుగుణంగా, కరువు పీడిత జిల్లా అయిన నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గములో గల 25,783 ఎకరాలకు, నారాయణపేట నియోజకవర్గములో గల 20,472 ఎకరాలకు మరియు కొడంగల్ నియోజకవర్గములో గల 53,745 ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఫిబ్రవరి 21, 2024 న గౌరవ ముఖ్యమంత్రి ''నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం'' ను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా చుట్టుపక్కల వారి తాగు నీటి అవసరాలు తీర్చడానికి 0.385 టీఎంసీల కేటాయించారు. ఈ నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం సర్వే కొరకు, వివరణాత్మక పరిశోధనలకు, డిజైన్లు మరియు అమలు కొరకు ప్రభుత్వం రూ.2,945 కోట్లను కేటాయించి, పరిపాలనా అనుమతులు కూడా మంజూరు చేసింది.



**పట్టిక 4.3. వివిధ రకాల ప్రాజెక్టుల కింద నీటిపారుదల సామర్థ్య స్థితి విభజనలు (లక్ష ఎకరాల్లో)**

| Sector | Total IP | IP Created | Balance |
|---|---|---|---|
| Major (IP of more than 25,000 Acre) | 91.79 | 39.66 | 52.13 |
| Medium (IP between 5,000 to 25,000 Acre) | 4.86 | 4.07 | 0.79 |
| Minor (Irrigation Tanks & Water Bodies) (IP upto 5,000 Acre) | 25.71 | 25.12 | 0.59 |
| Small Lifts(IDC Schemes) | 5.22 | 4.76 | 0.46 |
| **Total** | **127.58** | **73.6** | **53.97** |

Source: White Paper on Irrigation, Government of Telangana

గత ప్రభుత్వం వివిధ నీటిపారుదల ప్రాజెక్టుల కోసం రూ.1.8 లక్షల కోట్లు ఖర్చు చేసినా కూడా నీటిపారుదల సౌకర్యాలలో స్వల్ప ఫలితాలు/మెరుగుదల మాత్రమే కనిపించింది. ఫిబ్రవరి 17, 2024న ఆర్థిక అంశాలలన్నింటిని క్రోడీకరిస్తూ శాసనసభ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చులపై శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. గణనీయమైన ఆర్థిక పెట్టుబడులు ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రధాన నీటిపారుదల ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం, అనేక ప్రదేశాలలో బీటలు వారింది. అసెంబ్లీలో సభ్యుల అభ్యర్థనపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పై గత ప్రభుత్వం చేసిన తప్పుడు పనుల విచారణకు కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమీషన్ ప్రాజెక్ట్ వైఫల్యాల వెనుక కారణాలను వెలికితీయడం మరియు నిర్వహణ మరియు పర్యవేక్షణ వైఫల్యానికి బాధ్యులెవరో కనిపెట్టడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. భవిష్యత్ లో మరింత నష్టం జరగకుండా, ప్రాజెక్టును ఆచరణీయంగా మార్చేందుకు నిపుణుల సూచనల మేరకు లోపాలను సరిదిద్దేందుకు ప్రభుత్వం మరమ్మతులు చేపట్టింది.

### 4.2.2 పారిశుద్ధ్యం - స్వచ్ఛ తెలంగాణ

మురుగునీటి పారుదల (క్రాస్ డ్రైనేజీ) వ్యవస్థకు మరియు ఓపెన్ నాలాల మూసివేతకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి మరియు సాధారణ కార్యకలాపాలను చేపడుతూనే, తాగునీరు మరియు పారిశుద్ధ్య నిర్వహణతో సహా పౌరులకు ప్రాథమిక సౌకర్యాలను కల్పిస్తుంది. 2024, మార్చి 7 నుండి 15 వరకు వేసవిలో ప్రత్యేక కార్యక్రమం ద్వారా రూ.11.07 కోట్ల అంచనా వ్యయంతో 99.04% చేతి పంపులకు (బోర్‌వెల్) మరమ్మతులు పూర్తిచేశారు. వీటికి అదనంగా, రూ.16.51 కోట్ల అంచనా వ్యయంతో 95.33% పైప్ లైన్ మరమ్మతులు కూడా పూర్తిచేశారు. అలాగే, అంటు వ్యాధుల వ్యాప్తిని తగ్గించడానికి పారిశుద్ధ్య సౌకర్యాలను మెరుగుపరచారు. గ్రామ పంచాయతీల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం పై కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు అన్ని గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు, ట్యాంకర్లు, ట్రాలీలు అందించారు. గ్రామంలో డంపింగ్ యార్డుల నిర్మాణం, ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేపట్టి కంపోస్టును తయారు చేస్తున్నారు. రోడ్లు మరియు వీధులను క్రమం తప్పకుండా శుభ్రపరచడం మరియు డ్రెయిన్లలో క్రమానుగతంగా పూడిక తీస్తున్నారు.

## 4.3 రవాణా

రాష్ట్రంలోని మూడు రవాణా మార్గాలు అయిన రోడ్లు, రైల్వేలు మరియు వాయు మార్గాలు ప్రజల ప్రయాణాలకు మరియు వస్తువులను చెరవేయుటకు కీలకమైనవి. అవసరమైన మౌలికసదుపాయాలతో పాటు, రవాణా కూడా రాష్ట్ర మొత్తం ఆర్థిక ఉత్పత్తికి గణనీయంగా దోహద పడుతుంది.

### 4.3.1 రోడ్డు రవాణా వలయం

తెలంగాణలో రోడ్డు రవాణా వలయం కింది వాటిని కలిగి ఉంది:

1. జాతీయ రహదారులు (NHలు)
2. రోడ్లు మరియు భవనాల శాఖ (R&B) ద్వారా నిర్వహించబడే రోడ్లు.
3. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం (PRED) ద్వారా నిర్వహించబడే గ్రామీణ రహదారులు.
4. హైదరాబాద్ మహా నగర పాలక సంస్థచే నిర్వహించే రోడ్లు.

తెలంగాణలో మొత్తం రహదారుల పొడవు 1,10,756కి.మీ కాగా. ఇందులో 61.88% గ్రామీణ రహదారులు, 25.92% రాష్ట్ర రహదారులు మరియు జిల్లా రహదారులు (R&B రోడ్లు), 8.14% GHMC రోడ్లు మరియు 4.06% జాతీయ రహదారులు (పట్టిక 4.4 చూడండి) ఉన్నాయి.

**పట్టిక 4.4. తెలంగాణలో రోడ్డు రవాణా వ్యవస్థ (కి. మీ. లో పొడవు) (2023-24)**

| S. No. | Type of Road | Length | % Share in Total |
|---|---|---|---|
| 1 | PRED Roads (Rural Roads) | 68,539 | 61.88 |
| 2 | Roads and Buildings Roads | 28,707 | 25.92 |
| 3 | GHMC Roads | 9,013 | 8.14 |
| 4 | National Highways | 4,497 | 4.06 |
| | **Total (1+2+3+4)** | **1,10,756** | **100** |

Source: (1) Roads and Buildings Department, (2)Panchayat Raj and Engineering Department, (3) GHMC

**పటం 4.4. నిర్మాణ సామగ్రి ఆధారంగా తెలంగాణలో రహదారి వ్యవస్థ (కి. మీ. లో పొడవు) (2023-24)**

| | Black top | Cement concrete | Metalled | Un-Metalled | Total |
|---|---|---|---|---|---|
| NH | 4,352 | 145 | - | - | 4,497 |
| R&B | 26,154 | 980 | 540 | 1,033 | 28,707 |
| PRED | 26,147 | 4,146 | 7,752 | 30,494 | 68,539 |
| GHMC | 2,846 | 6,167 | - | - | 9,013 |
| **Total** | 59,499 | 11,438 | 8,292 | 31,527 | 1,10,756 |

Source: Engineer-in-Chief (R&B), NH, CRF & Bi'dgs, Engineer-in-Chief (R&B), State Roads, CRN & MD, TSRDC, Engineer-in-Chief, Panchayat Raj Engg. Dept.

## పటం 4.5. జిల్లాల వారీగా రహదారి సాంద్రత (2023-24)

Road Density (Km per 100 Sq. Km)

41.3 to 100.0 | 150.1 to 400.0 | 100.1 to 150.0 | 400.1 to 1,332.7




| District | Road Density | District | Road Density |
|---|---|---|---|
| Hyderabad | 1,332.7 | Peddapalli | 97.2 |
| Medchal-Malkajgiri | 385.4 | Sangareddy | 96.4 |
| Rangareddy | 158.1 | Mahabubabad | 95.9 |
| Karimnagar | 137.4 | Kamareddy | 91.6 |
| Warangal | 129.2 | Wanaparthy | 88.1 |
| Hanumakonda | 121.9 | Medak | 87.6 |
| Siddipet | 120.4 | Jogulamba Gadwal | 85.8 |
| Khammam | 118.5 | Narayanpet | 80.9 |
| Jangaon | 114.6 | Nirmal | 71.2 |
| Yadadri | 114.0 | Adilabad | 71.0 |
| Rajanna Sircilla | 112.2 | Jayashankar | 71.0 |
| Vikarabad | 108.6 | Mancherial | 68.9 |
| Jagtial | 107.7 | Kumuram Bheem | 66.0 |
| Suryapet | 107.1 | Nagarkurnool | 64.6 |
| Nalgonda | 105.3 | Bhadradri | 61.0 |
| Mahabubnagar | 101.1 | Mulugu | 41.3 |
| Nizamabad | 99.1 | | |

Source: (1) Roads & Buildings Department, (2) Panchayat Raj Engineering Department, (3) GHMC

1 GHMC Roads are spread across Hyderabad, Sangareddy, Rangareddy and Medchal Malkajgiri districts

2 All-weather roads are the roads that are trafficable in every weather condition such as Cement-concrete roads, Black-top roads, and Metalled roads. All roads, barring unmetalled roads, are classified as all-weather roads.

3 Road density is the length of road per 100 sq. km of land area

## రహదారి సాంద్రత

2023-24 నాటికి, తెలంగాణ మొత్తం 100 చదరపు కిలోమీటర్లకు 98.8 కిమీ రహదారి సాంద్రతను కలిగి ఉంది. జిల్లాలలో, 100 చదరపు కి.మీ.కు 1332.7కి.మీ రహదారి సాంద్రతతో హైదరాబాద్ మొదటి స్థానములో ఉంది. మేడ్చల్ మల్కాజిగిరి మరియు రంగారెడ్డి జిల్లాలు రెండవ మరియు మూడవ అత్యధిక రహదారి సాంద్రతతో 100చ. కి, 385.4కి.మీ. మరియు 100చ.కి 158. కిమీ వరుసగా ఉన్నాయి (పటం 4.5 చూడండి)

### 4.3.1.1 తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC)

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, రాష్ట్ర రవాణా అవస్థాపనలో కీలక పాత్ర పోషిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతమైన మరియు సరసమైన ప్రజా రవాణాను అందించడంలో కీలకమైనది. సేవా సామర్థ్యాన్ని పెంచేందుకు ఇంటెలిజెంట్ టిక్కెట్ ఇష్యూ మెషిన్ (i-TIMS) మరియు బస్ ట్రాకింగ్ యాప్ వంటి సాంకేతిక కార్యక్రమాలను కార్పొరేషన్ అమలు చేసింది. TGSRTC, 2024లో రూ.400 కోట్ల పెట్టుబడితో 1,050 కొత్త బస్సులను కొనుగోలు చేయాలని యోచిస్తోంది.

### పట్టిక 4.5. మార్చి 2024 నాటికి TGSRTC వివరాలు

| | |
|---|---|
| Number of Depots. | 97 |
| Bus Stations | 364 |
| No. of Buses | 9,094 |
| Occupancy Ratio | 91.99% |
| Employees | 41,958 |

Source: Telangana State Road Transport Corporation

మేడారం జాతరకు సంబంధించి మరియు ముఖ్యమైన యాత్ర మార్గాల్లో TGSRTC ప్రత్యేక బస్సులను నడిపింది. 2024లో, ఇది మొత్తం 38,139 ట్రిప్పుల్లో18,67,742 మంది ప్రయాణికులను రవాణా చేసింది. డిసెంబర్ 30, 2023న గౌరవనీయులైన తెలంగాణ రవాణా మంత్రి 30 ఎక్స్‌ప్రెస్ బస్సులు, 30 రాజధాని ఏసీ బస్సులు మరియు 20 లహరి నాన్-ఏసీ బస్సులతో కూడిన 80 కొత్త బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఫిబ్రవరి 10, 2024న, గౌరవనీయులైన ముఖ్యమంత్రి కొత్తగా కొనుగోలు చేసిన 85 బస్సులను (75 ఎక్స్‌ప్రెస్ బస్సులు మరియు 10 రాజధాని AC బస్సులు) ప్రారంభించారు.

హరిత విప్లవం మరియు వాయు కాలుష్యం తగ్గింపులో భాగంగా, హైదరాబాద్ నగరం మరియు ఇతర ప్రాంతాలలోని పశ్చిమ కారిడార్‌లో సుదూర ప్రయాణీకుల సౌకర్యార్థం 25 ఇ-మెట్రో ఏసీ బస్సులు సెప్టెంబర్ 2023 నుండి అందుబాటులోకి వచ్చాయి. మార్చి 12, 2024న, గౌరవనీయులైన ముఖ్యమంత్రి హైదరాబాద్ జంట నగరాల్లో 25 ఇ-మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల నిర్వహణకు జెండా ఊపి ప్రారంభించారు.

TGSRTC గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (GCC) మోడల్‌లో 500 సిటీ ఇ-బస్సులు మరియు 550 ఇంటర్‌సిటీ ఇ-బస్సులను నడుపుటకు ఒప్పందం చేసుకున్నారు. 500 ఇంటర్‌సిటీ ఈ-బస్సుల విస్తరణ, అక్టోబర్ 2024 నాటికి పూర్తవుతుంది.

### 4.3.1.2 తెలంగాణలో వాహన సామర్థ్యం

తెలంగాణ ప్రైవేట్ మరియు ప్రభుత్వ వాహనాలలో స్థిరమైన వృద్ధిని నమోదు చేస్తోంది. మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు రాష్ట్రం ఒక ప్రధాన సాంకేతిక కేంద్రం గా ఆవిర్భవించడం వల్ల రాష్ట్రంలో తిరుగుతున్న వాహనాల సంఖ్య వేగంగా పెరిగింది.

**పట్టిక 4.6. తెలంగాణలో వాహనాల సంఖ్య (31 మే 2024 నాటికి)**

| Sl. No. | Category | Vehicles registered |
|---|---|---|
| 1 | Autorickshaws | 4,88,786 |
| 2 | Contract Carriages | 5,613 |
| 3 | e-Rickshaw/e-Carts | 244 |
| 4 | Educational Institute Buses | 29,869 |
| 5 | Goods Carriages | 6,33,364 |
| 6 | Maxi Cabs | 27,948 |
| 7 | Motor Cabs | 1,36,902 |
| 8 | Motor Cars | 22,18,906 |
| 9 | Motorcycles | 1,21,74,353 |
| 10 | Private Service Vehicles | 3,135 |
| 11 | Stage Carriages | 9,071 |
| 12 | Tractor and Trailers | 7,45,231 |
| 13 | Other Vehicles | 91,708 |
| | **Total** | **1,65,65,130** |

Source: Transport Department, Government of Telangana

రాష్ట్ర రవాణా శాఖ సేవలన్నీ కంప్యూటరీకరించారు. T-App folio మొబైల్ యాప్ అనేది ఎక్కడైనా, ఎప్పుడైనా (ఎనీవేర్ ఎనీటైమ్) చేవలందించే ఆన్‌లైన్ సర్వీస్, ఇది RTA (రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ) కార్యాలయాలను సందర్శించకుండానే మొత్తం 59 సేవలను అందిస్తుంది. ఇది ఆన్‌లైన్ లావాదేవీలు మరియు స్లాట్ బుకింగ్‌లకు అనుమతిస్తుంది. నకిలీ లైసెన్స్ లను గుర్తించుటలో, లెర్నర్ లైసెన్స్ లు, బ్యాడ్జ్ లు, తాత్కాలిక అనుమతులు మరియు ప్రత్యేక అనుమతులు జారీ చేయడంలో సహాయపడుతుంది.

## బాక్స్ 4.3

# మహాలక్ష్మి

## మహిళలకు TGSRTC బస్సులలో మహాలక్ష్మి ఉచిత ప్రయాణం

తెలంగాణలో నివాసముంటున్న బాలికలు, అన్ని వయసుల మహిళలు మరియు ట్రాన్స్ జెండర్ ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించడం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా డిసెంబర్ 9, 2023 నుండి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వహించే పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ మరియు సిటీ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో వారు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఈ సేవను పొందేందుకు లబ్ధిదారులు తమ ఆధార్ కార్డ్ మరియు ఇతర చిరునామా రుజువును ఉపయోగించవచ్చు. ఈ పథకం యొక్క ముఖ్యమైన లక్షణం ఏమిటంటే, రాష్ట్రంలో ప్రయాణించే దూరం మరియు ఎన్నిసార్లు ప్రయాణించారు అనే దానిపై ఎలాంటి పరిమితి లేదు. 30 జూన్ 2024 నాటికి, మొత్తం 62.13 కోట్ల మంది మహిళా ప్రయాణికులు మహాలక్ష్మి పథకాన్ని వినియోగించడం వలన రవాణా ఛార్జీలు రూ.2,142.83 కోట్లు ఆదా చేసుకున్నారు.

మహిళలకు అనియంత్రిత చలనశీలతను అందించడం ద్వారా, విద్య, ఉపాధి, ఆరోగ్య సంరక్షణ మరియు ఇతర అవసరమైన సేవలకు వారి ప్రాధాన్యతలను మెరుగుపరచడం ద్వారా వారికి సాధికారతను అందిస్తుంది. రవాణా ఖర్చులను తొలగించడం ద్వారా, ఆర్థిక అడ్డంకులు వారి అవకాశాలను నిరోధించకుండా ఈ పథకం ఉపయోగపడుతుంది. తద్వారా రాష్ట్రంలో అధిక లింగ సమానత్వం మరియు సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహకంగా ఉంటుంది



### 4.3.1.3 హైదరాబాద్‌లోని పట్టణ రవాణా మౌలిక సౌకర్యాలు (అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్)

హైదరాబాద్ మెట్రో రైలు (HMR) హైదరాబాద్ నగరంలో స్థిరమైన రవాణా మార్గాలలో ఒకటి, ఇది మూడు కారిడార్లలో 69 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ప్రతిపాదిత హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్ట్, నగరంలో ఇప్పటికే ఉన్న మెట్రో రైలు వలయంను విస్తరిస్తూ, 5 కారిడార్‌లలో అదనంగా 73 కి.మీ. ఫేజ్-2 కి సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు-DPRలు) తుది దశలో ఉంది. ఫేజ్-2 కారిడార్‌లు నగరంలోని అన్ని దిశలలో సమాన వృద్ధిని ప్రోత్సహించడానికి ప్రణాళికలు చేయబడ్డాయి.

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్, దాని ఖ్యాతి, నిర్మాణ స్థాయి మరియు అనేక ఇతర అంశాలతో పాటు, హైదరాబాద్ యొక్క కొత్త బ్రాండ్ ఇమేజ్‌గా కూడా మారింది. ప్రణాళిక మరియు ప్రయాణీకులను తీసుకెళ్ళే మొత్తం సామర్థ్యం వలన అనేక అవార్డులను గెలుచుకుంది. నగర భవిష్యత్తుకు ఆశాభావంగా మరియు సంతృప్తిగా ఉండబోతున్న ఈ ప్రాజెక్ట్ నగరానికి వరం లాంటిది.

### 4.3.2 హైదరాబాద్ విమానాశ్రయంలో ఎయిర్ ట్రాఫిక్ నమూనాలు

హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా, 2023-24లో 25 మిలియన్ల ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చడమే కాకుండా, దాని కార్యకలాపాలను 67 దేశీయ మరియు 20 అంతర్జాతీయ గమ్యస్థానాలకు విస్తరించింది. హైదరాబాద్ విమానాశ్రయం నుండి మొత్తం 10 దేశీయ మరియు 20 అంతర్జాతీయ విమాన సర్వీసులు నడుస్తున్నాయి, వీటికి అదనంగా ఫ్రాంక్‌ఫర్ట్ మరియు రస్-అల్-ఖైమాకు 2 కొత్త అంతర్జాతీయ మార్గాలు మరియు గోండియా, సేలం, అమృత్‌సర్, గ్వాలియర్, కిషన్‌గఢ్, శివమొగ్గ మరియు సింధు దుంగ్‌లకు 7 కొత్త దేశీయ మార్గాలు అదనంగా చేరాయి

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పెరుగుతున్న ట్రాఫిక్ డిమాండ్‌ను విజయవంతంగా ఎదుర్కొంది. సాధారణ రద్దీ మరియు ఆలస్యాన్ని తగ్గించడానికి ఎయిర్‌పోర్ట్ సహకార నిర్ణయాల సాధనం ఇటీవల హైదరాబాద్ విమానాశ్రయంలో అమలు చేయబడింది. ప్రముఖ ఏవియేషన్ అనలిటిక్స్ సంస్థ, సిరియమ్ ద్వారా 2023లో ప్రపంచ వ్యాప్తంగా మరియు పెద్ద విమానాశ్రయాల విభాగాల్లో సమయపాలనకు గాను హైదరాబాద్ విమానాశ్రయానికి రెండవ స్థానం లభించింది.

**పట్టిక 4.7. హైదరాబాద్ విమానాశ్రయంలో ఎయిర్ ట్రాఫిక్ ధోరణులు.**

| | Segment | Apr 23 to Mar 24 | Apr 22 to Mar 23 | % Increase |
|---|---|---|---|---|
| Passenger Traffic (Millions) | Domestic | 20.83 | 17.58 | 18.49% |
| | International | 4.21 | 3.42 | 23.10% |
| | **Total** | **25.04** | **21** | **19.24%** |
| Air Traffic Movements (Nos.) | Domestic | 1,49,170 | 1,37,640 | 8.38% |
| | International | 27,995 | 22,957 | 21.95% |
| | **Total** | **1,77,166** | **1,60,597** | **10.32%** |
| Cargo (MTs) | Domestic | 71,395 | 67,236 | 6.19% |
| | International | 85,799 | 76,054 | 12.81% |
| | **Total** | **1,57,194** | **1,43,290** | **9.70%** |

Source: GMR Hyderabad International Airport Limited (GHIAL)

## 4.4 సాంకేతిక మౌలిక సదుపాయాలు:

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో సమాచార మరియు సాంకేతిక మౌలిక సదుపాయాలు నిర్ణయాత్మక పాత్రను పోషిస్తున్నాయి. రాష్ట్రం మరియు ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల మధ్య నెట్వర్కుల నిర్మాణంలో (Networks) ఇది కీలకమైనది. ఇది సాంకేతిక పరికరాలు, టెలిఫోన్లు, పత్రికలు, పోస్ట్ లు, వార్తాపత్రికలు మొదలైన వివిధ సమాచార సాధనాలను కలిగి ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం వేగవంతమైన మరియు సమర్థవంతమైన సాంకేతిక సమాచార నెట్వర్కులు నిర్మించడం మరియు సాంప్రదాయిక కమ్యూనికేషన్ సాధనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించింది.

### 4.4.1 డిజిటల్ మౌలిక సదుపాయాలు

ఆధునిక సమాచారం మరియు కమ్యూనికేషన్ సాంకేతికల సమర్థవంతమైన పనితీరు డిజిటల్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంపై ఆధారపడి ఉంటుంది. ఇది టెలికమ్యూనికేషన్ వలయాలు, సర్వర్లు, డేటా సెంటర్లు మొదలైనవాటిని కలిగి ఉంటుంది. ఈ మౌలిక సదుపాయాల ఏర్పాట్లు డిజిటల్ పరివర్తనను ప్రారంభించడంలో మరియు అనుసంధానం మరియు ఉత్పాదకతను పెంచడం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకమైనవి. రాష్ట్ర డిజిటల్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం వివిధ ప్రాజెక్టుల స్థాపనను ప్రోత్సహించింది. భారతదేశపు రెండవ Very Low Frequency (VLF) రాడార్ స్టేషన్ వికారాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తున్నారు, అలాగే పూడూర్ గ్రామ సమీపంలోని దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ప్రభుత్వం 1,174 హెక్టార్ల అటవీ భూమిని భారత నౌకాదళానికి బదిలీ చేసింది. 2027 నాటికి ఈ VLF కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భారత నౌకాదళానికి చెందిన కమ్యూనికేషన్ వ్యవస్థకు సహకారం అందించాలని తెలంగాణ వ్యూహాత్మకంగా ప్రాముఖ్యతను ఇస్తుంది.

### 4.4.2 సాంకేతిక తెలంగాణ

డిజిటల్ ఇండియా ప్రాజెక్టుకు అనుగుణంగా పనిచేసే డిజిటల్ తెలంగాణ కార్యక్రమంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుంది, పౌరులందరికీ తగిన డిజిటల్ సౌకర్యాలను అందించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ప్రభుత్వం ప్రధానంగా డిజిటల్ అవస్థాపనను సృష్టించడం మరియు సమాజంలోని అన్ని వర్గాల వారికి చేరువై అందుబాటు ధరలో ఉండేలా చేయడంపై దృష్టి పెడుతుంది. డిజిటల్ తెలంగాణ కార్యక్రమం కింద వివిధ కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయి. రాష్ట్రంలోని పౌరులకు సేవలను అందించుటకు, రాష్ట్రంలో 13,352 సాధారణ సేవల కేంద్రాలు (CSCలు) డిజిటల్ అక్షరాస్యతను అందిస్తున్నాయి. వీటిలో 8,997 కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో మరియు 4,355 కేంద్రాలు పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాలు రాష్ట్రవ్యాప్తంగా పౌరులకు అవసరమైన ప్రజా వినియోగ సేవలను అందిస్తాయి. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశం 2024 సందర్భంగా హైదరాబాద్‌లో 1000 మంది సభ్యుల అడ్వాన్స్డ్ సెంటర్ ఫర్ డిజిటల్ డిజైన్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఏర్పాటుకు సంబంధించి తెలంగాణ ITE&C విభాగం మరియు సిస్ట్రా గ్రూప్ అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. తెలంగాణ డిజిటలైజేషన్ ప్రణాళికలకు డిజిటల్ కేంద్రం గణనీయంగా దోహదపడుతుంది. 2024లో, తెలంగాణ ప్రభుత్వం కృత్రిమ మేధస్సు (AI) పై దృష్టి సారించి డిజిటల్ తెలంగాణ ప్రాజెక్టును విస్తరించింది. తెలంగాణను AI అభివృద్ధి మరియు ఆవిష్కరణలకు కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో

మరియు సాంకేతిక నిపుణులు, స్థానిక స్టార్టప్‌లు మరియు కొత్త సాంకేతిక కార్యక్రమాలను ఏకీకృతం చేయడం ద్వారా బలమైన AI కమ్యూనిటీని నిర్మించడానికి 3AI కంపెనీతో ఒప్పందంపై సంతకం చేసింది.

### 4.4.3 సాగు బాగు 2.0

సాగు బాగు 2.0 ద్వారా సాగు బాగు ప్రాజెక్టును విస్తరించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. Expression of Interest for Empanelment ను ప్రచురించిన తర్వాత, కార్యక్రమం అమలు కోసం అగ్రిటెక్స్ ఎంప్యానెల్‌మెంట్‌కు సంబంధించిన సాంకేతిక చర్చా సమావేశం ఫిబ్రవరి 2024లో జరిగింది. స్థిరమైన మరియు సమర్థవంతమైన వ్యవసాయ పద్ధతుల కోసం AI- ఆధారిత సాంకేతికతలను అవలంబించడం మరియు వివిధ స్టార్టప్‌లు, PSUలు, ట్రస్ట్ లు మొదలైన వాటి నుండి నిధులను కోరడం ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### 4.4.4 డ్రోన్ ముసాయిదా (Drone Framework)

తెలంగాణ డ్రోన్ సిటీ (TDC) చుట్టూ కేంద్రీకృతమై ఒక శక్తివంతమైన డ్రోన్ వ్యవస్థను తెలంగాణ ప్రభుత్వం దృఢంగా ప్రోత్సహిస్తోంది. ఇది భారతదేశపు ప్రధాన మానవ రహిత వైమానిక వాహన (UAV) పరీక్ష మరియు వ్యాపార కేంద్రంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది.TDC వనరులు మరియు ఉత్తమ పద్ధతులను అవలంభించడం ద్వారా డ్రోన్ వ్యవస్థను ప్రోత్సహిస్తుంది. ఉత్పత్తి అభివృద్ధి మరియు పరీక్ష కోసం రాష్ట్ర-మద్దతుగల మౌలిక సదుపాయాల ద్వారా ప్రోత్సహించబడిన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. అదనంగా, ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ (IFFCO) మరియు మారుత్ డ్రోన్స్ తెలంగాణలో డ్రోన్-ఎ-సర్వీస్‌ను అందించడానికి ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఐదు లక్షల ఎకరాల వ్యవసాయ భూమికి డ్రోన్ సేవలను అందించుటకు మరియు గ్రామీణ వ్యవస్థాపకతను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## 4.5 ప్రగతి వైపు

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వైవిధ్యం మరియు మౌలిక సదుపాయాల పెంపుదల ద్వారా ఆర్థిక వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది. తెలంగాణలో మౌలిక సదుపాయాల రంగం వ్యూహాత్మక పెట్టుబడులపై దృష్టి సారిస్తోంది మరియు స్థిరమైన వృద్ధిని కలిగి ఉండుటకు ప్రణాళికలు చేస్తోంది. అంతర్గత మరియు ప్రాంతీయ సంబంధాలను మెరుగుపరచడానికి రహదారి, రైలు మరియు వాయు రవాణా వ్యవస్థల ఆధునీకరణ మరియు విస్తరణ ద్వారా అనుసంధానమును మెరుగుపరచడం చాలా కీలకం. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక శక్తి ఏకీకరణతో సహా స్థిరమైన అభివృద్ధి పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వబడ్డాయి. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహించడం ద్వారా అదనపు నిధులు మరియు నైపుణ్యాన్ని ఆకర్షించడంతోపాటు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించడం గ్రామీణ ప్రాంతాల్లో జీవన నాణ్యత మరియు ఆర్థిక అవకాశాలను మెరుగుపరుస్తుంది. అధునాతన సాంకేతికతలను సమగ్రపరచడం మరియు సామర్థ్య నిర్మాణంలో పెట్టుబడులు పెట్టడం వల్ల రాష్ట్ర మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడంతోపాటు తెలంగాణను వినూత్నమైన మరియు స్థిరమైన అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపింది.




# Section 5

# పరిశ్రమలు మరియు సేవలు

5.1 పరిశ్రమలు

5.2 సేవలు


50th DAIRY
INDUSTRY CONFERENCE
Indian Dairy Association
Smt. Seema Devi
Thirty Thousand Only
₹ 30,000/-



# ముఖ్యాంశాలు

- తెలంగాణలో, ప్రస్తుత ధరల ప్రకారం 2022-23 (FRE) మరియు 2023-24 (AE) మధ్య ద్వితీయ రంగం 10.1% పెరిగింది. అదే కాలంలో తయారీ ఉప-రంగం 9.6%. వృద్ధి రేటును సాధించింది.
- 2023-24 (AE)కి ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP) లో సేవల రంగం 65.7% వాటాను కలిగి ఉండి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అత్యంత ఆధిపత్య రంగంగా మారింది.
- గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో, దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి రూ.40,232 కోట్ల కొత్త పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇది మునుపటి సంవత్సరం మొత్తానికి దాదాపు రెట్టింపు.
- సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) 2023-24 లో 70.02 MTల బొగ్గును ఉత్పత్తి చేయడం ద్వారా కొత్త మైలురాయిని సాధించడంతో రాష్ట్ర మైనింగ్ రంగం గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది. 2022-23లో ఉత్పతి చేయబడిన 67.14 MTల బొగ్గుతో పోలిస్తే ఇది 4.3% పెరిగింది.
- రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో పురోగతి సాధించేందుకు, పర్యావరణ-పర్యాటక సర్క్యూట్ లు అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంప్రదింపుల కమిటీని ఏర్పాటు చేసింది. విభిన్న సహజ ప్రకృతి దృశ్యాలు మరియు సుసంపన్నమైన జీవవైవిధ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా తెలంగాణను ఒక ప్రముఖ పర్యావరణ పర్యాటక గమ్యస్థానంగా నెలకొల్పడం ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటి వరకు 12 గమ్యస్థానాలను గుర్తించారు.

## 5.1 పరిశ్రమలు

### 5.1.1 పరిచయం

ఒక ప్రాంతం యొక్క ఆర్థికాభివృద్ధికి మరియు శ్రేయస్సుకు పరిశ్రమలు చాలా ముఖ్యమైనవి. పారిశ్రామిక వృద్ధి ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. ఉత్పాదకత మరియు పోటీతత్వాన్ని పెంపొందించే ఆవిష్కరణ మరియు సాంకేతిక పురోగతిని ప్రేరేపిస్తుంది.

దీన్ని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం దేశంలోని ఇతర పారిశ్రామిక రాష్ట్రాలతో సమానంగా రాష్ట్రాన్ని పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నది. రాష్ట్రంలోని MSMEలు, ఎంటర్ ప్రెన్యూర్ షిప్, తయారీ, ఆహార ప్రక్రియ, ఔషధ రంగం, గనుల తవ్వకం మొదలైన పరిశ్రమల యొక్క వివిధ విభాగాలను అభివృద్ధి చేయడానికి మరియు రాష్ట్ర ఎగుమతి సామర్థ్యాన్ని మెరుగుపర్చడానికి ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపట్టడం జరిగింది.

### 5.1.2 రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పారిశ్రామిక రంగం పాత్ర మరియు దాని సహకారం

పారిశ్రామిక రంగం ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉన్నత జీవన ప్రమాణాలు, ఉత్పాదకత పెంపుదల మరియు సమతుల్య ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి కొత్త ఆవిష్కరణలు మరియు సాంకేతికతను అందిస్తుంది. తెలంగాణ పారిశ్రామిక రంగంలో ఔషధ రంగం, బయో టెక్నాలజీ మరియు నానో టెక్నాలజీ వంటి అత్యాధునిక రంగాల మిశ్రమంతో పాటు, వస్త్రాలు, లెదర్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ఖనిజాలు వంటి సాంప్రదాయ రంగాలు ఉన్నాయి.

రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి మరింత ఊతం ఇస్తూ, తెలంగాణను వ్యాపార అనుకూల రాష్ట్రంగా మార్చడం, పెట్టుబడి ప్రాజెక్టులను సులభతరం చేయడానికి ప్రత్యేక విభాగాలను రూపొందించడం, మొదటి తరం పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి వివిధ రకాల ప్రోత్సాహకాలను అందించడం మరియు SC, ST మరియు మహిళల యాజమాన్యంలోని సంస్థలకు అదనపు ప్రోత్సాహకాలు అందించడం వంటి చర్యలను ప్రభుత్వం ప్రారంభించింది.

#### 5.1.2.1 రంగాల వారి సహకారం:

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు పరిశ్రమల రంగం సహకారం స్థిరంగా ఉంది. స్థూల రాష్ట్ర విలువ జోడింపులో (GSVA) సుమారుగా 18% ఉంది. 2023-24(AE) సంవత్సరానికి ఈ సహకారం 18.54%గా ఉంది. ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ GSVAకి పారిశ్రామిక రంగం యొక్క సహకారం 10.1% పెరిగింది. ఇది 2022-23(FRE) లో రూ.2,25,663 కోట్ల నుండి 2023-24(AE)లో రూ.2,48,505 కోట్లకు పెరిగింది.

**పటం 5.1. తెలంగాణ 2023-24 (AE)లో ప్రస్తుత ధరల ప్రకారం పరిశ్రమ రంగానికి GSVAకి పరిశ్రమల ఉప రంగాల సహకారం**



### 5.1.2.2 ఉప రంగాల వృద్ధి

2023-24 ఆర్థిక సంవత్సరంలో, పారిశ్రామిక రంగం దాని ఉప రంగాలలో వైవిధ్యమైన వృద్ధి రేటును ప్రదర్శించింది. గనుల త్రవ్వకం మరియు క్వారీయింగ్ 10.5% గణనీయమైన వృద్ధి రేటును చవిచూడగా, తయారీ రంగం తులనాత్మకంగా 9.6% తక్కువ రేటుతో వృద్ధి చెందింది. ఇది ఉత్పత్తి సామర్థ్యం లేదా మార్కెట్ డిమాండ్‌లో కొన్ని సవాళ్లను సూచిస్తుంది. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా మరియు ఇతర వినియోగ సేవల ఉపరంగం 10.3% వృద్ధి రేటును సాధించింది. అలాగే, నిర్మాణరంగం 10.9% రేటుతో బలమైన వృద్ధిని ప్రదర్శించింది.

**పటం 5.2. ప్రస్తుత ధరలలో పారిశ్రామిక రంగానికి ఉప రంగాల సహకారం(%): 2022-23 (FRE) మరియు 2023-24 (AE)**




Source: Directorate of Economics and Statistics, Government of Telangana

### 5.1.3 ఉపాధి సహకారం

పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (PLFS) త్రైమాసిక అధికారిక నివేదిక ప్రకారం జనవరి నుండి మార్చి 2024 వరకు, భారతదేశంలోని పట్టణ శ్రామిక శక్తిలో 32.0% మంది (15 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గలవారు) ద్వితీయ రంగంలో పనిచేస్తున్నారు. ఇందులో గనుల త్రవ్వకం మరియు క్వారీలు ఉన్నాయి. తెలంగాణలో, ఇదే కాలంలో ద్వితీయ రంగంలో మొత్తం శ్రామికశక్తిలో మూడింట ఒక వంతు (29.8%) తక్కువ మంది ఉన్నారు.

**పటం 5.3. ద్వితీయ రంగం లో పనిచేసే శ్రామికుల శాతం (15 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు) (మైనింగ్ మరియు క్వారీతో సహా)**




Source: Periodic Labour Force Survey (PLFS)

### 5.1.4 రాష్ట్రంలో పరిశ్రమల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు

#### 5.1.4.1 తెలంగాణ-పారిశ్రామిక ప్రాజెక్ట్ ఆమోదం మరియు స్వయం-ధృవీకరణ వ్యవస్థ (TG-iPASS)

పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడానికి మరియు తెలంగాణను ఒక ప్రాధాన్య పెట్టుబడి గమ్యస్థానంగా ఉంచడానికి, రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక ప్రాజెక్ట్ ఆమోదం మరియు స్వయం-ధృవీకరణ వ్యవస్థ (TG-iPASS)ను అమలు చేసింది. ఈ వ్యవస్థ వ్యవస్థాపకులు స్వయం-ధృవీకరణ ఆధారంగా నిర్దిష్ట సమయ పరిమితుల్లో ఒకే సమయంలో అవసరమైన అన్ని అనుమతులను పొందేందుకు అనుమతిస్తుంది. స్వయం-ధృవీకరణను సమర్పించిన తర్వాత మెగా ప్రాజెక్ట్లు దానంతటవే అనుమతులను పొందుతాయి. దరఖాస్తుదారులందరూ ఈ పథకం కింద అనుమతులు పొందేందుకు అర్హులు. అదనంగా, నిర్ణీత గడువులోగా అనుమతులు మంజూరు చేయడంలో విఫలమైన అధికారులకు అపరాధ రుసుము కూడా విధించే వ్యవస్థ కూడా ఉంది.

2023-24 సంవత్సరంలో, రూ.28,126 కోట్ల పెట్టుబడితో మొత్తం 2677 యూనిట్లు మరియు 84,929 ఉద్యోగాల ఉపాధి అవకాశాలు ఆమోదించబడ్డాయి. TG-iPASS దేశవ్యాప్తంగా ఎంతో ప్రశంసలు అందుకుంది మరియు సులభతరంగా అనుమతులు పొందేందుకు ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని ఉత్తమ పద్ధతుల్లో ఒకటిగా భారత ప్రభుత్వం గుర్తించింది. 2023-24 సంవత్సరానికి సంబంధించిన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

**పట్టిక 5.1. 2023-24 సంవత్సరానికి TG-iPASS వివరాలు**

| | |
|---|---|
| Total units approved (Nos.) | 2,677 |
| Proposed investment (crore) | Rs. 28,126 |
| Projected Employment (Nos.) | 84,929 |
| Units in Operation (Nos.) | 1,348 |
| Investment for Operational Units (crore) | Rs. 5,664.75 |
| Employment from Operational Units (Nos.) | 32,502 |

#### 5.1.4.2 తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ అడ్వాన్స్మెంట్ (T-IDEA)

తెలంగాణ ప్రభుత్వం T-IDEA ప్రోత్సాహక పథకం కింద వ్యాపారాలకు అనేక రకాల ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఈ ప్రోత్సాహకాలలో పెట్టుబడి రాయితీలు, భూమి ధర, స్టాంప్ డ్యూటీ, SGST, విద్యుత్ శక్తి ఖర్చు తిరిగి చెల్లింపులు, పావలా వడ్డీ (తక్కువ వడ్డీ రేటు) మరియు అనేక ఇతర ప్రోత్సాహకాలు ఉన్నాయి. రూ.200 కోట్లు మరియు అంతకంటే ఎక్కువ పెట్టుబడితో యూనిట్లు లేదా 1000 మంది కంటే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే యూనిట్లుగా నిర్వచించబడిన మెగా ప్రాజెక్ట్ లతో సహా వివిధ రకాల ప్రాజెక్ట్లకు ప్రభుత్వం అనుకూలమైన ప్రోత్సాహకాలను అందిస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి, T-IDEA పథకం కింద మొత్తం రూ.345.98 కోట్లతో 2239 క్లెయిమ్లు ఆమోదించబడ్డాయి.

### 5.1.4.3 తెలంగాణ స్టేట్ ప్రోగ్రామ్ ఫర్ రాపిడ్ ఇంక్యూబేషన్ ఆఫ్ దళిత్ ఎంటర్ ప్రెన్యూర్స్ (T-PRIDE)

టి - ప్రైడ్ ప్రత్యేకంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మహిళలు మరియు దివ్యాంగులు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తుంది. పారిశ్రామిక పార్కులలో పారిశ్రామిక ప్లాట్ల ప్రాధాన్యత కేటాయింపు, ప్రత్యక్ష నిధులు మరియు మార్జిన్ మనీ, భారీ పరిశ్రమలతో ఉప-ఒప్పందాలను ఏర్పాటు చేయడం, అదనపు పెట్టుబడి రాయితీలు మరియు గుత్తేదారుల సమూహాన్ని సృష్టించడం వంటివి ఇందులో ఉన్నాయి. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కూడా అందించబడతాయి.

2023-24 సంవత్సరంలో 2211 మంది SC పారిశ్రామికవేత్తలకు రూ.121.72 కోట్లు, 4800 మంది ST పారిశ్రామికవేత్తలకు రూ.280.18 కోట్లు, 196 PHC పారిశ్రామికవేత్తలకు రూ.13.43 కోట్లు T-PRIDE పథకం కింద మంజూరు చేశారు.

### 5.1.4.4 తెలంగాణలో ప్రధాన పెట్టుబడులు - 2024

తెలంగాణ తన పారిశ్రామిక రంగంను విస్తరించడానికి మరియు మరింత వైవిధ్యభరితమైన విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి తమిళనాడు మరియు కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడుతోంది. మొత్తం పెట్టుబడులు రూ.220 బిలియన్లు (US$2.64 బిలియన్)తో 2024లో మూడు భారీ పరిశ్రమలు తెలంగాణలో యూనిట్లను స్థాపించడానికి తమ నిర్ణయాన్ని ప్రకటించాయి.

- JSW ఎనర్జీ యొక్క విభాగం అయిన JSW నియో ఎనర్జీ, రాష్ట్రంలో రూ.90 బిలియన్ల పెట్టుబడితో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌ను స్థాపించాలనే నిర్ణయాన్ని ప్రకటించింది.
- GODI India Pvt Ltd ఐదు సంవత్సరాలలో రూ.80 బిలియన్ల పెట్టుబడితో లిథియం మరియు సోడియం-అయాన్ బ్యాటరీలలో ప్రత్యేకత కలిగిన గిగా-స్కేల్ సంస్థలు మరియు సంబంధిత సాంకేతికతల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంది.
- రాష్ట్రంలో రూ.52 బిలియన్ల పెట్టుబడితో సమాచార కేంద్రాలను నిర్మించేందుకు Web Works ప్రణాళికలు సిద్ధం చేసింది.

### 5.1.5 MSMEలు

సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు (MSMEలు) తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయి, గణనీయమైన ఆర్థిక వృద్ధిని, ఉపాధి కల్పన మరియు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయి. రాష్ట్ర GDP మరియు ఎగుమతులకు గణనీయంగా దోహదపడతాయి. విస్తృతమైన ఉపాధి అవకాశాలను కూడా అందిస్తాయి. ముఖ్యంగా గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాలలో వలసలను నిరోధించడంలో తోడ్పాటును అందిస్తాయి. దీనిని గుర్తించిన ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని MSME క్లస్టర్‌లను ఏర్పాటు చేయడం ద్వారా పారిశ్రామిక రంగం వృద్ధిని పెంచేందుకు గణనీయమైన చర్యలు చేపట్టింది. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కార్పొరేషన్ (TGIIC) రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి ఉన్న కంపెనీలకు అనుగుణంగా భూమిని గుర్తించి, అభివృద్ధి చేస్తోంది. పారిశ్రామికవేత్తలను ఆకర్షించడానికి MSMEల కోసం దాదాపు 70% భూ కేటాయింపులతో ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌలిక సదుపాయాలను సృష్టించడంపై దృష్టి సారించింది.

2020-21 మరియు 2023-2024 మధ్య తెలంగాణలో మొత్తం 9,21,883 MSME యూనిట్లు

నమోదు కాబడినవి. ఈ కాలవ్యవధిలో నమోదైన మొత్తం యూనిట్లలో 1,90,669 తయారీ రంగం కింద నమోదు కాగా, 7,31,214 యూనిట్లు సేవా రంగం కింద నమోదయ్యాయి. మొత్తం MSME లలో 8,92,147 సూక్ష్మ-సంస్థలు, 26,708 చిన్న-సంస్థలు మరియు 3,028 మధ్య తరహా సంస్థలు (UDYAM పోర్టల్‌లో చూపిన ప్రకారం) నమోదు కాబడినవి.

### 5.1.6 We-Hub (మహిళా వ్యాపారవేత్తల కేంద్రం)

మహిళా పారిశ్రామికవేత్తల కేంద్రం (WE-హబ్) అనేది మహిళా వ్యవస్థాపకతను ప్రోత్సహించే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఒక వినూత్న వేదిక. WE-Hub సామాజిక ఆర్థిక రంగాల్లో మహిళల వ్యవస్థాపకతను ప్రజాస్వామ్యీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభావవంతమైన పరివర్తనలు మరియు ఆవిష్కరణల ద్వారా, ముఖ్యంగా రెండవ మరియు మూడవ నగరాల్లో మహిళలకు ఆదర్శప్రాయమైన, అమలు చేయడానికి మరియు స్ఫూర్తిని పొందేందుకు ఇది ఒక ఆకాంక్షాత్మక స్థలం. WE-Hub మహిళా వ్యాపారవేత్తలకు వనరుల యొక్క సహాయక సంఘాన్ని సృష్టించడానికి ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు, కార్పొరేషన్లు, విద్యాసంస్థలు మరియు అంతర్జాతీయ సంస్థల వ్యవస్థను నిర్మిస్తుంది. ఈ చొరవ ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు సాంకేతిక, ఆర్థిక, ప్రభుత్వ మరియు విధాన మద్దతును ప్రారంభించడానికి, ఎదుగుదలకి, నిలకడగా మరియు వేగవంతం చేయడానికి తోడ్పాటు అందిస్తుంది. ప్రస్తుతం, దాదాపు 6377 ఆవిష్కరణలు మరియు చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు (SMEలు) సుమారు 122 మంది భాగస్వాములతో WE-హబ్‌లో భాగంగా పనిచేస్తున్నాయి. 88 ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టబడ్డాయి మరియు 76% ఆవిష్కరణలు 2 సంవత్సరాల మనుగడ రేటును కలిగి ఉన్నాయి. WE-Hub ఇప్పటి వరకు 7829 వొడంబడికలు మరియు జోక్యాలను చేసి దాదాపు రూ.178 కోట్ల నిధులు సేకరించబడ్డాయి.

WE-Hub కింద, తెలంగాణ ప్రభుత్వం మహిళలు, అల్ప సంఖ్యాక సంఘాలు మరియు LGBTQIA+ సంఘాలలో వ్యవస్థాపకత మరియు వ్యవస్థాపక స్ఫూర్తికి మద్దతు ఇవ్వడానికి ముందస్తు కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఇటువంటి కార్యక్రమాలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి మరియు మరింత స్పష్టమైన ఫలితాలను సాధించడానికి వీలు కల్పిస్తాయి. WE-Hub ఆస్ట్రేలియన్ దౌత్యవేత్త కార్యాలయ సహకారంతో Start-X అనే ముందస్తు కార్యక్రమాలను రూపొందించింది.ముందస్తు కార్యక్రమాలు 62% విజయవంతమైన అభివృద్ధి రేటును కలిగి ఉన్నాయి.

### 5.1.7 తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కార్పొరేషన్ (TGIIC)

తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కార్పొరేషన్ (TGIIC) మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం మరియు సంభావ్య వృద్ధి కేంద్రాలను గుర్తించడం ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించడం మరియు ఇతర కార్యక్రమాలు వేగవంతమైన అనుమతులను సులభతరం చేయడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణను రోల్ మోడల్‌గా మార్చడం దీని యొక్క లక్ష్యం. చొరవ కింద, TGIIC ప్లాట్లు/షెడ్లు, రోడ్లు, డ్రైనేజీ, నీరు, విద్యుత్ మరియు ఇతర సౌకర్యాలను అందించడం ద్వారా పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తుంది. అదనంగా, పారిశ్రామిక మండలాలకు సమీపంలో కార్మికులకు

గృహాలు, రవాణా మరియు ఇతర సౌకర్యాలు వంటి సామాజిక మౌలిక సదుపాయాలను అందించడంపై కూడా దృష్టి సారిస్తుంది. కార్పొరేషన్ పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం విధానములో ప్రాజెక్ట్‌లను కూడా తీసుకుంటుంది.

### 5.1.8 చేనేత మరియు మరమగ్గాలు

చేనేత వస్త్రాలను కేంద్ర దశకు తీసుకురావాలనే లక్ష్యంతో, తెలంగాణ ప్రభుత్వం దేశ నైపుణ్య వారసత్వంకు గణనీయమైన సహకారం అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పోచంపల్లి ఇకత్, గద్వాల్ పత్తి, పట్టు & సికో చీరలు, నారాయణపేట పత్తి మరియు పట్టు చీరలు, వరంగల్ డర్రీలు, కరీంనగర్ బెడ్ షీట్‌లు & గృహోపకరణాలు మరియు దుబ్బాకలోని గొల్లభామ చీరల జాతి డిజైన్‌లు మరియు నమూనాలు మన రాష్ట్ర చేనేత నైపుణ్యాలను ప్రదర్శిస్తాయి. అనుబంధ కార్మికులతో సహా మొత్తం 35,926 మంది చేనేత కార్మికులు పని చేయుచున్నారు. అదనంగా, రాష్ట్రంలో 43,455 మరమగ్గాలు, 527 నేతకార్మికుల సహకార సంఘాల క్రింద నిర్వహించబడుతున్నాయి. ఇందులో పత్తి-259, పట్టు-40, ఉన్ని-35, మరమగ్గాలు-78 గార్మెంట్స్/ టైలర్స్-115 మరియు ఇతర సంఘాలు ఉన్నాయి.

#### ప్రభుత్వ చొరవలు

చేనేత రంగ అభివృద్ధికి తన లక్ష్యాన్ని సాకారం చేసేందుకు, తెలంగాణ ప్రభుత్వం చేనేత రంగంలో ఉత్పత్తి మరియు క్రయవిక్రయాలను మెరుగుపరచడానికి మరియు వ్యక్తిగత నేత కార్మికులకు మాత్రమే కాకుండా మొత్తం రంగానికి గరిష్ట ప్రయోజనాలను పెంపొందించడానికి చేనేత రంగంలో కొత్త సాంకేతికతను అనుసరించే సంస్కృతిని పెంపొందిస్తుంది. ఈ దిశలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు తన వివిధ ప్రధాన పథకాల క్రింద కొన్ని మైలురాళ్లను సాధించింది. ఈ విజయాలు:

#### జియో-ట్యాగింగ్

చేనేత కార్మికుల మరమగ్గాలకు జియో ట్యాగ్ చేసి ప్రత్యేక డిజిటల్ కోడ్‌ను కేటాయించారు. ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (DBT) ద్వారా నిజమైన నేత కార్మికులకు సంక్షేమ పథకాలు మరియు ప్రత్యక్ష ప్రయోజనాలను పారదర్శకంగా అమలు చేయడానికి ఈ సమాచారం ఉపయోగించబడుతుంది. ప్రస్తుతం జియో ట్యాగ్ చేయబడిన 22,529 చేనేత మగ్గాలు మరియు 43,455 మరమగ్గాలు ఉన్నాయి.

#### టి-నేతన్న యాప్

మరమగ్గాల యూనిట్ యజమానులు మరియు కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకోవడానికి మరియు పరిష్కరించడానికి T-Nethanna యాప్ కీలకమైన సహాయాన్ని అందిస్తూ ఒక ముఖ్యమైన విజయంగా నిలిచింది. జూన్ 2024 నాటికి, చేనేత వర్గం కింద 20,612 మంది నేత కార్మికులు, 16,698 మంది కార్మికులు మరియు 32 మంది మాస్టర్ నేత కార్మికులు, 4361 ఆసామి, 931 మరమగ్గాల నేతన్న, మరమగ్గాల వర్గం కింద 6265 మంది అనుబంధ కార్మికులు వివిధ ప్రయోజనాల కోసం ఈ యాప్ ఉపయోగించడం జరిగింది.

#### చేనేత మిత్ర

ఈ పథకం కింద, దరఖాస్తు చేసుకున్న అర్హులైన నేతన్నలకు 50% సబ్సిడీని అందుకుంటారు (రాష్ట్ర ప్రభుత్వం నుండి 40% మరియు కేంద్ర ప్రభుత్వం

[1] https://tsht.telangana.gov.in/HNDM/Views/PubDashboard.aspx

నుండి 10%). చేనేత కార్యకలాపాల ఆచరణీయత మరియు లాభదాయకతను నిర్ధారిస్తూ చేనేత కార్మికుల జీవనోపాధిని పెంచడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. 2023-2024లో రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు నెలకు రూ.3000 తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని సవరించింది. ఇదే కాలంలో 10220 మంది నేత కార్మికులకు కలిపి మొత్తం రూ.13.18 కోట్లు అందచేయదమైనది. పథకంలో భాగంగా సెప్టెంబర్ మరియు అక్టోబర్ 2023లో 32572 మంది లబ్ధిదారులకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (DBT) ద్వారా రూ.3.99 కోట్లు పంపిణీ చేయబడింది.

## నేతన్న బీమా

ఈ పథకం కింద, రాష్ట్ర ప్రభుత్వం చేనేత సంఘంలోని అర్హులైన సభ్యులకు భీమా పాలసీని అందిస్తుంది. ప్రారంభంలో 18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులను ఈ భీమా సౌకర్యాన్ని వర్తింప చేయగా, తదుపరి 2023-24లో గరిష్ట వయోపరిమితి 65 సంవత్సరాలకు పొడిగించబడింది. 2023-24లో మొత్తం 36777 మంది వ్యక్తులకు భీమా పాలసీ వల్ల లభించే భద్రతా పరిమితికి అర్హులుగా గుర్తించబడ్డారు. అదే సమయంలో, దురదృష్టవశాత్తూ 92 మంది నేత కార్మికులు మరణించిన సందర్భంలో ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున భీమా సొమ్ము వారి కుటుంబ సభ్యులకు అందచేయబడినది.

## నేతన్నకు చేయూత పథకం

తెలంగాణ ప్రభుత్వం 'నేతన్నకు చేయూత' పథకం కింద చేనేత కార్మికులకు వారి వేతనంలో 8% కంటే రెట్టింపు మొత్తాన్ని పొదుపు ఖాతాలో జమ చేయడం ద్వారా సామాజిక భద్రతను అందిస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, 36133 నేత కార్మికులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర వెనుకబడిన కులాల మహిళలకు ప్రాధాన్యతనిస్తూ, రూ.49.50 కోట్ల రాష్ట్ర సహకారం పొందారు.

## ఘట్టుప్పల్ మరియు తేరట్పల్లి రాష్ట్ర క్లస్టర్లు.

2023-24 ఆర్థిక సంవత్సరంలో, తెలంగాణ ప్రభుత్వం 650 మంది నేత కార్మికులను ఆదుకోవడానికి నల్గొండ జిల్లాలోని ఘట్టుప్పల్ మరియు తేరట్పల్లిలో రెండు క్లస్టర్‌లను ఆమోదించింది. చేనేత కార్మికులకు 493 ఇనుప చట్రం మగ్గాలు అందించేందుకు రూ.77.65 లక్షలు కేటాయించారు.

### 5.1.9 వస్త్రాలు

తెలంగాణ చాలా కాలంగా అధిక నాణ్యమైన, పొడవైన పత్తి ఉత్పత్తికి ప్రసిద్ధి చెందింది. దాదాపు 5 మిలియన్ బేల్స్ (భారతదేశ ఉత్పత్తిలో 15%) వార్షిక ఉత్పత్తితో దేశంలో అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే 3వ రాష్ట్రంగా నిలిచింది. పోచంపల్లి ఇకత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీలు వంటి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కళాత్మక నేత తెలంగాణలోనే రూపొందించారు. అయినప్పటికీ, వస్త్ర మరియు చేనేత రంగ కళాకారులు అధునాతన సాంకేతికతలతో అనుసంధానం లేకపోవడం, కాలం చెల్లిన చేనేత సాంకేతిక పరిజ్ఞానం, తగినంత రుణ మద్దతు, మధ్యవర్తులపై ఆధారపడటం మరియు ఉత్పత్తుల వైవిధ్యం లేకపోవడం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి, తెలంగాణ ప్రభుత్వం వరంగల్‌లోని కాకతీయ సమీకృత మెగా టెక్స్ టైల్ పార్కుతో సహా కొత్త వస్త్ర మరియు దుస్తుల పార్కులను అభివృద్ధి చేయడం ద్వారా అధిక-నాణ్యత మౌలిక సదుపాయాల కోసం పెట్టుబడి పెడుతోంది. అదనంగా, ప్రస్తుత తెలంగాణ వస్త్ర మరియు దుస్తుల

పాలసీ (T-TAP) క్రింద బాగా శిక్షణ పొందిన మానవశక్తిని మరియు ప్రోత్సాహకాల యొక్క ఆకర్షణీయమైన ప్యాకేజీని అందిస్తుంది.

### 5.1.9.1 తెలంగాణ టెక్స్ టైల్ అండ్ అపెరల్ పాలసీ (T-TAP)

తెలంగాణ టెక్స్ టైల్ అండ్ అపెరల్ పాలసీ (T-TAP) తెలంగాణను వస్త్ర మరియు దుస్తుల పరిశ్రమకు ప్రముఖ కేంద్రంగా మార్చడానికి ఒక సమగ్ర పాలసీ. ఇది జిన్నింగ్ మరియు స్పిన్నింగ్ నుండి నేత, అద్దకం మరియు వస్త్రాల వరకు మొత్తం విలువ గొలుసుపై దృష్టి పెడుతుంది. ఈ పాలసీ మూలధన సహాయం, వడ్డీ రాయితీలు, విద్యుత్ సుంకం సబ్సిడీలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి మద్దతుతో సహా అనేక రకాల ప్రోత్సాహకాలను అందిస్తుంది. అదనంగా ఈ పాలసీ, శిక్షణ పొందిన శ్రామికశక్తిని నిర్ధారించడానికి నైపుణ్య అభివృద్ధి మరియు సామర్థ్య నిర్మాణాన్ని పెంపొందిస్తుంది. T-TAP కింద ఉన్న ముఖ్య ప్రాజెక్టులలో కాకతీయ వ్యవస్థీకృత మెగా టెక్స్ టైల్ పార్కు మరియు సిరిసిల్లలో వస్త్ర మరియు దుస్తులపార్కులు ఉన్నాయి, ఇవి అత్యాధునిక సౌకర్యాలను అందించడం మరియు గణనీయమైన పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2023-24లో 46 వివిధ ప్రోత్సాహకాలు అందించుటకు రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేసి రూ.181.81 కోట్లు ఆమోదించారు.

### 5.1.10 హస్తకళలు

తెలంగాణ ప్రతి జిల్లా బిద్రీ క్రాఫ్ట్స్, బంజారా సూది నైపుణ్యం, డోక్రా లోహపు నైపుణ్యం, పెంబర్తి ఇత్తడి, పోచంపల్లి చేనేత, నిర్మల్ బొమ్మలు మరియు పెయింటింగ్‌లు, కాంస్య కాస్టింగ్‌లు, లక్క సామాను మరియు వెండి వంటి ప్రత్యేకమైన సాంప్రదాయ కళలు మరియు హస్తకళలకు ప్రసిద్ధి చెందింది. ఈ సాంస్కృతిక వారసత్వం రాష్ట్రానికి గర్వకారణం. తెలంగాణ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్, తెలంగాణ హస్తకళలు మరియు చేతి పనులకు ప్రాతినిధ్యం వహిస్తున్న అధికారిక బ్రాండ్ అయిన గోల్కొండ హస్తకళల ద్వారా మద్దతునిస్తూ మరియు ప్రచారం చేస్తుంది. కార్పొరేషన్ రాష్ట్రవ్యాప్తంగా హస్తకళలపై ఆధారపడిన ప్రజల అభివృద్ధి, అమ్మకాలు మరియు వారి సంక్షేమాన్ని కూడా నిర్ధారిస్తుంది.

### 5.1.10.1 తెలంగాణ తోలు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (TGLIPC Ltd)

తెలంగాణ తోలు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ వివిధ ప్రభుత్వ శాఖలకు పాదరక్షలు మరియు ఇతర తోలు ఉత్పత్తులను తయారు చేసి సరఫరా చేస్తుంది. TGLIPC అనేక ప్రభుత్వ విభాగాల మరియు ఏజెన్సీల డిమాండ్‌లను తీర్చడానికి శిక్షణను అందించడం మరియు అమ్మకపు కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా తోలు పరిశ్రమను ప్రోత్సహించడం మరియు నైపుణ్యాల నవీకరణలను మెరుగుపరచాలని భావిస్తోంది. TGLIPC మార్చి 2024లో పాదరక్షల డిజైన్ & అభివృద్ధి సంస్థ (FDDI)తో MOU సంతకం చేసింది. కన్సల్టెన్సీ, డిజైన్, R&D ప్రాజెక్టులు, నైపుణ్యం అభివృద్ధి మరియు శిక్షణా కార్యక్రమాలు వంటివి సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

### 5.1.10.2 తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (TGTPC Ltd)

TGTPC అనేది ప్రభుత్వ శాఖలు మరియు బహిరంగ విపణిల కోసం ప్రోత్సాహక కార్యకలాపాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు గోల్కొండ బ్రాండ్ నోట్ పుస్తకాలు మరియు ఇతర కాగితపు ఉత్పత్తుల

తయారీ మరియు విక్రయాల ద్వారా బాహ్య వాణిజ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించిన వాణిజ్య ప్రోత్సాహక సంస్థ. గోల్కొండ బ్రాండ్ పుస్తకాలు మరియు సాదా తెల్ల కాగితాల తయారీ, రవాణ సౌకర్యాలను ఏర్పాటు చేయడం, MSME పనితీరును పెంపొందించడానికి వాణిజ్యాన్ని ప్రోత్సహించడం మరియు ఒక జిల్లా - ఒక ఉత్పత్తి భావనకు మద్దతుగా మేక్ ఇన్ ఇండియా చొరవ కోసం రాయదుర్గ్‌లో యూనిటీ మాల్‌ను ఏర్పాటు చేయడం వంటి కీలక ప్రాధాన్యతలు ఉన్నాయి. 2023-24కి గాను TGTPC గోల్కొండ బ్రాండ్ నోట్ పుస్తకాలను అమ్మడం ద్వారా రూ.130 కోట్ల విక్రయాలను సాధించింది.

### 5.1.11 లైఫ్ సైన్సెస్ అండ్ ఫార్మస్యూటికల్స్

జీవ శాస్త్రం మరియు ఔషధాల పరిశ్రమలకు తెలంగాణ ప్రధాన కేంద్రంగా ఉంది. భారతదేశం యొక్క ఔషధ ఉత్పత్తులలో మూడింట ఒక వంతు ఉత్పత్తి చేస్తూ దేశ ఔషధ ఎగుమతుల్లో ఐదవ వంతుకు దోహదం చేస్తుంది. 2023-24లో తెలంగాణ రాష్ట్రం మొత్తం ఎగుమతులలో 32% వాటాతో రూ.36,893 కోట్ల విలువగల ఔషదాలు అతిపెద్ద ఎగుమతి అయిన సరుకుగా నిలిచింది. 100 దేశాలకు ఔషధ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి దారితీసే వ్యూహాత్మక కార్యక్రమాలు, విధానాలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా రాష్ట్రం అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. తెలంగాణలో భారత్ బయోటెక్ మరియు బయోలాజికల్ E వంటి సంస్థలతో కోవిడ్-19 మహమ్మారి సమయంలో కీలక పాత్ర పోషిస్తున్న టీకా ఉత్పత్తిలో కూడా అగ్రగామిగా ఉంది.

భారతదేశంలో అతిపెద్ద R&D క్లస్టర్ అయిన జీనోమ్ వ్యాలీ, 200 బయోటెక్ కంపెనీలు మరియు భారతదేశంలోని ఐదు ప్రముఖ టీకా తయారీదారులలో నాలుగు “వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్”గా మార్గాన్ని పొందుతోంది. హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (IICT), సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (CCMB) మరియు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (NIPER) వంటి ప్రతిష్ఠాత్మక పరిశోధనా సంస్థలు ఉన్నాయి. నగరం ICMRచే ఆమోదించబడిన ప్రారంభ RT-PCR కిట్‌లలో ఒకటి మరియు హైదరాబాద్‌లో ఉన్న భారత్ బయోటెక్ ద్వారా ప్రారంభించబడిన మొదటి స్వదేశీ కోవిడ్-19 టీకాను కూడా అభివృద్ధి చేసింది.

బయోఫార్మా హబ్ (బి-హబ్) అనేది జీనోమ్ వ్యాలీలో ఒక మూలస్తంభం, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం జీవ ఔషద స్థాయిని పెంచె సదుపాయాన్ని స్థాపించడానికి ప్రముఖ జీవ శాస్త్రం కంపెనీ అయిన సైటివాతో సహకరిస్తుంది. అదనంగా, రూ.2,000 కోట్ల పెట్టుబడితో జీనోమ్ వ్యాలీ రెండో దశను ప్రభుత్వం ఆవిష్కరించింది. మొత్తం ఒక లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో పది ఫార్మా గ్రామాలను స్థాపించడం, 5 లక్షల ఉద్యోగాలు మరియు వ్యవస్థాపక అవకాశాలను సృష్టించడం వంటి ప్రణాళికలు కూడా సిద్ధం చేయబడినవి. ఈ కార్యక్రమాలు అన్ని కూడ రాష్ట్ర GDP, ఉపాధి రంగం మరియు ఆదాయాన్ని గణనీయంగా పెంపొందించు కొనుటకు ప్రోత్సాహకరంగా ఉన్నాయి.

### 5.1.12 వైద్య పరికరాల పార్క్

హైదరాబాద్‌లోని సుల్తాన్‌పూర్‌లో ఉన్న వైద్య పరికరాల పార్క్ వైద్య పరికరాలకు భారతదేశంలో అతిపెద్ద కేంద్రంగా నిలుస్తుంది. ఈ మార్గదర్శక ప్రాజెక్ట్‌లో 55 కంటే ఎక్కువ కంపెనీలు తమ R&D మరియు తయారీ యూనిట్లను స్థాపించాయి. ఈ వ్యూహాత్మక వృద్ధి రంగం 1000 కంటే ఎక్కువ

ఖచ్చితత్వ ఇంజనీరింగ్ SMEలు మరియు 6000 కంటే ఎక్కువ ప్లాస్టిక్ తయారీదారులచే పూర్తి చేయబడింది. ఈ పార్క్ ఇంజనీరింగ్ మరియు ఔషధంపై దృష్టి కేంద్రీకరించిన విద్యా పరిశోధన మరియు శిక్షణా కేంద్రాలతో సహా అనేక ప్రతిభ పాఠవాలు గల కేంద్రంగా ఉంది. ఇతర రాష్ట్రాల విజ్ఞప్తులకు అనుగుణంగా లేదా అంతకు మించిన పోటీ ప్రోత్సాహక నిర్మాణాలను అందించడం ద్వారా ఈ ప్రదేశాన్ని ప్రాధాన్యత ఎంపికగా మార్చడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

### 5.1.13 ఆహార ప్రక్రియ (Food Processing)

తెలంగాణలో ఆహార ప్రక్రియ పరిశ్రమ వేగవంతమైన అభివృద్ధిని సాధించింది. ప్రకృతి వైపరీత్యాల నుండి నష్టాలను తగ్గించడం ద్వారా మరియు ఉత్పత్తులకు న్యాయమైన నష్టపరిహారాన్ని అందించడం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది. ముఖ్యంగా, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ తాలూకాలో అతిపెద్ద ఐస్ క్రీం తయారీ యూనిట్ ని Hatsun's Venture సంస్థ నిర్వహిస్తోంది. రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న తడి మొక్కజొన్న మిల్లింగ్ ప్లాంట్లు, ఎగుమతి ఆధారిత జీగట మరియు మిరప ప్రక్రియ యూనిట్లు ఉన్నాయి. తెలంగాణ ప్రత్యేక ఆహార ప్రక్రియ జోన్ల ఏర్పాటు పెద్ద ఎత్తున క్లస్టర్ల ద్వారా ఈ రంగానికి మరింత ఊతమిచ్చింది. తెలంగాణలో ఆహార పార్కుల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు పెంచడం ద్వారా మరిన్ని ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ వ్యవసాయ రంగం పశువులు, కోళ్ళ మరియు నూనె ఉత్పత్తితో పాటు పటిష్టమైన పురోగమన పథంలో ఉంది. పసుపు మరియు తీపి నిమ్మ ఉత్పత్తిలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉంది మరియు మిరప ఉత్పత్తిలో మూడవ స్థానంలో ఉంది. అదనంగా, తెలంగాణ ఆహార సాంకేతికతకు అంకితమైన పది ప్రభుత్వ శిక్షణా సంస్థలను కలిగి ఉంది. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయాన్ని దృష్టిలో ఉంచుకుని, వ్యవసాయ కార్యకలాపాలలో విలువ జోడింపు మరియు స్థిరత్వాన్ని పెంపొందించడానికి ఆహార ప్రక్రియ రంగం అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చింది.

**పట్టిక 5.2. తెలంగాణలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు***

| Sl. No | Name of Unit | Mandal | District |
|---|---|---|---|
| 1 | TGIIC Industrial Area | Zaheerabad | Sangareddy |
| 2 | TGIIC Industrial Area | Chegunta | Medak |
| 3 | TGIIC Industrial Area | Choutuppal | Yadadri Bhuvanagiri |
| 4 | TGIIC Industrial Area | Nanganoor | Siddipet |
| 5 | TGIIC Industrial Area | Siddipet | Siddipet |
| 6 | TGIIC Industrial Area | Kumuravelli | Siddipet |
| 7 | TGIIC Industrial Area | Lingala Ghanpur | Jangaon |
| 8 | TGIIC Industrial Area | Thangalapally | Rajanna Sircilla |
| 9 | TGIIC Industrial Area | Ghambiraopet | Rajanna Sircilla |
| 10 | TGIIC Industrial Area | Velgatoor | Jagtial |
| 11 | TGIIC Industrial Area | Karimnagar | Karimnagar |

| Sl. No | Name of Unit | Mandal | District |
|---|---|---|---|
| 12 | TGIIC Industrial Area | Narsampet | Warangal |
| 13 | TGIIC Industrial Area | Kuravi | Mahabubabad |
| 14 | TGIIC Industrial Area | Velpur | Nizamabad |
| 15 | TSHD Industrial Area | Dundigal Gandimaisamma | Medchal |
| 16 | TGIIC Food Park | - | Khammam |
| 17 | M/s Kakumanu Seeds | Gajwel | Siddipet |
| 18 | M/s Mahadevi Agro Mills Private Limited | Warangal | Siddipet |
| 19 | M/s Gayatri Agro Industrial Power Limited | Kethepally | Nalgonda |
| 20 | M/s Rajendar Feeds LLP | Wargal | Siddipet |
| 21 | M/s Gemini Edibles and Fats India Limited | Siddapur | Ranga Reddy |
| 22 | Mega Food Park promoted by TGIIC | Khammam | Khammam |

(*Source: Ministry of Food Processing Industries: https://www.mofpi.gov.in/sites/default/files/designated_fp_325_17.05.2024_1.pdf )

### 5.1.12 గనుల తవ్వకం (Mining)

తెలంగాణలో గనుల తవ్వకం వైవిధ్యమైనది. ఇందులో ఇసుక, బొగ్గు, సున్నపురాయి మరియు ఇతర ఖనిజాలు ఉన్నాయి. తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ (TGMDC) పర్యవేక్షిస్తున్న ఇసుక తవ్వకం గణనీయమైన ఆదాయాన్ని ఆర్జించింది మరియు వివిధ రాష్ట్ర ప్రాజెక్టులకు మద్దతు ఇస్తుంది. సింగరేణి కాలరీస్ ద్వారా బొగ్గు తవ్వకం ప్రధానంగా విద్యుత్ ఉత్పత్తికి మరియు ఆర్థికాభివృద్ధికి కీలకం. సిమెంట్ ఉత్పత్తికి అవసరమైన సున్నపురాయి తవ్వకం పారిశ్రామిక అభివృద్ధికి మరియు స్థానిక ఉపాధికి గణనీయంగా దోహదపడుతుంది.

2023-24లో ఖనిజ ఆదాయ సేకరణలు రూ.5439.93 కోట్లకు చేరాయి. ఇది రాష్ట్ర ఖజానాకు గణనీయమైన సహకారం అందించింది. అయితే, విపణి ధరలు లేదా బొగ్గు ఉత్పత్తి పరిమాణంలో సంభావ్య హెచ్చుతగ్గులను ప్రతిబింబిస్తూ, ఈ కాలంలో గత సంవత్సరంతో పోలిస్తే రూ.29.40 కోట్ల ఆదాయం తగ్గింది. 2024-25లో 2024 మే వరకు రాష్ట్రంలో ఖనిజ వనరుల ద్వారా రూ.428.59 కోట్ల ఆదాయం సమకూరింది.

తెలంగాణలో మైనింగ్ లీజులు79,759.68 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్నాయి. అందులో ప్రధాన ఖనిజాలు మరియు మైనింగ్ ఖనిజాల కోసం క్వారీ లీజులు రెండూ ఉన్నాయి. ఇందులో 122 మైనింగ్ లీజులు, 69,344.94 హెక్టార్లు మరియు 2,559 క్వారీ లీజులు 10,414.74 హెక్టార్లు కలిపి మొత్తం 2,681 లీజులు ఉన్నాయి.

### 5.1.12.1 ఇసుక తవ్వకం

తెలంగాణలో ఇసుక తవ్వకం అనేది రాష్ట్ర మౌలిక సదుపాయాలు మరియు ఆర్థిక వృద్ధికి కీలకమైన వనరుగా గుర్తిస్తూ స్థిరమైన ఇసుక వెలికితీత నిర్వహణను చేపడుతుంది. లక్ష్యంగా చేసుకుంది. తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ (TGMDC) ద్వారా పనుల పర్యవేక్షణ జరుగుతుంది. అక్రమ కార్యకలాపాలు మరియు పర్యావరణ క్షీణతను అరికట్టడానికి తవ్వకం కార్యకలాపాలను నియంత్రించడం ఈ సంస్థ లక్ష్యం. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆదాయానికి రూ.673.5 కోట్లకు మించి ఇసుక తవ్వకం గణనీయంగా దోహదపడింది. ఈ ఫలితాలు పర్యావరణ పరిరక్షణతో వనరుల వినియోగాన్ని సమతుల్యం చేయడం, అభివృద్ధి ప్రాజెక్టులను బలోపేతం చేయడం మరియు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలను మెరుగుపరచడంలో TGMDC యొక్క సమర్థవంతమైన విధానాలను నొక్కి చెబుతున్నాయి. ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా స్థానికంగా ఇసుక అందించుటని అనుమతించే 'సాండ్ టాక్సీ సర్వీస్' అనే సేవ ప్రారంభించబడి జిల్లా పరిపాలన ద్వారా నిర్వహించబడుతుంది. ఈ చొరవను భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఉత్తమ ఆచరణగా గుర్తించింది.

### 5.1.12.2 బొగ్గు

తెలంగాణలో బొగ్గు తవ్వకం, ప్రధానంగా సింగరేణి కాలరీస్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు మరియు ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఉపాధిని అందించడం మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థలను పెంచడంతోపాటు బొగ్గును సమర్థవంతంగా మరియు స్థిరంగా వెలికితీయడం లక్ష్యం. సింగరేణి కాలరీస్ విద్యుత్ ఉత్పత్తికి బొగ్గును సరఫరా చేస్తూ అనేక అనుబంధ పరిశ్రమలకు మద్దతు ఇస్తుంది. గనుల తవ్వకపు సాంకేతిక విజ్ఞానంలో పురోగతి, పెరిగిన ఉత్పత్తి సామర్థ్యం మరియు పర్యావరణ నిబంధనలకు కట్టుబడి ఉండటం, స్థిరమైన గనుల తవ్వకపు పద్ధతుల పట్ల తెలంగాణ నిబద్ధతను నొక్కి చెప్పడం వంటి విజయాలు ఉన్నాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) 2022-23లో తవ్విన 67.14 MTల బొగ్గుతో పోలిస్తే 4.3% వృద్ధితో 2023-24లో 70.02 మిలియన్ టన్నుల (MTs) బొగ్గును తవ్వింది.

### 5.1.12.3 సున్నపురాయి

తెలంగాణలో సున్నపురాయి తవ్వకం అనేది గనులను అన్వేషించడం, వినియోగించడం మరియు అభివృద్ధి చేయడం తద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేవ్‌పూర్ సున్నపురాయి గని 34,52,595 మెట్రిక్ టన్నుల సున్నపురాయిని ఉత్పత్తి చేయాగా, దీని ద్వారా ఎస్కాట్ ఛార్జీలు రూ.6.91 కోట్లు వసూలు అయ్యాయి. మే 2024-25 నాటికి, 4,73,719 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి కాగా ఎస్కాట్ ఛార్జీలు మొత్తం రూ.0.92 కోట్లతో వసూలు కాబడినవి.

### 5.1.13 ఎగుమతుల రంగం

వస్తువులు మరియు సేవల ఎగుమతులు తెలంగాణకు ఆదాయం, ఉపాధి మరియు పెట్టుబడులకు కీలకమైన వనరు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ప్రపంచవ్యాప్తంగా రూ.3,33,042 కోట్ల విలువైన వస్తువులు మరియు సేవలను ఎగుమతి చేసింది. ఇందులో సేవల రంగం సింహభాగం కలిగి ఉండి మొత్తం ఎగుమతుల్లో 72.45% వాటాను కలిగి ఉండగా వస్తువుల ఎగుమతులు 27.55%గా ఉన్నాయి.

### 5.1.13.1 వస్తువుల ఎగుమతులు

2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ఎగుమతి చేసిన వస్తువుల విలువ మొత్తం రూ.1,16,182 కోట్లు. ఇందులో ఫార్మస్యూటికల్స్ వస్తువులు మొత్తం రూ.36,893 కోట్ల విలువతో మొత్తం వస్తువుల ఎగుమతుల్లో 32% నమోదుచేసింది. ఈ రంగం యొక్క గణనీయమైన వాటా రాష్ట్ర ఎగుమతిలో దాని కీలకపాత్రను చెబుతూ ఔషధ ఉత్పత్తులు అగ్రగామిగా ఉన్నాయి. ఆ తర్వాత సేంద్రీయ రసాయనాలు, విమానం, అంతరిక్ష నౌక మరియు విడిభాగాలు, విద్యుత్ యంత్ర పరికరాలు, అణు రియాక్టర్లు, బాయిలర్లు మరియు యాంత్రిక ఉపకరణాలు ఉన్నాయి. 2023-24లో రాష్ట్ర మొత్తం ఎగుమతుల్లో మొదటి 5 సరుకులు వాటాను చిత్రం 5.4 చూపిస్తుంది.

**పటం 5.4. 2023-24 లో తెలంగాణ నుండి ఎగుమతి చేసిన మొదటి 5 వస్తువులు**




Source: Commerce & Export Promotion Department, Government of Telangana

చిత్రం 5.5 లో చూపిన విధంగా, 2023-24లో తెలంగాణ ఎగుమతి గమ్యస్థానాల దేశాలకు గణనీయమైన వాణిజ్య ప్రవాహాలను హైలైట్ చేస్తాయి. రాష్ట్ర మొత్తం ఎగుమతుల్లో 28.16%తో USA అతిపెద్ద మార్కెట్‌గా ఉద్భవించింది తర్వాత UAE 6.90% మరియు చైనా 5.20%.

**పటం 5.5. 2023-24 సంవత్సరానికి తెలంగాణ నుండి ఎగుమతులు (మొత్తం ఎగుమతులలో%)**




Source: Commerce & Export Promotion Department, Government of Telangana

2023-24లో తెలంగాణలోని వివిధ జిల్లాల ఎగుమతుల విలువలను పరిశీలించినట్లయితే రూ.34,249 కోట్ల ఎగుమతి విలువతో రాష్ట్ర మొత్తం ఎగుమతుల్లో 29% వాటాతో రంగారెడ్డి జిల్లా అగ్రగామిగా ఉంది. ఆ తర్వాతి స్థానంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రూ.25,444 కోట్లతో 22%, సంగారెడ్డి మరియు హైదరాబాద్ జిల్లాలు వరుసగా 19% (రూ.21,939 కోట్లు) మరియు 17% (రూ.19,435 కోట్లు) అందించాయి. ఈ పంపిణీ తెలంగాణ ఎగుమతి ఆర్థిక వ్యవస్థలో వారి కీలక

పాత్రను హైలైట్ చేస్తూ రంగారెడ్డి మరియు మేడ్చల్ మల్కాజిగిరి వంటి పట్టణ మరియు పారిశ్రామిక కేంద్రాల చుట్టూ కేంద్రీకృతమై ఉన్న ముఖ్యమైన ఎగుమతి కార్యకలాపాలను తెలుపుతుంది.

**పటం 5.6. తెలంగాణ నుంచి సరుకుల ఎగుమతుల్లో మొదటి 5 జిల్లాలు**




Source: Commerce & Export Promotion Department, Government of Telangana

## 5.2 సేవల రంగం

### 5.2.1 పరిచయం

సేవా రంగం ఆర్థిక పురోగతికి చాలా కాలంగా ప్రాథమికంగా ఉంది. అర్థిక, ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు పర్యాటకం వంటి కీలకమైన రంగాల ద్వారా సమాజాలను మారుస్తుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విజ్ఞాన ఆధారిత పరిశ్రమల వైపు ఎక్కువగా తిరుగుతున్నందున, సేవా రంగం యొక్క ప్రాముఖ్యత మరింత స్పష్టంగా పెరిగింది. సాంకేతిక పురోగతులు, సాంకేతికత మరియు మెరుగైన ప్రపంచ అనుసంధాన మద్దతుతో, సేవల రంగం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా స్థిరమైన అభివృద్ధి మరియు ఆర్థిక స్థితిస్థాపకతను నడిపించే కీలకమైన స్తంభంగా నిలుస్తోంది. తెలంగాణలో, GSVAకి సేవా రంగం యొక్క సహకారం నిలకడగా అత్యధికంగా ఉంది. రాష్ట్ర ఆర్థిక రంగంలో సేవల రంగం కీలక పాత్రను పోషిస్తుంది.

### 5.2.2 ఉప రంగాల విశ్లేషణ

2023-24 ఆర్థిక సంవత్సరంలో, సేవల రంగం ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (GSDP)లో 65.70% (రూ.880,569 కోట్లు)ని కలిగి ఉంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అగ్రగామిగా ఉన్న రంగంగా దాని స్థానాన్ని పటిష్టం చేసింది.

**పటం 5.7. 2023-24 (AE)కి GSVAకి రంగాల వారీ సహకారం (ప్రస్తుత ధరల ప్రకారం)**

Total GSVA
(at current Prices) = Rs. 13,40,496 crore




Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

2022-23 మరియు 2023-24 మధ్య తెలంగాణలో సేవల రంగంలోని అనేక కీలక ఉప రంగాలు చెప్పుకోదగ్గ వృద్ధి రేటును ప్రదర్శించాయి. వాణిజ్యం, మరమ్మతులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లు 20.81% తో బలమైన వృద్ధిని సాధించాయి. అదేవిధంగా, ప్రసార రంగానికి సంబంధించిన రవాణా, నిల్వ, కమ్యూనికేషన్ మరియు సేవలు 15% వృద్ధిచెంది, సేవల రంగం యొక్క మొత్తం చైతన్యానికి దోహదపడి స్వయంగా 14.6%

పెరిగింది. పెరిగిన వినియోగదారుల డిమాండ్, సాంకేతిక పురోగతులు మరియు మెరుగైన కార్యాచరణ సామర్థ్యాల ద్వారా నడిచే అవసరమైన సేవా-ఆధారిత పరిశ్రమల సామర్థ్యాన్ని మరియు విస్తరణను ఈ వృద్ధి సూచిస్తుంది.

**పటం 5.8. 2022-23 మరియు 2023-24లో (ప్రస్తుత ధరల ప్రకారం) తెలంగాణ మరియు భారతదేశ సేవల రంగ వృద్ధి రేటు మరియు GSVA (కోట్లలో)**

| | 2022-23 | 2023-24 | Growth Rate (%) |
|---|---|---|---|
| Telangana | 7,68,384 | 8,80,569 | 14.6 |
| All-India | 1,33,60,808 | 1,46,35,339 | 9.5 |

Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

2022-23 మరియు 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో తెలంగాణ సేవల రంగంలోని ఉప రంగాల సహకరాలు కొన్ని కీలక రంగాల్లో చెప్పుకోదగ్గ మార్పులతో స్థిరమైన గతిశీలతను చూపించాయి. వాణిజ్యం, మరమ్మతులు, హోటల్‌లు మరియు రెస్టారెంట్‌లు 27.6% నుండి 29.0%కి స్వల్పంగా పెరిగి వినియోగదారు-ఆధారిత సేవలలో స్థిరమైన వృద్ధిని సూచిస్తుంది. అదే సమయంలో, ఆర్థిక సేవలు మరియు స్థిరాస్తి, నివాసం మరియు వృత్తిపరమైన సేవల యాజమాన్యాలు వరుసగా 7.9% నుండి 7.6% మరియు 36.8% నుండి 5.6% వరకు స్వల్పంగా క్షీణించాయి. ప్రసారం మరియు ప్రజా పరిపాలనకు సంబంధించిన రవాణా, నిల్వ, కమ్యూనికేషన్ & సేవలు వరుసగా 11.6% మరియు 4.5% వద్ద స్థిరంగా ఉన్నాయి. మౌలిక సదుపాయాలు మరియు పాలనకు మద్దతు ఇవ్వడంలో ఉప రంగాల స్థిరమైన పాత్రలను మెరుగు పరిచింది.

**పటం 5.9. 2022-23 (FRE) మరియు 2023-24 (AE)లో సేవల రంగానికి ఉప-రంగం సహకారం**

Contribution to GSVA (%)

| | Trade, Repair, Hotels and Restaurants | Transport, Storage, Communication & Services related to Broadcasting | Financial Services | Real Estate, Ownership of Dwelling and Professional Services | Public Administration | Other Services |
|---|---|---|---|---|---|---|
| 2022-23 | 27.6 | 11.6 | 7.9 | 36.8 | 4.5 | 11.7 |
| 2023-24 | 29.0 | 11.6 | 7.6 | 35.6 | 4.5 | 11.7 |

Source: Directorate of Economics and Statistics, Government of Telangana

### 5.2.3 సేవల రంగంలో ఉపాధి ధోరణులు

జనవరి-మార్చి 2024కి సంబంధించిన PLFS త్రైమాసిక అధికారిక నివేదిక ప్రకారం సేవల రంగంలో కార్మికుల శాతం పంపిణీ, భారతదేశం మొత్తం మరియు తెలంగాణ మధ్య గుర్తించదగిన వ్యత్యాసాలను తెలుపుతుంది. జాతీయంగా, పట్టణ ప్రాంతాలలో సేవారంగ కార్మికులు 62.2% తో స్వల్ప లింగ భేదం కలిగి ఉన్నారు (పురుషులు - 61.7%, స్త్రీలు - 63.4%). తెలంగాణలో, పట్టణ సేవారంగ కార్మికులు 66.6%తో జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నారు, 67.63% పురుషులు మరియు 63.96% స్త్రీలు ఈ రంగంలో పనిచేస్తున్నారు. ఉభయ లింగాలకు చెందిన పట్టణ సేవా రంగంలో ఉపాధిలో తెలంగాణ జాతీయ సగటును అధిగమించిందని ఈ సమాచారము సూచిస్తుంది. తెలంగాణ సేవల రంగంలో అధిక ఉపాధి రేటు రాష్ట్ర పటిష్టమైన ఆర్థిక కార్యకలాపాలు మరియు పట్టణాభివృద్ధిని ప్రతిబింబిస్తుంది. ముఖ్యంగా శ్రామిక శక్తిలో పురుషులకు బలమైన ప్రాతినిధ్యాన్ని సూచిస్తుంది.

**పటం 5.10. తెలంగాణ మరియు భారతదేశంలో సేవల రంగంలో లింగ ప్రాతిపదికన ఉపాధి (2023-24) (%లో)**




Source: PLFS Quarterly Bulletin January-March, 2024

**Box 5.1**

## ఉన్నతి సాధిస్తున్న గిగ్ మరియు ప్లాట్‌ఫార్మ్ ఆర్థిక వ్యవస్థ:

గిగ్ కార్మికులు అనేవారు యజమాని – ఉద్యోగి వంటి సంప్రదాయ పద్ధతి బయట జీవనోపాధి కోసం పనిచేస్తారు. వీరిని రెండు వర్గాలుగా విభజించవచ్చు: ప్లాట్‌ఫార్మ్ ఆధారిత మరియు నాన్-ప్లాట్‌ఫార్మ్ ఆధారిత కార్మికులు. ప్లాట్‌ఫార్మ్ కార్మికులు అనేవారు ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ యాప్‌లు లేదా డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా పని చేసే వారు. నాన్-ప్లాట్‌ఫార్మ్ గిగ్ కార్మికులు సాధారణంగా కాంట్రాక్ట్ వేతన కార్మికులు లేదా సంప్రదాయ రంగాల్లో భాగస్వాములుగా స్వతంత్రంగా లేదా పూర్తి సమయం పనిచేస్తుంటారు. NITI ఆయోగ్ నివేదిక ప్రకారం, 2020-21లో భారతదేశంలో 7.7 మిలియన్ మంది గిగ్ ఆర్థిక వ్యవస్థలో పనిచేశారు. ఈ సంఖ్య 2029-30 నాటికి 23.5 మిలియన్లకు పెరుగుతుందని నివేదిక అంచనా వేస్తోంది. ఈ కార్మికులు తమ పని స్వభావం వల్ల వివిధ సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వీటిలో

అసమానమైన చెల్లింపులు, సామాజిక భద్రతా రక్షణల లేకపోవడం, సమిష్టి చర్చలు జరిపే అవకాశాలు లేకపోవడం, మరియు న్యాయమైన ఫిర్యాదు పరిష్కార పద్ధతుల లేమి అనేవి ముఖ్యమైనవి.

ప్లాట్‌ఫార్మ్ ఆర్థిక వ్యవస్థలో కార్మికులు ఎదుర్కొనే ప్రత్యేక సమస్యలను దృష్టిలో ఉంచుకుని, గిగ్ కార్మికులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చట్టం అవసరం ఉంది. కేంద్ర స్థాయిలో, పార్లమెంట్ 2020లో సామాజిక భద్రత కోడ్‌ను అమలులోకి తెచ్చింది, దీని ద్వారా ప్లాట్‌ఫార్మ్ కార్మికులకు సామాజిక భద్రతా ప్రయోజనాలు కల్పించబడుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు రాష్ట్ర స్థాయిలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినప్పటికీ, రాజస్థాన్ రాష్ట్రం మొదటిగా 'రాజస్థాన్ ప్లాట్‌ఫార్మ్-ఆధారిత గిగ్ కార్మికుల (నమోదు మరియు సంక్షేమ) చట్టం, 2023' ద్వారా ఆ ప్రయోజనాలను చట్టబద్ధం చేసింది. ఈ చట్టం కింద 'రాజస్థాన్ ప్లాట్‌ఫార్మ్-ఆధారిత గిగ్ కార్మికుల సంక్షేమ బోర్డు' ఏర్పాటు చేయబడుతుంది, ఇది ప్లాట్‌ఫార్మ్ గిగ్ కార్మికులు, అగ్రిగేటర్లు మరియు ప్రధాన నియమితులను నమోదు చేయడం, నమోదు చేసిన ప్లాట్‌ఫార్మ్ కార్మికులకు సామాజిక భద్రతా పథకాలను తెలియజేయడం మరియు కార్మికులకు ఆ పథకాల కింద ఉన్న ప్రయోజనాలను పొందడానికి సహాయం చేస్తుంది. ఈ చట్టం కింద గిగ్ కార్మికుల కోసం ఒక సామాజిక భద్రతా మరియు సంక్షేమ నిధిని కూడా ప్రవేశపెట్టింది. తెలంగాణ కూడా ఈ తరహా చట్టాన్ని రాష్ట్రానికి తీసుకురావడంపై పని చేస్తోంది.

### 5.2.4 IT మరియు IT-ప్రారంభించబడిన సేవలు.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగంగా సమాచార సాంకేతికత (IT)ని ఉద్ఘాటిస్తుంది. IT మరియు IT-ప్రారంభించబడిన సేవలకు ప్రధాన కేంద్ర బిందువు అయిన హైదరాబాద్ భారతదేశ సాఫ్ట్‌వేర్ పరిశ్రమకు ప్రధాన ఎగుమతి కేంద్రంగా నిలుస్తుంది. తెలంగాణ ప్రభుత్వం పరిపాలన మరియు అభివృద్ధిని మెరుగుపరచడానికి, సమర్థత మరియు సమగ్రతను నిర్ధారించడానికి అధునాతన సమాచార సాంకేతికతను సమగ్రపరిచింది. హైదరాబాద్‌పై ఈ వ్యూహాత్మక దృష్టి రాష్ట్ర ఆర్థిక వృద్ధిని బలపరుస్తుంది మరియు ప్రపంచ IT పటంలో దాని స్థానాన్ని బలోపేతం చేస్తుంది.

2022-23 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ IT రంగం ఆకట్టుకునే వృద్ధిని ప్రదర్శించింది. IT ఎగుమతులు మొత్తం రూ.2,41,275 కోట్లు. జాతీయ వృద్ధి రేటుతో పోలిస్తే గణనీయమైన పెరుగుదలను సూచిస్తుంది. తెలంగాణ IT ఎగుమతులు 31.44% వృద్ధి చెంది జాతీయ సగటు 9.36% కంటే ఎక్కువగా ఉంది. రాష్ట్ర IT రంగంలో ఉపాధి 2021-22లో 7,78,121 నుంచి 2022-23 నాటికి 9,05,715కి పెరిగింది. ఎగుమతులు మరియు ఉపాధి రెండింటిలోనూ ఈ అసాధారణమైన పనితీరు IT రంగంలో ఆవిష్కరణలు మరియు పెట్టుబడులకు ప్రముఖ గమ్యస్థానంగా తెలంగాణ స్థానాన్ని పటిష్టం చేస్తుంది.

## ఎలక్ట్రానిక్ వ్యవస్థలు

ఎలక్ట్రానిక్స్ తయారీకి తెలంగాణ అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారాలని భావిస్తోంది. తెలంగాణను ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా స్థాపించి, 2030 నాటికి 1 మిలియన్ ఉద్యోగాలు మరియు 2032 నాటికి 1.5 మిలియన్ ఉద్యోగాలను సృష్టించేందుకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలపై పని చేస్తోంది. 2032 నాటికి ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, EV & ESS రంగాలు తెలంగాణ యొక్క GDPకి USD 150 బిలియన్లను అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. తెలంగాణలో 250కి పైగా కంపెనీలు వివిధ ఉప విభాగాలలో 50,000 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ భారతదేశంలోని ఎలక్ట్రానిక్ ఉత్పత్తిలో 6% వాటాను అందిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లాలోని రావిర్యాల మరియు మహేశ్వరంలోని E-సిటీలో రెండు ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్లు (EMCs), Foxconn, Apple, OnePlus వంటి ప్రధానమైన ఎలక్ట్రానిక్స్ సంస్థలు, R&D మరియు డిజైన్ సెంటర్లు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి.

### ప్రధాన పెట్టుబడులు:

| | | |
|---|---|---|
| 1 | Radiant Appliances & Electronics Pvt. Ltd. | E-City EMCలో 45 లక్షల టెలివిజన్‌ల వార్షిక సామర్థ్యంతో మరియు 3,800 మంది ఉద్యోగులతో LED టీవీల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. |
| 2 | Premier Energies | 750 మెగావాట్ల సౌర PV పలకలు & మాడ్యూల్స్ తయారీకి E-City EMCలో ప్రపంచ స్థాయి సౌర PV తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, రూ.700 కోట్ల పెట్టుబడితో పాటు 500 మందికి ఉపాధి కల్పించడానికై అదనపు ప్రతిపాదన ఆమోదం పొందింది. |
| 3 | Olectra Greentech | రూ.600 కోట్ల ప్రారంభ పెట్టుబడితో ఎలక్ట్రిక్ బస్సుల తయారీ కర్మాగారంను ఏర్పాటు చేసి, 10,000 యూనిట్ల సామర్థ్యంతో దేశంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ బస్సు తయారీ కేంద్రంగా తెలంగాణను ఎంచుకుంది. |
| 4 | Biliti Electric (Gayam Motors) | ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ 3-వీలర్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏటా 2,40,000 EVలను ఉత్పత్తి చేయగల సామర్థ్యంతో 3,000 పైగా ఉద్యోగాలను కల్పించనున్నది. |
| 5 | Qualcomm | 8700 మంది సాఫ్ట్‌వేర్ నిపుణులకు ఉపాధి కల్పించేందుకు 1.5 మిలియన్ చదరపు అడుగుల సువిశాల క్యాంపస్‌తో హైదరాబాద్ కార్యకలాపాలను విస్తరించేందుకు రూ.3900 కోట్ల పెట్టుబడిని ప్రకటించింది. |
| 6 | Fisker Inc. | Software అభివృద్ధి, పొందుపరిచిన ఎలక్ట్రానిక్స్, వర్చువల్ వాహన అభివృద్ధి మద్దతు విధులు మరియు సమాచార విశ్లేషణలపై దృష్టిసారించి హైదరాబాద్‌లో దాని భారతీయ ప్రధాన కార్యాలయాన్ని స్థాపించింది. |

Source: Dept of IT, Electronics & Communication, Government of Telangana

### 5.2.5 ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ESD)

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పౌరులకు, ప్రభుత్వం నుండి వ్యాపారానికి మరియు వ్యాపారం నుండి పౌరులకు, ప్రభుత్వం యొక్క పారదర్శకత మరియు ప్రాప్యత కోసం ఇ-పాలన (e-governance) కార్యక్రమాలలో భాగంగా ఎలక్ట్రానిక్ సేవల అందించుట(ESD)కు చాలా ఎక్కువ ప్రాధాన్యతనిస్తుంది. ESD MeeSeva మరియు eSeva రెండింటినీ కలిగి ఉంటుంది. మీసేవా పౌర-కేంద్రీకృత 'ఎక్కడైనా-ఎప్పుడైనా' సేవలను అందించడానికి ప్రయత్నిస్తుంది మరియు ప్రధానంగా ప్రభుత్వం పౌరులకు మరియు ప్రభుత్వం నుండి వ్యాపార సేవలపై దృష్టి పెడుతుంది. మీసేవా ప్రస్తుతం రోజుకు 1 నుండి 1.5 లక్షల వరకు మరియు సంవత్సరానికి 1.5 కోట్ల లావాదేవీలను నమోదు చేస్తోంది.

ESD రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4,500 మీ సేవా కేంద్రాల నెట్‌వర్క్ ద్వారా పౌర సేవలను అందిస్తుంది. సుమారు 50 ప్రభుత్వ శాఖల నుండి 600 సేవలను అందిస్తోంది. ఎలక్ట్రానిక్ లావాదేవీ సమూహనం & విశ్లేషణ పొర (e Taal), భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ & సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ (MeitY) అందించిన సమాచారం ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం జూన్ 2014 మరియు మే 2024 మధ్య 5,71,01,26,167 ఇ-లావాదేవీలను పూర్తి చేసింది. ఇది ప్రతి 1000 జనాభాకు 1,62,247.24 ఇ-లావాదేవీలు.

#### 5.2.5.1 T-యాప్ ఫోలియో

T-యాప్ ఫోలియో అనేది తెలంగాణ ప్రభుత్వంచే ఒక ప్రతిష్ఠాత్మక m-గవర్నెన్స్ చొరవ. ఇది 28 విభాగాల్లో దాదాపు 267 సేవలను అందించే సమీకృత అప్లికేషన్. ప్లే స్టోర్ మరియు యాపిల్ స్టోర్ రెండింటిలోనూ జాబితా చేయబడిన ఈ మొబైల్ యాప్ ద్వారా పౌరులు ఎప్పుడైనా మరియు ఎక్కడైనా ప్రజా సేవలను పొందవచ్చు. ఈ అప్లికేషన్ ద్వారా 2023-24లో రూ.76 కోట్ల లావాదేవీలతో దాదాపు 3.3 లక్షల మంది పౌరులకు సేవలందించింది. ఇది ప్రారంభమైనప్పటి నుండి మొత్తం రూ.326 కోట్ల లావాదేవీలతో 25 లక్షల మంది పౌరులకు సేవలందించింది.

#### 5.2.5.2 T-Wallet

T-Wallet అనేది భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వానికైనా చెందిన మొదటి అధికారిక డిజిటల్ వాలెట్. ప్రారంభించినప్పటి నుండి, పౌరులు మరియు ప్రభుత్వ విభాగాలు T-Wallet వినియోగంలో గణనీయమైన పురోగతిని సాధించింది. 1.43 మిలియన్లకు పైగా పౌరులు T వాలెట్‌తో నమోదు చేసుకున్నారు. ఇది దాదాపు రూ.24,950 కోట్ల మొత్తంలో దాదాపు 42.6 మిలియన్ల లావాదేవీలను సులభతరం చేసింది. ప్రస్తుతం, నెలవారీ లావాదేవీ విలువ రూ.432.5 కోట్లతో రోజూ దాదాపు 23,000 లావాదేవీలను నిర్వహిస్తోంది.

### 5.2.6 ఎమర్జింగ్ టెక్నాలజీస్

పరిపాలన మరియు పాలనా ప్రక్రియలో అత్యంత అధునాతన సాంకేతిక అంశాలను స్వీకరించడం, తద్వారా పౌరుల సంక్షేమానికి భరోసా ఇవ్వడంలో తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. ప్రభుత్వం ద్వంద్వ లక్ష్యాలతో పరిశ్రమకు అవసరమైన పర్యావరణ వ్యవస్థలను నిర్మించడం మరియు అధునాతన సాంకేతికతలను ఏకీకృతం చేయడానికి మరియు ఉపయోగించుకునేలా ప్రభుత్వ విభాగాలను ప్రోత్సహించడం వంటి చర్యలు చేపట్టింది. ప్రభుత్వం ప్రధానంగా రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, స్పేస్ టెక్నాలజీస్,

క్లౌడ్ టెక్నాలజీస్ మరియు బ్లాక్ చెయిన్ లపై దృష్టి సారించింది. ఎందుకంటే ఇవి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో అత్యంత ప్రముఖమైన రంగాలు.

ఈ మేరకు Edunet మరియు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ మరియు నాలెడ్జ్ (TASK) భాగస్వామ్యంతో కోడ్ ఉన్నతి కార్యక్రమం కింద SAP ఇండియా 17 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాలు ఇంజినీరింగ్ కళాశాలలతో కలిసి పని చేయడం మరియు కంప్యూటర్ విజన్, SAP వ్యాపార సాంకేతికత వేదిక, అడ్వాన్స్డ్ బిజినెస్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, AI, మెషిన్ లెర్నింగ్ మొదలైన వాటితో సహా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై సంబంధిత విద్యార్థులకు సాంకేతిక శిక్షణను అందించడం ప్రధాన లక్ష్యం. పరిశ్రమ 4.0 డొమైన్ లో యువత నైపుణ్యాలు మరియు ఉపాధిని పెంపొందించడానికి కూడా ఈ కేంద్రాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.

### 5.2.7 Society For Telangana Network (SOFTNET).

SoFTNET, ITE&C విభాగం కింద లాభాపేక్ష లేని సంస్థ, ఉపగ్రహ కమ్యూనికేషన్ల ద్వారా దూరవిద్యను అందించడానికి తెలంగాణ నైపుణ్యాలు, విద్యా మరియు శిక్షణ (TSAT) ఉపగ్రహ TV నెట్ వర్క్ ను నిర్వహిస్తోంది. దృశ్య, శ్రవణ పద్ధతులతో కూడిన సాంకేతికతని ఉపయోగించి తెలంగాణ ప్రజలకు అవగాహన కల్పించడం, జ్ఞానోదయం చేయడం మరియు సాధికారత కల్పించడం SoFTNET లక్ష్యం. ఇది విద్య, ఉపాధి, ఆరోగ్య సంరక్షణ మరియు వ్యవసాయ కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది. పోటీ పరీక్షల తయారీ కోసం ప్రత్యక్ష సెషన్ లు, ఉస్మానియా మరియు కాకతీయ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం మరియు ప్రీ స్కూల్ పిల్లల నుండి రైతుల వరకు విభిన్న ప్రేక్షకులను చేరుకోవడం వంటివి ఉన్నాయి.

మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచేందుకు SoFTNET మనో మిత్ర అనే మానసిక ఆరోగ్య కార్యక్రమాలను కూడా ప్రసారం చేస్తుంది. T-SAT ఛానెల్‌లు విద్యా మరియు నిపుణ DTH మరియు Aha, OTTతో సహా వివిధ వేదికల ద్వారా అందుబాటులో ఉంటాయి. T-SAT యూట్యూబ్ ఛానెల్ 7.6 మిలియన్ల చందాదారులను మరియు 103.9 మిలియన్ వీక్షణలను సంపాదించుకుంది. అదే సమయంలో, T-SAT యాప్ 2.68 మిలియన్ ప్రత్యేక వినియోగదారులను కలిగి ఉంది మరియు VI నుండి X తరగతుల విద్యార్థులకు కొత్త ఇ-లెర్నింగ్ ప్లాట్ ఫారమ్ ను అందిస్తుంది. అదనంగా, SoFTNET 12562 వీడియోలతో బలమైన సంతృప్తితో కంటెంట్ లైబ్రరీని, విద్యాపరమైన కంటెంట్ యాక్సెస్ కోసం వారానికోసారి ఈ-మ్యాగజైన్ T-SAT టైమ్స్ ను ప్రచురిస్తుంది.

### 5.2.8 పర్యాటకం

దక్కన్ పీఠభూమి నడిబొడ్డున నెలకొని ఉన్న తెలంగాణ, ఉత్తర మరియు దక్షిణ భారత సాంస్కృతిక ప్రవాహాల కూడలిలో ఒక ప్రత్యేక చరిత్రను కలిగి ఉంది. అలంపూర్ జోగులాంబ ఆలయం, హైదరాబాద్‌లోని జగన్నాథ ఆలయం మరియు వరంగల్‌లోని రామప్ప ఆలయం వంటి దివ్యమైన గమ్యస్థానాలను కలిగి ఉన్న ఈ రాష్ట్రం చరిత్ర మరియు వారసత్వం గొప్పది. అదనంగా, కుతుబ్ షాహీ సమాధులు, చార్మినార్ మరియు వరంగల్ కోట వంటి అనేక వారసత్వ ప్రదేశాలకు నిలయం. తెలంగాణ ప్రకృతి అందాలతో శక్తివంతమైన పర్యాటక కేంద్రంగా ఉంది. బొగత జలపాతాలు, నాగార్జున సాగర్ మరియు పొచ్చెర జలపాతాలు ఉదాహరణగా ఉన్నాయి.

### 5.2.8.1 తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (TGTDC)

రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో మరియు మెరుగుపరచడంలో TGTDC కీలక పాత్ర పోషిస్తుంది. దీని ప్రధాన లక్ష్యాలు –

- పర్యాటక అభివృద్ధి మౌలిక సదుపాయాలు: హోటళ్లు, రిసార్ట్లు మరియు ప్రయాణ మార్గంలో సౌకర్యాలను ఏర్పాటు చేయడం.
- పర్యాటక సర్క్యూట్లను సృష్టించడం మరియు మెరుగుపరచడం: మరింత మంది సందర్శకులను ఆకర్షించడానికి కొత్త పర్యాటక ప్రదేశాలను, ఉత్పత్తులను గుర్తించడం మరియు ప్రచారం చేయడం.
- ప్యాకేజీ పర్యటనలు నడుపటం: రవాణా, వసతి, ఆహారం మరియు గైడ్ సేవలతో సమగ్ర పర్యటనలను అందిస్తోంది.

తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (TGTDC) తెలంగాణ ప్రాంతంలో పర్యాటక రంగాన్ని పెంపొందించే లక్ష్యంతో విభిన్నమైన సేవలను నిర్వహిస్తోంది. ఈ సేవల్లో లీజర్ క్రూయిజ్లు మరియు వాటర్ స్పోర్ట్స్ ఉన్నాయి. ఇందులో స్టీల్ పడవలు, మెకనైజ్డ్ పడవలు, డీలక్స్ పడవలు, స్పీడ్ పడవలు, జెట్ స్కీలు, లీజర్ పడవలు మరియు పెడల్ పడవలు అనేక సరస్సులు మరియు నదుల వద్ద అందుబాటులో ఉన్నాయి. అదనంగా, TGTDC సమగ్ర పర్యటన ప్యాకేజీలను అందిస్తుంది, బహుళ వసతి ఎంపికలతో తీర్థయాత్ర దర్శనాలకు సురక్షితమైన రవాణా సౌకర్యాలు కార్పొరేషన్ యజమాన్యం లోని వాహనాల ద్వారా అందిస్తుంది. తెలంగాణ పర్యాటక రంగాన్ని సుసంపన్నం చేయడానికి కట్టుబడి ఉన్న TGTDC, వారసత్వం, తీర్థయాత్ర మరియు పర్యావరణ-పర్యాటక రంగం యొక్క కొత్త ప్రాంతాలను చుట్టుముట్టేలా తన కార్యకలాపాలను నిరంతరం విస్తరిస్తోంది. సందర్శకులందరికీ క్రియాశీలక మరియు ఆకర్షణీయమైన అనుభవాన్ని అందిస్తుంది.

### సందర్శించిన పర్యాటకులు

2023లో తెలంగాణకు 5,84,47,573 దేశీయ పర్యాటకులు సందర్శించడం జరిగింది, గత ఏడాదితో పోలిస్తే 3.78% తగ్గుదలను నమోదు చేసింది. 1,60,912 విదేశీ పర్యాటకులు సందర్శించగా, గత సంవత్సరంతో పోలిస్తే 135.24% పెరుగుదలను చవిచూసింది.

### పట్టిక 5.3. 2022, 2023 సంవత్సరాల్లో తెలంగాణకు పర్యాటకుల రాక

| Sl. No. | Year | Domestic | Foreign |
|---|---|---|---|
| 1 | 2022 | 6,07,48,425 | 68,401 |
| 2 | 2023 | 5,84,47,573 | 1,60,912 |
| | **Growth** | **-3.78%** | **135.24%** |

### 5.2.8.2 పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వ కార్యక్రమాలు.

### పర్యాటక సర్క్యూట్లు

యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం అయిన రామప్ప/రుద్రేశ్వర దేవాలయం వంటి కీలక స్థలాలను కలిగి ఉన్న పర్యాటక సర్క్యూట్లను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చురుకుగా ప్రణాళికలు తయారుచేస్తోంది; ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు మరియు బొగత జలపాతాన్ని కలిపి గిరిజన సర్క్యూట్; కుతుబ్ షాహీ వారసత్వ పార్క్, పైగా టూంబ్స్, హయత్ బక్షి మసీదు మరియు రేమండ్స్ సమాధి వంటి

వారసత్వ సర్క్యూట్ కూడా కలదు. స్వదేశ్ దర్శన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయంతో, రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. ఇందులో టూరిజం ఫెసిలిటేషన్ కేంద్రం, పార్కింగ్ సౌకర్యాలు, సౌర వెలుతురు, లాంగ్ హట్ లు, ఫలహారశాలలు, కావలికోటలు మరియు హైకింగ్ ట్రెక్కింగ్ మరియు సైక్లింగ్ లాంటివి ఉన్నాయి. భువనగిరి కోట మరియు అనంతగిరి హిల్స్ లలో పర్యాటక రంగ అభివృద్ధిపై దృష్టి సారించింది.

## పర్యావరణ పర్యాటకం

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పర్యావరణ పర్యాటకం సర్క్యూట్లను అభివృద్ధి చేసేందుకు సంప్రదింపుల కమిటీని ఏర్పాటు చేసింది. విభిన్నమైన సహజ ప్రకృతి దృశ్యాలు మరియు సుసంపన్నమైన జీవవైవిధ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా తెలంగాణను ఒక ప్రధాన పర్యావరణ-పర్యాటక గమ్యస్థానంగా ఉంచడం ఈ విధానం లక్ష్యం. ప్రస్తుతం అనంతగిరి, కనకగిరి, నందిపేట్, కాగజ్ నగర్ పులుల ప్రాంతం సహా 12 గమ్యస్థానాలను గుర్తించారు. ప్రణాళికాబద్ధమైన కార్యకలాపాలలో ట్రెక్కింగ్, బోటింగ్, సఫారీలు, పక్షులను చూడటం, క్యాంపింగ్ మరియు ప్రకృతి దృశ్యాలను చూడటం వంటివి ఉన్నాయి. పర్యాటకులకు వసతి కల్పించేందుకు ఎంపిక చేసిన ప్రదేశాల్లో అతిథి గృహాలు, రిసార్ట్లను అభివృద్ధి చేయడం జరుగుతుంది.

## పండుగలు

తెలంగాణ గొప్ప సాంస్కృతిక మరియు మత సామరస్యాన్ని ప్రతిబింబించే శక్తివంతమైన పండుగలకు ప్రసిద్ధి చెందింది. బోనాలు, మహంకాళి దేవికి అంకితం చేయబడిన హిందూ పండుగ, రంగురంగుల ఆచారాలు మరియు ఉత్సాహపూరితమైన వేడుకలతో గుర్తించబడుతుంది. ముహర్రం (పీర్ల పండుగ) రాష్ట్రంలో గొప్ప మత సామరస్యానికి ఉదాహరణగా నిలుస్తుంది, ఇందులో హిందువులు మరియు ముస్లింలు కలిసి హాజరయ్యే 'ఆలం' విశేష కవాతు ఉంటుంది. సమ్మక్క సారక్క జాతర, ఇద్దరు గిరిజన మహిళలకు నివాళిగా జరుపుకోడం జరుగుతుంది, గొప్ప మతపరమైన ఊరేగింపు ద్వారా తెలంగాణ సమ్మిళిత సంస్కృతిని చాటుతుంది. బతుకమ్మ, రంగు రంగుల మరియు ఉత్సాహభరితమైన పూల పండుగ రాష్ట్ర పండుగ స్ఫూర్తిని పెంచుతుంది.

## తీర్థయాత్రలు

తెలంగాణ ప్రభుత్వం భక్తుల కోసం అనేక ముఖ్యమైన తీర్థయాత్రలను అందిస్తుంది. వీటిలో విష్ణువు అవతారమైన నరసింహ స్వామి అవతరించిన యాదగిరిగుట్ట ఆలయం మరియు నిర్మల్ జిల్లాలోని బాసరలో పూజ్యమైన సరస్వతి ఆలయం ఉన్నాయి. 11వ శతాబ్దంలో కళ్యాణి చాళుక్యుల పాలనలో నిర్మించిన వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయం మరొక ప్రముఖ ప్రదేశం. అంతే కాక, అలంపూర్‌లోని జోగులాంబ ఆలయం, ఒక శక్తి పీఠం, అనేక మంది భక్తులను ఆకర్షిస్తు తెలంగాణ ఆధ్యాత్మిక ప్రకృతి దృశ్యాన్ని మరింత సుసంపన్నం చేస్తుంది.

## హెరిటేజ్ వాక్, సుందరీకరణ ప్రయత్నాలు

హెరిటేజ్ వాక్ మరియు ఇతర సుందరీకరణ ప్రయత్నాలు నగరాలను అన్వేషించడానికి మరియు చరిత్రపై గౌరవాన్ని పెంపొందించడానికి అసాధారణమైన మార్గాన్ని అందిస్తాయి. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (TGTDC) హైదరాబాద్‌లో ఇటువంటి అన్వేషణలను నిర్వహించడానికి గణనీయమైన ప్రయత్నాలు చేసింది, భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా ఇతర సాంస్కృతిక ప్రదేశాలకు విస్తరించే యోచనలో ఉంది. హైదరాబాద్‌లోని కొన్ని ముఖ్యమైన వారసత్వ అన్వేషణలో చార్మినార్ నుండి

చౌమహల్లా ప్యాలెస్, చార్మినార్ నుండి బాద్షాహి అషుర్ఖానా, చార్మినార్ నుండి పురాణి హవేలీ, స్టేట్ సెంట్రల్ లైబ్రరీ నుండి సిటీ కాలేజ్ వంటివి ఉన్నాయి. ఈ పర్యటనలు రూ.100 సరసమైన ధరలో అందుబాటులో ఉన్నాయి.

TGTDC పర్యాటక సౌకర్యాలను మరింత మెరుగుపరచడానికి మరియు సుందరీకరణ ప్రాజెక్టుల క్రింద అనేక కొత్త ప్రాజెక్ట్ లను అమలులోకి తెచ్చింది. మహబూబ్ నగర్ టౌన్ లో మినీ శిల్పారామం నిర్మాణం, సూర్యాపేటలోని సద్దాల చెరువులో నూతన బోటింగ్ యూనిట్, సిద్దిపేటలోని కోమటి చెరువులో డైనోసార్ పార్కు అభివృద్ధి, మహబూబ్ నగర్ పెద్దచెరువు వద్ద వేలాడే వంతెన నిర్మాణం వంటివి ఇందులో ఉన్నాయి.

## HARITHA

తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (TGTDC) “హరిత” బ్రాండ్ పేరుతో హోటళ్లను ఏర్పాటు చేసింది, ఇందులో గదులు, రెస్టారెంట్లు, బార్‌లు, విందు మందిరాలు, సమావేశ మందిరాలు, బోర్డ్‌రూమ్‌లు, బహిరంగ ప్రదేశ ఆడిటోరియంలు, ఇండోర్ ఆడిటోరియంలు, జిమ్‌లు, పిల్లల ఆటల ప్రాంతాలు మరియు ఈత కొలనులు ఉన్నాయి. ఈ సౌకర్యాలు పర్యాటకులకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో నాణ్యమైన వసతి మరియు పరిశుభ్రమైన ఆహారాన్ని అందిస్తున్నాయి.

## పర్యాటకం కోసం TG-iPASS

పర్యాటక సంబంధిత సేవలకు వేగవంతమైన అనుమతులు, మరియు అనుమతులను సులభతరం చేయడానికి హోటళ్లు, రిసార్ట్లు, సర్వీసు అపార్ట్మెంట్లు, లాడ్జీలు మొదలైన వాటి నమోదు కోసం తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ అప్రూవల్ మరియు సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టమ్ (TG-iPASS) అప్లికేషన్ లను అభివృద్ధి చేసింది. ఈ పోర్టల్ ద్వారా 15 విభాగాలు నుండి ఆమోదాలను ఏకీకృతం చేస్తుంది దరఖాస్తుదారులకు అవసరమైన అనుమతులు పొందడం సులభతరం చేసింది.

## వారసత్వ కట్టడాల పరిరక్షణ/ పునరుద్ధరణ

తెలంగాణ పర్యాటక శాఖ ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ మరియు ప్రభుత్వ నిధులతో వివిధ వారసత్వ ప్రదేశాలలో విస్తృతమైన పరిరక్షణ మరియు పునరుద్ధరణ ప్రాజెక్టులను చేపట్టింది.

### కీలక ప్రాజెక్టులు

1. స్వదేశీ దర్శన్ గ్రాంట్ పథకం కింద రూ.27.80 కోట్లతో కుతుబ్ షాహీ సమాధులు, గోల్కొండ, పైగా సమాధుల పనులు తుదిదశకు చేరుకున్నాయి.

2. అల్ప సంఖ్యాకుల సంక్షేమ శాఖ ద్వారా చార్మినార్ సమీపంలోని మక్కా మసీదును రూ.8.48 కోట్లతో పునరుద్ధరించారు.

3. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం వద్ద పర్యాటక సౌకర్యాలు రూ.1.35 కోట్ల నిధుల కేటాయింపుతో పూర్తికానున్నాయి. ఉట్నూర్ కోట (రూ.2.30 కోట్లు) మరియు రామప్ప దేవాలయం చుట్టూ ఉన్న చిన్న దేవాలయాల (రూ.12 కోట్లు) పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి.

ఈ ప్రయత్నాలు తెలంగాణ సుసంపన్నమైన వారసత్వాన్ని పరిరక్షించాలనే దృఢ నిబద్ధతను తెలుపుతున్నాయి.

### 5.2.9 ఫైనాన్షియల్ సర్వీస్ మరియు ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్స్

పొదుపుదారుల నుండి రుణగ్రహీతలకు నిధుల చేరడం ద్వారా వనరులను సమర్థవంతంగా కేటాయించడం ద్వారా ఆర్థిక స్థిరత్వం మరియు వృద్ధిని నిర్ధారించడంలో ఆర్థిక రంగం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ప్రక్రియ వ్యాపారాలలో పెట్టుబడి మరియు వినియోగం రెండింటికి మద్దతు ఇస్తుంది. ఇది రుణాలు, బీమా మరియు పెట్టుబడి అవకాశాల ద్వారా సులభతరం చేయబడుతుంది. ఆర్థిక వృద్ధికి అతీతంగా, బలమైన ఆర్థిక రంగం ఆర్థిక చేరికను ప్రోత్సహిస్తుంది. బలహీనమైన మరియు తక్కువ-ఆదాయ సమూహాలతో సహా సమాజంలోని అన్ని విభాగాలకు అవసరమైన ఆర్థిక సేవలకు అవకాశం ఉందని నిర్ధారిస్తుంది. ఈ చేరిక పేదరికాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక సమానత్వాన్ని పెంపొందిస్తుంది. అంతేకాకుండా, ప్రమాద నిర్వహణ సామర్థ్యాలను పెంపొందించడం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా, ఆర్థిక రంగం మొత్తం ఆర్థిక అభివృద్ధికి, సామాజిక పురోగతి మరియు స్థితిస్థాపకతను ముందుకు నడిపించడానికి గణనీయంగా దోహదం చేస్తుంది. రాష్ట్రంలో ఆర్థిక సేవల రంగం స్థూల విలువ జోడింపు (ప్రస్తుత ధరల ప్రకారం) 2022-23లో (FRE) రూ.60,729 కోట్ల నుండి 2023-24లో (AE) రూ.66,619 కోట్లకు 9.7% పెరిగింది.

#### 5.2.9.1. బ్యాంకింగ్ మరియు బీమా

ఆర్థిక కార్యకలాపాలకు కీలకమైన సహాయాన్ని అందిస్తూ ఆర్థిక వ్యవస్థకు బ్యాంకింగ్ మరియు బీమా రంగం చాలా అవసరం. అవి వినియోగదారుల విశ్వాసాన్ని పెంపొందించడం మరియు స్థిరమైన అభివృద్ధిని నడిపించడంతో ఆర్థిక స్థిరత్వాన్ని పెంచుతాయి, పెట్టుబడిని ప్రోత్సహిస్తాయి మరియు ఆర్థిక వృద్ధికి మద్దతు ఇస్తాయి. 31 మార్చి 2024 నాటికి, తెలంగాణలో 6,415 బ్యాంకు శాఖలు ఉన్నాయి, వీటిలో 47% పట్టణ ప్రాంతాల్లో, 29% గ్రామీణ ప్రాంతాల్లో మరియు 24% పాక్షిక పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి.

### 5.2.10 వాణిజ్యం, మరమ్మత్తు, ఆతిథ్య రంగం

2022-23లో (FRE) రూ.2,11,711 కోట్ల నుంచి 2023-24లో (AE) రూ.2,55,771 కోట్లకు వాణిజ్యం, మరమ్మత్తు మరియు ఆతిథ్య రంగాల GSVA ప్రస్తుత ధరల ప్రకారం 20.81% పెరిగింది. ఇది రెండు ఉప-వర్గాలుగా విభజించబడింది - వాణిజ్యం మరియు మరమ్మత్తు సేవలు మరియు ఆతిథ్య రంగం. వాణిజ్యం మరియు మరమ్మత్తు సేవల కోసం, ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి 2022-23 (FRE) సంవత్సరంలో రూ.2,00,171 కోట్ల నుండి 2023-24 (AE) లో రూ.2,42,526 కోట్లకు 21.2% పెరిగింది - ఆతిథ్య రంగం (హోటల్స్ మరియు రెస్టారెంట్లు) ఉప రంగంలో, GSVA 2022-23 (FRE)లో రూ.11,540 కోట్ల నుండి 2023-24(AE)లో రూ.13,246 కోట్లకు 14.8% పెరిగింది.

### 5.2.11 రవాణా, నిల్వ, ప్రసారం మరియు కమ్యూనికేషన్

రవాణా, నిల్వ, ప్రసారం మరియు కమ్యూనికేషన్ యొక్క GSVA 2022-23(FRE)లో రూ.89,081 కోట్ల నుండి 2023-24(AE)లో రూ.1,02,453 కోట్లకు 15% పెరిగింది. ఈ విభాగం ఏడు ఉపవిభాగాలుగా విభజించబడింది: రైల్వేలు, రోడ్డు, జల, వాయు రవాణా మరియు రవాణాకు సంబంధించిన సేవలు, నిల్వ, ప్రసారం మరియు కమ్యూనికేషన్.

రవాణా మరియు సేవల ఉప-రంగం స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి 16.80% పెరిగింది, అనగా 2022-23(FRE) సంవత్సరంలో రూ.73,651 కోట్ల నుండి

2023-24(AE)లో రూ.86,031 కోట్లకు పెరిగింది. ఇందులో అధిక భాగం రైల్వేలు, రోడ్డు రవాణా మరియు వాయు రవాణకు చెందినవి ఉన్నాయి.

### 5.2.12 రియల్ ఎస్టేట్, ఎంట్రప్రెన్యూర్ షిప్ మరియు వృత్తిపరమైన సేవలు

2022-23లో రూ.2,82,518 కోట్ల నుండి 2023-24లో రూ.3,13,592 కోట్లకు స్థిరాస్తి మరియు వృత్తిపరమైన సేవల GSVA (ప్రస్తుత ధరల ప్రకారం) 11% పెరుగుదలను చూపుతుంది.

#### 5.2.12.1 స్థిరాస్తి సేవలను ప్రోత్సహించడానికి చర్యలు

##### భూ సంస్కరణలు

ధరణి, IT ఆధారిత వ్యవస్థీకృత భూమి రికార్డు వ్యవస్థ, భూ రికార్డుల రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్లను మెరుగుపరుస్తుంది. ప్రారంభ వాగ్దానం ఉన్నప్పటికీ, పోర్టల్ ప్రారంభం నుంచీ పౌరుల నుండి అనేక ఫిర్యాదులను ఎదుర్కొంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి మరియు సరిదిద్దడానికి, ప్రభుత్వం జనవరి 9, 2024న జారీ చేసిన G.O.Ms. No.3 ద్వారా ధరణి పోర్టల్‌ను పునర్నిర్మించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

మార్చి 2024, పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించడానికి, ప్రధానంగా రైతులకు సహాయం చేయడానికి. తహశీల్దార్లు మరియు RDO లకు నిర్దిష్ట మార్గదర్శకాలు మరియు అధికారాలను అప్పగించి ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. దీని ఫలితంగా అపరిష్కరించకుండా ఉన్న 2,46,131 దరఖాస్తుల్లో దాదాపు 1.38 లక్షలు విజయవంతంగా పరిష్కరించబడ్డాయి. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మరియు అభివృద్ధి చెందుతున్న సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించేందుకు రెవెన్యూ చట్టాలను సవరించే ప్రక్రియలో కమిటీ ప్రస్తుతం నిమగ్నమై ఉంది.

##### TG-bPASS

తెలంగాణ భవన నిర్మాణ అనుమతి ఆమోదం మరియు స్వీయ-ధృవీకరణ వ్యవస్థ (TGbPASS) అనేది ఒక స్వీయ-ధృవీకరణ వ్యవస్థ ద్వారా భూమి అభివృద్ధి మరియు భవన నిర్మాణ సమయంలో అవసరమైన వివిధ అనుమతులను పరిశీలన చేయడానికి ఒకే వ్యవస్థీకృత వ్యవస్థగా ప్రారంభించబడింది. ఇందులో భూవినియోగ ధృవీకరణ పత్రాలు మరియు పరిరక్షణ ధృవపత్రాల పరిశీలన కూడా ఉంటుంది. జనవరి 2023 నుండి జూన్ 2024 వరకు, TG-bPASSకి 1,22,435 దరఖాస్తులు వచ్చాయి, వాటిలో 88,901 దరఖాస్తులు ఆమోదించబడ్డాయి.

**పట్టిక 5.5. జనవరి 2023 నుండి జూలై 2024 వరకు TG-bPASS దరఖాస్తుల స్థితి**

| క్రమ సం | రకము | అందిన | ఆమోదితమైన | తిరస్కరించబడిన |
|---|---|---|---|---|
| 1 | ఏకగవాక్ష అనుమతులు | 21,222 | 10,824 | 3,682 |
| 2 | ఆక్యుపెన్సీ అనుమతులు | 3,008 | 1,894 | 921 |
| 3 | తక్షణ నమోదు అనుమతులు | 11,430 | 5,057 | 5,740 |
| 4 | తక్షణ ఆమోదం అనుమతులు | 86,775 | 71,126 | 11,763 |

### 5.2.13 నైపుణ్యం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించే కార్యక్రమాలు

ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు మరియు విద్యా సంస్థల మధ్య నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్యమైన ఎజెండా. తెలంగాణ ప్రభుత్వం తన శ్రామిక శక్తి సామర్థ్యాలను పెంపొందించడంపై ఎడతెగని దృష్టితో, ఆవిష్కరణలు మరియు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి బహుముఖ ప్రయాణాన్ని ప్రారంభించింది. హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (HCCB), తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK) మరియు ఆషాన్ కన్సల్టింగ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నుండి దాదాపు 5,000 మంది డిప్లొమా విద్యార్థులకు 'క్యాంపస్ టు కార్పొరేట్' కార్యక్రమం ద్వారా ఉపాధి నైపుణ్యాలతో సాధికారత కల్పించేందుకు కీలక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకున్నాయి. అదనంగా, టాటా టెక్నాలజీస్ తెలంగాణలోని సుమారు లక్ష మంది విద్యార్థులకు ఉద్యోగ-ఆధారిత పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడం ద్వారా గణనీయమైన సహాయాన్ని అందజేస్తుంది.

ప్రతిపాదిత రూ.2,700 కోట్ల పెట్టుబడి, ప్రతిభను పెంపొందించడం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో నిబద్ధతను హైలైట్ చేస్తుంది. టాటా టెక్నాలజీస్ నైపుణ్య కేంద్రాలను స్థాపించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. పరిశ్రమకు సంబంధించిన శిక్షణను అందించడానికి అధునాతన యంత్రాలు మరియు సాఫ్ట్‌వేర్‌లను కలిగి ఉంటుంది. ఆధునిక పరిజ్ఞానాన్ని అందించడం మరియు యువతలో నైపుణ్యాలను పెంపొందించడం ప్రాథమిక లక్ష్యంతో ప్రభుత్వం ప్రస్తుతం నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని స్థాపించే ప్రక్రియలో ఉంది.

నైపుణ్యం అభివృద్ధి పట్ల ప్రభుత్వ అంకితభావం పట్టణ కేంద్రాలను దాటి అట్టడుగు స్థాయి వరకు విస్తరించింది. ఉదాహరణకు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) కోల్ బెల్ట్ ప్రాంతాల్లో నైపుణ్యం అభివృద్ధి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను ప్రదర్శిస్తోంది. ఈ కార్యక్రమాలు సమిష్టిగా విద్య మరియు ఉపాధి మధ్య అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా తెలంగాణ అంతటా విద్యార్థులు ఆధునిక శ్రామిక శక్తికి అవసరమైన నైపుణ్యాలను కలిగి ఉండేలా ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

#### 5.2.13.1. నైపుణ్యం మరియు విజ్ఞానం కొరకు తెలంగాణ అకాడమీ (TASK)

తెలంగాణ ప్రభుత్వం స్థాపించిన లాభాపేక్ష లేని సంస్థ TASK, పరిశ్రమకు అధిక-నాణ్యత మానవ వనరులు మరియు సేవలను అందించడానికి ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు మరియు విద్యాసంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. విద్యార్థుల కోసం, TASK వారి సాంకేతిక, వ్యక్తిగత మరియు సంస్థాగత నైపుణ్యాలను సబ్సిడీ ధరలకు పెంచే మాడ్యూల్‌లకు యాక్సెస్‌ను అందిస్తుంది, ఉద్యోగ విపణి కోసం వారి సంసిద్ధతను సులభతరం చేస్తుంది. అధ్యాపకుల అభివృద్ధి మరియు పరిశోధన పైలట్‌ల ద్వారా ఎదుగుదలకు అనుకూలమైన వాతావరణాలను సృష్టించడం ద్వారా కళాశాలలు TASKతో భాగస్వామ్యాల నుండి ప్రయోజనం పొందుతాయి. ఈ సహకారాలు కళాశాలలకు నాణ్యమైన విద్యను అందించడంలో సహాయపడతాయి, నిర్మాణాత్మక కార్యక్రమాల ద్వారా భవిష్యత్తు నాయకులను సిద్ధం చేస్తాయి. కార్పొరేట్ సంస్థలకు వివిధ స్థాయిలలో సేవలు అందించుటకు అవసరమైన అత్యాధునిక సాంకేతిక రంగాలలో శిక్షణ పొందిన

మరియు నైపుణ్యం కలిగిన పట్టభద్రులను TASK అందుబాటులో ఉంచుతుంది. దీని ద్వారా కంపెనీలు తమ అవసరాలకు తగిన అభ్యర్థులను నియమించుకొనుటకు TASK దోహదపడుతుంది. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో విస్తృతమైన శిక్షణపై TASK దృష్టి కేంద్రీకరించడం వల్ల కార్పొరేట్ డిమాండ్‌లను సమర్థవంతంగా తీర్చే నైపుణ్యాలను విద్యార్థులలో సన్నద్ధం చేస్తుంది.

2023-24 ఆర్థిక సంవత్సరంలో, 1,17,146 మంది విద్యార్థులు మరియు 988 మంది అధ్యాపకులు బహుళ సాంకేతికతలు మరియు అవసరమైన నైపుణ్యాల నుండి ప్రయోజనం పొందారు. 5251 మంది విద్యార్థులకు సగటున రూ.2.5 LPA ప్యాకేజీతో ప్రత్యక్ష నియామకాలు అందించబడ్డాయి. TASK తెలంగాణ రాష్ట్రం 2.0 (i4TS 2.0) కోసం ఆవిష్కరణను ప్రారంభించింది, ఇది ద్విభాషా ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత కార్యక్రమం. ఇది 20,000 కంటే ఎక్కువ మంది యువతకు వారి ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత ప్రయాణంలో సహాయపడింది. తెలంగాణ ప్రభుత్వం మరియు TASK తెలంగాణ యువతకు ఎంటర్‌ప్రైజ్ విలువలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి కలాం సెంటర్ ఫర్ ఆటోమోటివ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇన్నోవేషన్ ఫర్ తెలంగాణ స్టేట్ 2.0 (i4TS), 2024లో ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు SKOCH బంగారు అవార్డును అందుకుంది.

### 5.2.13.2 తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ సెల్ (TGIC)

రాష్ట్ర ఇన్నోవేషన్ పాలసీ కింద తెలంగాణ ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా TGIC ఏర్పాటు చేయబడింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలుపుకొని సమగ్రమైన సంస్కృతిని ప్రోత్సహించడం, రాష్ట్ర పర్యావరణ వ్యవస్థ యొక్క గమ్యస్థానంగా మారడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

TGIC యొక్క ప్రధాన లక్ష్యాలు మూడు: మొదటిది, విద్య యొక్క ప్రారంభ దశల నుండి ఆవిష్కరణల సంస్కృతిని ప్రేరేపించడం; రెండవది, ప్రభుత్వం మరియు పరిపాలనా విధానాలలో వినూత్న పద్ధతులను ఏకీకృతం చేయడం; మరియు మూడవది, తెలంగాణ అంతటా ఆవిష్కరణల సంస్కృతిని ప్రచారం చేయడం మరియు బలోపేతం చేయడం. ప్రతిస్పందించే వ్యవస్థను అందించడం ద్వారా, TGIC సహకారాన్ని సులభతరం చేస్తుంది, వనరులను అందిస్తుంది మరియు సాంకేతిక పురోగతి మరియు వ్యవస్థాపక వెంచర్‌లను ప్రోత్సహించడానికి ప్రతిభను పెంచుతుంది. ఇది తెలంగాణ అంతటా వ్యక్తులు మరియు సంస్థలు ఆవిష్కరణలు చేపట్టడానికి, సృజనాత్మకంగా సవాళ్లను పరిష్కరించడానికి మరియు ఆవిష్కరణ మరియు సాంకేతికత ఆధారిత పరిష్కారాలలో అగ్రగామిగా రాష్ట్ర వృద్ధి పథంలో దోహదపడటానికి లక్ష్యంగా పెట్టుకుంది.

### 5.2.13.3. టెక్నాలజీ హబ్ (T-Hub)

T-Hub అనేది తెలంగాణలో వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి హైదరాబాదులో ఏర్పాటు చేయబడిన ఒక ఆవిష్కరణ. మధ్యవర్తి మరియు వ్యాపార ఇంక్యుబేటర్. తెలంగాణ ప్రభుత్వం వ్యవస్థాపకత మరియు ఆవిష్కరణలను పెంపొందించే ప్రధాన కార్యక్రమాలలో టి-హబ్ ఒకటి. భారతదేశంలో తెలంగాణను అత్యంత ప్రాధాన్యత గల పెట్టుబడి గమ్యస్థానంగా మార్చాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ చొరవ దోహదం చేస్తుంది. ఇది స్టార్టప్‌లు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలు మరియు ప్రభుత్వాల మధ్య అనుసంధానం కూడా.

ఇది కొత్త స్టార్టప్ ఆలోచనలు మరియు కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తుంది, వారి స్టార్టప్ కార్యక్రమంలోని ప్రతి దశలోనూ వ్యవస్థాపకులకు మార్గనిర్దేశం చేయడానికి జాగ్రత్తగా రూపొందించబడింది. T-Hub అనేది వ్యవస్థాపకులు తమ స్టార్టప్‌లతో ప్రారంభించి, వాటిని మరింతగా విపణిలోకి తీసుకురావడానికి మరియు పెట్టుబడిదారులను ఆకర్షించడానికి మొదటి అడుగు. T-Hub కార్పొరేట్ ఆవిష్కరణ కార్యక్రమంలో కార్పొరేషన్‌లు మరియు స్టార్టప్‌లను ఒకచోట చేర్చి, సంస్థాగత పరివర్తనను నిర్ధారిస్తుంది మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలను అందిస్తుంది. T-Hub విద్యాసంస్థల్లో సామర్థ్యాలను పెంపొందించే కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఔత్సాహిక విద్యార్థులను ఉద్యోగ సృష్టికర్తలుగా మారుస్తుంది. పోటీ విపణిలో విజయం సాధించడానికి అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలను కలిగి ఉండేలా వారికి శిక్షణ ఇస్తారు. ప్రారంభం నుండి, T-Hub 2000 కంటే ఎక్కువ జాతీయ మరియు అంతర్జాతీయ స్టార్టప్‌లకు అత్యున్నత సాంకేతికత, సలహాదారులు, ప్రతిభ మరియు ఇతర అవసరాలను అందించింది మరియు ఇప్పటివరకు సుమారు 1.94 బిలియన్ డాలర్ల నిధులను సేకరించింది.

### 5.2.13.4. T-వర్క్స్ (T-Works)

తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన T-Works భారతదేశంలోనే అతిపెద్ద పూర్తి సమగ్ర హార్డ్‌వేర్ నమూనా కేంద్రం. దేశవ్యాప్తంగా అభిరుచి గలవారు, తయారీదారులు మరియు ఆవిష్కర్తలతో కూడిన శక్తివంతమైన కమ్యూనిటీని ప్రోత్సహించడం, నిర్భయంగా అన్వేషించడానికి మరియు ప్రయోగాలు చేయడానికి వారిని ప్రోత్సహించడం దీని లక్ష్యం. సృజనాత్మకత వృద్ధి చెందడం, వైఫల్యాల నుండి నేర్చుకోవడం మరియు వృద్ధికి అవకాశంగా మార్చుకోవడం అనే సంస్కృతిని T-Works నేర్పిస్తోంది. T-Works అత్యాధునిక సౌకర్యాలు మరియు మద్దతును అందించడం ద్వారా వారి ఆలోచనలను ప్రత్యక్ష నమూనాలు మరియు ఆవిష్కరణలుగా మార్చడానికి వ్యక్తులను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చొరవ వ్యవస్థాపక ప్రయత్నాలకు మద్దతు ఇస్తుంది మరియు భారతదేశం యొక్క సాంకేతిక పురోగతి మరియు ప్రపంచ పోటీతత్వానికి దోహదపడే ఆవిష్కరణల స్ఫూర్తిని ప్రోత్సహిస్తుంది.

### 5.2.14 ప్రగతి వైపు

సేవా రంగం తెలంగాణ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది, రాష్ట్ర GSDPకి 65.7% తోడ్పడింది. దేశంలోనే హైదరాబాద్ ప్రధాన ఐటీ హబ్‌గా ఎదగడం రాష్ట్ర ప్రభుత్వ సేవా ఆధారిత విధానాలను ఎత్తిచూపుతోంది. ప్రపంచ నాయకులతో వ్యూహాత్మక పెట్టుబడులు మరియు భాగస్వామ్యాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దాని పోటీతత్వాన్ని గణనీయంగా పెంచుకుంది. ఈ కార్యక్రమాలు AI మరియు బ్లాక్‌చెయిన్ వంటి అత్యాధునిక సాంకేతికతలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు మరియు ఆర్థిక వృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ ప్రయత్నాలు సుస్థిరమైన అభివృద్ధి మరియు మెరుగైన ప్రపంచ పోటీతత్వం కోసం సాంకేతిక పురోగమనాలను ఉపయోగించుకోవడంలో ప్రభుత్వ నిబద్ధతను ప్రదర్శిస్తున్నాయి.

అదనంగా, ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రంలో ఇప్పటి వరకు untapped పర్యాటక సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడంపై దృష్టి సారించింది, ఇది వృద్ధి మరియు అభివృద్ధికి ఒక ముఖ్యమైన మార్గంగా గుర్తించబడింది. అంతేకాకుండా, మహిళలకు సాధికారత కల్పించే సాధనంగా మహిళా వ్యవస్థాపకతను ప్రోత్సహించే

కార్యక్రమాలు చురుకుగా కొనసాగుతున్నాయి. ఈ ప్రయత్నాలు సమిష్టిగా తెలంగాణ సేవారంగంలో నిరంతర మరియు స్థిరమైన వృద్ధికి సంబంధించిన ఆశాజనకంగా చిత్రించాయి, వ్యూహాత్మక వైవిధ్యీకరణ మరియు సమ్మిళిత అభివృద్ధి విధానాల ద్వారా బలోపేతం చేయబడింది.

పారిశ్రామిక అభివృద్ధి పరంగా, సాంప్రదాయ రంగాలతో పాటు అధిక సాంకేతికత పరిశ్రమల సమ్మేళనాన్ని పెంపొందించడంలో తెలంగాణ గణనీయమైన విజయాన్ని సాధించింది. నేడు దేశంలోనే అత్యంత పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. రాష్ట్రంలో కార్యకలాపాలను స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం స్థాపించబడిన మరియు ప్రసిద్ధి చెందిన పరిశ్రమలతో చురుకుగా భాగస్వామ్యం చేస్తోంది. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో తెలంగాణ రూ.40,232 కోట్ల కొత్త పెట్టుబడి ప్రతిపాదనలను పొందింది. ఇది అంతకుముందు సంవత్సరంలో ఆకర్షించబడిన పెట్టుబడి కంటే దాదాపు రెట్టింపు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారు స్వయంగా రాష్ట్ర ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు, అలాగే ఐటి & పరిశ్రమల శాఖ మంత్రి డా.డి.శ్రీధర్ బాబు గారు మూడు రోజుల పర్యటనలో 200 మంది ప్రముఖ వ్యాపారవేత్తలను కలిశారు, ఫలితంగా అదానీ గ్రూప్, JSW, Tata Technologies మరియు Uber వంటి కంపెనీల నుండి గణనీయమైన పెట్టుబడి హామీలు వచ్చాయి మరియు 2,500 ఉద్యోగాలను సృష్టించే అవకాశం ఉంది. ఈ ప్రయత్నం వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడం, గణనీయమైన పెట్టుబడులను ఆకర్షించడం మరియు ఉపాధి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది. నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి మరియు ప్రగతిశీల విధానాలతో తెలంగాణ తన పారిశ్రామిక పునాదిని బలోపేతం చేసే దశలో ఉంది మరియు స్థిరమైన ఆర్థిక వృద్ధి దిశగా దూసుకుపోతోంది.

**Box 5.2**

## తెలంగాణలో రికార్డు స్థాయిలో పెట్టుబడులు

గౌరవ ముఖ్యమంత్రి దావోస్ పర్యటనలోని ముఖ్యాంశాలు (జనవరి 15 నుండి 19, 2024 వరకు)

దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్)కి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు నాయకత్వంలోని ఒక విజయవంతమైన ప్రతినిధి బృందానికి, తెలంగాణకు రికార్డు స్థాయిలో రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.

ఈ గణనీయమైన విజయం గత సంవత్సరం కంటే పెట్టుబడి మొత్తాన్ని దాదాపు రెట్టింపు చేసింది. ప్రతినిధి బృందంలో గౌరవ ఐటీ & పరిశ్రమల మంత్రి డా.డి.శ్రీధర్ బాబు గారు మరియు ఇతర ముఖ్య అధికారులు ఉన్నారు, వారు మూడు రోజుల కార్యక్రమంలో 200కు పైగా ప్రముఖ వ్యాపార సంస్థలు మరియు నాయకులతో సమిష్టిగా చర్చల్లో పాల్గొన్నారు.

అదానీ గ్రూప్, JSW, వెబ్ వర్క్స్, టాటా టెక్నాలజీస్, BL ఆగ్రో, సర్జికల్ హోల్డింగ్స్, గోడి ఎనర్జీ, అరజెన్ లైఫ్ సైన్సెస్, ఇన్నోవెరా ఔషధాలు, QCentrio, Systra, Uber మరియు

09 సొల్యూషన్స్‌తో సహా ప్రముఖ ప్రపంచ మరియు భారతీయ కంపెనీల నుండి పెట్టుబడి హామీలు వచ్చాయి. ఈ పెట్టుబడులు 2,500 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించగల సామర్థ్యాన్ని కలిగి తెలంగాణ ఆర్థిక స్థితిని గణనీయంగా పెంచుతుంది.

గౌరవ ముఖ్యమంత్రి WEF యొక్క CET ఫోరమ్‌లలో తన ప్రసంగాలలో, చిన్న మరియు సన్నకారు రైతుల సంక్షేమం గురించి మాట్లాడారు మరియు స్థిరమైన మరియు సమానమైన ఆహార వ్యవస్థల అవసరాన్ని నొక్కి చెబుతూ వ్యవసాయాన్ని లాభదాయకమైనగా మార్చడానికి సహకరించాలని ప్రపంచ నాయకులను కోరారు.

గౌరవ ముఖ్యమంత్రి హైదరాబాద్‌ను వైద్య టూరిజం కోసం అభివృద్ధి చెందుతున్న కేంద్రంగా, ఆసియాలో వైద్య పర్యాటకానికి ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారిందని, ఆరోగ్య సంరక్షణ, సాఫ్ట్ వేర్ రంగాలలో నగరం యొక్క సామర్థ్యాన్ని హైలైట్ చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి USA మరియు అనేక యూరోపియన్ దేశాలతో సహా పాశ్చాత్య దేశాలలో పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చులకు పరిష్కారాలు అందించేందుకు తన దృష్టి కోణాన్ని వివరించారు.

అదనంగా, గౌరవ ముఖ్యమంత్రి తెలంగాణలోని ప్రతి మూలకు అగ్రశ్రేణి వైద్య సేవలను అందించడానికి డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై దృష్టి సారించి, ఆరోగ్య సంరక్షణను విశ్వవ్యాప్తం చేయడం మరియు సరసమైనదిగా చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

గౌరవ ముఖ్యమంత్రి తెలంగాణ దార్శనికతకు ప్రపంచ వ్యాపార నాయకులు మరియు ప్రధాన భారతీయ పారిశ్రామికవేత్తల నుండి బలమైన ఆమోదం లభించింది. దావోస్‌లో జరిగిన చర్చలు మరియు హామీలు రాష్ట్ర వ్యాపార అనుకూల వాతావరణం మరియు ఆర్థిక వృద్ధిని పెంపొందించే లక్ష్యంతో ఉన్న వ్యూహాత్మక కార్యక్రమాలపై దృఢ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తాయి.




SBI
State Level Bankers' Committee, Telangana
Convenor SBI
WELCOMES
SBI
State Level Bankers' Committee, Telangana
Convenor SBI
WELCOMES
All The Dignitaries, Invitees And Members
40th Quarterly Review Meeting For December-2023



Section

# 6




# పరిపాలన





# ముఖ్యాంశాలు

- తెలంగాణ ప్రజానీకానికి ప్రజా రంజక పాలన అందించాలనే సదుద్దేశ్యంతో, ఆరు ప్రధాన గ్యారంటీ పథకాల అమలు కొరకు ప్రజా పాలన పోర్టల్ మరియు మొబైల్ యాప్ లు పని చేస్తున్నాయి. ఈ పథకాలు ప్రజల యొక్క విస్తృతమైన అవసరాలను తీర్చుట కొరకు ఉద్దేశించబడినవి. అంతే కాకుండా, ప్రజాపాలన పోర్టల్ మరియు మొబైల్ యాప్ లు దరఖాస్తుల ప్రక్రియను సులభతరం చేయడమే కాకుండా, పథకాల అమలులో అడ్డంకులను కల్పించే వివిద రకాల దళారీ వ్యవస్థను నిర్మూలించుటకు ఈ పోర్టల్ మరియు యాప్ లు ఎంతో ఉపయోగకరం.

- ప్రజలు ప్రభుత్వ సేవలను పొందడానికి, శాఖలపై అభ్యంతరాలను తెలియజేయడానికి మరియు తమ యొక్క అభిప్రాయాలను వ్యక్తపరచడానికి ప్రజా వాణి ఉపయోగ పడుతుంది. అలాగే దీని ద్వారా, ప్రజలు తమ యొక్క ఫిర్యాదులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మరియు ఫోన్/వాట్సాప్ మొదలగు మార్గాల్లో నమోదు చేసుకోవచ్చు.

- ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు మరియు ప్రభుత్వ రంగ సంస్థలు ఈ ప్రభుత్వ e-సేకరణ వేదికను ఉపయోగించి 5,76,629 కోట్ల విలువైన 6,31,608 టెండర్లను సులభంగా పరిశీలించడమే కాకుండా, 1,35,532 కోట్ల విలువైన 2,80,477 టెండర్లను ఖరారు చేశారు.

- రాష్ట్రంలోని ప్రజలు ఏ చౌక ధరల దుకాణం (FPS) నుండైనా వారికి అవసరమైన నిత్యావసర సరుకులను తీసుకునే అంతర్గత వెసులుబాటు కల్పించబడింది. ఆదేవిదంగా, తెలంగాణలోని 17,235 చౌక ధరల దుకాణాలకు గాను 17,151 దుకాణాలలో ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ePoS) పరికరాలను స్థాపించి, ఆన్‌లైన్ విదానంలో సరుకులను పంపిణీ చేయడం కోసం చౌక ధరల దుకాణాలను స్వయంచాలకంగా తయారు చేశారు, మిగిలిన 84 చౌక ధరల దుకాణాల్లో నెట్‌వర్క్ లేకపోవడం వలన మొబైల్ యాప్ ద్వారా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నారు.

- వ్యక్తిగతంగా పెన్షన్ తీసుకొనుటకు హాజరు కాలేని పెన్షనర్లను సాంకేతికంగా గుర్తించుటకు ఈ Real-time Digital Authentication of Identity (RTDAI) అనే ముఖ గుర్తింపు టెక్నాలజీని ఉపయోగిస్తారు, ముఖ్యంగా ఇది వికలాంగులు మరియు వృద్ధులకు సౌకర్యకరంగా ఉంటూనే వారికి పెన్షన్ భద్రతను కూడా కల్పిస్తుంది.

- తెలంగాణ దయాగ్నస్టిక్స్ పథకం అనేది, ప్రజలకు స్నేహపూర్వక వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రారంభించిన పథకం.

- తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) ప్రయాణికులకు అనుకూలంగా రూపొందించిన ఇంటెలిజెంట్-టికెట్ ఇష్యూ మెషిన్ (i-TIMS) బస్ టికెటింగ్ ప్రక్రియను సులభతరం చేసే పథకం. ప్రయాణికులు తమ ప్రయాణానికి ముందే బస్‌లో టిక్కెట్లు నేరుగా i-TIMS మెషిన్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. ఈ మెషిన్ అనేక చెల్లింపులను, అనగా నగదు, క్రెడిట్/డెబిట్ కార్డులు మరియు యుపిఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) చెల్లింపులను కూడా అనుమతిస్తుంది.

- తెలంగాణ పోలీస్ హాక్ ఐ యాప్ అనేది ప్రజలు తమపై జరిగిన నేరాలను మరియు అనుమానాస్పద కార్యకలాపాలను నేరుగా పోలీస్ విభాగానికి నివేదించడానికి ఉపయోగించే మొబైల్ యాప్. ఇది, ట్రాఫిక్ ఉల్లంఘనలు మరియు క్రిమినల్ కార్యకలాపాల వంటి నిరంతర నివేదికల కోసం ఉపయోగించబడుతుంది. ఈ యాప్ ద్వారా వినియోగదారులకు మల్టీ మీడియా ఆధారాలను జత చేసే అవకాశాన్ని కూడా కల్పిస్తుంది, ఇది నేరస్థులను పట్టుకోవడానికి మరియు దర్యాప్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి ఉపయోగ పడుతుంది.

- ప్రస్తుతం, MHA ఆదేశాలకు అనుగుణంగా, 31 మానవ అక్రమ రవాణా వ్యతిరేక యూనిట్లు తెలంగాణలో విజయవంతంగా పనిచేస్తున్నాయి. 2023లో (అక్టోబర్ వరకు) తెలంగాణలో మానవ అక్రమ రవాణా కింద మొత్తం 271 కేసులు నమోదు చేయబడ్డాయి. 530 మంది బాధితులు రక్షించబడి, 345 మంది అక్రమ రవాణాదారులను అరెస్ట్ చేశారు.

- సమాజంలో అనేక రకాల వేధింపులకు గురయ్యే మహిళలు మరియు పిల్లలకు సహాయంగా పనిచేసే ప్రత్యేక సహాయక కేంద్రాలే భరోసా కేంద్రాలు. 2022 చివరినాటికి, 12 భరోసా కేంద్రాల ద్వారా 17,000 పైగా కేసులను పరిష్కరించ బడ్డాయి. ప్రస్తుతం, మహిళా శిశు సంక్షేమ శాఖ 35 భరోసా కేంద్రాలకు ఆర్థిక సహాయం అందిస్తోంది, ఇవి 24 జిల్లాలను, 6 కమిషనరేట్లను మరియు హైదరాబాద్‌లోని 3 పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 5 కేంద్రాలను కవర్ చేస్తుంది.

## 6.1 పరిచయం

సుపరిపాలన అనేది ప్రజాస్వామ్యములో పరిపాలనా నిర్వహణలో పాల్గొనడం ద్వారా చట్ట పరిపాలన, పారదర్శకత, బాధ్యత, స్పందన, సమానత్వం మరియు సమర్థత ద్వారా న్యాయసమ్మతమైన నిర్ణయాల కోసం ప్రయత్నిస్తుంది. ఇది ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి, నిర్ణయాలను తెలియజేయడానికి, ఒక పటిష్టమైన చట్టపరమైన వ్యవస్థను మరియు అభిప్రాయాలకు ప్రతిస్పందించడానికి బహిర్గతంగా ఉండేలా చేస్తుంది. సుపరి పాలన సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడానికి, వివక్షను నిర్మూలించడానికి మరియు అణగారిన గొంతులను బలోపేతం చేస్తూ దీర్ఘకాలిక లక్ష్యాలపై దృష్టి పెడుతు ఒక సంతులితమైన మరియు సమగ్ర సామాజిక వ్యూహాన్ని నిర్వహిస్తుంది.రాష్ట్రంలో మంచి పాలనకు న్యాయపరిపాలనపై కట్టుబాటుతో, నిష్పక్షపాత న్యాయవ్యవస్థతో, మానవ హక్కుల పరిరక్షణతో మరియు సమానతతో కూడిన సమాజం కోసం గుర్తింపు లభించింది. ప్రభుత్వం, ఇప్పటికే ఉన్న సంస్థలను సులభతరం చేయడానికి మరియు కొత్తవాటిని స్థాపించడానికి గణనీయమైన చర్యలు తీసుకొని, ఇది పౌరుల అవసరాలకు ప్రతిస్పందించే, బాధ్యత వహించే మరియు పారదర్శకమైన పరిపాలనా వ్యవస్థను కల్పిస్తుంది. ఈ ప్రయత్నాలు సమర్థవంతమైన సేవల అందించడానికి మరియు అందరికీ సామాజిక న్యాయం కోసం ఒక సమగ్రమైన మరియు నమ్మకాన్ని వ్యవస్థను రూపొందిస్తుంది.

"సుపరిపాలన" యొక్క మూల స్తంభాలను కొనసాగించడానికి క్రింది చర్యలు ప్రారంభించబడ్డాయి.

1) పరిపాలన వికేంద్రీకరణ

2) పౌర కేంద్ర పాలన

3) ప్రజా భద్రత మరియు భద్రత కోసం చట్టపరమైన వ్యవస్థ

## 6.2 సుపరి పాలన కోసం వికేంద్రీకరణ వ్యవస్థ

వికేంద్రీకరణ ద్వారా స్థానిక ప్రభుత్వాలు ప్రజలకు మరింత చేరువ చేసేలా బాధ్యత వహించడమే కాకుండా, ఉన్నతమైన సామర్థ్యం, ప్రజల యొక్క భాగస్వామ్యం, మరియు మెరుగైన సేవలు అందించుటకు దారితీస్తుంది, ఇవి అన్నీ సుపరి పాలనకు ముఖ్యమైన భాగాలు.

ప్రజా పాలనలో స్థానిక అధికారులు నేరుగా ప్రజలకు సమాచారం అందించేలా వారి నిర్ణయాలపై మరింత స్వయంప్రతిపత్తి గల వ్యవస్థను స్థాపించడం ద్వారా ప్రజలకు మరింత స్వేచ్ఛను ఇస్తుంది. ధృడమైన ఈ-పరిపాలన అనేది ప్రజాపాలనకు మద్దతిస్తూనే, శాఖలలో వివిధ రోజు వారి IT కార్యకలాపాలతో పాటు సమస్యల పరిష్కారం, మరియు ప్రజలకు చేరువవడం కోసం ఉపయోగపడుతుంది. అదనంగా, ప్రభుత్వం స్థానిక పాలనా సంస్థలను బలోపేతం చేయడానికి మరియు రాజకీయ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి పలు చర్యలను చేపట్టింది.

అలాగే, పట్టణ మరియు నగరాలలో ప్రభుత్వంలోని దిగువ స్థాయిగా ఉన్న పట్టణ స్థానిక సంస్థలు (ULBs) 74వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఏర్పాటు చేయబడ్డాయి. రాష్ట్రంలో 10 పట్టణాభివృద్ధి సంస్థలు (UDAs) మరియు 142 పట్టణ స్థానిక సంస్థలు (ULBs)ఉన్నాయి. ఈ 142 పట్టణ స్థానిక సంస్థలలో 97 తెలంగాణ పట్టణ ప్రణాళికా చట్టం 1920 క్రింద పరిపాలించబడుతున్నాయి. రాష్ట్రంలోని

మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లను నియంత్రించడానికి ప్రభుత్వం తెలంగాణ పురపాలక చట్టం 2019ను ఆమోదించింది. హైదరాబాద్ యొక్క మహా నగర పాలక చట్టం, 1955 (2020 లో సవరించబడింది) పట్టణ సముదాయాన్ని పరిపాలిస్తుంది. ఈ చట్టాలు ప్రభుత్వంలో ప్రజలు భాగస్వాములు కావడాన్ని ప్రోత్సహిస్తూనే, స్థానిక పాలనా సంస్థలను బలోపేతం చేస్తాయి. గ్రామీణ ప్రాంతాలలో, పంచాయతీ రాజ్ సంస్థలు (PRIs) మూడు స్థాయిల పరిపాలనా వ్యవస్థలను కలిగి ఉన్నాయి: జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్, మధ్యంతర స్థాయిలో మండల పరిషత్, మరియు గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ.

**పట్టిక 6.1. తెలంగాణలో పరిపాలనా విభాగాలు**

| పరిపాలనా విభాగాలు | సంఖ్య |
|---|---|
| జిల్లాలు | 33 |
| రెవెన్యూ డివిజన్లు | 76 |
| మండలాలు | 620 |
| జిల్లా పరిషత్ | 32 |
| మండల పరిషత్ | 540 |
| గ్రామ పంచాయతీ | 12,769 |
| మున్సిపల్ కార్పొరేషన్లు | 13 |
| మున్సిపాలిటీలు | 129 |
| కాంటోన్మెంట్ బోర్డు | 1 |

మూలం: తెలంగాణ ఆర్థిక మరియు గణాంకాల డైరెక్టరేట్

## 6.3 ప్రజా పాలనను బలోపేతం చేయడం

ప్రజలను పాలనలో మమేకం చేస్తూ కేంద్రీకృత ప్రజా పాలనను అందించే వ్యవస్థలను ప్రభుత్వం బలోపేతం చేస్తుంది. అనగా, ఇది పారదర్శకమైన సమాచార పరిపాలన అందించడం, అందుబాటులో ఉన్న సాంకేతికతను ఉపయోగించడం, సమర్థవంతమైన ఫిర్యాదు మార్గాలు మరియు పౌరుల భాగస్వామ్యం కోసం అవకాశాలు కల్పించి, ఈ వ్యవస్థలపై దృష్టి సారించడం వలన ప్రభుత్వాలు మరింత ప్రతిస్పందించే మరియు బాధ్యత వహించేలా చేయడం ద్వారా మెరుగైన సేవలను అందించవచ్చు.

తెలంగాణ ప్రభుత్వం అవినీతిని నిరోధించడం మరియు కొత్త సాంకేతికత పరిజ్ఞానాన్ని అనుసంధానం చేయడం వంటి వివిధ కార్యకలాపాలను బలోపేతం చేయడంద్వారా ప్రజా సేవలు, రవాణా, సామాజిక భద్రత, ఆరోగ్యం మరియు విద్యా రంగంలో గణనీయంగా పురోగతి కనబడింది. ఇది మరింత సమర్థవంతమైన మరియు సత్వర సేవలకు అందించుటకు మరియు పారదర్శకతకు దారితీసింది. దీనికి మంచి ఉదాహరణ ప్రత్యక్ష నగదు బదిలీ (DBT) వ్యవస్థ, ఇది సంక్షేమ పథకాల లబ్ధిదారులకు నేరుగా సమయానికి సాయం అందిస్తుంది.

### 6.3.1 ప్రజా పాలన పోర్టల్ &మొబైల్ యాప్

ఆరు ప్రధాన గ్యారంటీ పథకాలకు అమలు చేయడానికి మరియు ప్రజల అవసరాలను తీర్చడానికి సులభంగా ఉపయోగించదగిన మరియు కేంద్రీకృతమైన వేదికను ప్రజా పాలన పోర్టల్ మరియు మొబైల్ యాప్ లు అందిస్థాయి. ఈ వ్యవస్థ ద్వారా దరఖాస్తుల యొక్క వివిధ స్థాయిల యొక్క ప్రక్రియలను సులభతరం చేయడమే కాకుండా, క్షేత్ర స్థాయిలోని మధ్యంతర దళారీ వ్యవస్థలను తొలగించడం ద్వారా, ధరఖాస్తుల పరిశీలన ప్రక్రియల సమయాన్ని వేగవంతం చేసి, పొరపాట్లు మరియు అవినీతి లేని విధానాన్ని ప్రోత్సాహిస్తుంది. ప్రజా పాలన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి

ప్రజలు ప్రభుత్వం యొక్క కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేలా మరియు అర్థమైన ప్రయోజనాలను పొందడానికి సహకరిస్తుంది. ఈ మొబైల్ యాప్ 50,000 కంటే ఎక్కువ సార్లు ఆండ్రాయిడ్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేయబడింది.

### 6.3.2 ప్రజా వాణి

తెలంగాణలో ప్రజా వాణి ఒక ముఖ్యమైన ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ, ఇది ప్రజలకు ప్రభుత్వము బాధ్యత వహించేలా మరియు వారి గళాన్ని వినిపించడానికి ఏర్పాటు చేసిన వేదిక. ఇది ప్రజలకు అందించాల్సిన పలు ప్రభుత్వ సేవలతో పాటు, వివిధ విభాగాలలో ఫిర్యాదులు నమోదు చేయడానికి మరియు వాటి స్థితి గతులను పర్యవేక్షించడానికి ఇది అవకాశం కల్పిస్తుంది,అలాగే ప్రయోజనాలను స్వీకరించడంలో ఏర్పడే జాప్యాన్ని తగ్గించి, సంతృప్తికరంగా సేవలను అందించడం మరియు అవినీతి మరియు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం లేకుండా సమస్యలను పరిష్కరిస్తుంది.

ప్రజా వాణి ఫిర్యాదులు చేయడానికి పలు మార్గాలను అందిస్తు అందరికీ సౌలభ్యంగా ఉంటుంది. ప్రధాన వేదిక ప్రజావాణి వెబ్‌సైట్, దీనిలో ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేయవచ్చు మరియు మద్దతు పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చు. ఆఫ్‌లైన్ పద్ధతులను ఇష్టపడేవారికి, తెలంగాణలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఉన్న ప్రజా వాణి కౌంటర్ల వద్ద వ్యక్తిగతంగా ఫిర్యాదులు సమర్పించవచ్చు. అదనంగా, కొన్ని జిల్లాలు ఫిర్యాదు నమోదు కోసం ప్రత్యేక సమయాల్లో ఫోన్ కాల్స్ లేదా వాట్సాప్ ద్వారా సేవలను అందిస్తు మరింత సౌలభ్యంగా ఉన్నప్పటికినీ పని సమయాలు లేదా ఫిర్యాదు రకాలపై కొన్ని పరిమితులు ఉన్నాయి.

ప్రజా వాణి ప్రజా పాలనను బలోపేతం చేస్తుంది, పాలనలో పారదర్శకతను మరియు బాధ్యతను పెంచుతుంది,అలాగే ప్రజలను శక్తివంతులుగా చేస్తూ ప్రభుత్వ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. వివిధ పద్ధతుల ద్వారా ఫిర్యాదు నమోదు చేసిన తరువాత,వాటి పురోగతిని పర్యవేక్షించడానికి పిర్యాదుదారుడు ఒక ప్రత్యేక ట్రాకింగ్ నంబర్‌ను పొందుతారు, ఫిర్యాదులను విస్మరించకుండా చూసుకోవడం దీని ఉద్దేశం. ఈ వ్యవస్థ అవినీతి మరియు నిర్లక్ష్యాన్ని ప్రోత్సహించదు, పాలనలో పౌరుల చురుకైన భాగస్వామ్యాన్ని పెంపొందిస్తుంది,మరియు ప్రభుత్వ విభాగాలను సమస్యలను సమర్థవంతంగా మరియు సమయానికి పరిష్కరించడాన్ని ప్రోత్సహిస్తుంది. తెలంగాణ లో ప్రతి మంగళ మరియు శుక్రవారాల్లో ప్రజా ఫిర్యాదులను సమర్పించవచ్చు, ఇది తెలంగాణ యొక్క స్పందనాత్మక మరియు పారదర్శక పాలనకు అంకితమైనదని సూచిస్తుంది.

చివరగా, తెలంగాణలో ప్రజావాణి కార్యక్రమం అనేది ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య ఒక ముఖ్యమైన వారధిగా నిలిచింది. ఇది ఫిర్యాదుల నమోదుకు అవకాశం కల్పిస్తూనే వాటి పరిష్కారంలో పారదర్శకతతో వ్యవహరిస్తుంది, జవాబుదారీతనాన్ని ప్రోత్సహిస్తుంది మరియు పాలన ప్రభావాన్ని పెంచుతుంది.

**పట్టిక 6.2. జూన్ 29,2024 నాటికి ప్రజావాణి**

| Connected Districts | Total Issues Raised | Disposed Issues | Pending Issues |
|---|---|---|---|
| 33 | 5,06,568 | 4,09,683 | 96,885 |

### 6.3.3 eTaal ప్రాజెక్ట్

Electronic Transaction Aggregation and Analysis Layer (eTaal) అనేది దేశవ్యాప్తంగా అందించిన పౌర సేవలను అంచనా వేయడానికి ఏర్పాటు చేయబడిన ఒక వేదిక. ఇది, దేశవ్యాప్తంగా అమలుచేసిన వివిధ e-సేవల యొక్క వాస్తవ గణాంకాలను సులభంగా మరియు భద్రతతో కనుగొనడంతో పాటు వెబ్ సేవా టెక్నాలజీ ద్వారా eTaal కి అనుసందానం చేయబడుతుంది. దీనిద్వారా మన రాష్ట్ర యాక్సెస్‌ను మెరుగుపరచడానికి, పారదర్శకతను పెంచడానికి మరియు ప్రతిస్పందన సమయాన్ని తగ్గించడానికి వివిధ ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని (IT) ని ఉపయోగించి ప్రజలకు సేవలను అందిస్తోంది.

భారతదేశంలో ఇ-గవర్నెన్స్ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని అత్యంత ఎక్కువగా ఉపయోగిస్తున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటి. eTaal, MeitY మరియు భారత ప్రభుత్వ నివేధికాల ప్రకారం, ప్రతి 1000 మంది తెలంగాణ జనాభాలో అత్యధిక మంది ఇ- లావాదేవీలను ఉపయోగిస్తున్నారు, గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో రూ.4,700 కోట్ల లావాదేవీలు జరగడం వలన 3.4 కోట్ల మంది ప్రజలకు సేవలందించారు. అందుబాటులో ఉన్న సేవల సంఖ్యను 55 విభాగాల నుండి 513 కి పెంచారు.

### 6.3.4 ప్రభుత్వ ఉత్తర్వు జారీ నమోదు (GOIR)

GOIR అనేది ప్రభుత్వ ఉత్తర్వు జారీ నమోదు రిజిస్టర్. ఇది కొన్ని భారతీయ రాష్ట్రాలు అధికారిక ప్రభుత్వ ఉత్తర్వులను (GOలు) ప్రచురించడానికి ఉపయోగించే వెబ్‌సైట్. వేర్వేరు రాష్ట్రాలు వేర్వేరు పోర్టల్స్‌ను కలిగి ఉంటాయి, ఇది వినియోగదారులుకు ఉత్తర్వులను శోధించడం మరియు డౌన్‌లోడ్ చేయడం కొరకు ఉపయోగపడుతుంది.

2024 జూన్ 26 నాటికి, సచివాలయ శాఖలు 2,02,647 ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశాయి. వాణిజ్య పన్నుల శాఖ 4,42,535 ఉత్తర్వులను జారీ చేసింది మరియు తెలంగాణ ట్రాన్స్ కో 54,366 ఉత్తర్వులను జారీ చేసింది. ఫైల్ మానిటరింగ్ సిస్టమ్ కింద అన్ని విభాగాలు ఇప్పటి వరకు 8,34,774 కరెంటులు జారీ చేశాయి. సచివాలయ కార్యాలయ నిర్వహణ వ్యవస్థలో (SOMS), అన్ని విభాగాల ద్వారా 83,593 కమ్యూనికేషన్‌లను అప్‌లోడ్ చేశారు.

### 6.3.5 e-ప్రోక్యూర్‌మెంట్

తెలంగాణలోని ప్రభుత్వ ఇ-ప్రొక్యూర్మెంట్ వ్యవస్థలో సేకరణ ప్రక్రియలను విప్లవాత్మకంగా మార్చడం వలన వినియోగదారులకు సమర్థవంతమైన మరియు పారదర్శకమైన సేవలందించడమే కాకుండా ఆయా శాఖల యొక్క వ్యయాలను గణనీయంగా ఆదా చేయడం జరుగుతుంది. ఇ-టెండర్లు మరియు ఇ-వేలం వంటి కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం వల్ల జాబితా ఖర్చులు, సేకరించే సమయం మరియు పరిపాలనా ఖర్చులు తగ్గడంతో పాటు, సంస్థాగత గుర్తింపు, సమాచారం విశ్లేషణ మరియు కొనుగోలు శక్తి మొదలగు అవకాశాలు మెరుగుపరచబడతాయి. సేకరణ ప్రక్రియలో భాగంగా తక్కువ-విలువ గల పనులను తొలగిస్తూ, మెరుగైన ఒప్పంద నిబంధనలను చర్చించడం ద్వారా అధిక-విలువ గల పనులపై దృష్టి పెట్టడానికి ఈ వేదిక అన్ని శాఖలకు వీలు కల్పిస్తుంది.

ఈ వేదిక వివిధ రకాలైన మూల్యాంకన రకాలు మరియు అంశాల వారిగా శాతాన్ని మూల్యాంకనం చేయడంతో పాటు పనులు,

ఉత్పత్తులు మరియు సేవలతో సహా వివిధ సేకరణ వర్గాలను తెలియజేస్తుంది. దీనిలో బలమైన భద్రతా లక్షణాలతో పాటు సురక్షితమైన DSC లాగిన్, ప్రామాణీకరణ, CVC, MeitY, GFR రూల్స్ 2017, STQC ధృవీకరణ, టైమ్-స్టాంపింగ్ సేవలు మరియు చొరబాటుదారులను గుర్తించే హెచ్చరికలతో కూడిన 2048 బిట్ SSL ఎన్క్రిప్షన్ జాగ్రత్తలు కూడా ఉన్నాయి. ఇది ప్రారంభించినప్పటి నుండి, ఈ వేధికను వివిధ ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు మరియు ప్రభుత్వ రంగ సంస్థలు ఉపయోగించుకుంటున్నాయి, రూ.5,76,629 కోట్ల విలువైన 6,31,608 టెండర్ లను సులభతరం చేయాడమే కాకుండా, రూ.1,35,532 కోట్ల విలువ గల 2,80,477 టెండర్లను ఖరారు చేయడం జరిగింది.

### 6.3.6 e-ఆఫీస్ ప్రాజెక్ట్

ITE&C డిపార్ట్మెంట్, NIC, న్యూఢిల్లీ, మరియు NIC, హైదరాబాద్ సహకారంతో తెలంగాణలో e-ఆఫీస్ప్రాజెక్ట్నుఅమలుచేయడంప్రారంభించింది. ఈ విధానం ద్వారా, ప్రభుత్వ కార్యాలయంలోని పనులలో కాగిత అవసరం లేకుండా పారదర్శకత, సామర్థ్యం మరియు బాధ్యతను పెంపొందించే లక్ష్యంగా పెట్టుకుంది. ఇ-ఆఫీస్ ప్రాజెక్ట్ డిసెంబర్ 2015న తెలంగాణలో ప్రారంభించబడింది మరియు మొత్తం 123 ULB పురాపాలికలలో, 58 పాలిటెక్నిక్ కళాశాలలు, 137 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో పాటు 16 TGSP బెటాలియన్లు మరియు 33 జిల్లా కార్యాలయాల (కలెక్టరేట్లు/పోలీసు కార్యాలయాలు/ఉప కార్యాలయాలు) తో సహా, 30 సచివాలయ విభాగాలు మరియు 113 శాఖాధిపతుల కార్యాలయాలలో ఈ విధానం అమలు చేయబడుతోంది. దీని అమలును మరో 5 శాఖలతో పాటు (సచివాలయం మరియు శాఖాధిపతులు) మండల స్థాయికి ఈ సేవలను విస్తరించడం ద్వారా e-ఆఫీసు ప్రాజెక్ట్ పునరుద్ధరించబడింది. తెలంగాణలోని విశ్వవిద్యాలయాల కోసం, ఒక కొత్త అంశం సృష్టించబడింది (OU మరియు JNTUH ప్రత్యక్ష ప్రసారం ప్రారంభించారు, BRAOU దీనిని ప్రాసెస్ చేస్తోంది). సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మరియు హైకోర్టు ప్రత్యేక సందర్భాలను రూపొందించే పనిలో ఉన్నాయి.

### 6.3.7 మీ సేవ

మీ సేవ ద్వారా వివిధ జి2సి, జి2బి మరియు బి2సి లాంటి పౌర సేవలను ఐ. సి. టి. ఉపయోగించి తెలంగాణలోని ప్రతి పల్లెకు వినూత్న పద్ధతిలో జవాబుదారిగా ఉంటూ, పారదర్శకమైన సేవలు అందించడానికి వీలు కల్పిస్తుంది. 450 కు పైగా సేవలు సహాయక మోడ్ (4500 + మీసేవా కేంద్రాలు) మరియు స్వతంత్ర మోడ్ (Online Web Portal) ద్వారా సులభతరం చేయబడ్డాయి. జూలై 09,2024 నాటికి, వెబ్ పోర్టల్ 6,13,94,676 సార్లు సందర్శించబడింది.

గత కొన్ని సంవత్సరాలుగా, ప్రజలకు ఎలక్ట్రానిక్ సేవలను అందించడంతో పాటు, కీలక ప్రభుత్వ పాలన ఎజెండాను నడిపించే ఏజెన్సీగా Electronic Service Delivery (ESD) అభివృద్ధి చెందింది. వివిధ కార్యక్రమాల ద్వారా, సాధికార సమాజానికి నాంది పలికే సాంకేతిక తెలంగాణ నిర్మాణంలో ESD ముఖ్యమైన పాత్ర పోషిస్తూనే ఉంది.

### 6.3.8 T-App ఫోలియో

ప్రజలకు ఎప్పుడైనా, ఎక్కడైనా, ఏ విధంగానైనా సాంకేతిక సేవలను అందించడం కోసం మీసేవకు అదనపు ప్రత్యామ్నాయంగా మొబైల్ ప్లాట్‌ఫారమ్ ను తీసుకురావడం ద్వారా ఇప్పటికే ఉన్న పౌర

సేవల వ్యవస్థను మెరుగుపరచడం ఈ టి-యాప్ ఫోలియో యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఇది మొబైల్ సేవల వినియోగంలో (Mobile Service Delivery Gateway-MSDG) మౌలిక సదుపాయాలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిని ఏ ప్రభుత్వ శాఖ అయినా ఉపయోగించుకొని ఆర్థిక, సమర్థవంతమైన మరియు సమయానుకూలమైన సేవలను అందించవచ్చు. టి-యాప్ ఫోలియోలో వివిధ మొబైల్ అప్లికేషన్లు మరియు ఆన్‌లైన్ పోర్టల్లకు అవరోధాలు లేని యాక్సెస్ కోసం సింగిల్ సైన్ ఆన్ (SSO) ఫీచర్ ఉంటుంది. ఇది ప్రారంభమైనప్పటి నుండి 28 కి పైగా శాఖలు, 267 క్రియాశీల సేవలతో, 25 లక్షల మంది పౌరుల లావాదేవీల ద్వారా 326 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించింది.

### 6.3.9 స్మార్ట్ PDS పరిష్కారాలు

తెలంగాణా ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అంతర్గత సరకుల పంపిణీ వ్యవస్థను అందిస్తుంది. దీని ద్వారా పౌరులు తెలంగాణాలోని ఏ చౌక ధరల దుకాణం (FPS) నుండైనా నిత్యావసర సరుకులు తీసుకోవచ్చు. వ్యక్తిగత కారణాలతో, తమ సొంత నివాస ప్రాంతంలో కాకుండా, రాష్ట్రములోని వేరే ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు తమకు అనుకూలమైన ప్రదేశంలో, సమయాన్ని ఆదా చేసుకొని చౌక ధరల దుకాణం (FPS)ను ఎంచుకునే సౌలభ్యాన్ని కల్పిస్తుంది. అయితే, రాష్ట్రానికి – రాష్ట్రానికి మధ్య ఈ సదుపాయం అందుబాటులో లేదు. సరుకుల పంపిణీలో పారదర్శకత మరియు బాధ్యతను నిర్ధారించడానికి టోల్-ఫ్రీ సహాయ కేంద్రాలు మరియు వినియోగదారుల సమాచార కేంద్రాలను స్థాపించింది, తద్వారా వినియోగదారుల హక్కుల గురించి అవగాహన పెంచుతుంది మరియు వాటిని రక్షిస్తుంది.

అదనంగా, చౌక ధరల దుకాణం (FPS) లను ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ePoS) పరికరాలతో అనుసంధానం చేయడం ద్వారా తెలంగాణలోని 17,235 చౌక ధరల దుకాణాలకు గాను 17,151 దుకాణాలలో ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ePoS) పరికరాలను స్థాపించి, ఆన్‌లైన్ విదానంలో సరుకులను పంపిణీ చేయడం కోసం చౌక ధరల దుకాణాలను స్వయంచాలకంగా తయారు చేశారు, మిగిలిన 84 చౌక ధరల దుకాణాల్లో నెట్‌వర్క్ లేకపోవడం వలన మొబైల్ యాప్ ద్వారా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నారు. సరుకులు సులభంగా పొందడానికి IRIS గుర్తింపు మరియు ఆధార్ ఆధారిత OTP వంటి భద్రతా చర్యలను కూడా అమలు చేస్తున్నారు.

## 6.4 భూ రికార్డుల నిర్వహణ

ధరణి అనేది ఒక సమగ్ర భూమి రికార్డుల నిర్వహణ వ్యవస్థ. జులై 9, 2024 నాటికి దీన్ని 15,21,76,713 సార్లు సందర్శించారు. దీని పోర్టల్‌లో 35 లావాదేవీలు మరియు 11 సమాచార మాడ్యూల్స్ అందుబాటులో ఉన్నాయి మరియు ఇప్పటివరకు 33,78,520 లావాదేవీలు పూర్తి చేయగా 7,535.56 కోట్ల రూపాయలు వసూలు చేయబడ్డాయి. కొత్త సంస్కరణలలో భాగంగా, పట్టాదార్ పాస్‌బుక్‌లు ప్రజల ఇంటి వద్దకు పంపిణీ చేయబడుతున్నాయి. భూ సమస్యలను పరిష్కరించడానికి మరియు ధరణి వ్యవస్థను మెరుగుపర్చడానికి ఒక కమిటీ ఏర్పాటుచేయబడింది, ఫలితంగా 2024 మార్చి 1-15 తేదీలలో ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది, ఈ డ్రైవ్ ద్వారా మొత్తం 2,46,131 పెండింగ్ దరఖాస్తులలో 1.38 లక్షల దరఖాస్తులు పరిష్కరించబడ్డాయి. రైతులకు త్వరితగతిన సేవలను అందించడం కొరకు జిల్లా కలెక్టర్లకు అధికారం కల్పించారు.

## 6.5 తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC)

### 6.5.1 TGPSC పునర్నిర్మాణం

గతంలో సరైన నియామక ప్రక్రియలు లేనటువంటి ఆరోపణల మధ్య, తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC) లో పారదర్శకమైన సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం ముఖ్యమైన సంస్కరణలను ప్రారంభించింది. 2023 డిసెంబర్‌లో, గౌరవ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో, నియామక ప్రక్రియల్లో ఏర్పడిన గందరగోళం నేపథ్యంలో లోపించిన పారదర్శకతను పునరుద్ధరించడానికి TGPSC యొక్క ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది.

దీని ఫలితంగా ఛైర్మన్ మరియు పలువురు సభ్యులు రాజీనామా చేశారు, నియామక విధానాలను సమీక్షించి నియామక వ్యవస్థలో పారదర్శక ప్రక్రియలను అమలుచేయుటకు గాను, 2024 జనవరిలో నూతన సభ్యుల నియామకం కొరకు మరియు అర్హత ఉన్న కొత్త సభ్యులను గుర్తించడానికి ఒక నిపుణుల కమిటీ ఏర్పాటు చేయబడింది. అదేవిదంగా, నిజాయితీగా నియామక విధానాలను రూపొందించడం గూర్చి సమగ్ర సమీక్ష జరుగుతోంది.

ఈ సంస్కరణలు, నియామక వ్యవస్థ పై ప్రజల విశ్వాసాన్ని మరియు నమ్మకాన్ని పునరుద్ధరించడానికి కృషి చేస్తున్నాయి. దీని వలన ప్రభుత్వ ఉద్యోగాలలో అర్హులైన మరియు ప్రతిభావంతులైన అభ్యర్థులను వేగంగా నియమించడం జరుగి, న్యాయమైన మరియు పారదర్శకమైన నియామక వ్యవస్థకు కట్టుబడి, సంస్కరించబడిన TGPSC ప్రజల విశ్వాసాన్ని చూరగొనడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చర్యలు తెలంగాణ ప్రభుత్వం యొక్క ఘనతగా మరియు సమర్థవంతమైన ప్రభుత్వ సేవల నియామకాల వ్యవస్థను స్థాపించడానికి కీలకమైన అడుగు అని చెప్పవచ్చు.

### 6.5.2 TGPSC ద్వారా నియామకాలు

సమర్థవంతమైన పాలనకు ప్రభుత్వ అధికారుల పాత్రను వెన్నెముకగా ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC) వివిధ ఉద్యోగాలకు తగిన అభ్యర్థులను ఎంపిక చేయడంలో సమర్థవంతమైన పాలనను అందించడానికి మరియు పారదర్శకతను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. ఉపాధి అవసరాలను తీర్చడంలో తన అంకితభావాన్ని ప్రదర్శిస్తూ ప్రభుత్వం బహుళ స్థానాలకు నియామక ప్రక్రియను అమలు చేసింది.

గ్రూప్-1 సర్వీసుల క్రింద 563 ఖాళీలను ప్రకటిస్తూ కమిషన్ సవరించిన నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ప్రిలిమినరీ పరీక్ష జూన్ 9, 2024న నిర్వహించారు, అలాగే మెయిన్స్ పరీక్ష అక్టోబర్ 21 నుండి 27, 2024 వరకు నిర్వహించుటకు షెడ్యూల్ ప్రకటించారు. గ్రూప్-2 నియామకాల వ్రాత పరీక్ష ఆగస్టు 7-8, 2024 న నిర్వహించుటకు మరియు గ్రూప్-3 నియామకాల వ్రాత పరీక్ష నవంబర్ 17-18, 2024 తేదీలలో నిర్వహించుటకు నిర్ణయించారు. గ్రూప్-4 నియామకాల వ్రాత పరీక్ష ఫలితాలు ప్రకటించబడ్డాయి. దాదాపు 25,000 మంది అర్హత కలిగిన అభ్యర్థులకు ధృవ పత్రాల పరిశీలన జూన్ 20, 2024న ప్రారంభమై, ఆగస్టు 30, 2024 వరకు కొనసాగింది.

ఇంకా, 17,410 ఉద్యోగాల కోసం కొనసాగుతున్న నియామక ప్రక్రియ ప్రస్తుతం పురోగతిలో ఉంది. నియామక ప్రక్రియలకు సంబందించిన వివరాలు పట్టిక 6.3లో వివరించబడ్డాయి.

### పట్టిక 6.3. తేదీ. 05.07.2024 నాటికి TGPSC ద్వారా కొనసాగుతున్న నియామకాల స్థితి

| Sl. No. | Category | No. of Posts |
|---|---|---|
| 1 | Group-I Services | 563 |
| 2 | Group-II Services | 783 |
| 3 | Group-III Services | 1388 |
| 4 | Group-IV Services | 8180 |
| 5 | Assistant Executive Engineers In Various Engineering Departments | 1540 |
| 6 | Assistant Engineers in Various Engineering Departments | 837 |
| 7 | Junior Lecturers | 1392 |
| 8 | Hostel Welfare Officers | 581 |
| 9 | Assistant Professors (Lecturers, Physical Directors, and Librarians in Collegiate Education Department) | 544 |
| 10 | Polytechnic Lecturers | 247 |
| 11 | Agricultural Officers | 148 |
| 12 | Town Planning Building Overseer | 175 |

Source: Telangana Public Service Commission

## 6.6 ఇతర ప్రభుత్వ నియామకాలు

2024 జనవరిలో ప్రభుత్వం 6,956 నర్సులకు నియామక పత్రాలు అందించింది. మొత్తం ఎంపికలలో, 5,571 మంది స్టాఫ్ నర్సులు సంచాలకులు, వైద్య విద్య (DME) మరియు సంచాలకులు, ప్రజా వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ (DPH) క్రింద కేటాయించబడ్డారు. అదనంగా, 736 మంది తెలంగాణ వైద్య విధాన పరిషత్ (TVVP), 253 మంది మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలల క్రింద, 117 మంది తెలంగాణ మైనారిటీల సంక్షేమ గురుకుల పాఠశాలల క్రింద (TMREIS), 109 మంది తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల క్రింద (TGSWREIS) కేటాయించబడ్డారు. MNJ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ అండ్ రీజినల్ క్యాన్సర్ సెంటర్ క్రింద 81 మంది, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల క్రింద 68 మంది, తెలంగాణ గురుకుల పాఠశాలల క్రింద 13 మంది, వికలాంగులు మరియు వాయోవృద్ధులా సంక్షేమ శాఖ క్రింద 8 మంది నియమించ బడ్డారు.

G.O.Ms నంబర్ 81, 82, మరియు 83 ప్రకారం జులై 6, 2024 నాటికి, TGSRTC లో వివిధ కేటగిరీలలో ఖాళీగా ఉన్న 3,035 పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది.

## 6.7 మొబైల్ పాలన

### 6.7.1 రియల్ టైమ్ డిజిటల్ అథెంటికేషన్ ఆఫ్ ఐడెంటిటీ (RTDAI)

RTDAI అనేది తెలంగాణ యొక్క టెక్-డ్రివెన్ పెన్షన్ ధృవీకరణ వ్యవస్థ. ఈ Real-time Digital Authentication of Identity (RTDAI) అనేది ముఖ గుర్తింపు టెక్నాలజీ ద్వారా వ్యక్తిగతంగా పెన్షన్ తీసుకొనుటకు రాలేని వ్యక్తుల ముఖాన్ని గుర్తిస్తుంది, ముఖ్యంగా ఇది వికలాంగులు మరియు వృద్ధులకు సౌకర్యకరంగా ఉంటూనే వారికి పెన్షన్ భద్రతకు భరోసాను కల్పిస్తుంది. ఇది ధృఢమైన ప్రామాణీకరణను కూడా అందిస్తు, బహుళ-ధృవీకరణ వ్యవస్థల (డెమోగ్రాఫిక్స్, ఫేషియల్ రికగ్నిషన్ మరియు లైవ్‌నెస్ డిటెక్షన్) ద్వారా మోసపూరిత క్లెయిమ్‌లను తగ్గిస్తుంది. ఇది సమర్థతను మెరుగుపరచడంలో కూడా సహాయపడటమే కాక, వేగవంతమైన పెన్షన్ పంపిణీ ప్రక్రియలకు అనువైన సమయాలను అందిస్తుంది. DTA పెన్షనర్ డేటాబేస్‌లో దాదాపు 2.65 లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు, వీరి యొక్క ప్రామాణీకరణ లావాదేవీలు సంవత్సరానికి ఒకసారి జరుగుతాయి.

### 6.7.2 సిటిజన్ బడ్డీ

అన్ని పట్టణ స్థానిక సంస్థలలో(ULBs) ప్రజలకు పురపాలక సేవలను మరింత చేరువ చేయాలని CDMA సిటిజన్ బడ్డీ అనే Android యాప్‌ను విడుదల చేసింది. జులై 09, 2024 నాటికి, ఈ Android యాప్ 50,000 కంటే ఎక్కువ సార్లు డౌన్‌లోడ్ చేయబడింది. ఈ యాప్ ద్వారా వీధి దీపాలు, రోడ్లు ఊడ్చడం మరియు మూరుగు నీటి శుభ్రత వంటి పురపాలక సమస్యలపై ఫిర్యాదులతో సహా పౌరులు సహాయక సమాచారాన్ని అందించడానికి మరియు సాధారణ లావాదేవీలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుంది. ఫిర్యాదును పరిష్కరించిన తర్వాత, సంబంధిత అధికారి ఫిర్యాదు స్థితిని ఫిర్యాదుదారునికి తెలియజేస్తారు. ఈ యాప్ పన్నులను తనిఖీ చేయడం మరియు చెల్లించడం, వాటర్ ట్యాంకర్లను బుక్ చేయడం, నోటిఫికేషన్‌లను స్వీకరించడం మరియు సిబ్బంది డైరెక్టరీని యాక్సెస్ చేయడం వంటి సేవలను కూడా అందిస్తుంది.

### 6.7.3 టీ-వాలెట్

టీ-వాలెట్ తెలంగాణ అధికారిక డిజిటల్ వాలెట్, డిజిటల్ లావాదేవీలను పెంచడం మరియు నోట్ల రద్దు తర్వాత ప్రభుత్వం నగదు రహిత లావాదేవీలకు మద్దతు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇది మొబైల్ యాప్, బ్రౌజర్, మీసేవా కేంద్రాలు లేదా అన్‌స్ట్రక్చర్డ్ సప్లిమెంటరీ సర్వీస్ డేటా (USSD) సేవల ద్వారా ఎప్పుడైనా, ఎక్కడి నుండైనా యాక్సెస్ చేయగల చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. అలాగే, స్మార్ట్‌ఫోన్‌లు ఉన్న లేదా ఫోన్ లేని వినియోగదారులకు కూడా UID ఆధారిత ప్రమాణీకరణ వంటి వినూత్న పద్ధతుల ద్వారా సేవలను అందిస్తుంది. టీ-వాలెట్ ప్రభుత్వ మరియు ప్రైవేట్ లావాదేవీలను సులభతరం చేయడమే కాకుండా, అనేక ప్రభుత్వ శాఖలతో అనుసంధానించబడి IMPS ద్వారా నిధుల బదిలీలకు అనుమతిస్తుంది. ఇది ఇంగ్లీష్, తెలుగు మరియు ఉర్దూ బాష లలో అందుబాటులో ఉండటం వలన సురక్షితమైన ఆర్థిక లావాదేవీలకు మద్దతునిస్తూనే, రెండంచెల ప్రమాణీకరణతో నిర్ధారిస్తుంది.

దీన్ని ప్రారంభించినప్పటి నుండి, 14.3 లక్షల మంది పౌరులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు మరియు రూ.24,950 కోట్ల విలువైన 4.26 కోట్ల లావాదేవీలను సులభతరం చేయడం జరిగింది. ప్రభుత్వం, టీ-వాలెట్ నుండి మొదటగా నగదు ఉపసంహరణలను పైలట్ ప్రాతిపదికన చేయడానికి ఆర్‌బిఐ అనుమతిని పొందింది, అలాగే ఇది టీ-వాలెట్, డిజిటల్ వాలెట్ సేవల్లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

### 6.7.4 RTA m- వాలెట్

తెలంగాణా రవాణా శాఖ అభివృద్ధి చేసిన RTA m-Wallet యాప్, అన్ని ముఖ్యమైన వాహన సంబంధిత పత్రాలను సాంకేతికంగా తీసుకువెళ్ళడానికి సౌలభ్యమైన మరియు భద్రతాయుతమైన మార్గం. ఈ ఉచిత యాప్ వినియోగదారులకు వారి డ్రైవింగ్ లైసెన్స్ (DL), రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ వంటి డిజిటల్ కాపీలను భద్ర పరుచుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈ పత్రాలు వ్యక్తిగత స్మార్ట్ ఫోన్లలో ఎక్కడైనా, ఎప్పుడైనా ఉపయోగించుకొనేలా తక్షణం అందుబాటులో ఉంటాయి. మొత్తం మీద RTA m-Wallet యాప్ తెలంగాణ వాసులకు విలువైన సాధనం, కాగిత రహిత మరియు సులభమైన వాహన పత్రాల నిర్వహణను ప్రోత్సహిస్తుంది. జులై 09, 2024 నాటికి, ఈ Android యాప్ 50 లక్షల సార్లు డౌన్‌లోడ్ చేయబడింది.

### 6.7.5 My GHMC యాప్

My GHMC యాప్ అనేది హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ (GHMC), జూలై 2016లో ప్రజలకు మరియు పౌర సంస్థలకు మధ్య సేవల సహకారాన్ని సులభతరం చేయడానికి రూపొందించిన పౌర-కేంద్రీకృత మొబైల్ అప్లికేషన్. యాప్ యొక్క ముఖ్య కార్యాచరణలలో ఆస్తిపన్ను, వాణిజ్య పన్నుల చెల్లింపు, ఫిర్యాదుల పరిష్కారం, జనన మరియు మరణ ధృవీకరణ పత్రాల డౌన్‌లోడ్, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ అప్లికేషన్ స్టేటస్ మొదలగు సేవలను అందిస్తుంది. ఆదేవిధంగా అపాయింట్‌మెంట్‌ల బుకింగ్ వంటి ఆన్‌లైన్ సేవలతో పాటు, నీటి సరఫరా సమయాలు, ట్రాఫిక్ మళ్లింపులు మరియు ఇతర ముఖ్యమైన ప్రకటనలపై సమయ సూచికలు మరియు హెచ్చరికలు, సర్వీస్ డెలివరీ టైమ్‌లైన్‌లను వివరించే GHMC సిటిజన్ చార్టర్ మరియు ఫిర్యాదుల పరిష్కార విధానాలు మొదలగు సేవలు అందుబాటులో ఉన్నాయి. జూలై 09, 2024 నాటికి, ఆండ్రాయిడ్‌లో ఈ యాప్ 10 లక్షల కంటే ఎక్కువ సార్లు డౌన్‌లోడ్ చేయబడింది.

### 6.7.6 తెలంగాణా డయాగ్నొస్టిక్స్ యాప్

తెలంగాణ డయాగ్నోస్టిక్స్ అనేది ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రారంభించిన ప్రజానుకూలమైన కార్యక్రమం. ఉచిత ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావడంతో పాటు దీనియొక్క ముఖ్య కార్యాచరణలలో సమీపంలోని రోగనిర్ధారణ కేంద్రాలను గుర్తించడం, రక్త పరీక్షలు, పాథాలజీ పరీక్షలు మరియు ఉచితంగా లభించే ఇతర రోగనిర్ధారణ పరిశోధనల జాబితా వంటి ల్యాబ్ పరీక్షల సమాచారాన్ని అందించడంతో పాటు, నేరుగా ఫోన్‌ని ఉపయోగించి యాప్ ద్వారా ఉచిత డయాగ్నస్టిక్ పరీక్షల కోసం పేర్ల నమోదు చేసుకోవడం వంటివి సేవలు కూడా ఉన్నాయి, అంతే కాకుండా ఫోన్ నంబర్, ఆధార్ కార్డ్ వివరాలు మరియు ల్యాబ్ పరీక్షల రిపోర్ట్ మొదలగు నివేదికలను యాప్‌లో సురక్షితంగా డౌన్‌లోడ్ చేయడం మరియు వీక్షించడం చేయవచ్చు.

సగటు రోగుల నెల వారి సంఖ్య 3,15,000 కాగా ప్రతి నెల 15,22,259 పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## 6.8 స్మార్ట్ మొబిలిటీ పాలన

### 6.8.1 ఇంటెలిజెంట్-టికెట్ ఇష్యూ మెషీన్ (i-TIMS)

ఇంటెలిజెంట్-టికెట్ ఇష్యూ మెషిన్ (i-TIMS) అనేది తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) బస్సు టిక్కెట్ల ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి రూపొందించిన ప్రయాణీకులకు అనుకూలమైన కార్యక్రమం.

i-TIMS అనేది గ్రేటర్ హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ (GHMC) పరిమితుల్లో పనిచేసే TGSRTC బస్సుల్లో మరింత విస్తరణ కోసం ప్రణాళికలతో ఏర్పాటు చేయబడిన ఆండ్రాయిడ్ ఆధారిత టికెటింగ్ యంత్రం. ప్రయాణీకులు తమ ప్రయాణానికి ముందు i-TIMS యంత్రాన్ని ఉపయోగించి నేరుగా బస్సులో టిక్కెట్లను కొనుగోలు చేయవచ్చు, నగదు, క్రెడిట్/డెబిట్ కార్డ్ లు మరియు UPI (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) తో సహా సౌలభ్యం కోసం బహుళ చెల్లింపులకు కూడా ఈ మెషిన్ అనుమతిస్తుంది. i-TIMS సిస్టమ్ TGSRTC యొక్క ఆన్‌లైన్ ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ (OPRS)తో అనుసంధానించబడినది, అలాగే వాస్తవ టిక్కెట్ అప్‌డేట్‌లను నిర్ధారించడంతో పాటు ఓవర్‌బుకింగ్ సమస్యలను తొలగిస్తుంది. మొత్తంమీద, i-TIMS వలన TGSRTC బస్సులలో

సౌకర్యవంతమైన, సమర్థవంతమైన మరియు పారదర్శకమైన టికెటింగ్ వ్యవస్థను అందించడం ద్వారా ప్రయాణీకులకు ఉపయోగకరమైన సేవలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

### 6.8.2 TGSRTC బస్ బుకింగ్ యాప్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) వినియోగదారులకు బస్సు ప్రయాణాన్ని సులభతరం చేయడానికి మొబైల్ అప్లికేషన్‌లను అందిస్తుంది. TGSRTC బస్ బుకింగ్ యాప్ వినియోగదారులు తమ టిక్కెట్లను ఇబ్బంది లేకుండా, సురక్షితంగా బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది. ఇది తెలంగాణలోని జిల్లాలతో పాటు తెలంగాణ సరిహద్దుతో అనుసంధానం చేయబడిన కొన్ని ప్రదేశాల ప్రయాణాలకు (ఉదాహరణకు బెంగుళూరు) మాత్రమే టిక్కెట్లను బుకింగ్ చేస్తుంది.

### 6.8.3 TGSRTC గమ్యం యాప్

ప్రత్యేక సర్వీస్ లు, జిల్లా సర్వీస్ లు మరియు హైదరాబాద్ సిటీ సర్వీస్ బస్సులను అనుసంధానం చేయడానికి గమ్యం యాప్ రూపొందించబడింది. బస్సుల రాక పోకల సమయాలు మరియు బస్ స్టాండ్‌ల స్థానం మొదలగు వాటిని తెలుసుకోవడానికి ఈ యాప్ ప్రజలకు ఉపయోగపడుతుంది. అలాగే ప్రయాణికులు తమ ప్రయాణాలను మెరుగ్గా ప్రణాళిక చేసుకునేందుకు వీలుగా మ్యాప్‌లో బస్సు మార్గాలను కూడా ట్రాక్ చేసుకోవచ్చు.

### 6.8.4 T-Savaari యాప్

T-Savaari యాప్‌ను ఎల్ అండ్ టి మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ ద్వారా అభివృద్ధి చేయబడింది. ఈ యాప్ హైదరాబాద్‌లోని పట్టణ ప్రయాణాన్ని క్రమబద్ధీకరించడానికి రూపొందించబడిన ఒక సమగ్ర మరియు వినియోగదారులకు అనుకూలమైన మొబైల్ అప్లికేషన్. హైదరాబాద్ రవాణా వ్యవస్థను అనుసంధానం చేసే ఈ T-Savaari యాప్ ఎవరికైనా విలువైనది. ఇది వాస్తవ సమయ సమాచారం, బహుళ ప్రయాణ విధానాల కార్యాచరణ మరియు పొదుపు లక్షణాలతో వినియోగదారులకు సున్నితమైన మరియు మరింత సమర్థవంతమైన పట్టణ ప్రయాణానికి దోహదపడుతుంది. జూలై 09, 2024 నాటికి, ఈ యాప్ ఆండ్రాయిడ్‌లో 5 లక్షల కంటే ఎక్కువ సార్లు డౌన్‌లోడ్ చేయబడింది.

### 6.8.5 WhatsApp ద్వారా హైదరాబాద్ మెట్రో టిక్కెట్లు

హైదరాబాద్ మెట్రో రైల్ వాట్సాప్ ఇ-టికెటింగ్ వేదికను ఉపయోగించి ఎండ్-టు-ఎండ్ మెట్రో టికెట్ బుకింగ్ డిజిటల్ సేవలను ప్రారంభించింది. దేశంలోనే వాట్సాప్ ఇ-టికెటింగ్‌ని ఉపయోగించి 100% డిజిటల్ చెల్లింపును అందిస్తున్న మొట్టమొదటి మెట్రో రైలు మన హైదరాబాద్ మెట్రో.

### 6.8.6 ప్రాంతీయ రవాణా అథారిటీ (RTA) లో ఎక్కడైనా-ఎప్పుడైనా సేవలు

ప్రాంతీయ రవాణా కార్యాలయాలను సందర్శించకుండానే ప్రజలు 18 రకాల RTA సేవలను పొందడానికి ఎం-గవర్నెన్స్ ప్రాజెక్ట్ అయిన 'ఎక్కడైనా-ఎప్పుడైనా" సేవలను ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఈ ప్రాజెక్ట్ క్రింద ఇప్పటి వరకు 71,072 లైసెన్స్ లు మరియు రిజిస్ట్రేషన్ లకు సంబంధించిన లావాదేవీలు జరిగాయి.

### 6.8.7 బస్ ఆన్ కాంట్రాక్ట్ (BOC)

ప్రయాణీకుల ఆన్‌లైన్ రిజర్వేషన్ వ్యవస్థలో బస్ ఆన్ కాంట్రాక్ట్ (BOC) సౌకర్యం అమలు చేయబడింది. ఇది వివాహాలు, విహారయాత్రలు మొదలైన సందర్భాలలో మొత్తం బస్సు/బస్సులను బుక్

## బాక్స్ 6.1

# తెలంగాణా యాంటీ నార్కోటిక్ బ్యూరో

తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (TGANB) అనేది మాదకద్రవ్యాల చట్టాలను అమలు చేయడానికి మరియు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నివారించడానికి ఏర్పాటు చేయబడిన రాష్ట్ర ప్రాథమిక సంస్థ. భారతదేశ విస్తృత నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (NCB) లో భాగంగా, TGANB మాదకద్రవ్యాల రవాణా, దుర్వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారంలో పాల్గొన్న వ్యక్తులను పరిశోధించడానికి మరియు అరెస్టు చేయడానికి పనిచేస్తుంది. నగరంలో మాదకద్రవ్యాల సమస్యలను పరిష్కరించడానికి హైదరాబాద్ పోలీసులు రెండు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్ఫోర్స్‌మెంట్ వింగ్ (HNEW), వ్యవస్థీకృత మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై దృష్టి సారిస్తుంది మరియు నార్కోటిక్స్ ఇన్వెస్టిగేషన్ సూపర్‌విజన్ వింగ్ (NISW) నేరారోపణలు నిర్ధారించడానికి పరిశోధనలలో మరియు కేసు దర్యాప్తులో సహాయపడుతుంది. NISWకి అసిస్టెంట్ కమీషనర్ నాయకత్వం వహిస్తున్నారు, అదనంగా ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్ మరియు ఆరుగురు కానిస్టేబుళ్లు మద్దతు ఇస్తారు. పోలీస్ స్టేషన్ వారీగా డ్రగ్స్ విక్రేతలు మరియు వినియోగదారుల కుటుంబాలపై అవగాహన కార్యక్రమాలు



జరిగాయి, ఫలితంగా 622 కేసులు నమోదు చేయబడ్డాయి, 1,342 అరెస్టులు జరిగాయి. ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ క్రింద 27 మంది డ్రగ్స్ నేరస్థులను అదుపులోకి తీసుకున్నారు. వివిధ శాఖల మధ్య ప్రయత్నాలను సమన్వయం చేయడానికి రాష్ట్ర స్థాయి NCORD సమావేశం నిర్వహించారు, NDPS చట్టం ప్రకారం స్వాధీనం చేసుకున్న మత్తు మందులను పారవేసేందుకు రాష్ట్ర స్థాయి 'నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాల తొలగింపు కమిటీని ఏర్పాటు చేశారు.

ఖమ్మం, రంగారెడ్డి, ఆదిలాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాలను అక్రమ మాదక ద్రవ్యాల రవాణాకు గురవుతున్న జిల్లాలుగా గుర్తించారు. ఈ జిల్లాల్లో ఒక పునరావాస కేంద్రం మరియు ఒక డిఅడిక్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇటీవల, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ కార్యాలయం, బ్యూరో ఉపయోగం కోసం 20 ఇన్నోవా క్రిస్టా, 7 బొలెరోయో, 50 హోండా షైన్ మరియు 9 హోండా యాక్టివా డిక్స్ లను కొనుగోలు చేసింది. తెలంగాణలో మాదక ద్రవ్యాల సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న సమగ్ర విధానాన్ని ఈ సూచికలు ప్రతిబింబిస్తున్నాయి.




చేసుకోవడానికి వినియోగదారులనుకు అవకాశం కల్పిస్తుంది. ఆన్‌లైన్ చెల్లింపులతో వినియోగదారులు ఆన్‌లైన్‌లో బస్సులను బుక్ చేసుకోవచ్చు. అంతే కాకుండా బస్ డిపోలలో అందుబాటులో ఉన్న వివిధ రకాల బస్సుల జాబితాను ప్రదర్శిస్తు వినియోగదారుడు తనకు నచ్చిన బస్సు రకాన్ని బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

## 6.9 లా అండ్ ఆర్డర్, ప్రజా భద్రత, పోలీసింగ్ మరియు ఖైదీల సంక్షేమం

సామాజిక శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగం ఎంతో కీలకం. ప్రభుత్వం సమాజం యొక్క సహకారంతో, ప్రజల యొక్క భద్రత మరియు శ్రేయస్సు పట్ల నిజమైన శ్రద్ధతో నేరాల నివారణ మరియు రక్షణ కార్యక్రమాల ద్వారా

## బాక్స్ 6.2

# తెలంగాణా సైబర్ సెక్యూరిటీ బ్యూరో (TGCSB)

సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. ప్రజలు నివేదించిన సైబర్ క్రైమ్‌ల గురించి ఫిర్యాదులకు ప్రతిస్పందించడానికి మరియు వాటిపై చర్య తీసుకోవడానికి బ్యూరో ప్రత్యేక జాతీయ సహాయ కేంద్రం (1930 కాల్ సెంటర్)ను నిర్వహిస్తుంది. కర్ణాటక, మహారాష్ట్ర, గోవా, జార్ఖండ్ మరియు రాజస్థాన్ మొదలగు రాష్ట్రాలు సంయుక్తంగా ఏర్పాటు చేసుకున్న సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ టీమ్ (JCCT) కు TGCSB నోడల్ ఏజెన్సీగా పని చేస్తుంది. పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ఆరు పోలీసు కమిషనరేట్ల పరిధిలో ఏడు ప్రత్యేక CCPS (సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు) ఏర్పాటు చేశారు. అదనంగా, GRP సికింద్రాబాద్‌తో సహా రాష్ట్రవ్యాప్తంగా 21 జిల్లాలలో సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెల్స్ అనే 21 సహాయక యూనిట్లు కూడా ఉన్నాయి. ఇంకా, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ కార్యాలయం, బ్యూరో ఉపయోగం కోసం 10 ఇన్నోవా క్రిస్టా, 4 బొలెరోయో, 40 హోండా షైన్ మరియు 15 హోండా యాక్టివా డిక్స్ లను కొనుగోలు చేసింది. ఫిబ్రవరి 2024లో, స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మద్దతుతో, సైబర్ క్రైమ్ బాధితులకు వారు కోల్పోయిన మొత్తాలను తిరిగి ఇచ్చే ప్రక్రియ సరళీకృతం చేయబడింది. మార్చి 18, 2024 నుండి, లోక్ అదాలత్ ద్వారా 5,191 మంది బాధితులకు సుమారు రూ.32 కోట్లు తిరిగి ఇవ్వబడ్డాయి.



సమర్థవంతమైన సేవలను ప్రజలకు అందించడానికి కట్టుబడి ఉంది.

### 6.9.1 కొత్త పోలీసు బలగాల నియామకాలు

పోలీసు బలగాలను బలోపేతం చేయడానికి, గౌరవనీయులైన ముఖ్యమంత్రి కొత్తగా నియమించబడిన 13,444 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలను అందజేయడంతో, ఫిబ్రవరి 14, 2024న ఒక ముఖ్యమైన నియామక ప్రక్రియ ముగిసింది. దీనివలన ప్రజా భద్రతను పెంపొందించడానికి మరియు తెలంగాణ అంతటా పటిష్టమైన చట్టాన్ని అమలు చేయడానికి ప్రభుత్వ నిబద్ధతను నొక్కి చెబుతుంది.

### 6.9.2 హాక్ ఐ యాప్ (Hawk Eye)

తెలంగాణా పోలీసు హాక్ ఐ యాప్ అనేది ఒక మొబైల్ యాప్, ఇది ప్రజలు తమపై జరిగిన నేరాలను మరియు అనుమానాస్పద కార్యకలాపాలను నేరుగా పోలీస్ విభాగానికి నివేదించడానికి ఉపయోగించే మొబైల్ యాప్. ఈ యాప్ పర్యవేక్షణను సులభంగా చేయడం మరియు ట్రాఫిక్ ఉల్లంఘనలతో సహా నేర కార్యకలాపాలను నివేదించడాన్ని సులభతరం చేస్తుంది. ఈ యాప్ ద్వారా వినియోగదారులకు మల్టీ మీడియా ఆధారాలను జత చేసే అవకాశాన్ని కూడా కల్పిస్తుంది, ఇది నేరస్థులను పట్టుకోవడానికి మరియు దర్యాప్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి ఉపయోగ పడుతుంది. సాంకేతికంగా ఏర్పాటు చేసిన SOS (Save Our Souls) బటన్ సమీప పోలీసు స్టేషన్లు, పెట్రోలింగ్ యూనిట్లు మరియు కంట్రోల్ రూమ్‌లను వెంటనే అలర్ట్ చేస్తుంది. ఈ యాప్ సమాచార వనరుగా కూడా పనిచేస్తూ పోలీసు శాఖల సంప్రదింపు వివరాలు, పారదర్శకతను పెంపొందించడం మరియు వివిధ పరిస్థితుల్లో ఎవరిని సంప్రదించాలో ప్రజలకు తెలియజేసేలా చేస్తుంది.

రాష్ట్రంలో అత్యవసర ప్రతిస్పందన మద్దతు వ్యవస్థను కూడా ప్రారంభించారు. ఇది పోలీసు పెట్రోలింగ్ వాహనాలు/బ్లూ కోల్ట్స్ ద్వారా స్థానిక హాక్-ఐ, ప్రైవేట్ క్యాబ్ సేవలు మరియు తెలంగాణ పర్యాటకానికి అనుసంధానించ బడిన టోల్ ఫ్రీ నంబర్ (112). 112 డయల్ కు 4,42,59,097 అత్యవసర కాల్స్ వచ్చాయి. ఫిబ్రవరి 19,2019 నుండి జూలై 31,2023 వరకు మహిళల నుండి వచ్చిన 10,62,691 కాల్స్ లతో సహా ఇప్పటివరకు 62,86,074 అత్యవసర కాల్స్ వచ్చాయి.

## 6.10 మహిళలు,ట్రాన్స్ జెండర్ ల మరియు LGBTQIA+ హక్కులు మరియు భద్రత

### 6.10.1 షీ టీమ్స్

స్నేహపూర్వక పోలీసింగ్‌తో అనుసంధానించబడిన మహిళలకు సురక్షితమైన మరియు రక్షణాత్మకమైన వాతావరణాన్ని కల్పించుటకు హైదరాబాద్ నగరంలో తెలంగాణ ప్రభుత్వం షీ టీమ్‌లను ప్రవేశపెట్టింది. హైదరాబాద్లో విజయవంతమైన షీ టీంలను ఆదర్శంగా తీసుకొని సైబరాబాద్‌తో పాటు, ప్రతి జిల్లాలోను ఈ సేవలను ప్రారంభించారు.

షీ టీమ్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ జిల్లాలలో మరియు కమిషనరేట్‌లలోని షీ టీమ్‌ల డేటాను అప్‌డేట్ చేయడానికి మరియు సేవ్ చేయడానికి రూపొందించారు. 2023లో (అక్టోబర్ 31, 2023 నాటికి) 9855 అభ్యర్థనలు అందాయి. ఈ అప్లికేషన్‌ను మరింత యూజర్ ఫ్రెండ్లీగా మరియు సమర్థవంతంగా చేయడానికి అనేక మార్పులు చేశారు.

మహిళల భద్రత వింగ్ కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ టూల్ ను ప్రవేశపెట్టింది, బాధితులు తమ ఫిర్యాదులు నమోదు చేయడానికి అనుమతిస్తుంది. మెట్రో స్టేషన్లు, TGSRTC బస్‌డిపోలు మరియు సైబరాబాద్ మరియు హైదరాబాద్ కమిషనరేట్ లలోని ముఖ్యమైన రైల్వే స్టేషన్‌లలో బార్‌కోడ్‌లు పోస్ట్ చేశారు. ఈ విధానం ద్వారా 2023లో (అక్టోబర్ 31, 2023 నాటికి) 207 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా షీ టీం ఫిర్యాదులను స్వీకరించి, ఆధారాల ఆధారంగా చర్యలు తీసుకుంటుంది. రాష్ట్ర షీ టీమ్ యొక్క WhatsApp నంబర్ (9441669988/8712656856).

### 6.10.2 గృహ హింస మాడ్యూల్ (DV మాడ్యూల్)

గృహ హింస మరియు వరకట్న వేధింపులను పరిష్కరించడానికి, సత్వర జోక్యాలను నిర్ధారించడానికి మరియు స్వచ్ఛంద సంస్థలు మరియు సంబంధిత సంస్థలతో సహకారాన్ని పెంపొందించడానికి గృహ హింస మాడ్యూల్ (DV) అభివృద్ధి చేయబడింది. గృహ దుర్వినియోగం యొక్క సంక్లిష్టతలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి అవగాహన ప్రచారాల్లో కూడా పాల్గొంటుంది. అక్టోబర్ 2023 నాటికి, మాడ్యూల్‌కి 1,114 అభ్యర్థనలు వచ్చాయి. 21% కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు (239) నమోదు అయ్యాయి. కౌన్సెలింగ్ ద్వారా 25% కేసులు పరిష్కారం (282) అయ్యాయి, ఇతర కారణాల వల్ల 31% కేసులు (350) మూసివేయ బడ్డాయి, 22% కేసులు (243)ఇంకా కౌన్సెలింగ్ దశలోనే ఉన్నాయి.

### 6.10.3 సైబర్ కాంగ్రెస్ ప్రాజెక్ట్ (CybHER)

షీ టీమ్ తెలంగాణ పాఠశాల వయస్సు పిల్లలకు అవగాహన కల్పించేందుకు ''CybHER-III'' (సైబర్ కాంగ్రెస్) శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇది మహిళ భద్రత విభాగం ద్వారా ప్రారంభించడమే కాకుండా, ఆన్‌లైన్ ప్రమాదాలను నివారించడానికి, నిర్మాణాత్మక ఇంటర్నెట్ మరియు మొబైల్ వినియోగాన్ని ప్రోత్సహించడానికి ప్రతి పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు మరియు ఇద్దరు బోధకులు పాల్గొన్నారు. ప్రతి జిల్లాలో 50 పాఠశాలల చొప్పున మొత్తం 33 జిల్లాల్లో ఈ కార్యక్రమం అమలు చేయబడుతోంది. పది నెలల్లో 1,650 మంది ఉపాధ్యాయులు, 3,300 మంది విద్యార్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

### 6.10.4 సైబర్ అంబాసిడర్ ప్లాట్‌ఫారమ్ (CAP)

మహిళా భద్రతా విభాగం, విద్యాశాఖ సహకారంతో, 2381 పాఠశాలలను (1603 ప్రభుత్వ పాఠశాలలు, 259 బీసీ సంక్షేమ పాఠశాలలు, 237 ఎస్సీ సంక్షేమ పాఠశాలలు, 78 ఎస్టీ సంక్షేమ పాఠశాలలు, 204 మైనారిటీ సంక్షేమ పాఠశాలలు) గుర్తించి వాటిలో సైబర్ అవగాహన సదస్సులను ఆన్‌లైన్‌లో నిర్వహించింది. సైబర్ నిపుణుల బృందం సహాయంతో 9424 మంది విద్యార్థులు మరియు 4722 మంది ఉపాధ్యాయులు ఈ సెషన్‌లో పాల్గొన్నారు.

### 6.10.5 బాలికల భద్రత క్లబ్‌లు

విద్యాశాఖ సహకారంతో అన్ని విద్యాసంస్థల్లో భద్రతా క్లబ్‌లను నిర్మించేందుకు ప్రామాణిక కార్యాచరణ విధానం ఏర్పాటు చేయబడింది. దీనిని నెరవేర్చడానికి, గౌరవనీయ విద్యా మంత్రి, DGP మరియు ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో అంతర్-విభాగాల సమావేశం జరిగింది.

### 6.10.6 సైబర్ ల్యాబ్

మహిళలు, చిన్నారులపై జరుగుతున్న సైబర్ నేరాలను

పరిష్కరించడానికి హైదరాబాద్‌లోని మహిళా భద్రతా విభాగంలో తెలంగాణ సైబర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసింది. సైబర్ న్యాయం, సామర్థ్యం పెంచుకోవటం ద్వారా, పరిశోధనాత్మక సహాయం మరియు సైబర్‌క్రైమ్ నిరోధించడంలో చేయూత, అలాగే అధునాతన సైబర్ టూల్స్ ఉపయోగించి సైబర్‌క్రైమ్‌లను పరిశోధిస్తుంది. అంతేకాక, సైబర్‌క్రైమ్ ధృవీకరించడం కోసం, మహిళల భద్రతను రూపొందించడం, సమగ్రపరచడం మరియు నిర్వహించడం కోసం పటిష్ట వ్యవస్థను అభివృద్ధి చేయడానికి సైబర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు.

### 6.10.7 మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ మాడ్యూల్ (AHTU))

2021 నాటికి హోం మంత్రిత్వ శాఖ అవసరాల ప్రకారం, ఇప్పటికే ఉన్న మూడు AHTUలు ఆధునిక పరికరాలతో బలోపేతం చేస్తూ నూతనంగా మరో 28 కొత్త AHTUలు నిర్మించబడ్డాయి.

హోంమంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం మరియు రాష్ట్ర పోలీసు సూచనలను అనుసరించి తెలంగాణలోని మొత్తం 31 AHTUలు, తమ స్వంత శక్తిని ఉపయోగించి విజయవంతంగా పనిచేస్తున్నాయి. తెలంగాణలో మానవ అక్రమ రవాణా కింద 2023 సంవత్సరంలో (అక్టోబర్ వరకు) మొత్తం 271 కేసులు నమోదయ్యాయి. 530 మంది బాధితులను రక్షించారు, 345 మంది ట్రాఫికర్లను అరెస్టు చేశారు.

సమాజంలో అనేక రకాల వేధింపులకు గురయ్యే మహిళలు మరియు పిల్లలకు సహాయంగా పనిచేసే ప్రత్యేక సహాయక కేంద్రాలే భరోసా కేంద్రాలు. 2022 చివరినాటికి, 12 భరోసా కేంద్రాల ద్వారా 17,000 పైగా కేసులను పరిష్కరించ బడ్డాయి. ప్రస్తుతం, మహిళా శిశు సంక్షేమ శాఖ 35 భరోసా కేంద్రాలకు ఆర్థిక సహాయం అందిస్తోంది, ఇవి 24 జిల్లాలను, 6 కమిషనరేట్లను మరియు హైదరాబాద్‌లోని 3పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని 5 కేంద్రాలను కవర్ చేస్తుంది.

### 6.10.8 BHAROSA మాడ్యూల్

సమాజంలో అనేక రకాల వేధింపులకు గురయ్యే మహిళలు మరియు పిల్లలకు సహాయంగా పనిచేసే ప్రత్యేక సహాయక కేంద్రం భరోసా. శారీరక, లైంగిక, భావోద్వేగ, మానసిక లేదా ఆర్థిక దుర్వినియోగాన్ని ఎదుర్కొంటున్న వ్యక్తుల వయస్సు, తరగతి, కులం, విద్యా స్థాయి, వైవాహిక స్థితి, జాతి లేదా సంస్కృతితో సంబంధం లేకుండా ఈ కేంద్రంలో ప్రత్యేక చికిత్సను పొందవచ్చు. ఈ సేవల్లో మానసిక వైకల్యానికి చికిత్స, చట్టపరమైన, వైద్య, పోలీసు మరియు న్యాయపరమైన సహాయం వంటి ఒకే చోట సౌకర్యవంతంగా అందుబాటులో ఉంటాయి.

ప్రారంభించినప్పటి నుండి తెలంగాణ అంతటా వివిధ జిల్లాలలో ప్రతిఫలాలను అందిస్తూ భరోసా విజయవంతమైనది. 2022 చివరి నాటికి, 12 భరోసా కేంద్రాలు 17,000 కంటే ఎక్కువ కేసులను పరిష్కరించాయి. ప్రస్తుతం, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ , 24 జిల్లాలు, 6 కమిషనరేట్‌లు మరియు హైదరాబాద్‌లోని మూడు పోలీస్ కమిషనరేట్‌ల పరిధిలోని 5 కేంద్రాల తో సహా, 35 భరోసా కేంద్రాలకు ఆర్థికంగా మద్దతునిస్తుంది.

### 6.10.9 మహిళల అభివృద్ధి మరియు సాధికారత కోసం ( CDEW ) ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాలు

వైవాహిక అసమ్మతి కారణంగా దెబ్బతిన్న సంబంధాల వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్న జంటలకు సహాయం అందించడం కోసం సెంటర్

ఫర్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ (CDEW) ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ పని చేస్తుంది. సురక్షితమైన మరియు సహాయక వాతావరణాన్ని అందించడం ద్వారా, జంటలు తమ సమస్యలను చర్చించుకోవడానికి మరియు ఆచరణాత్మక పరిష్కారాలను బహిరంగంగా వెతకడానికి ఒక వేదికను అందించడం ఈ CDEW లక్ష్యం. సంఘర్షణలు ఎదుర్కొంటున్న కుటుంబాలలో పరిష్కారాలను సులభతరం చేయడంలో మరియు అవగాహనను పెంపొందించడంలో కేంద్రం కీలకమైనది. CDEW-ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాలు గ్రేటర్ హైదరాబాద్ రీజియన్‌లోని మూడు కమిషనరేట్‌లలో 27 ప్రదేశాలలో పనిచేస్తుంది. గత 10 నెలల్లో,ఈ కేంద్రాలు 3000 కంటే ఎక్కువ కేసులను పరిష్కరించాయి. కుటుంబాలను కలపడం లో సక్సెస్ రేటు 40% కంటే ఎక్కువగా ఉంది.

### 6.10.10 మహిళా సహాయ కేంద్రం (ఉమెన్ హెల్ప్ డెస్క్)

మహిళా సహాయ కేంద్రం (WHD) అనేది పోలీస్ స్టేషన్‌లలో సహాయం కోరే మహిళలకు సంప్రదింపులకు కీలకమైన అంశం. ఇది కేసులను సమర్థవంతంగా నమోదు చేస్తూ, అవసరమైతే బదిలీ చేస్తుంది, కేసులకు అనుగుణంగా మద్దతును అందిస్తుంది. WHD ఆందోళనలు సానుభూతి ప్రభావంతో పరిష్కరించ

**బాక్స్ 6.3**

## జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులు

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రుల భావనలో, ప్రతి జిల్లా పాలన మరియు అభివృద్ధిని పర్యవేక్షించడానికి మరియు అభివృద్ధిపై దృష్టి సారించడానికి ఒక నిర్దిష్ట మంత్రిని కేటాయిస్తారు. ఈ విధానం మరింత ప్రభావవంతమైన మరియు సమర్థవంతమైన పరిపాలనను సులభతరం చేస్తూ, ప్రతి జిల్లాకు, రాష్ట్ర ప్రభుత్వం నుండి అంకితమైన శ్రద్ధ మరియు అనుకూలమైన మద్దతు లభిస్తుందని నిర్ధారిస్తుంది. ఇన్‌ఛార్జ్ మంత్రులను నియమించడం ద్వారా, స్థానిక సమస్యలను మరింత త్వరగా పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం మరియు ప్రతి జిల్లాకు ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర విధానాలు ఉండేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

10 పూర్వ జిల్లాలకు నామినేట్ చేయబడిన గౌరవనీయ మంత్రులు :

1. శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి (కరీంనగర్)
2. శ్రీ దామోదర రాజనరసింహ (మహబూబ్ నగర్)
3. శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (ఖమ్మం)
4. శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు (రంగారెడ్డి)
5. శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (వరంగల్)
6. శ్రీ పొన్నం ప్రభాకర్ (హైదరాబాద్)
7. శ్రీమతి కొండా సురేఖ (మెదక్)
8. శ్రీమతి డి. అనసూయ సీతక్క (ఆదిలాబాద్)
9. శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (నల్గొండ)
10. శ్రీ జూపల్లి కృష్ణారావు (నిజామాబాద్)

బడుతున్నాయని నిర్ధారించడమే కాక సహాయక వాతావరణాన్ని కల్పిస్తుంది. పోలీస్ స్టేషన్లలో మహిళా స్నేహపూర్వకతను పెంపొందించడానికి, తెలంగాణలో 750 WHDలు ఏర్పాటు చేశారు. ఇవి, గ్రామీణ ప్రాంత పోలీస్ స్టేషన్లలో 386, పట్టణ ప్రాంత పోలీస్ స్టేషన్లలో 334 మరియు ప్రత్యేక ప్రయోజన పోలీస్ స్టేషన్లలో 30 ఉన్నాయి. మహిళ సహాయ విభాగంకు మహిళా పోలీసు అధికారి భాద్యత వహిస్తారు, ప్రధానంగా వీరు మహిళా ASI ర్యాంక్‌లో ఉంటారు. మహిళా మరియు పురుష పోలీసు అధికారులకు శిక్షణ, దిశానిర్దేశం మరియు సెన్సిటైజేషన్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

అదేవిధంగా, మిషన్ శక్తి మార్గదర్శకాల ప్రకారం, కమిషనరేట్, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మహిళా హెల్ప్ లైన్ (181) ప్రారంభించింది. ఆగస్ట్ 2017 నుండి ఏప్రిల్ 2024 వరకు, హెల్ప్ లైన్ కు 20,43,284 కాల్‌లు వచ్చాయి. వాటిలో 20,26,075కి సమాధానాలు వచ్చాయి మరియు వాటిలో 61,989 మందికి కేసులు కేటాయించారు. ఆ కేసులు .. గృహ హింస-45147, లైంగిక నేరం/ వేధింపులు-5,981, సైబర్ క్రైమ్-2359, మహిళా రవాణా-42, లైంగిక నేరం/ వేధింపులు(పిల్లలు)-1097, మిస్సింగ్/కిడ్నాప్/ అపహరణ-518, బాల్య వివాహం-2654, షెల్టర్-1336, DLSA-2, ఇతర ప్రభుత్వ పథకాలు-1299,సమాచారం-153, ఇతర ఫిర్యాదులు-1181, ఇతరాలు-198 ఉన్నాయి.

### 6.10.11 సఖి (వన్-స్టాప్ కేంద్రాలు)

సఖి వన్ స్టాప్ సెంటర్‌లు (OSC) ప్రైవేట్ మరియు పబ్లిక్ ప్రదేశాలలో, కుటుంబంలో, సంఘంలో మరియు కార్యాలయంలో హింసకు గురైన మహిళలకు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించబడ్డాయి. ఒకే దగ్గర ఐదు రోజుల పాటు వైద్య సహాయం, మానసిక-సామాజిక సలహాలు, న్యాయ సలహా/ సహాయం మరియు అత్యవసర ఆశ్రయాలు వంటి 24/7 సమీకృత సేవలను అందిస్తారు. తెలంగాణలో 36 వన్ స్టాప్ సెంటర్‌లు పనిచేస్తున్నాయి. వన్ స్టాప్ సెంటర్‌లలో డిసెంబర్ 2017 నుండి ఏప్రిల్ 2024 వరకు మొత్తం 62,448 కేసులు నమోదు చేయబడ్డాయి, వీటిలో మహిళలపై నమోదైన హింస రకాలు: గృహ హింస-40,894, అత్యాచారం-535, లైంగిక నేరం/వేధింపులు-370, యాసిడ్ దాడి-5, మహిళల అక్రమరవాణా-175,POCSO-2177, బాల్య వివాహం-1755, మిస్సింగ్/కిడ్నాప్/ అపహరణ-4033, సైబర్ క్రైమ్/చీటింగ్-3082, వరకట్న వేధింపులు-2899, ఇతర నేరాలు-6523.

### 6.10.12 ప్రవాస భారతీయ కేంద్రం (NRI CELL)

తెలంగాణ మహిళా రక్షణ విభాగం లో ప్రవాస భారతీయ కేంద్రం, ప్రవాస భారతీయ జీవిత భాగస్వాములు లేదా బంధువులకు సంబంధించిన కేసులను పరిష్కరిస్తుంది, దర్యాప్తు సలహాలు, న్యాయ సహాయం మరియు అప్పగింత సహకారాన్ని అందిస్తుంది. తన లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ఎన్ఆర్ఐ సెల్ ఎనిమిది శిక్షణా సమావేశాలు మరియు భాగస్వామ్యదారుల సమావేశాలను నిర్వహించింది. అక్టోబర్ 2023 నాటికి, ఎన్ఆర్ఐ సెల్ 391 కేసులను నిర్వహించింది, 100 (ఎఫ్ఐఆర్ దశలో 92 మరియు ఎఫ్ఐఆర్ ముందు దశలో 8)లో ఆచరణాత్మక రాజీలను సాధించింది. ఇంకా, 15 మంది నిందితుల పాస్పోర్టు స్వాధీనం చేసుకున్నారు లేదా రద్దు చేశారు. అయితే తదుపరి చర్య కోసం 63 మంది వ్యక్తుల పాస్‌పోర్ట్ వివరాలను ప్రాంతీయ పాస్‌పోర్టు ఆఫీసు పాలసీ డేటాలో చేర్చారు. అదనంగా 52

మందిపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. 47 మంది నిందితులను న్యాయపరమైన విచారణల కోసం తిరిగి పంపేందుకు కూడా ఇవి సహాయం చేస్తాయి.

### 6.10.13 ప్రైడ్ ప్లేస్ సెల్ (Pride Place Cell)

ట్రాన్స్ జెండర్లు మరియు LGBTQIA+ హక్కులను రక్షించడానికి తెలంగాణ పోలీసులు మహిళా భద్రతా విభాగంలో ట్రాన్స్-పీపుల్ ప్రొటెక్షన్ సెల్‌ను ''ప్రైడ్ ప్లేస్'' ప్రారంభించారు. ఇది ట్రాన్స్ జెండర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌ని కలిగి, సమగ్ర సంస్కృతిని పెంపొందించడానికి, నేరాలను నిరోధించడానికి మరియు లింగమార్పిడి వ్యక్తులకు భద్రతను అందించడానికి కమ్యూనిటీ సమూహాలతో పనిచేస్తుంది.శిక్షణ తరగతులు మరియు అవగాహన ప్రచారాల ద్వారా ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ యాక్ట్ మరియు వారి హక్కులపై అధికారులకు అవగాహన కల్పిస్తుంది.

## 6.11 ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF)

ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) కోసం దరఖాస్తులు ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో స్వీకరించబడతాయి. గౌరవ ముఖ్యమంత్రి నిర్దేశించిన, నిధుల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించడం లక్ష్యంగా పనిచేస్తుంది. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ దీని కోసం ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను (www.cmrf.telangana.gov.in) అభివృద్ధి చేసింది. దరఖాస్తుదారులు, తమ దరఖాస్తులను వెబ్‌సైట్ ద్వారా సమర్పించాలి. దరఖాస్తుదారుల నుండి అవసరమైన వివరాలను సేకరించిన తర్వాత ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలు సిఫార్సు లేఖలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియలో దరఖాస్తుదారు యొక్క బ్యాంక్ ఖాతా నంబర్‌ను చేర్చడం తప్పనిసరి. అప్‌లోడ్ చేసిన తర్వాత, ప్రత్యేకమైన CMRF కోడ్ అందించబడుతుంది. దరఖాస్తుదారులు ఈ కోడ్‌కు సంబంధించిన ఒరిజినల్ మెడికల్ బిల్లులను సెక్రటేరియట్‌కు సమర్పించాలి. ఆన్‌లైన్ వ్యవస్థ దరఖాస్తును వెరిఫికేషన్ కోసం సంబంధిత ఆసుపత్రులకు ఫార్వార్డ్ చేస్తుంది. అన్ని వివరాలను ధృవీకరించిన తర్వాత, CMRF దరఖాస్తు ఆమోదించబడుతుంది. తప్పులు లేకుండా దానిపై ముద్రించిన దరఖాస్తుదారు బ్యాంకు ఖాతా సంఖ్యతో చెక్కు తయారు చేయబడుతుంది. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు స్వయంగా దరఖాస్తుదారులకు చెక్కులను అందజేస్తారు.

## 6.12 విపత్తు ప్రమాద నిర్వహణ

1999 తెలంగాణ ఫైర్ సర్వీస్ చట్టంలో నిర్వచించబడిన అగ్ని నివారణ మరియు అగ్ని రక్షణ చర్యలను విపత్తు ప్రమాద నిర్వహణ విభాగం అమలు చేస్తుంది. అగ్ని భద్రత గురించి ప్రజలకు అవగాహన పెంపొందిస్తుంది. అగ్నిమాపక మరియు అత్యవసర ఫిర్యాదులకు ప్రతిస్పందించడం, అగ్నిమాపక మరియు కాపాడే కార్యకలాపాలను అమలు చేయడం ద్వారా నివాసితుల జీవిత భద్రతకు ఈ శాఖ బాధ్యత వహిస్తుంది. ఫలితంగా ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు దోహదం చేస్తుంది. వరదలు, భవనాలు కూలిపోవడం, CBRN (కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్ మరియు న్యూక్లియర్) సంఘటనలు, రైలు మరియు రోడ్డు ప్రమాదాలు మొదలైన విపత్తుల తరువాత ఈ విభాగం శోధన మరియు కాపాడే కార్యకలాపాలలో పాల్గొంటుంది.

## 6.13 ఖైదీల సంక్షేమం

సామాజిక న్యాయం మరియు ప్రజా భద్రతను పెంపొందించడంలో దిద్దుబాటు సౌకర్యాలు పోషించే పాత్రను తెలంగాణ ప్రభుత్వం గట్టిగా

నొక్కి చెబుతుంది. సమర్థవంతమైన న్యాయ సంస్థల ద్వారా, ఖైదీలకు న్యాయమైన శిక్ష లభిస్తుందని తెలంగాణ పోలీసులు, జైళ్ల శాఖ హామీ ఇస్తుంది. ఖైదీల ప్రాథమిక హక్కులను పరిరక్షించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించి, అదే సమయంలో వారికి పునరావాసం కల్పించేందుకు శిక్షణను అందిస్తుంది.

### 6.13.1 జైళ్లలో సుపరిపాలన

#### 6.13.1.1 UNNATI కార్యక్రమం

ఖైదీలను సంస్కరించడానికి మరియు పునరావృత రేట్లను తగ్గించడానికి తెలంగాణ జైళ్లలో మొట్టమొదటి రకమైన అభిజ్ఞా ప్రవర్తనా చికిత్స కార్యక్రమం అమలు చేయబడింది.ఈ కోర్సులో ఇప్పటివరకు 12,000 మంది ఖైదీలు పాల్గొన్నారు.

#### 6.13.1.2 ఖైదీలకు విద్య

ప్రతి సంవత్సరం దాదాపు 10,000 మంది నిరక్షరాస్యులైన ఖైదీలు ప్రాథమిక విద్యను పొందుతున్నారు. చర్లపల్లి కేంద్ర కారాగారం లో డాక్టర్ B.R. అంబేద్కర్ ధూరవిద్య విశ్వ విద్యాలయం మరియు IGNO అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యావంతులైన ఖైదీలకు కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నారు.

#### 6.13.1.3 ఖైదీలకు రుణాలు

దోషిగా తేలిన ఖైదీలు తమ పిల్లల వివాహాలు, పాఠశాల విద్య మరియు చిన్న వ్యాపారాల స్థాపన కోసం వడ్డీ లేని రుణాలు పొందవచ్చు. రుణ మొత్తాన్ని వారి జీతాల నుండి తీసుకుంటున్నారు.

#### 6.13.1.4 ఆరోగ్యం మరియు పరిశుభ్రత

అన్ని కేంద్ర మరియు జిల్లా కారాగారాలలో ఆసుపత్రులు మరియు అంబులెన్స్ సేవలు ఉన్నాయి. తెలంగాణ కారాగారాలలో మరణాల రేటు దేశంలోనే అత్యల్పంగా ఉంది.

#### 6.13.1.5 ఖైదీలకు వృత్తి శిక్షణ

ఖైదీలను సంస్కరించడం, పునరావాసం కల్పించడం జైళ్ల శాఖ ప్రాథమిక లక్ష్యం. పట్టణాలలో లో పేదరిక నిర్మూలన మిషన్ భాగస్వామ్యంతో వెల్డింగ్, ఎయిర్ కండిషనింగ్ మెకానిజమ్స్, ప్లంబింగ్ మరియు ఎలక్ట్రికల్ వైరింగ్, రిఫ్రిజిరేటర్ మెకానిక్ వర్క్, బార్ బెండింగ్, తాపీ పని, వడ్రంగి మరియు రంగు వేయడం వంటి వ్యాపారాలలో (ఎంఈపీఎంఏ) నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) మరియు ఇతర ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో శిక్షణ ఇస్తున్నారు.

#### 6.13.1.6 పరిశ్రమలు

ఉక్కు, మాడ్యులర్ ఫర్నిచర్, సబ్బు, ఫినైల్, ద్యురీ, టైలరింగ్, డైయింగ్, నేత మరియు టాయిలెట్ ఉత్పత్తి సౌకర్యాలు వంటి వాటిని జైలు పరిశ్రమలు నిర్వహిస్తుంది. IOCL, HPCL మరియు BPCL భాగస్వామ్యంతో 29 ఇంధన అవుట్ లెట్‌లు పనిచేస్తున్నాయి. హైదరాబాద్‌లోని మహిళల ప్రత్యేక జైలులో మహిళలు నిర్వహించే ఇంధన అవుట్ లెట్ "మొత్తం దేశంలోనే మొదటిది."

## 6.14 ఇతర కార్యక్రమాలు

### 6.14.1 తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ (TGTSL)

TGTSL అనేది ఇ-గవర్నెన్స్ కార్యక్రమాలకు ప్రభుత్వ నోడల్ ఏజెన్సీ. ఇది కంప్యూటర్ మరియు ఆఫీస్ ఆటోమేషన్ పరికరాలు, అంగీకార పరీక్ష మరియు అన్ని సంబంధిత సేవలను అందించుటకు కంప్యూటర్ వ్యవస్థల అవసరాలు, సాంకేతిక-వాణిజ్య విశ్లేషణ, మార్కెట్ మేధస్సు మొదలైన వాటిని అభివృద్ధి చేయడానికి నైపుణ్యాలను పెంపొందించే ప్రభుత్వం స్థాపించిన మరియు ప్రత్యేకమైన ఏజెన్సీ, ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు వారి హార్డ్ వేర్ /సాఫ్ట్ వేర్ సేకరణ అవసరాల

కోసం TGTS లిమిటెడ్‌పై ఆధారపడతాయి.

తెలంగాణ ప్రభుత్వం కోసం TGTSL చేపట్టిన కొన్ని ఇ-గవర్నెన్స్ కార్యక్రమాలుః

- ప్రభుత్వ వినియోగదారులకు డిజిటల్ సర్టిఫికెట్లను పంపిణీ చేయడానికి “సబ్ సర్టిఫికేషన్ ఏజెన్సీ” యొక్క పాత్ర.
- లబ్ధిదారుల పథకాలను నివాసితులకు విస్తరించడానికి తెలంగాణలోని వివిధ విభాగాలకు ప్రామాణీకరణ/KYC సేవలను అందించడానికి యుఐడిఎఐ పర్యావరణ వ్యవస్థలో ఆధార్ ప్రామాణీకరణ మరియు కెవైసి యూజర్ ఏజెన్సీ (ఆధార్) కోసం నమూనా గా వ్యవహరించింది.
- వినియోగదారు విభాగం యొక్క వెబ్సైట్ లేదా అప్లికేషన్ లోటు పాట్లు, సాంకేతిక లోపాలు లేదా దుర్బలత్వాల కోసం విశ్లేషించబడే అనువర్తనాల కోసం భద్రతా మదింపులను అందించడం.

### 6.14.2 37 కార్పొరేషన్లకు ఛైర్‌పర్సన్‌ల నియామకం

రాష్ట్ర ప్రభుత్వం మార్చి 14, 2024న 37 ప్రభుత్వ రంగ సంస్థలు/కార్పొరేషన్లకు ఛైర్‌పర్సన్‌లను నియమించింది.

### 6.14.3 కొడంగల్ ప్రాంత అభివృద్ధి అథారిటీ (KADA)

వికారాబాద్, నారాయణపేట జిల్లాలలో విస్తరించి ఉన్న కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (KADA) ను ఏర్పాటు చేసింది. దీని వలన నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు, ఆర్థిక వృద్ధి మరియు సామాజిక సంక్షేమాన్ని పరిష్కరించే లక్ష్యంతో ప్రాంతీయ అభివృద్ధికి, పరిపాలన యొక్క నిబద్ధతను నొక్కి చెప్పుతుంది. సమతుల్య మరియు సమ్మిళిత వృద్ధి పథాన్ని నిర్ధారించడానికి వివిధ రంగాలను కలిగి ఉన్న కొడంగల్ అభివృద్ధికి వివరణాత్మక బృహత్ ప్రణాళిక రూపొందించబడుతోంది. ఈ వ్యూహాత్మక ప్రణాళిక ప్రాంతీయ అభివృద్ధి మరియు శ్రేయస్సు యొక్క విస్తృత లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో గణనీయమైన పురోగతికి మార్గం సుగమం చేస్తుందని భావిస్తున్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరానికి కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రభుత్వం రూ.200.00 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.

## 6.15 ప్రగతి వైపు

ప్రజా పాలన మరియు ప్రజా వాణి వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా పారదర్శకత, జవాబుదారీతనం, సామర్థ్యం మరియు పౌరుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని అంశాలలో సుపరిపాలనను గణనీయంగా పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సాంకేతిక పరిజ్ఞానం మరియు సమాచార (డేటా) విశ్లేషణలను ఉపయోగించడం ద్వారా, ప్రభుత్వం మరింత సమర్థవంతంగా సేవలను అందించడంతో పాటు ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తుంది. స్థానిక పాలనా నిర్మాణాలను బలోపేతం చేయడం మరియు నిర్ణయాత్మక ప్రక్రియలలో చురుకుగా పాల్గొనడానికి కమ్యూనిటీలను ధృడంగా చేయడం మరింత సమగ్రమైన మరియు ప్రతిస్పందించే పరిపాలనను ప్రోత్సహిస్తుంది. అదనంగా, ప్రభుత్వ అధికారులకు నిరంతర సామర్థ్యాన్ని పెంపొందించడం మరియు విశ్వాసాన్ని పెంపొందించడానికి మరియు స్థిరమైన అభివృద్ధిని నిర్ధారించడానికి సమగ్రత మరియు నైతిక పాలన సంస్కృతిని పెంపొందించడం చాలా అవసరం.

# ANNEXURES


| S. No | Title | Page |
|---|---|---|
| 1 | Gross State Domestic Product at Current Prices | 253 |
| 2 | Sectoral Growth Rates of Gross State Domestic Product at Current Prices | 254 |
| 3 | Sectoral Contribution of Gross State Domestic Product at Current Prices | 255 |
| 4 | Gross State Domestic Product at Constant (2011-12) Prices | 256 |
| 5 | Sectoral Growth Rates of Gross State Domestic Product at Constant (2011-12) Prices | 257 |
| 6 | Sectoral Contribution of Gross State Domestic Product at Constant (2011-12) Prices | 258 |
| 7 | Net State Domestic Product at Current Prices and Per Capita Income | 259 |
| 8 | Net State Domestic Product at Constant (2011-12) Prices and Per Capita Income | 260 |
| 9 | Gross Domestic Product and Per Capita Income of All-India at Current Prices | 261-262 |
| 10 | Sectoral Growth Rate of GDP and PCI of All-India at Current Prices | 263 |
